నానుడి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
22-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 352, పేజీలు : 10+6 వెల : 8.00

టిఎంసి అధినేత్రి ఈశాన్యంపై ఫోకస్

రాహుల్ యాత్ర వేళ.. జమ్మూలో పేలుళ్లు

## బిసి కార్పొరేషన్ చైర్మన్ల పదవీకాలం పొడిగింపు

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 130కిపైగా ఉన్న బీసీ కులాలకు ప్రయోజనం కలిగించే రీతిలో ప్రభుత్వం 56 బీసీ కార్పోరేషన్లు ఏర్పాటు చేసింది. అత్యల్ప సంఖ్యలో ఉరడి, వృత్తి విధానాల పరంగా సారూ ప్యత కలిగిన కొన్ని పాటి బిసిఇ కులాలకు కలిపి సంయుక్త ఆర్థిక సంస్థలు ఏర్పాటు చేసింది. ఏ కులానికి సంబంధించి ఆర్థిక సంస్థలకు చైర్మన్‌తో సహా పాలకవర్గాలను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో ఈ ఆర్థిక సంస్థల పదవి కాలం పూర్తి కావొచ్చింది. ఆయా సంస్థలపై పాలక వర్గాలకు అవగాహన కలుగ ముందే వీటి పదవి కాలం ముగిపిందనే ఆరోపణలు తలెత్తాయి. ఈ క్రమంలో బిసి కార్పోరేషనుల చైర్మనుల కాలపరిమితిని పెంచింది. వీరితో పాటు డైరెక్టరుల పదవి కాలం పెరుగుతుంది. అంతేకాకుండా ఆయా ఆర్థిక సంస్థలకు ప్రభుత్వం ఇటీవలే నిధులు కేటాయంచింది. వృత్తి కులాలను ప్రోత్సహించింది. ప్రభుత్వం తాజా ప్రకటించిన ఉత్తర్వులను అనుసరించి ఆయా కార్పొరేషనుల పదవి కాలం తిరిగి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఈ నిర్ణయాన్ని బిసి సంఘాలు ఆహ్వానిస్తున్నాయి. అయితే 56 ఆర్థిక సంస్థలకు విధి నిర్దేశాలు, తగినంత ఆర్థికవనరులు సమకూర్చాలని కోరుకుంటుంది.




# 3 నుంచి అసెంబ్లీ !

## మళ్లీ 3 రాజధానుల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి3 నుంచి ఆరంభమయ్యే అవకాశం ఉందని సచివాలయానికి చెందిన కొందరు ఉద్యోగుల సమాచారం. ఈ దిశలో ప్రభుత్వ ఇప్పటికే సచివాలయంలోని వివిధ విభాగాలకు సంబంధించిన ప్రగతి. ఇతరంశాలపై దస్త్రాలను కోరినట్లు తెలుస్తోంది. ఈ సమావేశాల్లో మూడు రాజధానులతో పాటు మరో పదికి పైగా బిల్లులు ప్రవేశపెడతారు. న్యాయపరంగా ఇబ్బంది లేకుండా విజయవాడ (అమరావతి)ని కీలక రాజధానిగా అంటే ప్రధాన రాజధానిగా ఉంచి. ద్వితీయ రాజధానిగా విశాఖ, తృతీయ రాజధానిగా కర్నూలు ఏర్పాటు చేస్తారు. కీలక రాజధాని ఉండగా ఉప రాజధానులుండటం రాజ్యాంగ విరుద్ధం కాదని, అంతే కాకుండా రాజధానిని రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై శాసనసభలో చర్చించే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా ప్రభుత్వానికి వ్యతిరేకం కేసులు ఫైల్ చేస్తున్నవారు. వారి తరపు న్యాయవాదులు ఒక రాజకీయ పార్టీలో క్రియశీలురమే అంశాన్ని అసెంబ్లీ నుంచే హైకోర్టుకు తీర్మానంపంపే అవకాశం ఉందంటున్నారు. ఈ సమావేశాలు 20 నుంచి 25 రోజుల పాటు జరుగుతాయి. ఈ సమావేశాల్లో సంక్షేమంతో పాటు అభివృద్ధికి సంబంధించి అనేక బిల్లులు ప్రవేశపెడతారంటున్నారు. ఆ దిశలో సీఎం జగన్ ఆర్థిక మంత్రి బుగ్గనను ఆదేశించినట్లు సమాచారం.

# ఉపాధిలో ముందంజ

## యువతకు ఉద్యోగావకాశాలు పెంచేందుకు చర్యలు

### స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో యువతకు శిక్షణ

### నూతన ప్రోత్సావాకాలతో పారిశ్రామిక విధానం: సిఎం జగన్



**విజయవాడ, జనవరి21,,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధిరంగంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, ఆ దిశలో చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారులనుఆదేశించారు. ఉద్యోగ అవకాశాలను యువతకు అందుబాటులోకి తీసుకుని రావడానికి అనుగుణంగా పారిశ్రామిక వ్యవస్థను ప్రోత్సహించాలన్నారు. ఉపాధి ప్రాధాన్యతతో కూడిన విద్యను అందిస్తున్న క్రమంలో ఆయా నిపుణత రంగాలకు చెందిన యువతీ, యువకులకు అండగా నిలవాలని సిఎం జగన్ అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే విజయవాడ (గన్నవరం సమీపంలో) తదితర ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లో యువతకు ప్రభుత్వం అనేక రంగాల్లో తక్కువ వ్యవధి కోర్సుల్లో శిక్షణను అందిస్తోంది. ఈ క్రమంలో సిఎం జగన్ పలు ప్రభుత్వ కార్యకలాపాలు. పథకాలు. విధానాలపై అధికారులతో అనునిత్యం చర్చిస్తారు. ముందుగానే సిఎంవో నుంచి సమాచారం ఉండటంతో సంబంధిత డాటాతో అధికారులు సంసిద్ధంగా ఉంటారు. వారితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలు, ఇండస్ట్రీయల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రీయల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్ణయించామన్నారు.. ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్నదానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాలన్నారు. కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు.

పరిశ్రమలు దాఖలు చేసే కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలన్నారు. వీటిపై ఎలాంటి చర్యలుతీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టాలన్నారు. కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కుడా నిబంధనలు అమలు చేయాల్సి వుందన్నారు. ఈ విషయంలో గతం నిర్వహించిన సమీక్షా సమావేశ అనంతరం పురోగతి నివేదికల రూపంలో ఉండాలన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పర్యవేక్షణ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పరిశ్రమలో ఎటువంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ఒక పారిశ్రామిక భద్రత విధానం ఉండాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు. ఈ దిశలోనే గతంలో మనం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా సేఫ్టీ పాలసీని తీసుకుని రావడం జరుగుతుందన్నారు. పరిశ్రమల భద్రత కోసం ప్రస్తుతమున్న రెగ్యులేటరీ వ్యవస్థలన్నీ సెఫ్టీ పాలసీ కిందకు తీసుకుని రావాలనే దిశలో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు.

పరిశ్రమల్లో ప్రమాదాల నివారణ, కార్మికులకు భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్కరణలను చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అన్ని స్థాయిలో పారిశ్రామిక విధానాలను అమలు చేస్తామన్నారు. సూక్ష్మ, చిన్న. మధ్యతరహా పరిశ్రమలతో పాటుగా అన్ని రకాల పరిశ్రమలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తామన్నారు. ఎపిని చేనేత రంగంలో మరింతగా రాణించడం కోసం అధ్యయనం చేసి ప్రక్షాళన చేయనున్నా ≫2

## ప్రముఖ హేతువాది, రచయిత రావిపూడి వెంకటాద్రి కన్నుమూత



**చీరాల టౌన్, జనవరి 21, ప్రభాతవార్త :** హేతువాది మాసపత్రిక సంపాదకుడు రావిపూడి వెంకటాద్రి (101) ఇకలేరు. శనివారం మధ్యాహ్నం 3గంటలకు చీరాలలో కన్ను మూశారు. ప్రకాశం జిల్లా ఇంకొల్లు మండలం నాగండ్లలో పుట్టిన రావిపూడి వెంకటాద్రి మూఢనమ్మకాలను తీవ్రంగా వ్యతిరేకించడమే కాకుండా ప్రజలను చైతన్యపరిచేందుకు చివరిదాకా ప్రయత్నించారు. మానవులకు మార్గదర్శిగా హేతువాదం చేయూతనిస్తోందని, మూఢనమ్మకాలతో సతమతమవుతున్న వారికి వెలుగుచూపుతోందని వెంకటాద్రి బలంగా నమ్మారు. ప్రశ్నించే వారంతా హేతువులను కోరుతున్నట్లేనని, దీనికి ఒక మతం ఉండదని చెబుతారు. కనిపించని దేవుడికంటే కనిపించే సాటి మనిషిని ప్రేమించమని చెప్పే రావిపూడి.. దాదాపు 80 పుస్తకాలు రాశారు. నాస్తికత్వం, ర్యాడికల్ హ్యూమనిజం, హేతువాదం, మత తత్వం, మానవాదుల మీద ప్రధానంగా రాసిన పుస్తకాలలో కొన్ని విమర్శలకు గురయ్యారు. మరికొన్ని ప్రజలకు దగ్గరయ్యాయి. ఎంఎన్ రాయ్ భావాలకు ఆకర్షితులైన రావిపూడి కొన్నాళ్లు ర్యాడికల్ డెమోక్రటిక్ పార్టీలోచేరారు. కొన్నాళ్లు రాజకీ యాల్లోనూ ఉన్నారు. దాదాపు నాలుగు దశాబ్దాలు నాగండ్ల సర్పంచ్‌గా పనిచేశారు.

## రెండు నెలల్లో విశాఖకు

# రాజధాని తరలింపు



శనివారం ఐటీ ఇన్ఫినిటీ సదస్సులో మాట్లాడుతున్న మంత్రి అమర్నాథ్

## బీచ్ ఐటీ డెస్టినీగా విశాఖ

### ఇన్ఫినిటీ సదస్సులో మంత్రి అమర్నాథ్ వెల్లడి

**విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త :** సరిగ్గా వచ్చే రెండు నెలల్లో విశాఖకు రాజధాని తరలిరానున్నదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. ఐటీ ఇన్ఫినిటీ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అమర్నాథ్ మాట్లాడుతూ రానున్న మూడు నెలల్లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుతో పాటు జి 20వంటి అనేక ప్రతిష్టాత్మకమైన సదస్సులు విశాఖ క్యాపిటల్ సిటీలో జరగబోతున్నాయని ఆయన చెప్పారు. విశాఖ బీచ్ ఐటీ డెస్టినీగా విశాఖ రూపు దిద్దుకోబోతోందని అని చెప్పారు. ఇప్పటికే రాండ్‌స్టెడ్ పనులు ప్రారంభమయ్యాయని విప్రో ఐబీఎంవంటి ఐటీ దిగ్గజాలు త్వరలోనే విశాఖ నుంచి కార్యకలాపాలు ప్రారంభించనున్నాయని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. 14వేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఆదాని డేటా సెంటర్‌కు మరొక పది, పదిహేను రోజుల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని మంత్రి అమర్నాథ్ వివరించారు. పక్క రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్ వెనకబడిపోయి ఉందన్న ప్రచారం సరికాదని అమర్నాథ్ అన్నారు. హైదరాబాద్‌లో 30 సంవత్సరాల కిందటే ఐటీ పరిశ్రమలకు బీజం పడిందని, రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఐటీ రంగానికి ప్రాధాన్యత పెరిగిందని జనార్ధన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి శంకుస్థాపన జరిగిందని చెప్పారు. అప్పటినుంచి హైదరాబాద్‌లో ఐటీ పరిశ్రమల అభివృద్ధి చెందామని ఆయన చెప్పారు.

హైదరాబాదు నుంచి విడిపోయి బయటకు వచ్చిన ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ పరిశ్రమ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుందని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఐటీ రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్లో ఐటి ఉద్యోగులకు కొరతలేదని తెలంగాణలో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులలో 10శాతం మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారేనని ఆయన తెలిపారు. అమెరికాల్లో పనిచే స్తున్న ఐటీ ఉద్యోగుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉద్యోగుల పాత్ర కీలకంగా ఉందని అమర్నాథ్ వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఐటీ ఉద్యోగులు 11 నెలలకు దాటి ఏ కంపెనీలోనూ స్థిరంగా పనిచేయడం లేదని అధిక జీతాలు వచ్చే కొత్త కంపెనీలను వారు వెతుక్కుంటున్నారని ఆయన చెప్పారు. కోవిడ్‌కి ముందు కోవిడ్ తర్వాత ఐటీ రంగంలో గణనీయమైన మార్పులు వచ్చాయని అమర్నాథ్ చెప్పారు. ఏపీ ఇన్నోవేషన్ ≫2

# జివిఎలో పదోస్థానం

## ఆహార ఉత్పత్తులద్వారా 18.94% ఆదాయం

### ఫార్మా రంగంనుంచి 18.16%

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థూల విలువ జోడింపు(జీవీఏ)లో రాష్ట్ర మెరుగైన స్థానంలో ఉంది. గణనీయ అభివృద్ధి సాధించకున్నా 3.48 శాతం వాటాతో రాష్ట్రం ముందు వరుసలోనే ఉంది. ప్రస్తుతం రాష్ట్రం 10వ స్థానంలో ఉందని జాతీయ గణాంకశాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కిరణ్‌కుమార్ వెల్లడించారు. గుజరాత్,(15.28 శాతం). మహా(14,53శాతం), కర్ణాటక (7.16 శాతం), ఉత్తర ప్రదేశ్ (5.5శాతం)తో మొదటి అయిదు స్థానంల ఉన్నాయి. తెలంగాణా 3.87శాతం వాటతో 8వ స్థానంలో నిలిచింది. ఎపీ ఆదాయంలో ఆహార ఉత్పత్తుల ద్వారా 18.94శాతం, ఫార్మారంగం ద్వారా 18.16 శాతం, నాన్ మెటాలిక్ పరిశ్రమ వాటా 16.99 శాతం, బేసిక్ మెటల్ 8.39 శాతం, రసాయనాలు, ఉత్పత్తుల ద్వారా 7.57శాతం, కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ 2.58శాతం, మోటార్ వాహనాల రంగం వాటా 2,54శాతం, కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ 2,58శాతం, మోటార్ వాహనాల రంగం వాటా 2.54 శాతంగా ఉంది, తెలంగాణాకు ఫార్మారంగం ద్వారా అత్యధికంగా 32,47శాతం ఆదాయం ఉంది. పరిశ్రమల నుంచి వార్షిక దేటా సేకరణ, ఏఎస్ఊ పోర్టల్‌లో నేరుగా రిటర్న్‌లను దాఖలు చేయడంతో పారిశ్రామిక వర్గాలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికి రాష్ట్ర స్థాయి రౌండ్ టెబుల్ సమావేశం విజయవాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి సేవా రంగానికి సంబంధించిన ప్రగతిని అంచనా వేయడానికి వార్షిక సర్వే నిర్వహిస్తామన్నారు.

సేవారంగంలో ప్రగతిని అంచనా వేయడానిఆకి వార్షిక గణాంకాలను సేకరిస్తామన్నారు. ఈ రంగం ద్వారా ఎంత మందికి ఉపాధి లభిస్తోంది, వారి ఆదాయ, వ్యయాలు స్థిర మూలధనం వంటి వివరాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రంలో 3800 యూనిట్లు నుంచి సేకరించిన సమాచారంతో నివేదికను కేంద్రానికి పంపామన్నారు.

కేంద్ర, రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి, స్థూల విలువ జోడింపు (జివిఎ). నికర విలువ. జోడింపు, ఉత్పాదక రంగం ద్వారా ఆదాయం, ఉపాది అంచనాలను తెలుసుకునేందుకు వార్షిక సర్వే నిర్వహిస్తామని వివరించారు. పారిశ్రామిక రంగ అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులుపై అంచనాలు వేయడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుందని వివరించారు.

## కాచిగూడ-తిరుపతి మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 21 ప్రభాతవార్త:** .ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కాచిగూడ-తిరుపతి-కాచిగూడల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07797 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 22న ఆదివారం రాత్రి 10:30 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, జడ్చర్ల 11:52/53, మహబూబ్‌నగర్ అర్ధరాత్రి 12:05/07, వనపర్తి రోడ్ 12:40/41, గద్వాల 01:00/01, కర్నూలు 02:40/42, ద్రోణాచలం (డోన్) తెల్లవారుజామున 4:05/10, గుత్తి 5:03/04, తాడిపత్రి 05:49/50, ఎర్రగుంట్ల 06:49/50, కడప 07:13/15, రాజంపేట 7:58/08:00, రేణిగుంట 08:53/55, తిరుపతికు సోమవారం ఉదయం 9:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07798 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 23 సోమవారం సాయంత్రం 4:35గంటలకు బయల్దేరి, రేణిగుంట 5:00/02, రాజంపేట 6:00/01, కడప 18:43/45, ఎర్రగుంట్ల 07:18/20, తాడిపత్రి రాత్రి 08:19/20, గుత్తి 9:23/25, ద్రోణాచలం (డోన్) 11:10/15, కర్నూలు అర్ధరాత్రి 12:25/27, గద్వాల 01:30/31, వనపర్తి రోడ్ 01:55/56, మహబూబ్‌నగర్ 02:50/52, జడ్చర్ల 3:10/11, కాచిగూడకు మంగళవారం ఉదయం 6:00 గంటలకు చేరుకుంటుంది.

## ప్రణాళికాబద్ధంగా

# ఆదాయం పెంపు

### ఉత్తరాంధ్ర, రాయలసీమ కరవు నివారణ ప్రాజెక్టులు వేగంగా అమలు

### అవినీతిరహితంగా సంక్షేమ కార్యక్రమాలు: సిఎం జగన్

**విజయవాడ.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధి ఆదాయవనరుల పెంచుకోవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఆయా ఆదాయాన్నిచ్చే శాఖల్లో నిలిచిన రెవెన్యూను సాధించే దిశలో అధికారులు ప్రణాళికయుతంగా ముందుకు వెళ్లాలన్నారు. సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, .రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చినవాగ్దానాలను అనుసరించి నవరత్నాలను అమలు చేస్తున్న క్రమంలో ఆదాయవనరులను వృద్ధి చేసుకోవాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వానికి ఆదాయాన్ని తీసుకుని వచ్చే దిశలో ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆదాయాన్నిచ్చే ప్రతిరంగంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఎక్కడ అవినీతి జరిగినట్లు సమాచారం అందినా ఆదిశలో స్పందించి ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తుందన్నారు. సంక్షేమ కార్యక్రమాలను అవినీతికి తావులేకుండా పారదర్శకతతో అమలు చేస్తున్నామన్నారు. అవినీతి తలెత్తకుండా ప్రత్యేక కాల్ సెంటరును ఏర్పాటు చేసి, బాధితులు నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించామన్నారు. అవినీతి నిరోధం కోసం అందుబాటులోకి వచ్చిన 14400టోల్ ఫ్రీ నెంబరును మరింతగా ప్రజలు వినియోగించుకో వాలన్నారు. ఈ కాల్‌సెంటరు వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారం అవుతుందన్నారు. అధికారులనుంచి ఫిర్యాదులు, వాటి పరిష్కారంపై ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలన్నారు. ఆదాయ వనరుల పెంపుకు సంబంధించి ఆయా ప్రభుత్వశాఖలు తీసుకుంటున్న చర్యలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బొగ్గు గనుల నిర్వాహణ విషయంలో ఏపీఎండిసీ టెండర్లు దక్కించుకున్న జార్ఖండ్, బ్రహ్మదిహ కోల్‌మైన, మధ్యప్రదేశ్‌లోని సౌత్ బొగ్గుగనుల నిర్వాహణ, మైనింగ్ కార్యకలాపాలను నిర్ణీతగడువు లోగా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రానికి ఆదాయం వచ్చే మైనింగ్ కార్యకలపాలపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎర్రచందనం నిల్వలను విక్రయించేందుకు కేంద్రం నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. వివిధశాఖల అధికారుల పలు అభివృద్ధి పనుల ప్రగతితో సహా పలు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ≫2

## మూడంచెల నిఘా ఉన్నా

# వైఫల్యమెందుకు?

### టిటిడిని కలవరపరుస్తున్న డ్రోన్ కెమెరా చిత్రీకరణ కలకలం

### కొండ భద్రతపై నమ్మకం సన్నగిల్లిందా?



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కొండపై నిత్యం చేరుకుంటున్న లక్షమంది భక్తులు...రోజుకు 70వేల మందికి ఏడుకొండలస్వామి దర్శనం....వీరందరీ భద్రతకు నిరంతరం 1200కుపైగా సిసికెమెరాలు.... 3వేల మంది వరకు ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి, పోలీసు, ఏఆర్ విభాగాలతోబాటు ప్రత్యేకించి ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిఘా భద్రత విభాగం సిబ్బంది సప్తగిరులపై భద్రతపరంగా పర్యవేక్షణ ఉంటుంది. ఇంకా ఒక్కమాటలో చెప్పాలంటే దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులు కాలినడకన గానీ, రోడ్డుమార్గంలోగానీ కొండకు రావడానికి ముందు అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రంలో మరింత నిశిత తనిఖీలు, లగేజీ స్కానింగ్ చేసిన తరువాత అనుమతిస్తుంటారు. మరీ నిషేధిత వస్తువులు ఏవైనా ఉన్నా, చివరకు భక్తులజేబుల్లోని అగ్గిపెట్టెఉన్నా క్రిందపడేస్తారు. ఇలా ఎంతో పటిష్టంగా, పకడ్బందీగా మూడంచెల నిఘాలో దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంతోబాటు కొండంతా నిశితంగా డేగకళ్లతో పహారా కాస్తుంటారు. ఇంకా ప్రత్యేకంగా చెప్పాలంటే అత్యవసర సమయంలో, చీమచిటుక్కుమన్నా క్షణాల్లో అగమేఘాల మీద రంగంలోకి దిగే "ఆక్టోపస్"బలగాలు పూర్తిగా తిరుమల జల్లెడపడుతుంటారు.

తరచూ మాక్‌డ్రిల్స్‌తో కొండపై భక్తుల భద్రతలో అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరిస్తుంటారు. మరీ వీరందరి పనితీరుపై సాంకేతక పరంగా పర్యవేక్షణకు 1200 వరకు అత్యాధునిక కెమెరాల కళ్లతో అలిపిరి టోల్‌గేట్ నుంచి ఆనందనిలయం వరకు ఏమి జరుగుతుందో నిశితంగా గమనిస్తూ సమాచారం అందుకునేందుకు సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూమ్ వ్యవస్థ పనిచేస్తోంది. అయితే సిసికెమెరాల పైభాగంలో డ్రోన్ ఎగిరిచిత్రీకరించినా కెమెరా కంటికి చిక్కదనేది భద్రత వర్గాల కథనం. ప్రత్యేకించి శేషాచలం కొండల్లో తిరుమల క్షేత్రంమొత్తం "నో ఫ్లయింగ్ జోన్"గా అమలుచేస్తున్నారు. ఇంత పకడ్బందీగా తిరుమలపై క్షణక్షణం నిఘా ఉన్నా భక్తుల ముసుగులో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఎప్పుడో ఓ డ్రోన్‌ను తిరుమలకొండపై వినియోగించి బేడి ఆంజనేయస్వామి ఆలయంవద్ద నుంచి గోవిందుడు కొలువైన ఆలయం ≫2



శనివారం ఐటీ ఇన్ఫినిటీ సదస్సులో మంత్రి అమర్నాథ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

# రాజధాని తరలింపు

≫ సొసైటీ ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో 30 స్టార్టప్ కంపెనీలను విశాఖలో నెలకొల్పే అవకాశం లభించిందని చెప్పారు. యాపిల్ ఫోనులో వాడే సెన్సార్లు, లెన్స్‌ల తయారీ కర్మగారాన్ని ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేసే అవకాశం ఉందని అన్నారు. ఈ విషయమై యాపిల్ యాజమాన్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరుపుతోందని ఆయన తెలిపారు. ఇలా ఉండగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చొరవతో 15వేల డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేశామని దేశంలోని వివిధ ఐటీ కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులు ఇక్కడి నుంచే తమ కార్యకాలపాలు కొనసాగిస్తున్నారని అమర్నాధ్ తెలియజేశారు. రాష్ట్రంలో 175 స్కిల్ హబ్స్ ఏర్పాటు చేశామని ఆంధ్రా యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ సర్టిఫికేట్ కోర్సులను కూడా ప్రవేశపెట్టిందని చెప్పారు.

# ఉపాధిలో ముందంజ

≫మన్నారు. చేనేత రంగానికి సంబంధించి గత ఏడేళ్ల బకాయిలు సుమారు రు.1300కోట్లను ఈ ఏడాది చెల్లించనున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ఉత్పత్తులైన నూలును ఫ్యాబ్రిక్‌గా మార్చడం, గార్మెంట్స్, గ్లోబల్ టెక్స్‌టైల్ రంగంలో గమ్యస్థానం మార్చడంపై ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. వస్త్రాల తయారీలో సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనాసంస్థలను, శిక్షణతోపాటు పరిశ్రమలతో సమన్వయం చేసుకోవడానికి తగిన ఆర్థిక, మౌలిక సదుపాయాలు, ఇతర ప్రోత్సాహక విధానాలతో కేంద్రప్రభుత్వ పథకాల ద్వారా అభివృద్ధి చేయనున్నారు. వస్త్ర తయారీరంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలిపేలా మౌళిక సదుపాయాలు అందజేయడంతో పాటు టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటుకు ముందుకు వచ్చేవారికి 50% రాయితీ అందించనున్నారు. దిగుమతి, ఎగుమతులతో సహా పోర్టులకు సమీపంలో కారిడార్ల ద్వారా రవాణా సంబంధిత అంశాలను అనుసంధానం చేసి సహకరించనున్నారు.

సహజ వనరులను వినియోగించుకుంటూ ఎటువంటి సవాళ్లనైనా స్వీకరించడానికి ప్రభుత్వం సన్నద్ధమై ఉంది. నైపుణ్య చేనేత కళాకారుల విలువ పెంచుతామని, మార్కెటింగ్, బ్రాండింగ్‌కు అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ముందుంటుందని, చేనేత రంగతానికి ప్రభుత్వం అన్ని విధాల బాసటగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి అనుగుణంగా పలు విప్ల్లవాత్మకచర్యలు, సంస్కరణలను చేపడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

నూతన పారి శ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత,పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించాలన్నారు.ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక భద్రత కోసం ప్రత్యేక విధానాన్ని అమలులోకి తీసుకుని రావాలని.ఏడాదికి రెండు సార్లు కాంప్లియన్స్ నివేదికలు,నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అమలు చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.



భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకుంటున్న కేంద్ర మంత్రి చౌహాన్

# సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న కేంద్రమంత్రి

**పుట్టపర్తిటౌన్, జనవరి 21, ప్రభాతవార్త:** కేంద్ర టెలి కమ్యునికేషన్ శాఖ మంత్రి దేవాన్ష్ చౌహాన్ శ్రీసత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ అతిథి గృహంకు కేంద్ర మంత్రి విచ్చేయగా, ఆయనకు స్థానిక బిజెపి నాయకులు స్వాగతం పలికారు. శనివారం ఉదయం ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభా మండపంలో గల సత్యసాయి బాబా మహాసమాధిని కేంద్రమంత్రి చౌహాన్ జిల్లా స్థాయి నాయకులతో కలసి ప్రత్యేకంగా దర్శించుకున్నారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, కేంద్ర మంత్రి చౌహాన్‌కు ప్రశాంతి నిలయంలో స్వాగతం పలికారు. అనంతరం సాయికుల్వంత్ సభామందిరంలో కేంద్ర మంత్రి రత్నాకర్‌తో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, పుట్టపర్తి డిఎస్‌పి యశ్వంత్‌లు కేంద్ర మంత్రికి పుష్పగుచ్చాలు అందించిన ఘనంగా స్వాగతం పలికారు.

# వైఫల్యమెందుకు?

≫ పైభాగం, మహద్వారం గోపురం, పడికావలి గోపురం, ధ్వజస్తంభం, ఆనందనిలయం, ఆలయానికి వెనుకవైపు పడమరభాగంలో శంఖుచక్రనామాలు ఉన్న నీటిఫౌంటైన్ వరకు పూర్తిగా చిత్రీకరించారు. దీనికి సమీపంలోనే లడ్డూవితరణశాల కూడా ఉంది. అయితే డ్రోన్‌చిత్రీకరించిన వ్యక్తులు అటుగా వెళ్లలేదనే విషయం తెలుస్తోంది. మొత్తంమీద తిరుమలకొండపై తరచూ అన్యమతప్రచార పుస్తకాలు,అన్యమత ప్రతిమలు,లోగోస్టిక్కర్‌లతో వాహనాలు కనిపిస్తున్న నేపథ్యంలో తాజాగా డ్రోన్ వినియోగించి ఆలయం పరిసరాలు చిత్రీకరించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడం సంచలనంగా మారింది. ఈ వీడియో టిటిడి ఉన్నతాధికారులనేగాక మొత్తం భద్రత వ్యవస్థ పనితీరును ప్రశ్నించేలా హల్‌చల్ చేస్తూ కలకలం రేపుతోంది, కరోనా తగ్గుముఖం తరువాత గత ఏడాది మార్చినెల నుంచి భక్తుల రద్దీ పెరిగింది. రెండేళ్లముందు డ్రోన్ చిత్రీకరించారా?అనే ప్రశ్నలు కూడా టిటిడి భద్రత వర్గాల్లోనే వ్యక్తమవుతున్నాయి.

**డ్రోన్‌చిత్రీకరణ భద్రత డొల్లతనమేనా!:**

ప్రపంచంలోనే అత్యంత ముఖ్యమైన హిందూ ఆలయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి ఎన్నోఏళ్ళ క్రిందట నుంచి ముప్పు ఉందనే హెచ్చరికలు కేంద్ర నిఘావర్గాలు చేస్తూనే ఉన్నాయి. దేశంలో ఎక్కడ ఎలాంటి చిన్న అలజడి జరిగినా దానిప్రభావం తిరుమలపై చూపుతుందనే అనుమానంతో ముందుజాగ్రత్తగా భద్రత వ్యవస్థలు, విభాగాలు అప్రమత్తమవుతాయి. క్షణాల్లో నిశిత తనిఖీలు, భక్తుల రద్దీ ఉండే ఆర్టీసి బస్టాండు, పిఎసిలు, సిఆర్ఓ, రాంభగీచా ప్రాంతాలు, ఆలయం పరిసరాలు, ఆస్థానమండపం, పద్మావతి అతిధిగృహాల ప్రాంతాలు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు తదితర చోట్ల మొత్తం భద్రత బలగాలు, ఆక్టోపస్ దళాలు రంగంలోకి దిగేస్తాయి. దీంతో ఎక్కడా ఎలాంటి ఆపదలేదని తెలుసుకున్న తరువాత వెనక్కుమళ్లుతుంటాయి. అలాంటిది ఇప్పుడు ఓ డ్రోన్ ఆలయపైభాగాన్ని చిత్రీకరించడం, ఆ వీడియోలు రెండు రోజులుగా సామాజికమాధ్యమాల్లో వెలుగుచూడటంతో తిరుమల భద్రతపై మరోసారి కలవరపడుతున్నారు.పోలీసుశాఖ పరంగా జిల్లా ఎస్‌పి పర్యవేక్షణలో తిరుమలకే ప్రత్యేకంగా అదనపు ఎస్పీ, డిఎస్పీ, సిఐలు, ఎస్ఐలు, పోలీసులు సుమారు 200మంది వరకు ఉంటారు. ఇక ప్రత్యేకంగా ఆలయం పరిసరాలు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు అంతా ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి బలగాల నిఘాలో ఉంటాయి.

ఆలయానికి నాలుగువైపులా అత్యాధునిక సిసి కెమెరాల వ్యవస్థ, ఇంకా రక్షణకుటీరాల్లో షిఫ్టుల వారీగా ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి బలగాలు మొహరించి ఉంటారు. వీరంతా నిరంతరం డేగకళ్లతో ఎటువైపు నుంచి ఎవరు వస్తున్నారు, వెళుతున్నారు, చేతుల్లో భారీ వస్తువులు, అత్యాధునిక పరికరాలు కలిగి వున్నారా?అనేది గమనించాలి. పైగా సిసికెమెరాల నిఘాలో సమాచారం గుర్తించాలి. కానీ నిఘావ్యవస్థ కూడా చిన్నచిన్న తప్పిదాలతో ఉదాసీనంగా వ్యవహరిస్తుందనడానికి డ్రోన్ కెమెరా చిత్రీకరణ నిదర్శనం. ఇంతవరకు బాగానే ఉన్నా ఆలయంలోపల పరిసరాలు కూడా డ్రోన్‌లో చిత్రీకరించారంటే ఎంతవరకు భద్రత వ్యవస్థ అప్రమత్తంగా ఉందనేది లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. దీనిపై చేతులుకాలాక ఆకులుపట్టుకున్న చందంగా సామాజిక మాధ్యమాల్లో డ్రోన్‌తో చిత్రీకరణ వీడియో హల్‌చల్‌తో టిటిడివర్గాలు కలవరపడుతుండటం కొసమెరుపు. తరచూ ఆలయంలోపల స్వామివారి హుండీలో కానుకలకు కన్నంవేయడం, జేబుదొంగల సంచారం వంటివి కూడా వెలుగుచూస్తుంటాయి.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:21/01/23

DAY - SINGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 123164
2nd Prize Rs.7000/- 17262
3rd Prize Rs.3500/-
00016 01817 22776 29823 40023
51402 57240 82876 86713 91912
4th Prize Rs.200/-
0140 0275 0692 0971 1780 2571 4569
6228 6376 9814
5th Prize Rs.100/-
0294 0449 0753 1469 3052 5074 7022
8153 8697 9830
6th Prize Rs.50/-
0018 2363 4482 5176 6973 7949 9226
0072 2392 4607 5237 7045 8008 9309
0176 2574 4657 5260 7096 8137 9369
0198 2586 4731 5370 7186 8252 9526
0435 2649 4748 5437 7192 8396 9555
0671 2910 4794 5683 7333 8433 9664
0788 3046 4839 5931 7434 8490 9745
1163 3442 4841 6064 7453 8618 9771
1413 3499 4869 6127 7620 8681 9946
1819 3650 4937 6188 7624 8723 9947
1847 3681 4943 6214 7769 8736
1856 3998 4945 6361 7772 8852
2018 4061 5012 6554 7790 8856
2126 4234 5119 6583 7851 8963
2361 4340 5120 6907 7857 9143

DAY - KUIL SERIES Dr No:170
1st Prize Rs.100000/- 841592
2nd Prize Rs.7000/- 17367
3rd Prize Rs.3500/-
08277 14616 24747 37668 39798
41367 59698 72919 86708 87746
4th Prize Rs.200/-
1323 1955 4455 4600 6036 7515 8273
9112 9570 9638
5th Prize Rs.100/-
0053 1402 3200 3541 4413 5140 5586
7194 8219 8975
6th Prize Rs.50/-
0082 1477 2972 4231 5804 7411 8914
0195 1489 3053 4485 5854 7507 8989
0226 1572 3102 4767 6053 7796 9040
0316 1620 3220 4803 6199 7835 9117
0469 1628 3245 4836 6210 7865 9262
0473 1671 3311 4893 6333 7872 9280
0610 1965 3366 4926 6532 8146 9290
0700 1998 3524 4944 6535 8152 9614
0743 2124 3704 4991 6789 8173 9618
1008 2396 3718 4998 6942 8276 9787
1231 2402 3767 5234 6953 8331
1366 2510 3837 5427 7007 8700
1432 2725 3867 5577 7085 8754
1440 2806 3959 5693 7329 8825
1451 2837 4140 5742 7358 8909

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:21/01/23

DAY - ROSA SERIES Dr No:170
1st Prize Rs.100000/- 568347
2nd Prize Rs.7000/- 16624
3rd Prize Rs.3500/-
05492 18967 40635 43706 48291
58457 76195 81220 91494 97214
4th Prize Rs.200/-
1068 1647 2699 3487 5485 5722 5864
5871 6379 9379
5th Prize Rs.100/-
1152 1171 1294 1909 2707 3251 4560
8068 8978 9135
6th Prize Rs.50/-
0028 2658 3667 4671 6696 7872 8902
0126 2743 3727 4919 6776 7910 9152
0457 2825 3886 4997 6781 7950 9156
0698 2928 4075 5038 6800 7999 9250
0795 3018 4078 5056 6970 8128 9291
0878 3102 4331 5066 6980 8140 9460
0910 3120 4345 5199 7112 8383 9568
0916 3138 4350 5225 7203 8413 9693
1340 3233 4361 5460 7219 8517 9746
1563 3255 4394 5697 7238 8590 9973
1625 3312 4404 5800 7328 8593
1845 3465 4445 6088 7373 8668
2020 3534 4534 6103 7460 8677
2439 3601 4609 6314 7714 8745
2492 3607 4651 6689 7749 8801

DAY - DEAR SERIES Dr No:170
1st Prize Rs.100000/- 948926
2nd Prize Rs.7000/- 86772
3rd Prize Rs.3500/-
06338 07627 33087 35208 40871
41821 50880 68951 72208 87047
4th Prize Rs.200/-
0041 0886 3197 3540 4590 6718 7375
8346 8993 9060
5th Prize Rs.100/-
1492 1622 2829 3065 4968 5870 6442
6646 8067 9700
6th Prize Rs.50/-
0057 1592 3466 4642 5393 7137 8566
0090 1649 3582 4828 5805 7198 8679
0154 1813 3589 4837 5955 7289 8749
0165 1861 3967 4839 6003 7316 8791
0242 1979 4052 4855 6093 7418 8825
0280 2004 4059 4877 6128 7504 8888
0295 2011 4069 4882 6351 7534 8923
0325 2176 4111 4906 6481 7579 9169
0430 2282 4122 5015 6521 7607 9598
0492 2345 4193 5059 6743 7843 9614
0595 2427 4268 5087 6856 8073
0736 2474 4283 5263 6919 8110
1207 2768 4377 5296 6941 8156
1340 3217 4523 5325 7005 8210
1371 3294 4585 5341 7050 8220

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:21/01/23

DAY - THANGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 392385
2nd Prize Rs.7000/- 23803
3rd Prize Rs.3500/-
03161 13058 28430 31658 36898
40030 75027 83863 92403 93521
4th Prize Rs.200/-
0320 1078 2577 3697 4124 4278 4907
7553 7915 9623
5th Prize Rs.100/-
0910 1962 2134 3047 3733 6374 7465
8170 8589 8621
6th Prize Rs.50/-
0013 1619 2665 4167 5546 7133 8826
0171 1825 3141 4284 5697 7318 8840
0195 1882 3302 4370 5720 7329 9101
0249 1934 3392 4473 5785 7364 9180
0279 1943 3395 4474 5838 7382 9187
0299 1955 3593 4682 5988 7489 9374
0667 2068 3611 4690 6053 7504 9460
0748 2074 3613 4741 6056 7614 9614
0774 2116 3627 4747 6103 7674 9629
1159 2207 3763 4882 6157 8064 9846
1230 2268 3845 5035 6341 8091
1259 2334 3997 5303 6807 8524
1552 2335 4067 5308 6987 8532
1589 2465 4075 5371 7079 8636
1602 2573 4125 5451 7126 8692

DAY - VAIRAM SERIES Dr No:29
1st Prize Rs.50000/- 827914
2nd Prize Rs.7000/- 24023
3rd Prize Rs.3500/-
24520 40336 41411 42404 47504
71178 79454 80620 86191 89475
4th Prize Rs.200/-
0617 2220 2942 3358 5393 5551 6834
7971 9395 9712
5th Prize Rs.100/-
0063 0567 0971 3549 4494 4501 5111
6861 7296 9662
6th Prize Rs.50/-
0367 2050 3660 5417 6721 7721 9307
0576 2252 3673 5479 6723 7785 9357
0803 2269 3800 5601 6897 7888 9379
0876 2364 3871 5625 6904 7914 9400
0912 2369 3920 5743 6923 8032 9438
1146 2567 3923 5787 6966 8060 9683
1172 2829 4100 5914 6967 8165 9864
1371 3075 4243 5925 6995 8385 9890
1389 3104 4390 6047 7131 8421 9930
1500 3112 4442 6127 7359 8475 9959
1590 3136 4528 6524 7404 8578
1797 3202 4848 6555 7472 8608
1824 3485 5099 6613 7476 8802
1867 3582 5183 6637 7520 8945
2028 3609 5338 6666 7671 9055

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:21/01/23

DAY - NALLANERAM SERIES Dr No:170
1st Prize Rs.50000/- 711781
2nd Prize Rs.7000/- 40913
3rd Prize Rs.3500/-
03996 18765 22718 26421 29546
53940 60740 61647 88878 95482
4th Prize Rs.200/-
1616 3593 3792 3804 4234 4429 4939
6439 8826 9053
5th Prize Rs.100/-
0193 0492 1821 1941 3035 3419 5194
5213 6229 8127
6th Prize Rs.50/-
0139 1747 2987 4400 6097 8033 9313
0535 1782 3077 4519 6664 8095 9335
0601 1796 3107 4709 6678 8135 9342
0695 1824 3119 4781 7033 8153 9431
0719 1872 3160 4837 7115 8154 9489
0772 1999 3333 4875 7341 8230 9590
0833 2079 3367 4964 7376 8509 9623
0939 2172 3410 4982 7410 8563 9656
0942 2238 3504 5330 7412 8570 9760
1042 2351 3512 5345 7515 8718 9975
1147 2404 3789 5549 7552 8757
1208 2527 3831 5924 7668 8791
1281 2746 3911 6054 7728 8897
1347 2783 4000 6067 7756 9014
1638 2788 4086 6086 7971 9283

DAY - MANI SERIES Dr No:29
1st Prize Rs.50000/- 946760
2nd Prize Rs.7000/- 98264
3rd Prize Rs.3500/-
11007 11698 30058 32088 32742
34118 49444 74733 80935 82338
4th Prize Rs.200/-
2034 2614 3675 4536 4918 5965 6916
7608 7803 8391
5th Prize Rs.100/-
0217 0653 2164 2256 3689 4766 6895
7177 8058 9797
6th Prize Rs.50/-
0002 1942 3087 4822 6788 8035 9163
0187 1994 3213 4840 6792 8247 9179
0249 2292 3229 4911 6853 8615 9268
0741 2299 3330 4931 6899 8657 9504
0751 2301 3353 4999 6917 8698 9665
1139 2365 3433 5135 6994 8770 9740
1215 2385 3522 5148 7046 8796 9896
1265 2405 3747 5344 7184 8825 9932
1338 2413 3922 6142 7354 8918 9945
1352 2515 3989 6191 7493 8921 9968
1376 2643 4348 6341 7633 8962
1408 2655 4564 6400 7681 9039
1770 2815 4740 6469 7781 9048
1844 2816 4755 6708 7792 9088
1929 2909 4770 6722 7919 9120

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:21/01/23

DAY - KUMARAN SERIES Dr No:170
1st Prize Rs.50000/- 739534
2nd Prize Rs.7000/- 27362
3rd Prize Rs.3500/-
18821 27445 31050 33032 39605
65217 73510 76778 81967 89450
4th Prize Rs.200/-
0196 0651 1466 1806 3351 4445 5075
5701 6089 9246
5th Prize Rs.100/-
1042 2594 4842 5629 7035 7202 8065
8329 8912 9371
6th Prize Rs.50/-
0111 2217 3629 4904 5933 6834 8724
0154 2228 3821 4930 6015 6847 8887
0382 2325 4071 4974 6046 7366 8925
0554 2377 4222 5011 6158 7518 9045
0714 2394 4267 5021 6268 7554 9163
0738 2400 4388 5125 6435 7760 9319
0975 2678 4496 5163 6451 7897 9379
1329 2699 4532 5196 6453 8059 9381
1340 2738 4560 5258 6566 8156 9881
1714 3148 4664 5283 6583 8213 9910
1850 3149 4708 5296 6603 8279
1912 3196 4711 5444 6605 8348
2016 3292 4716 5673 6616 8365
2156 3331 4768 5744 6642 8490
2181 3359 4779 5895 6657 8658

DAY - VISHNU SERIES Dr No:170
1st Prize Rs.50000/- 532666
2nd Prize Rs.7000/- 37667
3rd Prize Rs.3500/-
16404 26582 44763 47257 49571
75361 79470 83832 87120 90558
4th Prize Rs.200/-
2124 2167 2248 4817 5580 5653 6229
6691 6946 8894
5th Prize Rs.100/-
0854 2171 3203 3294 3994 4643 6650
7286 7306 7654
6th Prize Rs.50/-
0029 1362 2707 3779 6435 8335 9330
0038 1615 2731 3811 6445 8356 9539
0061 1755 2732 4048 6548 8478 9753
0259 1768 2914 4133 6559 8479 9754
0337 1811 2934 4559 6661 8514 9794
0373 1848 3005 4574 6681 8521 9797
0379 1920 3019 4693 7008 8564 9873
0676 2232 3074 4768 7067 8644 9906
0715 2250 3078 4877 7412 8711 9907
0765 2298 3139 5402 7672 8764 9998
0883 2325 3304 5607 7918 8836
1000 2478 3331 5694 8002 9032
1155 2569 3577 5913 8042 9061
1170 2639 3608 6128 8069 9148
1333 2701 3750 6258 8274 9244

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:21/01/23

SWARNALAXMI SERIES Dr No:170
1st Prize Rs.50000/- 657639
2nd Prize Rs.7000/- 81128
3rd Prize Rs.3500/-
13672 24319 35191 46407 57206
57921 68622 79741 81544 92600
4th Prize Rs.200/-
0874 1258 2275 2995 3001 4133 8853
9194 9265 9376
5th Prize Rs.100/-
0151 4212 5005 5465 6087 6112 7122
7364 7507 7972
6th Prize Rs.50/-
0140 1415 3341 4360 6292 7552 8964
0310 1536 3392 4377 6381 7558 9095
0422 1711 3438 4434 6649 7670 9122
0461 1715 3449 4584 6779 7673 9255
0496 1767 3535 4591 6809 7744 9259
0502 1876 3556 4789 6882 7890 9336
0590 1982 3612 5012 6954 7958 9478
0637 2125 3712 5358 7037 8184 9597
0802 2276 3796 5475 7086 8219 9861
0804 2278 3893 5560 7139 8308 9938
0960 2322 4016 5607 7194 8431
0968 2681 4051 5618 7197 8541
1047 2809 4062 5710 7222 8696
1262 3229 4179 5784 7319 8743
1271 3284 4257 5926 7486 8842

DAY - LION SERIES Dr No:29
1st Prize Rs.50000/- 967134
2nd Prize Rs.7000/- 78891
3rd Prize Rs.3500/-
12902 23880 34289 45256 56538
67353 67796 78503 89542 91551
4th Prize Rs.200/-
0470 0744 0776 2024 2475 3971 6416
7903 9017 9863
5th Prize Rs.100/-
0861 1191 1569 1966 2666 5435 5866
7926 9547 9629
6th Prize Rs.50/-
0054 1589 3398 4806 6908 8093 9272
0163 1690 3451 5059 7168 8167 9453
0413 1895 3544 5304 7238 8183 9461
0416 1910 3552 5367 7244 8344 9499
0678 2096 3629 5558 7248 8597 9599
0721 2103 3787 5586 7271 8673 9697
0725 2112 3906 5618 7485 8874 9742
0743 2290 4128 5828 7492 8883 9787
0903 2581 4182 5850 7535 8909 9790
1070 2616 4274 5961 7587 8935 9984
1080 2665 4288 5972 7636 9032
1095 2986 4319 6030 7925 9094
1307 3227 4411 6266 7979 9138
1395 3301 4474 6524 8005 9190
1445 3378 4781 6742 8012 9266

## తెలుగు భాషలోనూ
# స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి21:** స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు రాసే అభ్యర్థులకు శుభవార్త. ఇక నుంచి అన్ని ప్రాంతీయ భాషల్లోనూ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు నిర్వహించనున్నారు. హిందీ,ఆంగ్లంతో పాటు మరో 13 భాషల్లోనూ ఎస్ఎస్‌సీ పరీక్షలు నిర్వహించనున్నారు. తెలుగు భాషలోనూ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు నిర్వహించనున్నారు. భిన్న భాషలు,భిన్న సాంప్రదాయాలున్న దేశంలో ఫెడరల్ స్ఫూర్తి ఫరిడవిల్లాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేసిన కృషికి ఫలితం దక్కింది. సిఎం కెసిఆర్ డిమాండ్ మేరకు ఇక నుంచి అన్ని ప్రాంతీయ భాషల్లో కేంద్రం పోటీ పరీక్షలు నిర్వహించనుంది. పోటీ పరీక్షలు ప్రాంతీయ భాషల్లో నిర్వహించాలని గతంలో కేంద్రాన్ని సిఎం కెసిఆర్ కోరారు. 2020,నవంబర్ 18న ప్రధాని మోడీకి సిఎం కెసిఆర్ లేఖ రాశారు. రైల్వేలు,డిఫెన్స్,బ్యాంకులు తదితర కేంద్ర ప్రభుత్వ,కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా చేపట్టే ఉద్యోగ నియామక పోటీ పరీక్షలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

కేవలం హిందీ,ఇంగ్లీష్ భాషల్లో మాత్రమే నిర్వహించడం సరికాదని,భిన్న భాషలున్న దేశంలో ఆయా రాష్ట్రాల స్థానిక భాషల్లోనే పరీక్షలు నిర్వహించి, దేశ వ్యాప్తంగా నిరుద్యోగులు నష్టపోకుండా చూడాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రధాని మోదీని చేసిన డిమాండ్‌కు కేంద్రం స్పందించింది. సిఎం కెసిఆర్ డిమాండ్ మేరకు హిందీ,ఇంగ్లీష్‌తో పాటు రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో పొందుపరిచిన అన్ని భారతీయ భాషల్లో పోటీ పరీక్షలు నిర్వహించాలని,కేంద్ర స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్ణయం తీసుకున్నది. ఈ నేపథ్యంలో సిఎం కెసిఆర్ చొరవతో కేంద్రం తీసుకున్న నిర్ణయం మేరకు,వారి వారి రాష్ట్రాల్లో జరిగే గ్రూప్ 1,2,3,ఎస్ఐ,కానిస్టేబుల్ తదితర పోటీ పరీక్షల కోసం అయ్యే ప్రిపరేషన్, ఈ నిర్ణయం ద్వారా,కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది.

## మహిళా ఉద్యోగులకు మాతృత్వపు సెలవుల్ని
# యేడాదికి పెంచిన సిక్కిం ప్రభుత్వం

**గాంగ్‌టక్, జనవరి 21:** జనాభాను పెంచేందుకు సిక్కిం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు వరాల జల్లు కురిపించింది. మాతృత్వపు సెలవులను యేడాదికి పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్ తమాంగ్ వెల్లడించారు. అంతేగాక మహిళా ఉద్యోగులు ప్రసవించిన తర్వాత యేడాదిపాటు వారి చిన్నారుల బాగోగులు చూడటానికి ఇంటి వద్ద ఓ ఆయాను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం 40 యేళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న మహిళల్ని రిక్రూట్ చేస్తామని తెలిపారు. ఆయాలకు నెలకు రూ.10 వేల చొప్పున ప్రభుత్వమే ఇస్తుందన్నారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు భారీగా పడిపోయిందని, దానిని పెంచేందుకు చర్యలు తీసుకోవాల్సిందేనని తమాంగ్ స్పష్టం చేశారు. ఒకరికంటే ఎక్కువమంది పిల్లలను కనే మహిళా ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. సిక్కింలో ప్రస్తుత జనాభా 7 లక్షలకంటే తక్కువే.

# ఆదాయం పెంపు

≫ కార్యక్రమాల అమలుపై మౌఖిక ఆదేశాలు జారీ చేసారు. .ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి అధికారులతో సిఎం జగన్ పలు పర్యాయాలు ప్రస్తావించారు. ఈ సందర్భంలో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రూ.అయిదు లక్షలలోపు ఆదాయం వున్న అందరికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు.రేషన్ బియ్యంతో సహా నిత్యావసర వస్తువులు డోర్‌డెలవరీ చేస్తున్నామన్నారు.రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్ధిక సాయం చేస్తున్నామన్నారు.పరిపాలనా వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకుని రావడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తుతున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను ఏర్పాటు చేస్తామన్నారు. అనుహ్యంగా గ్రామీణ ప్రాంత స్వరూపం మారుతుందన్నారు. ప్రజల అవసరతలకు అనుగుణంగా అన్ని సేవలు, సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు.పరిపాలనా వ్యవస్థను ప్రజల వద్దకే తీసుకుని వెళ్లామన్నారు. ప్రతి రెండువేల జనభా కలిగిన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసామన్నారు.ప్రభుత్వ పథకాలు,అన్ని రకాల సంక్షేమ సేవలను ప్రజల గడపవద్దకే తీసుకుని వెళ్ళామన్నారు.అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓగొప్ప పాలనా వ్యవస్థను సృష్టించామన్నారు. అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు. ఎన్నికల ప్రణాళిక (మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు. మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చామన్నారు.18 దిశ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి దిశ పోలీసు స్టేషన్ పరిధిలోను అత్యధికంగా మహిళా పోలీసు ఉద్యోగులనే ఏర్పాటు చేసామన్నారు.దిశ యాప్ ద్వారా ఎక్కడ మహిళలపై దాడులు,ఇబ్బందులు కలిగినట్లు సమాచారం అందితే అక్కడికి పోలీసు సిబ్బంది చేరుకుని,నేరస్తులపై చర్యలు తీసుకుంటున్నారన్నారు.కేవలం 21రోజుల వ్యవధిలో దిశచట్టం కింద స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నియంత్రించేందుకు వీలుగా నిందితులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ చట్టపరిధిలో కేసులను విచారించేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఏర్పాటు చేసామన్నారు.

ఫోరెన్సిక్ ల్యాబ్‌లతో సహా నేర నిరూపణ సాంకేతికంశాలు అందుబాటులో ఉంచామన్నారు.81వేల మంది,చేనేత కార్మికులకు రూ.24వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.82లక్షలమంది విద్యార్థులకు చేయూతగా వారి తల్లులకు అమ్మఒడి పథకం వారి బ్యాంకు ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమచేసామన్నారు.విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీఎంబర్సు మెంటుగా జమచేసామన్నారు.వాహనమిత్ర,రైతుభరోసా,పింఛను కానుక,సున్నావడ్డీ,లా నేస్తం, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా,అమ్మఒడి,ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా,వసతి దీవెన, విద్యాదీవెన, చోదుడు, చేయూత, కాపు నేస్తం, గోరుముద్ద, 32లక్షల పట్టాలు, కంటివెలుగు, పాఠశాలలు, అంగన్‌వాడీలు,ఆస్పత్రుల్లోను "నాడు,నేడు", వైస్సార్ చేదోడు,జగనన్నతోడు,వైఎస్సార్ ఆసరా,బడుగు వికాసం ప్రభుత్వ పథకాన్ని తీసుకున్నా పేదరికం నుంచి,సామాజిక తారతమ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు.

బిసిల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు,రాష్ట్రంలో ఆయా ప్రాంతాల నీటి ప్రయోజనాల దృష్ట్యా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి,పల్నాడు కరువు నివారణ పథకం,రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్టులు పనులు వేగవంతం కావాలన్నారు. ఆరు ప్రాధాన ప్రాజెక్టులు వంశధార ఫేజ్-2,వంశధార,నాగావళి అనుసంధానం చేస్తామన్నారు.వెలుగొండ ఫేజ్-1,అవుకు టన్నెల్-2,సంగం బ్యారేజీ,నెల్లూరు బ్యారేజ్‌లను త్వరలో పూర్తి చేస్తామన్నారు..రివర్స్ టెండరింగ్, జ్యూడిషియల్ ప్రివ్యూ గత ప్రభుత్వ నిర్ణయాలపై సమీక్ష ద్వారా రూ.4వేలు కోట్లుకుపైగా ఆదా చేసామన్నారు.చదువే నిజమైన ఆస్తి,సంపద అని నమ్మి విద్యా విధానంలో మార్పులు తీసుకుని వచ్చినట్లు తెలిపారు, ప్రతి పౌరుడు దేశభక్తి పెంచుకోవాలన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు.రాజ్యాంగం,చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. సామాజిక ఆర్థిక భరోసాను రాజ్యాంగం కల్పించింది. ప్రజల కనీస అవసరాలు తీర్చాలన్న లక్ష్యంతో తమ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు.రైతు భరోసా, చేయూత,అమ్మఒడి,ఆసరా పథకాలు తీసుకొచ్చామన్నారు.పేదల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసామన్నారు.ఇందులో చైర్మన్లు.డైరెక్టర్లు వరకు స్త్రీలకు 50శాతం అవకాశం కల్పించామన్నారు.అవినీతి రహిత పారదర్శక పాలనను అందించే దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణను చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.

## 9వ నిజాంగా
# మహ్మద్ అజ్మత్ అలీఖాన్
## వారసుని ప్రకటించిన రాజవంశీకులు

**హైదరాబాద్,జనవరి 21 ప్రభాతవార్త** :ఎనిమిదివ నిజాం నవాబ్ మీర్ బర్కత్ అలీ ఖాన్ ఖాన్ వాలాషన్ ముక్రం జా బహదూర్ పెద్ద కుమారుడు మహ్మద్ అజ్మత్ అలీఖాన్ అజ్మత్ జాను ఆసఫ్ జాహి రాజవంశం తొమ్మిదివ అధిపతిగా నిజాం కుటుంబ సభ్యులు ఎన్నుకున్నారు. హైదరాబాద్ సంస్థానం చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ బహదూర్ మనుమడు ఆజమ్ జా దుర్రె షెహవార్ వారి దంపతులు కుమారుడు నవాబ్ మీర్ బర్కత్ అలీ ఖాన్ వాలాషన్ ము కర్రం జా బహదూర్ టర్కీలోని ఇస్తాంబుల్‌లో జనవరి 14వ తేదీన మరణించిన విషయం విధితమే.కాగా ఎనిమిదివ నిజాం ముక్రం జా బహదూర్ తాను బతికిఉన్న సమయంలో పెద్ద కుమారుడైన మహ్మద్ అజ్మత్ అలీ ఖాన్ అజ్మత్ జాను ఆసఫ్ జాహి రాజవంశానికి తొమ్మిదివ అధిపతిగా చేయాలని తెలిపారు.

కాగా చారిత్రక చౌమహల్లా ప్యాలెస్‌లోని పట్టాభిషేకం హాల్‌లో జరిగిన సమావేశంలో శుక్రవారం రాత్రి నిజాం కుటుంబ సభ్యులు,ట్రస్టీలు కలిసి ముక్రం జా బహదూర్ వారుసుడిగా మహ్మద్ అజ్మత్ అలీఖాన్ అజ్మత్ జాను ఆసఫ్ జాహి రాజవంశం తొమ్మిదివ అధిపతిగా ప్రకటించారు.తొమ్మిదివ అధిపతిగా ఎన్నుకోబడిన మహ్మద్ అజ్మత్ అలీ ఖాన్ అజ్మత్ జా ఎనిమిదివ నిజాం నవాబ్ మీర్ బర్కత్ అలీ ఖాన్ ఖాన్ వాలాషన్ ముకర్రం జా బహదూర్,ఎస్రా దంపతుల పెద్ద కుమారుడు.

## వారం - వర్జ్యం

**22-1-2023 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాషాఢ
పాడ్యమి రా.12-49
ఉత్తరాషాఢ ఉ.7-54 త.శ్రవణం తె.06-13
వర్జ్యం ఉ.11-37 ల 01-06
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్య ప్రస్తావనలుంటాయి. ప్రయాణం లాభిస్తుంది. గృహ యోగం.

**వృషభం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విద్యార్థులకు శుభ యోగం.

**మిథునం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.దుర్వ్యసనాలకు దూరంగా వుంటే మంచిది.

**కర్కాటకం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**సింహం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. శత్రువులు మిత్రులవుతారు.

**తుల:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. స్త్రీలకు శుభ యోగం.

**వృశ్చికం:** నూతన వాహన యోగం. కుటుంబంలో ఐక్యత లోపిస్తుంది.

**ధనుస్సు:** సామాన్య ధన లాభ సూచన. శుభ వార్తలు వింటారు. చర్చలు వాయిదా.

**మకరం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**కుంభం:** చోర భయం పొంచి వుంది కనుక అప్రమత్తంగా ఉండటం మంచిది.

**మీనం:** వృత్తి కళాకారులకు ఆర్థికంగా బాగుంటుంది. ప్రయాణం లాభిస్తుంది.

- **పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

22-01Pg3exHMNWJQE:Layout 1 1/22/23 12:16 AM Page 1



## 'ఎపి జెన్కో ప్రైవేటీకరణ విరమించాలి'

**ముత్తుకూరు(నెల్లూరు), జనవరి21, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని ఏపీ జెన్కో ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉద్యోగులు ఆందోళన చేపట్టి నేటికి ఏడాది దాటింది.ఈ సందర్భంగా శనివారం ఉద్యోగులు,కార్మికులు జెన్కో గేటు వద్ద మానవహారం నిర్వహించారు.ప్రైవేటీకరణ విరమించుకోవాలని డిమాండ్‌చేస్తూ వారు ఆందోళన బాట పట్టారు.జేఏసి,పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం.మోహన్‌రావు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు,ఉద్యోగుల ఆందోళన గమనించి ప్రభుత్వం ప్రైవేటీకరణను విరమించాలని కోరారు. త్వరలో ప్రభుత్వం నుంచి స్పందన లేకపోతే మహాపాద యాత్ర నిర్వహిస్తామని వెల్లడించారు.21వేల కోట్ల ప్రజల ఆస్తిని ఆదానీ కంపెనీకి అంకితం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి పూనుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.సీపిఐ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ సంవత్సరం రోజుల పాటూ ఆందోళన చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

### పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో
## మొదటి గుండెమార్పిడి ఆపరేషన్ విజయవంతం

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో టిటిడి ఆధ్వర్యంలోని శ్రీపద్మావతి చిన్న పిల్లల హృదయాలయంలో గుండెమార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం కావడంపట్ల టిటిడి అధికారులు, యాజమాన్యం ఆస్పత్రి వైద్యుల పనితీరును అభినందించారు. ఇప్పటివరకు ఆస్పత్రిలో చిన్న పిల్లలకు గుండెకు సంబంధించిన శస్త్రచికిత్సలు మాత్రమే నిర్వహించారు. ఉచితంగానే టిటిడి ఈ అత్యాధునిక వైద్యసౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చి వెయ్యిమంది పిల్లలకు ఆపరేషన్లు చేశారు. తాజాగా అన్నమయ్యజిల్లా చిట్వేలుకు చెందిన విశ్వేశ్వరయ్య(15)కు గ్రీన్‌ఛానల్ ద్వారా గుండెను తీసుకువచ్చి గుండె మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం చేయడంతో శనివారం ఆస్పత్రిని జెఇఒ సదాభార్గవి వైద్యులను అభినందించారు.

### అభ్యుదయ మూర్తి బాదం మాధవరావు
## ఇకలేరు
### విద్యాభివృద్ధికి అనేక సేవలు అందించిన బాదం



**పిఠాపురం,జనవరి 21, ప్రభాతవార్త :** కార్య దీక్షుడు, కృషీవలుడు అభ్యుదయవాది బాదం మాధవరావు శనివారం ఉదయం అనారోగ్యం కారణంగా కాకినాడలో ఆయన స్వగృహంలో మృతిచెందారు. బాదం మాదవరావు 1938 డిసెంబరు 25న అప్పారావు గుప్తా, అప్పలరాజు దంపతులకు మొదటి సంతానంగా జన్మించారు.మాధవరావుకు 9 మంది సోదరులు, ముగ్గురు సోదరీమణులున్నారు.బాదం మాధవరావు తన స్వగ్రామమైనా పిఠాపురంకు, పరిసర ప్రాంతాలకు ఎనలేని సేవలు అందించారు. బాలికా విద్యను ప్రోత్సహించేందుకు రూ.కోటి వ్యయంతో 5 ఎకరాల ఖాళీ స్థలంలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల,100 సంవత్సరాలకు పైబడి శిదిలావస్థకు చేరిన శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయ భవనాన్ని నిర్మించారు. అంతేకాకుండా పట్టణ పరిధిలో అనేక హిందూ దేవాలయాలను పునరుద్దించి అవసరమైనా వసతులను ఏర్పాటు చేసారు.విద్యాభివృద్ధికి అనేక సేవలు అందించిన బాదం మాధవరావుది దాతృత్వంకు నిదర్శనం. ఆయన మృతికి సంతాపంతెలియజేస్తూ పట్టణంలో స్కూల్‌కు, గ్రంథాలయాలకు, సత్రాలకు సెలవు ప్రకటించారు.

# నిగ్గు తేలుస్తాం!



### డ్రోన్‌చిత్రీకరణ వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిస్తాం: సివిఎస్‌ఒ నరసింహకిశోర్

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత భద్రతనడుమ ఉన్న ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంపై డ్రోన్ కెమెరా పంపి ఆలయాన్ని చిత్రీకరించినట్లుగా సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్న వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి పరిశీలిస్తామని టిటిడి సివిఎస్‌ఒ నరసింహకిశోర్ తెలిపారు.
డ్రోన్‌తో చిత్రీకరించిన వీడియో వాస్తవం కాదని ప్రకటన చేసినా, కొంతవరకు అనుమానంతో పరీక్షించనున్నారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ శ్రీవారి ఆలయాన్ని డ్రోన్ కెమెరాతో చిత్రీకరించడం సాధ్యంకాదని అన్నారు. అయితే శనివారం సాయంత్రానికి ఈ వీడియోఘటనపై టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

**అవాస్తవాలు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు:**
డ్రోన్‌తో తిరుమల శ్రీవారి ఆలయాన్ని చిత్రీకరించినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న వీడియో నిజం కాదని,ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి రెండుమూడు రోజుల్లో నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. శ్రీవారి ఆలయంపై ఎలాంటి విమానాలు, డ్రోన్లు తిరిగేందుకు అవకాశం లేదని, ఆగమశాస్త్రాల ప్రకారం నిషేధించబడిందని తెలిపారు ఇటీవల కాలంలో ఇలాంటి సంఘటనలు జరగలేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఒకసంస్థ సోషల్‌మీడియాలో వీడియోలు ప్రసారం చేస్తోందని, డ్రోన్ ద్వారా చిత్రీకరించారా?పాత ఫోటోలను మార్ఫింగ్ చేసి 3డి విధానంలోకి మార్చారా అనేది ల్యాబ్‌లో తెలుస్తుందన్నారు.

**కేసు నమోదు చేశాం: తిరుమల సిఐ జగన్మోహన్‌రెడ్డి**
తిరుమల ఆలయంపై డ్రోన్‌కెమెరాను వినియోగించి ఆలయాన్ని చిత్రీకరించారనే ఆరోపణలపై టిటిడి విజిలెన్స్ అధికారులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు తిరుమల 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. తదుపరి సంబంధిత వ్యక్తులపై విచారణ చేపట్టనున్నామన్నారు.

## పారదర్శకంగా పథకాలు అమలు: మంత్రి రోజా

**పుత్తూరురూరల్, జనవరి 21 ప్రభాతవార్త:** పారదర్శకంగా పథకాలు అమలు చేస్తున్నామని పార్టీలు, కుల, మతాలు చూడడం లేదని మంత్రి రోజా అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని వేపగుంట సచివాలయ పరిధిలో ఆమె గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళుతూవారికి ప్రభుత్వం అందించే సంక్షేమాన్ని వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత ఉన్నవారికి సంక్షేమం అందకపోతయే ప్రసక్తే లేదన్నారు. అందుకే ఏ ఇంటికి వెళ్లినా కూడా అందరూ సంతోషంగా స్వాగతిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మునివేలు, పుత్తూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ భాస్కర్‌యాదవ్, వేపగుంట సర్పంచ్ గిరిజా ప్రసాద్, ఎంపీడీవో ఇందిరమ్మ, నాయకులు నరసింహులు, సుదర్శనం, లక్ష్మణ్‌మూర్తి, రాజా, బుజ్జి, గోపియాదవ్, వడివేలు, షణ్ముగం, దేవేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు ఇంకారాని పోలీసుశాఖ అనుమతులు
### మరో పక్క ఏర్పాట్లలో టిడిపి శ్రేణులు!

**కుప్పం, జనవరి 21 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నారా లోకేష్ ఈనెల 27న కుప్పం నుంచి యువగళం పాదయాత్రను లాంఛనంగా ప్రారంభించనున్న విషయం విదితమే. 400 రోజుల పాటు 4వేల కిలోమీటర్ల మేర ఈ పాదయాత్రను నారా లోకేష్ రాష్ట్రంలోని 123 నియోజకవర్గాల్లో చేపట్టబోతున్నారు. ప్రస్తుతం యువనేత నారా లోకేష్ పర్యటనకు సంబంధించి ఉత్కంఠత నెలకొంది. ఈనెల 12వతేది తెలుగుదేశం పార్టీ శ్రేణులు నారా లోకేష్ పాదయాత్ర చేపట్టనున్న చిత్తూరు జిల్లాలో అనుమతులు కోరుతూ పలమనేరు, పూతలపట్టు పోలీసు ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందించారు. మరో పక్క రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వర్ల రామయ్య సైతం ఇదివరకే డిజిపిని కలసి నారా లోకేష్ పాదయాత్రకు అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా రాష్ట్రంలో రహదారులపై ర్యాలీలు, బహిరంగసభలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమల్లో తెచ్చిన జిఒ నెం 1ను ఈనెల 23వతేది వరకు హైకోర్టు సస్పెండ్ చేసింది. ఈవిషయంగా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా హైకోర్టు తీర్పుపై తాము జోక్యం చేసుకోలేమని పేర్కొంది. ఇదిలా ఉండగా నారా లోకేష్ పాదయాత్రకు సంబంధించి ఇంకా అనుమతులు రాకపోవడంపై దేశం శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పాదయాత్రతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగవని, చట్టాలకు లోబడి నారా లోకేష్ పాదయాత్రకు అనుమతులు మంజూరు చేయాలని మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా పాదయాత్రకు అనుమతులు పోలీసు అధికారులు ఎప్పుడి స్తారనే ఉత్కంఠత నెలకొంది. మరోపక్క నారా లోకేష్ పాదయాత్రకు సంబంధించి కుప్పంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేపట్టడంలో నిమగ్నమయ్యారు. కుప్పంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు కూతవేటు దూరంలో సుమారు యాభై ఎకరాలు గల ఓ ప్రైవేట్ స్థలంలో నారా లోకేష్ బహిరంగసభకు సంబంధించి ఏర్పాట్లు చేపడుతున్నారు. సభావేదిక ప్రాంగణాన్ని జెసిబి యంత్రాలతో చదును చేస్తున్నారు. అలాగే నారా లోకేష్ పాదయాత్ర జయప్రదానికి మండల స్థాయిలో పార్టీ సమావేశాలు నిర్వహిస్తున్నారు.మరో పక్క పాదయాత్ర ప్రారంభం సందర్భంగా రాష్ట్రస్థాయి తెలుగుదేశం పార్టీ కీలక నేతలు, శాసనసభ్యులు, మాజీ మంత్రులు హాజరుకానున్నారు. ఏది ఏమైనా యువనేత నారా లోకేష్ కుప్పం నుంచి చేపట్టబోయే పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారబోతుందనడంలో సందేహం లేదు.

## తై అమావాస్య భక్తులకు పండగ



భరద్వాజతీర్థంలో స్వామి అమ్మవార్లకు గంధం అభిషేకం

**శ్రీకాళహస్తి,జనవరి 21 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం తై అమావాస్య సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది. స్థానిక భక్తులే కాక పొరుగున ఉన్న తమిళనాడు,కర్నాటక రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.దాంతో ఆలయంలో ఉదయం రాహుకాల సమయంలో భక్తుల తాకిడి అధికమైంది. సాధారణంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో 'తై అమావాస్య'కు ఎంతో ప్రాధాన్యత ఉంది. మహాశివరాత్రికి ముందు వచ్చే ఈఉత్సవాన్ని ఆలయంలో ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. శివుని కోసం తపస్సు చేసుకుంటూ స్నానమాచరించటానికి భరద్వాజ మహాముని కొలనను నిర్మించుకున్నారు. ఇక్కడకు ఏడాదిలో ఒకరోజు తై అమావాస్య సందర్భంగా మాత్రమే స్వామి అమ్మవార్ల ఇక్కడకు వస్తారు. భక్తుల పూజలందుకుంటారు.దర్శనమిస్తారు.వరాలు కురిపిస్తారు.శనివారం ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఇఒ వికె సాగర్‌బాబు హాజరు కాగా స్వామి అమ్మవార్లను చక్కగా ఆలంకరించి సన్నిధి వీధి గుండా ఊరేగింపుగా భరద్వాజ తీర్థంలోని భరద్వాజేశ్వరాలయం వద్దకు దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, సోమాస్కందమూర్తిగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరుని చేర్చారు.మేళ తాళాలు మంగళవాయిద్యాలతో బోయిలు మోసుకుంటూ స్వామి అమ్మవార్లను చేర్చి అక్కడ స్వామి అమ్మవార్లకు షోడషాభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ ఉత్సవం ప్రాధాన్యతను స్థల పురాణంలో పేర్కొన్నట్లు వేదపండితులు అర్థగిరి వివరించారు.అనంతరం ఆలయ కార్యనిర్వహాణాధికారి వికె సాగర్‌బాబు స్వామి అమ్మవార్లకు హారతులిచ్చి నైవేద్యం సమర్పించారు.
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో ప్రతి ఉత్సవానికి ఒక ప్రత్యేకత ఉంది.ఈ నేపధ్యంలో శనివారం జరిగిన తై అమావాస్య ఉత్సవంలో భరద్వాజ తీర్థంలో షోడషాభిషేకాలు నిర్వహించిన తరువాత స్వామి అమ్మవార్లను ఆలయానికి సమీపంలోని బ్రహ్మగుడి వద్ద ప్రతిష్టించి నైవేద్యాలు సమర్పించారు. తరువాత పట్టణంలో ఊరేగింపుజరిపారు.ఉత్సవాల్లో భాగంగా హాజరైన భక్తులకు ఆలయం తరపున సామూహిక భోజనాల్ని అందించారు. ఈ కార్యక్రమాల్లో ఇఒతోపాటు పట్టణప్రముఖులు హాజరయ్యారు. ఏర్పాట్లను డెప్యూటి ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, లోకేష్‌రెడ్డి,హరియాదవ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం, పిఆర్ఓ వెంకటస్వామి, లక్ష్మయ్య ఎఇఇలు పర్యవేక్షించారు.ఈ సందర్భంగాలోబావిలో భక్తులసందడి చోటుచేసుకుంది. ఉత్సవం జరుగుతున్నంత సేపు కైలాసగిరి పర్వత పంక్తులు వేద మంత్రాలతో మార్మోగాయి.

# ఆలయాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
### శివరాత్రి సమీక్షలో ఎమ్మెల్యే బియ్యపు




శివరాత్రి సమీక్ష తరువాత విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ, చైర్మెన్, ఇఒ

**శ్రీకాళహస్తి,జనవరి 21 ప్రభాతవార్త:** 'మాటల మాయ మాకు తెలియదు. అవసరానికి హామీలు ఇచ్చి హైదరాబాదుకు పయనమవటం మాకు చేత కాదు. మాది చేతల ప్రభుత్వం. చేసేదే చెబుతాం. చెప్పింది చేస్తామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి' అన్నారు. శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనా భవనంలో 'శివరాత్రి సమీక్షా సమావేశం' ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో జరిగింది, ముఖ్య అతిధిగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి హాజరయ్యారు. సమావేశంలో జరిగిన చర్చల్లో ఆలయ ఇఒ వికెసాగర్‌బాబు, ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ పాల్గొన్నారు. సమావేశం తరువాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ గతం కన్నా భిన్నంగా ఈ ఏడాది శివరాత్రి నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.గతంలో రెండు శివరాత్రులు తాము చేపట్టిన సంస్కరణలతో భక్తులు రెట్టింపు అయ్యారు. ఈ ఏడాది మరెన్నో కొత్తకొత్త అలంకారాలను చేపట్టుటకు అధికారులకు సూచించామని మధుసూధనరెడ్డి వివరించారు.

**రూ.18కోట్లతో రోడ్డు:రూ.7కోట్లతో భూగర్భ విద్యుత్ లైన్:**
శ్రీకాళహస్తి పట్టణ అభివృద్ధి దేవాలయం అభివృద్ధి ఒకదానితో ఒకటి ముడిపడి ఉందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చెబుతూ తాము కోరిందే తడవు ముఖ్యమంత్రి అనుమతులిస్తున్నారని వివరించారు. గతంలో తాము గిరిప్రదక్షిణకు సంబంధించి సిమెంటు రోడ్డు నిర్మిస్తామని చెబితే కొందరు నాయకులేదో చెబుతారులే అని నవ్వుకున్నారు.కానీ ఈ ఏడాదిలో రూ.18కోట్లతో సిమెంటు రోడ్డు నిర్మించాము. మరి కొంత మిగిలి ఉంది దానిని కూడా శివరాత్రి తరువాత నిర్మిస్తామన్నారు. అలాగే నాలుగుమాడావీధుల్లో భూగర్భ విద్యుత్ కేబుల్‌ఏర్పాటు రూ.7కోట్లతో జరుగుతున్నాయి. కైలాసగిరి రోడ్డు పక్కన ఒక్కొక్క కిలో మీటర్‌కు ఒక్కొక్క రకం పూల మొక్కలను నాటాలని ఆదేశించామన్నారు. అలాగే రోడ్డుపక్కన చక్కటి వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటుకు ఆదేశించామన్నారు. ఇక కైలాసగిరి భూముల పరిరక్షణలో భాగంగా చుట్టూ గోడనిర్మాణం చేపట్టి రక్షించుకుంటామన్నారు.మొదట గోడే దేవాదాయశాఖ మంజూరు చేసింది. అయితే రోడ్డును ప్రాధాన్యతా క్రమంలో నిర్మించామన్నారు.

**రూ.7కోట్లతో స్వర్ణముఖి ఆధునీకరణ:**
కాగా తాము గెలిచిన తరువాత స్వర్ణముఖి ఆధునీకరణ, సుందరీకరణ పనులు మహాశివరాత్రి నాటికి పూర్తి చేయాలని భావించాము. కానీ వర్షాలతో పనులు పూర్తి కాలేదన్నారు.శివరాత్రి ఆయిన తరువాత స్వర్ణముఖి నదీ తీర ప్రాంతాం సర్వాంగ సుందరంగా మారుతుందన్నారు.అంతేకాక స్వర్ణముఖి తీరాన్ని తీర్చిదిద్దుటకు ముఖ్యమంత్రిని కోరిన వెంటనే రూ.33కోట్లు మంజూరు చేసారని వివరించారు. శ్రీకాళహస్తిలోని వాయులింగేశ్వరుని సన్నిధిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అందరి ఇళ్ల పండగ అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన ్రెడ్డి వివరించారు. ఈ పండగను రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.
ఈసారి శివరాత్రికి ప్రత్యేకాలంకారాలుంటాయన్నారు. ఉత్సవాల్లో సమయ పాలన, లైటింగ్, శివరాత్రి పర్వదినాన అదనపు సెక్యూరిటీ, ప్రత్యేక క్యూలైన్లు ఉంటాయని వివరించారు.ఒకసారి క్యూలైన్లో ఎంటర్ అయితే దర్శనం తరువా తనే బయటకువచ్చేవిధంగా తీర్చిదిద్దుతున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు.



# ధర్మకర్తలే దారితప్పితే?
### శ్రీశైల క్షేత్రంలో మల్లన్న ఆదాయానికి గండి!
### కలకలం రేపుతున్న ఆడియో!

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి21,ప్రభాతవార్త:** శివ... శివా... శ్రీశైల మల్లన్న నీ చెంత ఇదేమి చోధ్యం స్వామి. సేవా చేస్తామని నీవద్ద ప్రతిజ్ఞచేసి దళారుల దందాలకు తెరలేపడం ఎంత వరకు సబబు స్వామి.శ్రీశైలంలో అవినీతి, అక్రమాలకు తావులేకుండా అడ్డుకట్ట వేసేందుకే ప్రభుత్వ మా ధర్మకర్తల మండలి నియమించిందని అధ్యక్షుడు రెడ్డివారి చక్రపాణిరెడ్డి ప్రకటిస్తూంటే అందుకు విరుద్ధంగా మల్లన్న ఆదాయంకు గండికొట్టే విధంగా అక్రమార్జనేధ్యేయంగా ధర్మకర్తలతీరు దాపురించడం శ్రీగిరిక్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. ధర్మకర్తల్లో ఎవ్వరి తీరు వారిది అన్నట్లుగా దేవస్థానం ఆదాయంకు తూట్లు పోడిచే విధంగా వ్యవహరించడం ఇదేక్కడి తీరు అని క్షేత్రంలో విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. ఒకరేమో టెండర్లు మా వూరి వారికి రావాలి,మరోకరెమో మొము చెప్పినవారికి ఉద్యోగం ఇవ్వాలి,మరోకరేమో మల్లన్నస్వామి పేరుతో దర్శనాలు చెయించుకోని అక్రమార్జన పోందాలి, మరోకరేమో నా రెకమెండేషన్ అమలు పరచాలి అని మల్లన్న స్వామి దగ్గర లోగుట్టు వ్యవహారాలు ఒక్కోక్కటిగా వెలుగు చూస్తున్నాయి.ఇందుకు సాక్ష్యత్తు ఓ ఉదాహారణగా శ్రీశైలం ధర్మకర్తల మండలి సభ్యురాలు బురుగురెడ్డి పద్మజా తన దగ్గర అటెండర్‌గా వ్యవహరించే నాయక్‌తో చరవాణిలో సంభాషిస్తున్న అడియో కలకలం రెపింది. స్వామిఅమ్మవార్ల అభిషేకా దర్శనాలు చెయించుకుంటే మనకు కొంత సోమ్ము వస్తుంది కదా అనే అడియె సోషల్ మీడియోలో వైరల్‌గా మారింది.శ్రీశైలం మల్లన్న చెంత ధర్మం ప్రకారం నడచి మల్లన్న ఆదాయంకు కృషి,అబివృద్ధికి నాందిపలుకుతామని చేసిన ప్రమాణాలకు తూట్లు పోడుస్తూ శ్రీశైలం దర్మకర్తల తెరచాటు అడియో లీకులపై స్థానికులను, భక్తులను కలవరపెడుతున్నాయి. ధర్మకర్తలు ఆయా విబాలల్లో తనిఖీల పెరుతో సందర్శించి దేవస్థాన ఉద్యోగులను సైతం ఇబ్బందులకు గురిచేస్తున్నారనే గుసగుసలు ఉద్యోగుల్లో గుప్పుమంటున్నాయి.దర్మకర్తలు సేవాభావంతో పనిచేయాల్సింది పోయి ఇటువంటి కార్యకలపాలకు పాల్పడటం గమనార్హం.శ్రీగిరి క్షేత్రంలో ఇటివలి కాలంలో ధర్మకర్తల మండలి ఆధ్యక్షుడు రెడ్డివారి చక్రపాణిరెడ్డి లడ్డూ తయారిలో రమారమి రూ.42 లక్షలమేర అవినీతి, అక్రమాలు జరిగాయాని వెల్లడి పరచిన నేపథ్యాంలో ఆదికాస్త మరువక మునుపే మరో వివాదం సభ్యురాలు దర్శనాల ఆదాయంపై అడియో లీకులు క్షేత్రంలో దుమారం రెపుతున్నాయి. దేవస్థానం వర్సెస్ ధర్మకర్తల మండలి లోగుట్టు వివాదాలు ఇంకేన్ని వెలుగు చూస్తాయో వెచి చూడాల్సి ఉంది.

## వైఎస్సార్సీ అసలు పార్టీనే కాదు
### జనసేన నేత నాగబాబు



కర్నూలులో నిర్వహించిన వీర మహిళల సమావేశంలో మాట్లాడుతున్న నాగబాబు

**కర్నూలు జనవరి, 21, ప్రభాతవార్త :** వైఎస్సార్సీ అసలు పార్టీనే కాదని.. దౌర్జన్యాలు, అరాచకాలకు చిరునామా అని.. జనసేన నేత నాగబాబు విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ ఎవరితో పొత్తులు పెట్టుకుంటుంది? ఎవరు ఎక్కడ పోటీ చేస్తారనేది.. అధినేత పవన్ ప్రకటిస్తారని స్పష్టం చేశారు. పవన్‌పై పోటీ చేస్తానన్న అలీ వ్యాఖ్యలపై స్పందించడం.. దండగని అన్నారు. కర్నూలులో నిర్వహించిన వీర మహిళల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కర్నూలులో జనసేన పార్టీ వీర మహిళలు మరియు జన సైనికుల సామూహిక సమావేశంలో హాజరైన పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు నాగబాబు, చిలకం మధుసూదన్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, టీసీ వరుణ్, పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జ్ చింత సురేష్ బాబు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రేఖ గౌడ్, రాయలసీమ వీర మహిళ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు హసీనా బేగం, జనసేన నాయకులు హర్షద్, చల్ల వరుణ్, తేన రాజు ,మల్లయ్య, వెంకప్ప, లక్ష్మన్న, మల్లప్ప, తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి విధానంతో ముందుకు వెళ్తున్నారన్నది పవన్ త్వరలోనే చెబుతారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50:50 ఎన్నికల్లో పోటీ చేసే చాన్స్ ఉందనిచెబుతున్నారుగా... అనేప్రశ్నకు.. నాగ బాబు.. ముందు అవ్వాలిగా, ఎలయన్స్ నుంచి సమాచారం వస్తే కదా ఎవరు ఎక్కడ నుంచి పోటీ చేస్తారన్నది తెలుస్తుంది..దాని గురించి మాట్లాడుకోవాలి.. ఏమీ సమాచారం రాకముందే మనం కానీ, నేను కానీ మాట్లాడుకోవడం కరెక్ట్ కాదన్నారు.

## ఫ్లెక్సీల నిషేధంతో లక్షలాది మంది రోడ్డున పడ్డారు
### ఇచ్చిన సడలింపులు, హామీలైనా నెరవేర్చండి : నారా లోకేష్



**మంగళగిరి, జనవరి 21, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కోసమంటూ ప్రత్యామ్నాయం చూపకుండా ప్లెక్సీలు నిషేధం విధించడంతో లక్షలాది మంది కుటుంబాలతో నడిరోడ్డున పడ్డారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆందోళన వ్యక్తంచేశారు.ప్రింటింగ్ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న యజమానులు, ఉద్యోగులు, కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్లెక్సీలు తయారు చేసే యూనిట్లపై ఆధారపడి జీవిస్తున్న వారితో కనీసం చర్చించకుండా ఆగమేఘాలగా ప్లెక్సీలపై నిషేధం విధించినట్లు జీవో నెంబర్ 65 తీసుకురావడం అనాలోచిత చర్యేనన్నారు.లక్షలాది మంది జీవనం ప్రశ్నార్థకమై ప్రభుత్వ పెద్దలకు తమ గోడు వెళ్లబోసుకోగా సడలింపులతోనూ, కొన్ని హామీలిస్తూ జీవో నెంబర్ 75విడుదల చేశారని, సర్కారు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే సడలింపు గడువు ముగిసిపోయిందని, ప్లెక్సీ పరిశ్రమలపై ఆధారపడిన లక్షలాది మంది బతుకులు త్రిశంకుస్వర్గంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ప్లెక్స్ ప్రింటర్‌ను క్లాత్ ప్రింటర్ మిషన్‌గా అప్‌గ్రేడ్ చేసుకునేందుకు ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన హామీ మరచిపోవడంతో బ్యాంకర్లు లోన్లు ఇవ్వడం లేదన్నారు. ఫ్యాబ్రిక్ క్లాత్ అందు బాటులో లేదని, మిషన్లు అప్‌గ్రేడ్‌కు అవకాశం లేదని,ఇటువంటి పరిస్థితుల్లో నిషేదానికి మరింత సమయం ఇవ్వాలని కోరుతున్న ప్లెక్స్ యూనియన్ డిమాండ్‌ని సానుకూలంగా పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరారు.మానవతా దృక్పథంతో ఆలోచించి మీరిచ్చిన హామీ మేరకు మిషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవడానికి బ్యాంకు రుణాలు ఇప్పించి,ఫ్యాబ్రిక్ క్లాట్ అందుబాటులోనికి తెప్పించి దీనికి తగిన శిక్షణిచ్చిన తర్వాతే ప్లాస్టిక్ ప్లెక్సీల నిషేధం విధిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సూచించారు.

## అక్రమాలను బైటపెడితే అరెస్టు చేస్తారా?
### తప్పు చేయకపోతే భయమెందుకు?: అచ్చెన్నాయుడు



**మంగళగిరి, జనవరి 21, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే పోలీసులను అడ్డంపెట్టుకొని అక్రమ అరెస్టులు, హౌస్ అరెస్టులు చేసి ప్రతిపక్ష పార్టీ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఏపి టిడిపి అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో కనగానపల్లి మండలం తూంపల్లెలో మంత్రి ఉషశ్రీ చరణ్ రిసార్టు నిర్మిస్తున్న ప్రాంత పరిశీలనకు టిడిపి పిలుపునిస్తే నాయకులను గృహనిర్బంధాలకు పాల్పడటం అమానుషం అన్నారు. కళ్యాణదుర్గాన్ని కబ్జాల నగరంగా మార్చారు. సాక్షాధారాలతో సహా మంత్రి అవినీతిని భయటపెట్టిన టిడిపి నాయకులను అక్రమ అరెస్టులుచేస్తారా? అని ప్రశ్నించారు. తప్పుచేయకపోతే ఎందుకు భయపడాలి? అక్రమ అరెస్టులు చేయించారంటే తప్పుచేశారని ఒప్పుకున్నట్లే? అని ధ్వజమెత్తారు.
ప్రజాధనాన్ని దోచుకునే హక్కు వైఎస్సార్సీ నాయకులకు ఎవరిచ్చారు? రాత్రింబవళ్లు కష్టపడుతున్న రైతులకు నీళ్లు ఇవ్వడం చేతగాదుకానీ స్విమ్మింగ్ ఫూల్స్‌కు మాత్రం నీళ్లు ఇస్తారా? అని గట్టిగా నిలదీశారు.రైతుల త్యాగాలను సొమ్ము చేసుకుంటున్న మంత్రిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

22-1Pg4 :Layout 1 1/22/23 12:17 AM Page 1



# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న అగ్ని ప్రమాదాలు

ఇక జంట నగరాలు, శివారు ప్రాంతాలలో ఉన్న అగ్నిమాపక కేంద్రాలు ఇప్పటికీ పాత కాలపు పద్ధతులనే అనుసరిస్తుండడంతో ప్రమాదాలు జరిగిన సమయంలో వెంటనే వాటిని నిలువరించలేకపోతున్నాయి. అగ్ని ప్రమాదాలు జరిగినపుడు అగ్నిమాక విభాగం అధికారులది కీలకపాత్ర అనడంలో సందేహం లేదు. అయితే అగ్నిమాకవిభాగం నేటికీమారిన కాలానికి అనుగుణంగా విదేశాల్లో వున్నట్లుగా సాంకేతికతను అందిపుచ్చుకోలేకపోతోంది. ఉదాహరణకు తీసుకుంటే మంటలను ఆర్పేందుకు నీటితో పాటు గ్యాస్‌నుకూడా వాడడం ఇటీవలకాలంలో బాగా పెరిగింది. ఈ తరహాయంత్రాలు హైదరాబాద్‌లో ఒక్కటే వుండడం అదికూడా తరచూ మొరాయిస్తుండడంతో భారీ ప్రమాదాలు సంభవించినపుడు ఈవిభాగం అధికారులకు ఎటూపాలు పోవడంలేదు. హైదరాబాద్ వంటినగరంలో గ్యాస్‌తో మంటలను ఆర్పేయంత్రాలు కనీసంపద్దైనా వుండాలని అధికారులంటున్నారు. ఇవి కాస్త ఖరీదైనవే అయినా మారినపరిస్థితుల్లో ఇవిఎంతగానో ఉపయోగకరంగావుంటాయని వారంటున్నారు. ఈ విషయంలో నిధులలేమి అగ్నిమాపక విభాగాన్ని పీడిస్తోంది. ఇక అగ్నిమాపక యంత్రాలకు వెంటవెంటనే నీటిని సమకూర్చుకోవడం కూడా కష్టంగా మారుతోంది. గతంతో పోలిస్తే వాటర్ వర్క్స్ విభాగంనుంచి నీటినితీసుకునే వెసులుబాటువున్నా వాటర్‌వర్క్స్ రిజర్వాయర్లు దూరంగా వుండడం, చాలా సమయాలలో అనుమతులు ఆలస్యమవుతుండడం సమస్యగా మారుతోంది. నగరంలో ఇప్పుడున్నఅగ్నిమాపక కేంద్రాలకు తోడుగా మరో 30 కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిపుణులు కోరుతున్నారు. అలాగే వసతుల్లేని గోదాములు నగరంలో ఆరువేలకు పైగా వుండడం విచిత్రంగా పేర్కొనాలి. ఇదే సమయంలో అగ్నిమాపకకేంద్రాలలో సిబ్బంది కొరత తీవ్రంగా వుంది. వీటిని వెంటనే భర్తీ చేసి అదనపు సిబ్బందిని మంజూరు చేయడం వల్ల అగ్ని ప్రమాదాల సమయంలో వేగంగా స్పందించేందుకు వీలుంటుందని ఆయా ప్రాంతాల ప్రజలు అంటున్నారు.

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. జనావాసాల మధ్య టింబర్, రసాయన డిపోలు, స్క్రాప్ గోదాములు, బాణా సంచా దుకాణాలు, ఫ్యాక్టరీలు పెద్ద సంఖ్యలో వుండడం, వీటికి ఆనుకుని అనేక మార్కెట్లు నెలకొనడంతో చిన్నపాటి ఘటనలు కూడా భారీ ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఇదివరకు అగ్నిప్రమాదం అంటే చిన్నపాటి ఆస్తి నష్టం వరకే వుండగా నేడు పదుల కోట్ల రూపాయల ఆస్తినష్టంతో పాటు పదులసంఖ్యలో ప్రాణాలు గాలిలో కలిసిపోయే పరిస్థితి నెలకొంది. 2002లో బేగం బజార్‌లో ప్రధాన రహదారిపై గల శాంతిఫైర్ వర్క్స్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో 13 మంది మరణించిన ఘటన మొదలుకొని తాజాగా రాంగోపాల్‌పేట్‌లో జరిగినభారీ అగ్ని ప్రమాదం వరకు నగరంలో అనేక ఉదంతాలు ఆయా ప్రాంతాల ప్రజలను భయకంపితులను చేయగా ఎన్నో కుటుంబాల్లో విషాధాన్ని నింపాయి. హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదాలు ప్రతీయేటా పెరుగుతూనే వుండడం ఒక ఎత్తయితే బేగంబజార్, బోయిగూడ, రూబీ హోటల్, రాం గోపాల్ పేట్ తరహాలో భారీ ఘటనలు తరచూ జరుగుతున్నా వీటిని నివారించలేకపోవడంలో సర్కారీ విభాగాలు వైఫల్యం చెందడం మరోఎత్తుగా చెప్పాలి. హైదరాబాద్ వరకు వస్తే గడచిన 10 నెలలో మూడు భారీ అగ్ని ప్రమాదాలు సంభవించగాఈ దుర్ఘటనల్లో 22 మంది దుర్మరణం చెందారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ ఇప్పుడు అంతర్జాతీయ నగరంగా రూపాంతరం చెందుతోంది. నైజాం నవాబుల కాలం నుంచి అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక మరింతవేగంగా దూసుకుపోతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ముఖ్యంగా దేశ, విదేశాలకు చెందిన లక్షలాది మంది విద్యాధికులకు ఐటి రంగంలో ఉపాధి కల్పిస్తున్న హైదరాబాద్ నగరం నేడు ప్రపంచంలోని అగ్రనగరాలలో ఒకటిగావుంది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన లక్షలాదిమంది వలసకూలీలకు కూడా భాగ్యనగరం కూడు, గుడ్డ అందిస్తూ నీడనుకూడా ఇస్తోంది. దేశంలోని ఇతరనగరాలతో పోలిస్తే హైదరాబాద్ నగరం వాతావరణం సమతుల్యంగా వుండడం, తాగునీటి కొరతలేకుండా వుండడం, శాంతిభద్రతల సమస్యలు లేకపోవడం వంటి అంశాలు భాగ్యనగరానికి బాగా కలిసివచ్చిన అంశం. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర జనాభా నాలుగు కోట్లమంది కాగా హైదరాబాద్‌తోపాటు శివార్లలో సుమారు కోటీ 75లక్షల మంది నివసిస్తున్నారు. ఇదే సమయంలో నిత్యం 25 లక్షల మంది ఇక్కడ రాకపోకలు సాగిస్తున్నారు. నగరంలో వందలసంఖ్యలో ఐటి



కంపెనీలతోపాటు వేలసంఖ్యలో ఫ్యాక్టరీలు వుండడంవల్ల విద్యాధికులతో పాటు వలసకూలీలకు ఉపాధి లభిస్తోంది. ఇదే సమయంలో అసంఘటిత రంగంలోవున్న టింబర్ డిపోలు, స్క్రాప్ గోదాములు, బాణా సంచాదుకాణాలు వేలసంఖ్యలో వుండగా వీటిలోనూ లక్షలమంది ఉపాధి పొందుతున్నారు. ఇందులో టింబర్ డిపోలు, స్క్రాప్ గోదాముల వరకువస్తే ఇవిఇప్పట్లో ఏర్పాటైనవి కావని చెప్పాలి. స్వాతంత్ర్యం రాక ముందు ఇప్పటి రాణిగంజ్ వద్ద రైలుపట్టాల పక్కనకొన్ని టింబర్ డిపోలుండేవి. అప్పట్లో బొగ్గుతో నడిచే రైలు ఇంజన్లు వుండడం, వీటిలో బొగ్గునింపే సమయంలో నిప్పురవ్వలుఎగసి పడి రాణీగంజ్‌వద్ద రైలుపట్టాల పక్కనే గల టింబర్ డిపోలలో అనేకమార్లు అగ్నిప్రమాదాలు సంభవించి పెద్దఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించాయి. దీంతో డిపోల వ్యాపారులు నాటి పాలకులతో తమసమస్యలను చెప్పుకోగా అప్పట నైజాంసర్కారు రైలుపట్టాల పక్కన వున్నటింబర్ డిపోలను ఇప్పటి బోయి గూడ వద్దగల ఖాళీస్థలానికి తరలించింది. అప్పట్లో బోయి గూడవద్ద ఏర్పాటైన టింబర్ డిపోలు నేటికీ ఎలాంటి మౌలిక వసతులు లేక కొనసాగుతుండగా, వాటి పక్కన స్క్రాప్ దుకాణాలు కూడా వెలియడం గమనార్హం. నగరంలో మొత్తంమీద 6200వరకు టింబర్, స్క్రాప్ డిపోలున్నట్లు అధికారుల అంచనా. ఇది పదివేలకు పైగా వుంటుందని అనధికారవర్గాలు చెబుతున్నాయి. ఇకవీటితోపాటు వెయ్యివరకు వున్న చిన్నాపెద్ద బాణాసంచా దుకాణాలు, పదివేలకుపైగా వున్న ఫ్యాక్టరీలు, అంతకు రెట్టింపు సంఖ్యలో నగరం మధ్యన అక్రమబహుళ అంతస్తుల భవనాలలో ఏర్పాటైన వాణిజ్య సంస్థలు వీటికి అదనంగా చెప్పాలి. నిబంధనల ప్రకారం పారిశ్రామికవాడలతోపాటు గోదాములు, డిపోలలో అగ్నిప్రమాద నివారణకు పటిష్టమైన చర్యలుతీసుకోవాల్సి వున్నా ఎక్కడా ఈఏర్పాట్లు కానరా వడం లేదనేది బహిరంగరహస్యమే. ఇరుకైన చోట్ల గోదాములు, డిపోలు, బాణాసంచా దుకాణాలు, ప్రమాదకర రసాయనాలు కలిగిన వాణిజ్యసంస్థలు వుండడం, వీటిపక్కనే కాలనీలు, మార్కెట్లు వుండడంతో అనుకోని ప్రమాదం ఏదైనాజరిగితే దానికి బాధ్యులెవరన్న దానికి సర్కారీవిభాగాలే సమాధానం చెప్పాలి. ఉదాహరణకు రాంగోపాల్‌పేట్‌లోగల మినిస్టర్స్ రోడ్డుపైగల ఓఅంతస్తుల భవనంలో గురువారం సంభవించిన భారీ అగ్ని ప్రమాదాన్నే తీసుకుంటే ఈప్రమాదంలో చెలరేగిన మంటలను ఆర్పేందుకు అగ్నిమాపకశాఖ అధికారులకు 12గంటల సమయం పట్టింది. ఇదే సమయంలో నగరంలోని అన్ని ఫైర్ స్టేషన్లకు చెందిన ఫైరింజన్లను ఇక్కడవాడారు. ఇదే సమయంలో ఈ ప్రమాదం కారణంగావెలువడ్డ పొగకారణంగా చుట్టుపక్కనగల పలుబస్తీల ప్రజలను ఖాళీచేయించాల్సి వచ్చింది. ఇదే ప్రాంతంలోని కిమ్స్ ఆసుపత్రిలోని రోగులు సైతం ఇబ్బందులకుగురయ్యారు. రాంగోపాల్‌పేట్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో మంటల తీవ్రతపెరగడానికి, గంటల తరబడి నల్లటి పొగ సమీపంలోని బస్తీలను కమ్మేయడానికి ప్రమాదం జరిగిన వాణిజ్యసంస్థలో పెట్రోకెమికల్స్, ప్రమాదకర రసాయ నా లు నిలువుండడం కారణంగా తేలింది. వాస్తవానికి టింబర్, స్క్రాప్ డిపోలు, రసాయనాలు, పెట్రోకెమికల్స్ వంటి వస్తువులు కలిగివున్న సంస్థలకు విశాలమైన ప్రాంతం కావాల్సి వుంది. వీటివల్ల అనుకోని ప్రమాదంసంభవిస్తే దీని తీవ్రత ఎక్కువగా వుండే వీలుండడంతో విశాలమైన ప్రాంతాల అవసరం వుంది.

నగరంలోని ప్రముఖ వాణిజ్యమార్కెట్‌లలో ఒకటిగా వున్న ఉస్మాన్‌గంజ్ మార్కెట్, బేగంబజార్, మలక్‌పేట్‌మార్కెట్, సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లలో గతంలో అగ్ని ప్రమాదాలు సంభవించాయి. బేగంబజార్‌లో వున్న అనేక బాణాసంచా దుకాణాలలోనూ అనేకమార్లు అగ్ని ప్రమాదాలు సంభవించాయి. ఇందులో 2002లో శాంతి ఫైర్ వర్క్స్‌లో సంభవించిన భారీ అగ్ని ప్రమాదంలో 12 మంది మరణించడం అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఇటువంటి దుర్ఘటనే గత సెప్టెంబర్ నెలలో సికింద్రాబాద్‌లోని రూబీ హోటల్‌లో జరిగి ఎనిమిది మంది మరణించారు. ఈఘటనల తరువాత నగరంలో ఇరుకుగా వున్నచోట్ల మండే స్వభావం కలిగిన వస్తువులు కలిగి వున్న గోదాములు వుండకుండా చూడాలని అధికారులు నిర్ణయించినా ఇది ఆచరణలో అమలుకాలేదు. నిబంధనల ప్రకారం బాణా సంచా దుకాణాలు, గోదాములు, మండే స్వభావం కలిగిన రసాయనాలు వుండే గోదాములకు విశాలమైన ప్రదేశం వుండాలి. కానీ నగరంలో ఇవి ఎక్కడా లేవనిచెప్పాలి. ఈ విషయంలో బల్దియాతో పాటు పోలీసు విభాగాలు ఏంచేస్తున్నాయనే దానికి సమాధానం లేకుండా పోయింది. ఒక్క బాణాసంచా దుకాణాలు, మండే స్వభావం కలిగిన రసాయనాలు వుండే గోదాములే కాదు టింబర్ డిపోలు, స్క్రాప్ గోదాముల్లోనూ ఇటువంటి పరిస్థితులే వున్నాయంటే అతిశయోక్తికాదు. హైదరాబాద్‌లో ఇటీవల కాలంలో స్క్రాప్ దుకాణాలు, గోదాముల్లో తరచూ పేలుళ్లు జరుగుతూ ఒకరిద్దరు మరణించడం పరిపాటిగా మారింది. నిబంధనల ప్రకారం వీటికి ప్రతీయేటా లైసెన్స్ రెన్యూవల్ చేయాల్సి వుంది. రెన్యూవల్ సమయంలో అన్ని విభాగాల అధికారులు ఒకటికి పదిమార్లు తనిఖీ చేశాకే ఎన్‌ఓసి జారీ చేయాల్సివుంది. కానీ నగరంలోని ఏ గోదాములోనూ కనీస మౌలిక వసతులు లేకపోయినా ప్రతీ ఏడాది లైసెన్స్ మాత్రం ఠంచనుగా రెన్యూవల్ అయిపోతుంటుంది. ఇలా ఎందుకు జరుగుతుందనేది అందరికి తెలిసిందే. మామూళ్ల మత్తులో అందరు అధికారులు అంతా ఒకే....అనేస్తున్నారని ఆయా ప్రాంతాల ప్రజలు చెప్పుకుంటున్నారు. ●

# 'ఉచిత' మాయ!

కర్ణాటక

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికల వేడి పెరుగుతోంది. కాంగ్రెస్, బిజెపి, స్థానిక పార్టీలు సహా అన్ని రాజకీయ పక్షాలకు చెందిన నేతలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. కొత్తకొత్త ప్రణాళికలతో ప్రజల ముందుకు వస్తున్నారు. తాము ప్రకటించేదేదైనా ఇతర పార్టీలకంటె భిన్నంగా, గొప్పగా ఉండాలన్నదొక్కటే వారి తాపత్రయం. ఒకరు పది అంటే మరొకరు 20అనడం, వారు గోడ ఎక్కిస్తామంటే వీరు చెట్టెక్కిస్తామనడం. ఎవర్ని చూసినా కనిపిస్తున్నది ఇదే. సాధ్యాసాధ్యాలను పక్కనపెట్టి, సమాజానికి కలిగే ప్రయోజనాలను విస్మరించి, ఆకర్షణీయంగా ప్రకటనలు చేయడం ఒక్కటే అందరిలో కనిపిస్తోంది. తాజాగా కర్ణాటకలో కాంగ్రెస్, బిజెపిలు చేస్తున్న ప్రజాకర్షక ప్రచారం చూస్తుంటే స్వర్గాన్ని నేలకు దింపుతున్నట్లే అనిపిస్తుంది. గతవారం మూడు ఈశాన్య రాష్ట్రాలు మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూలు విడుదల కావడంతో, కర్ణాటకలోనూ రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. ఈ రాష్ట్రంలో ఎన్నికలకు మరో మూడు నెలల వ్యవధి ఉందికానీ, నేతలు ప్రచారంలో పోటీలుపడడం మొదలుపెట్టేశారు. అధికారం నిలబెట్టుకోవాలని బిజెపి భావిస్తుంటే గత వైభవాన్ని తిరిగిపొందాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ పోటీలో రెండు పార్టీలవారుఉచితమో, అనుచితమో పట్టించుకొనకుండా, 'ఉచిత' ప్రకటనలు మాత్రం హోరెత్తించేస్తున్నారు. హామీలు ఎంతవరకు వెళ్తున్నాయంటే స్వర్గంలోకూడా సీట్లు రిజర్వు చేయిస్తామనేంతవరకు ఆశలు కల్పిస్తున్నారు. ఏదోవిధంగా ఓట్లను ఆకర్షించడం అన్నదొకటే వాటి లక్ష్యం. చివరికి ఆ హామీలను బడ్జెట్‌లో కూడా చేరుస్తామంటూమరో అడుగు ముందుకు వేశారు ముఖ్యమంత్రి బొమ్మయ్. ఇంటి క్షేమాన్నినిరంతరం కాంక్షించేగృహిణులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందనీ, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండడం కోసం వారందరికి ఆర్థికసహాయం అందిస్తామనీ, ఫిబ్రవరి 17నఅసెంబ్లీకి సమర్పించే బడ్జెట్‌లో దానికి అవసరమైన నిధులు కూడా కేటాయిస్తామనీ ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడంతో కాంగ్రెస్‌లో కంగారు మొదలయింది. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీప్రకారం ప్రతి గృహిణికి దాదాపు మూడువేల రూపాయలు ప్రతినెల లభించే సూచనలున్నాయి. అంటే గృహిణులు తమచిల్లర ఖర్చులకు ఇక భర్తపైనో, కుమారులపైనో ఆధారపడనక్కరలేదన్నమాట. గృహిణుల ఓట్లు ఆకర్షించడానికి ముఖ్యమంత్రి పెద్ద ఎరనేవేశారు. ఆయన ఆ ప్రకటన చేయగానే కాంగ్రెస్‌అగ్రనేత ప్రియాంకగాంధీ కర్ణాటక ప్రచారానికి వచ్చి, తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి గృహిణికి నెలకు రెండువేల 'బహుమతి'గా ఇస్తామంటూ ప్రకటించారు.



ప్రియాంక గాంధీ

ప్రభుత్వం ప్రకటించిన సాయం అమలైనా, కాంగ్రెస్ ప్రకటించిన 'బహుమతి' అమలైనా సంవత్సరానికిదాదాపు45వేలకోట్ల రూపాయలు ఖర్చవుతుందని ఆర్థిక నిపుణుల అంచనా. అంటే అంతటి భారీ మొత్తం అనుత్పాదక కార్యక్రమాల ప్రవాహంలో కొట్టుకుపోతుందన్నమాట. ఓపక్క ఉచితాలుఅలా ప్రకటించవద్దని ప్రధాని మోడీ, సుప్రీంకోర్టు కూడా చెబుతుంటే, సాక్షాత్తుముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్షనేత ఆ ఉచితాలే అనూహ్యమైనరీతిలో ప్రకటించడం విచిత్రంగా కనిపిస్తుంది. తమను గెలిపిస్తే రాష్ట్రంలోని అన్నికుటుంబాలకు 200యూనిట్లవిద్యుత్ ఉచితంగా ఇస్తామంటూ కాంగ్రెస్ మరోవాగ్దానంకూడా చేసింది. కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపిస్తే గృహిణుల ఖాతాల్లోకి సంవత్సరానికి 24వేల రూపాయలు అలా జమ అయిపోతాయన్నమాట. గృహిణుల ఓట్లను ఆకర్షించడంలో సఫలమైతే, ఆగృహిణి ఓటుతోపాటు ప్రతి కుటుంబం నుంచి మరో రెండు, మూడు ఓట్లు కూడా తమ ఖాతాలోపడే అవకాశం ఉంటుందనే అంచనాతో కావచ్చు. అటు ప్రభుత్వం, ఇటు ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా ఈ వినూత్న ఆకర్షణపథకానికి తెరతీశాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో ఇటీవల సాధించిన విజయం కాంగ్రెస్‌లో మరింత ఉత్సాహాన్ని పెంచినట్లుగా ఈ ప్రచార్భాటాన్ని చూస్తే అర్థమవుతుంది. 'నా నాయకి' అనే కార్యక్రమాన్ని ప్రారంభించి కాంగ్రెస్ ఈ ఉచిత హామీలు ఇచ్చుకుంటూవెళ్తోంది. 'మహిళా సాధికారత' అనే చక్కని పేరు పెట్టి దానికింద ఇలాంటి సంక్షేమ పథకాలను వారు ప్రకటించడం గమనించవలసిన అంశం. మహిళలు వారికాళ్లపై వారు నిలబడేట్లు చేయగలిగితే ఎవరైనా హర్షిస్తారు. వారికోసం ప్రకటించిన 33శాతం రిజర్వేషన్లు చట్టసభల్లోకూడా అమలు చేస్తే అంతా సంతోషిస్తారు. కానీ అతి ముఖ్యమైనవన్నీ వదిలేసి ఈ 'ఆకర్షణ' పథకాలు మాత్రమే ప్రకటించడం చూస్తే వాటివల్ల సాధికారత ఎలా సాధ్యమవుతుందో అంతుపట్టని విషయం. ఇక విద్యార్థులకు ముఖ్యంగా స్కూలు పిల్లలకు కూడా ట్యాబ్‌లు పంపిణీ చేయడం, మొబైల్‌ఫోన్లు పంపిణీ చేయడం మరింత విస్తుగొలుపుతుంది. ట్యాబ్‌లకు అవసరమైన ఇంటర్నెట్ సౌకర్యం అంతంత మాత్రంగానే ఉన్నా భారీసంఖ్యలో వాటిని తెప్పించి ఇస్తుంటారు. కమిషన్లు ఆశించి అటువంటి పథకాలు రచిస్తారో, లేక విద్యార్థులకు నిజంగా ప్రయోజనమో అర్థంకాని విషయం. విద్యార్థులకు సంవత్సరమంతా వారికవసరమైన నోట్‌పుస్తకాలు ఉచితంగా సరఫరాచేస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుంది. కానీ వాటికంటె ట్యాబ్‌లకే నాయకులు ప్రాధాన్యం ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అన్నభాగ్య, క్షీరభాగ్య అంటూ మరికొన్ని ఉచిత పథకాలను కూడా ప్రియాంక గాంధీ ప్రకటించారు. ఉచిత పథకాలను ఇలా ప్రకటిస్తూ వెళ్తే చివరికి అన్ని ప్రభుత్వ సర్వీసులు ఉచితాలయిపోతాయి. ఆ భారమంతా మళ్లీ ప్రజలపైనే పడుతుంది. ఎందుకంటే ఏ నాయకుడుగాని, ఏ పార్టీగాని తమ సొంత డబ్బు ఒక్క పైస కూడా ఏ పథకానికి ఖర్చు చేయరు కదా! అటువంటప్పుడు ప్రజలకు రెండు ఇచ్చినాలుగు తీసుకోవడమే అవుతుంది. ఈ ఉచితాలు ముదిరితే ఎన్ని సమస్యలకైనా దారితీస్తాయి. ●

# ఎన్నికలకు ముందే 'కివీస్'కు కొత్తప్రధాని!

న్యూజిలాండ్

**గన్ని మోహన్**

ద్వీపకల్పదేశంగా ఉన్న న్యూజిలాండ్‌లో రాజకీయ అస్థిరతనుంచి గట్టెక్కేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారు. ఐదేళ్లపదవీకాలం పూర్తిచేసుకుంటున్న తరుణంలోనే సంస్కరణల పరంగా ముందుకుపోవాల్సిన తరుణంలో ప్రస్తుత ప్రధానిజెసిండా ఆర్డర్న్ రాజీనామా అక్కడిపాలకులను కుదిపేసింది. 37 ఏళ్లవయసులోనే ప్రధానిగా పదవినిచేపట్టిన సమర్థవంతంగాపాలన అందించిననేతగా జెసిండాకు పేరుంది. పార్టీ వార్షిక సమావేశంలో జెసిండా తననిర్ణయాన్ని ప్రకటించడంతో అధికార లేబర్‌పార్టీ ఇపుడు కొత్తనేతను అన్వేషించుకునేపనిలో పడింది. కేవంద్ర వామపక్ష సామాజిక సమీకరణాలతో ప్రజాస్వామ్యబద్ధంగా నడిచేపార్టీగా లేబర్‌పార్టీకిపేరుంది. ఇపుడు జెసిండా కూడా ఆపార్టీ ప్రతినిధిగానే ప్రధానిగాకొనసాగారు. అయితే 2023లో జరిగే ఎన్నికల్లో జెసిండా నేతృత్వంలోని లేబర్‌పార్టీ ప్రధాన ప్రతిపక్షం నేషనల్ పార్టీకంటే కొంత వెనుకబడింది. దేశాన్ని సంస్కరణల దిశగా నడిపించాలని ఆదేశ ప్రజలు కోరుకుంటున్నారు. అయితే సంస్కరణలకు ఇది సమయంకాదని అందువల్ల ఎన్నికలకు ముందుగానే తాను రాజీనామాచేయాలని నిర్ణయించుకున్నట్లు జెసిండాప్రకటించారు. వాస్తవానికి ఆమె పదవీకాలం వచ్చేనెల ఏడవతేదీవరకూ ఉంది. ఎన్నికలు ముగిసి కొత్తప్రధాని వచ్చేంతవరకూ తాను కొనసాగుతానని చెప్పిన జెసిండా స్థానంలో ఇపుడు కొత్తప్రధాని అభ్యర్థిగా జెసిండా కేబినెట్‌లోని విద్యామంత్రి క్రిస్ హిప్కిన్స్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. జెసిండా స్థానంలో 44 ఏళ్ల హిప్కిన్స్ లేబర్‌పార్టీ సహచరుల నుంచి మద్దతు కూడగడుతున్నారు. అయితేఇది కేవలం లాంఛనప్రాయమేనని ప్రధానిగా ఎన్నిక ఖాయమన్న వార్తలు కూడా ఉన్నాయి. అధికార బదిలీ రానున్న కొద్దిరోజుల్లోనే జరిగిపోతుందన్న భావనలో లేబర్‌పార్టీ ఎంపిలున్నారు. రాజధాని వెల్లింగ్టన్‌కు సమీపంలోని కుగ్రామంలో పుట్టిపెరిగిన హిప్కిన్స్ ప్రధానిగా బాధ్యతలుచేపట్టడం తనకెంతో గర్వకారణమని, దేశ ప్రతిష్టను ఇనుమడింపచేసే విధంగా వ్యవహరిస్తానని చెప్పుకొచ్చారు. హిప్కిన్స్‌తోపాటు లేబర్‌పార్టీలో మరికొందరి పేర్లు వచ్చినా వీరంతారేసులో వెనుకబడినట్లు స్పష్టం అయింది. సార్వత్రిక ఎన్నికలకుముందు హిప్కిన్స్ పదవి చేపడితే ప్రధానిగా కేవలం ఎనిమిది నెలలు మాత్రమే ఉంటారు. అభిప్రాయసేకరణతో లేబర్‌పార్టీ ప్రధానప్రతిపక్షంకంటే వెనుకబడటంతో ఈసారి ఎన్నికల్లో గట్టిపోటీ తప్పదన్న భావన లేబర్‌పార్టీలో వ్యక్తం అవుతోంది. నేషనల్‌పార్టీ కన్సర్వేటివ్స్ పార్టీగాపేరుంది. కరోనావైరస్ ఉధృతి ఉన్నకాలంలో హిప్కిన్స్ పేరు ప్రాచుర్యంలోకి వచ్చింది. 37ఏళ్లవయసుతో ప్రపంచంలోనే అత్యంత పిన్న వయసు ప్రధానిగా పేరు తెచ్చుకున్న జెసిండా కరోనా కట్టడి, సామూహిక కాల్పుల ఉదంతంపై అమలుచేసిన కార్యాచరణతో తన సమర్థ తనుచాటుకున్నారు. అయితే ఆమెకు రాజకీయ వత్తిళ్లు ఎక్కువయ్యాయి. అమెకు ఎక్కువగా ప్రాణహాని హెచ్చరికలు కూడా అందాయి. పెరుగుతున్న ఒత్తిడి కారణంగా నేరాజీనామాచేసిన జెసిండాస్థానంలో ఇపుడు హిప్కిన్స్ వస్తున్నారు. విద్యాశాఖతోపాటు పోలీస్, పౌరసేవల విభాగాలను కూడాపర్యవేక్షించిన హిప్కిన్స్ అధికారసభాపక్షనేతగా కొనసాగారు. రాజకీయంగా వచ్చే సమస్యలకు ట్రబుల్‌షూటర్ అన్న పేరుంది. ఇతరప్రజాప్రతినిధులు సృష్టించే సమస్యలనుంచి పార్టీని గట్టెక్కించడంలో హిప్కిన్స్ సమర్థుడన్న పేరుంది. 15ఏళ్లుగా ఎన్నికైన ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్న హిప్కిన్ ఇపుడు ప్రధాని పదవికి అన్నివిధాలా అర్హుడని లేబర్‌పార్టీ భావిస్తోంది. ఎన్నికల సంవత్సరంలో కొత్త బాధ్యతలుచేపడుతున్న హిప్కిన్స్ ముందు అనేకసవాళ్లున్నాయి. న్యూజిలాండ్‌లో నిరుద్యోగం 3.3శాతంమాత్రమే. కానీ ద్రవ్యోల్బణం మాత్రం 7.2శాతంగా ఉంది. కివీస్ రిజర్వుబ్యాంకు బెంచ్‌మార్క్ వడ్డీరేట్లను 4.25 శాతానికిపెంచింది. ద్రవ్యోల్బణం కట్టడిచేయడం ప్రస్తుత ప్రభుత్వ ప్రధానలక్ష్యం. కట్టడిచేయలేని పక్షంలో ద్వీపకల్పదేశం ఆర్థిక మాంద్యంలోకి వెళ్లకతప్పదని ఆర్థికనిపుణులు హెచ్చరిస్తున్నారు. కొత్తప్రధాని క్రిస్ హిప్కిన్స్‌కు ఇపుడు దేశ ఆర్థికవ్యవస్థను చక్కబెట్టడమే ప్రధాన కర్తవ్యం. అంతేకాకుండా ఎన్నికల సంవత్సరం కావడంతోప్రజలను అంటే ఓటర్లను లేబర్‌పార్టీవైపు ఆకర్షితులనుచేసేందుకు అవసరమైన కార్యాచరణను కూడా సిద్ధంచేయాలి. మరోవైపు పెరుగుతున్న ప్రతిపక్ష ప్రాబల్యానికి బ్రేకులు వేయడంతోపాటు ఉన్న పార్టీలో అసంతృప్తులను కూడాబుజ్జగించి తనవైపునడిపించాల్సిన గురుతరబాధ్యత హిప్కిన్స్‌పై ఉంది. అంతేకాకుండా దేశ ఆర్థికవ్యవస్థను తమపార్టీ సరిదిద్దగలదన్న నమ్మకాన్ని ప్రజల్లోపెంచాలి. ఆదిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనాఉంది. పన్నురాబడులతోపాటు పన్నుమినహాయింపులు, ఉచితాలు వంటివి ఇపుడు ప్రపంచదేశాల్లో సర్వసాధారణం అయిపోయాయి. అభివృద్ధిచెందిన దేశాలనుంచి అభివృద్ధిపథంలోనడుస్తున్న దేశాల్లోకూడా ఈ ఉచితాల బెడద ఎక్కువయిందనే చెప్పాలి. ఈతరుణంలో దక్షిణపసిఫిక్ మహాసముద్రంలోని ఈ ద్వీపకల్పదేశంలో రానున్న ఎన్నికలు ఇపుడు అధికార లేబర్‌పార్టీకి అటు ప్రతిపక్షంలో ఉన్న నేషనల్ పార్టీకి కూడా ప్రతిష్ఠాకంగానే మారుతున్నాయి. ఆస్ట్రేలియా, తోంగా, ఫిజీ ద్వీపకల్పదేశాల సరిహద్దులను పంచుకుంటున్న న్యూజిలాండ్ ఇపుడు ఎన్నికల సంస్కరణలతో కొత్తప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం అవుతోంది. ఈలోపే మహిళాప్రధాని జెసిండా రాజీనామాతో ఇపుడు అత్యవసరంగా పార్టీ పట్టు కోల్పోకుండా కొత్తప్రధానిని నామినేట్ చేసుకోవాల్సి వచ్చింది. గతప్రధాని కేబినెట్‌లో కీలకశాఖలు నిర్వహించిన హిప్కిన్స్ పాలనానుభవంతో ప్రపంచదేశాల్లో ద్వీపదేశ ప్రతిష్టను ఇనుడింపచేయగలిగితే రానున్న ఎన్నికల్లో కూడా ఆయనే మళ్లీ ప్రధాని అవుతారనడంలో ఎలాంటి సందేహంలేదు. ●




క్రిస్ హిప్కిన్స్

# పాఠశాల విద్యాలక్ష్యాలు- ముందున్న సవాళ్లు

**మల్లాడి శ్రీనగేష్**

సుస్థిర అభివృద్ధి లక్ష్యం ప్రకారం 2030 సంవత్సరాంతానికి సమ్మిళిత, సమానమైన నాణ్యమైన విద్య అందరికి అందించడం, తద్వారా అందరికీ అభ్యసనా అవకాశాలు అనేది ప్రధానలక్ష్యం. ఈ లక్ష్యాలు సాధించడానికి ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు కలిసికట్టుగా కృషి చేయాలి. ఈ లక్ష్యాలదిశగా ప్రస్తుతమున్న పరిస్థితులను విశ్లేషించి సంస్కరణ దిశగా అడుగులు వేయడం, చేపట్టిన కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేసే యంత్రాంగాలను ఏర్పరచడం, పూర్తి నిబద్ధతతో పాఠశాలవిద్యకు కొత్తరూపును తీసుకురావడం ప్రధాన లక్ష్యం. 21వ శతాబ్దంలో రూపొందించిన నూతన విద్యావిధానం ప్రధాన ఉద్దేశ్యమైన దేశంలో అభివృద్ధి అవసరాలకు కావలసిన విద్యను, నైపుణ్యాలను పెంపొందించడం, సృజనాత్మకతను, ఆలోచింపచేసే చదువును అందించి అందరికి అభివృద్ధిఫలాలను అందేలా చేసి భారతావనిని భాగ్యసీమగా తీర్చిదిద్దడం అనేది ప్రధానాంశం. అయితే కొవిడ్ విపత్తువల్ల భారత దేశంలో సుమారు 32కోట్ల మంది విద్యార్థులు అభ్యసనకు దూరమైనట్లు యునెస్కో 2020నివేదిక ప్రకారంవెల్లడైంది. వీరిలో 15.8కోట్లమంది బాలికలు, 16.2కోట్ల మంది బాలురు అనితెలిసింది. వీరిలో 86 శాతం మంది సెకండరీ విద్యనభ్యసించేవారని, 10శాతం మంది విద్యార్థులు మధ్యస్థాయి తరగతులు కాగా పూర్వప్రాథమిక విద్యనభ్యసించేవారు నాలుగుశాతం మంది పిల్లలు అని నివేదిక వెల్లడించింది. అసర్ నివేదిక 2019 ప్రకారం దేశంలో 96.7 శాతం మంది బాలలుపాఠశాలల్లో చేరగా 25.7శాతంమంది ఇంకా బడి బయట ఉన్నట్లు తెలిసింది. అయితే సుమారు32.9శాతం మంది బాలికలు సెకండరీ విద్యకు రాకుండా ముందే పాఠశాలను మానేస్తున్నట్లు యుడైస్ 2016-17 ప్రకారం తెలిసింది. వరల్డ్ డెవలప్‌మెంట్ నివేదిక 2018 ప్రకారం సర్వే నిర్వహించిన 12 దేశాల్లో భారత దేశం గురించి ప్రస్తావిస్తూ సుమారు 60శాతం 3వ తరగతి చదివే పిల్లలు కనీసం రెండు అంకెల తీసివేత కూడా చేయలేని పరిస్థితిలో ఉన్నారని, ఐదవ తరగతిలో అయితే 50 శాతం మంది పిల్లలు రెండంకెల తీసివేత కూడా చేయలేకపోతున్నారని వెల్లడించింది. దశాబ్దాలు గడుస్తున్నా, పాఠశాలల్లో 100 శాతం మంది పిల్లలను బడికి తీసుకురాగలిగినా, విద్యాహక్కుచట్టం ద్వారా నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు అమలు, ప్రణాళికలు 2010నుండి అమలు జరుగుతున్నా ప్రాథమికస్థాయి విద్యార్థులు తరగతి స్థాయి అభ్యసనా సామర్థ్యాలు సాధించలేని స్థితిలో ఉన్నారనేది గమనార్హం. పిల్లలు కనీస సామర్థ్యాలు అనగా చదవడం, రాయడం చేయలేని స్థితిలోఉండడం వలన పిల్లలకు పాఠ్యాంశాలు బోధించినప్పటికీ భాషా సామర్థ్యాలను, అభ్యసనా ఫలితాలను సాధించడం చాలాకష్టతరం. ఈ పరిస్థితుల నుండి పిల్లలను తీర్చి దిద్దడానికి విద్యార్థుల్లో మౌలిక సామర్థ్యాల సాధన కోసం జాతీయ విద్యావిధానం 2020 'ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అనగా మౌలిక భాష, గణితంలో సామర్థ్యాల సాధన కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేస్తున్నది. ఈ ప్రక్రియలో పటిష్టంగా పని చేయడానికి ప్రత్యేకంగా నేషనల్ మిషన్ ఆన్ ఫౌండషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అనే ఒక శాఖను ఏర్పాటుచేశారు. దీనిఉద్దేశ్యం 2026-27 వ సంవత్సరానికి విద్యార్థి మూడవ తరగతికి చేరేనాటికి అవగాహనతో చదవడం, రాయడం, గణిత సామర్థ్యాలు సాధించడంతోపాటు కనీస జీవన నైపుణ్యాల పరిజ్ఞానాన్ని కలిగించడం ఒక ప్రధాన భూమికగా ఎఫ్.ఎల్.యెన్ మిషన్ తన ఉద్దేశ్యంగా తెలియపరచింది. దీనికి పాఠశాలయాజమాన్యాలు సంసిద్ధం కావాలని సూచించింది. ఈ మిషన్‌ద్వారా అందేఫలాలు ప్రాథమిక పాఠశాల పిల్లలు వారి వయసు, తరగతి, సబ్జెక్టుస్థాయి విద్యా సామర్థ్యాలను సాధించడానికి మార్గం సుగమం అవుతుంది. విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాల సాధనకు ఒక బలమైన కారణం గ్రామీణ, పేద పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యా అవకాశాలు అరుదైన అంశంగా ఉంది. ఎందుకనగా అంగన్‌వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ఒక ప్రధాన భూమిక అయినప్పటికీ అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం తగిన శిక్షణ ఇచ్చినప్పటికీ సమయం, వారికున్న అదనపు బాధ్యతల నిర్వహణ పూర్వ ప్రాథమిక విద్యవైపు ఎక్కువ సమయాన్ని వెచ్చించడం ఒక పెద్దసవాలుగా మారింది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతపిల్లలు పూర్వప్రాథమిక విద్యానుభవం లేకపోవడం, ఒకేసారి 1వ తరగతిలో ప్రవేశించడం అనేదిఎంతమాత్రం



పునాది లేని చదువుగా పరిణమించి ప్రాథమిక స్థాయిలో తరగతి వారీ సామర్థ్యాల సాధన ఒక పరీక్షగా పరిణమించింది. ఇది ఉపాధ్యాయులకు కూడా అలవికాని స్థితిలా ఉంది. ఈ పరిస్థితుల దృష్ట్యా పునాది స్థాయి విద్యపటిష్టంగా ఉండాలని నూతన విద్యావిధానం ఐదుసంవత్సరాలు నిడివిగల అనగా పూర్వ ప్రాథమిక లేదా బాలవాటిక లేదా అంగన్‌వాడీ విద్యగా, ప్రిపరేటరీ అనగా సంసిద్ధతా దశగా విభజించారు. ఈ స్థాయిలకు సంబంధించి కరికులం, బోధనాశాస్త్ర వ్యూహాల్లో తగిన మార్పులు అనివార్యం. అందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులను, రాష్ట్రస్థాయి కరికులం ఏర్పాటు అనగా స్థానికతను జోడించి వాస్తవాలకు, నిత్య జీవనానికి దగ్గరగా ఉండేలా కరికులాన్ని అనగా పాఠ్య ప్రణాళికలను తయారు చేయడం అనేది చాలా కీలకం. సాధారణంగా పైస్థాయి నుండి పాఠ్యప్రణాళికలు రూపొందించబడేవి. కానీ నూతన విద్యావిధానం 2020 పాఠ్య ప్రణాళికలను కిందిస్థాయి నుండి స్థానికతను జోడించి రచించేలా పూర్తి వెసులుబాటు కల్పించింది. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి నూతన ఒరవడిని దిద్దడానికి చాలా సమయం పడుతుంది. దీనికి ప్రభుత్వ ప్రయత్నాలు తగిన వనరులను సమకూర్చడం, పటిష్టమైన కార్యాచరణ దానిఅమలు వంటి కీలక ఘట్టాలు మాత్రమే నూతనవిద్యావిధాన రూపకల్పనకు ఒక స్థిరమైన రూపం ఏర్పడుతుంది. నూతన విద్యావిధానం పాఠశాల విద్యా సవాళ్లకు సమాధానం ఏర్పరస్తుందని తల్లిదండ్రులు, సమాజం ఎంతో ఎదురు చూస్తోంది. అయితే విధాన రూపకల్పన ఎంత ముఖ్యమో దానికి పటిష్టమైన కార్యాచరణ అత్యవసరం. మును పటి సవాళ్లు- కొవిడ్ తర్వాత తోడైన సమస్యలు ప్రభుత్వ యంత్రాంగాలకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు మరింత పెను సవాళ్లుగా పరిణమించాయి. ఈ మధ్యనే మే 2022లో విడుదలైన నేషనల్ అచీవ్మెంట్ సర్వే నివేదిక 2021 ప్రకారం ప్రతివిద్యార్థి ప్రగతి జాతీయ స్థాయిలో ప్రతి సబ్జెక్టులో పై తరగతికి వెళ్తున్నకొద్దీ పిల్లల విద్యాసామర్థ్యాల శాతం ఎక్కువ శాతం తగ్గినట్లు వెల్లడైంది. అనగా సరాసరి విద్యార్థి స్థాయి ప్రగతి నిర్దేశించిన ప్రగతి ఊచికలో మూడవ తరగతి గణితంలో సాధించిన ప్రగతి 306గా తెలిసింది. ఇక ఐదవ తరగతి గణితంలో మరింత తక్కువ సాధించారు. అనగా 284.గా, ఎనిమిదో తరగతిలో 255కాగా పదవ తరగతిలో 220 స్థాయికి ప్రగతి తగ్గినట్లు నాస్ నివేదిక వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం మౌలిక సదుపాయాలు తగినంత శాతం కల్పించినట్లు నివేదిక వెల్లడించినప్పటికీ ఈ సౌకర్యాలు పాఠశాలల పిల్లల నమోదు, బడికి హాజరయ్యే పిల్లలందరికీ సరిపోతున్నాయా లేదా, నిరంతర మంచినీటి సౌకర్యం ఉందా లేదా మరుగుదొడ్ల నిర్వహణకు సరిపడినంత నీటి సరఫరా, ఇచ్చిన మౌలిక సదుపాయాను మెరుగ్గా వినియోగించుకునేలా పిల్లల్లో ప్రవర్తనా ప్రభావాల్ని అలవరచాలి. అలవరచుకునేలా వారికి చైతన్యాన్ని కలిగించాలి. తద్వారా మౌలిక సదుపాయాలను సంరక్షించుకోవడమే కాదు తగిన ప్రగతి సాధించడానికి ఈ ప్రక్రియలు పాఠశాలకు ప్రగతి మార్గాలనందిస్తుంది. నాణానికి మరొక ముఖ్యమైన కోణం సుస్థిరాభివృద్ధిసూచికల్లో ప్రధానమైన, కీలకాంశం ఏమనగా నాణ్యమైన, సమ్మిళిత విద్య. ఈ దిశగా ప్రభుత్వం మరిన్ని సంస్కరణలు చేపట్టాలి. విద్యావ్యవస్థకు కొత్త ఊపిరి తేవాలి. బోధనా సిబ్బందిని ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వివిధ సామాజిక నేపథ్యమున్న విద్యార్థులందరికీ నాణ్యమైన, సమానవిద్యను అందించడంలో అనగా కుల, వర్గ, మత, లింగ, భాష, ప్రాంతీయ, ధనిక, పేద, గ్రామ, పట్టణ, సామాజిక వ్యత్యాసం, దివ్యాంగులు లేదా ఎటువంటి సామాజికపరమైన వివక్ష లేకుండా అందరికి కావలసిన బోధనావ్యూహాలను రచించి విద్యార్థులందరినీ సుశిక్షితులుగా తీర్చిదిద్దాలి. అందుకు ప్రభుత్వాలు నిధులు, విధులు కార్యాచరణలు ముమ్మరంచేయాలి. ప్రతిఅవకాశాన్ని అందిపుచ్చుకుని మరింత ఉత్సాహంతో పిల్లలకోల్పోయిన విద్యాసామర్థ్యాలు పునరుద్ధరించడానికి తగిన వ్యూహాలురచించాలి. ప్రభుత్వం, పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు కలసికట్టుగా కృషిచేయాలి. భారంలేని చదువుతోపాఠశాల పిల్లలనుచక్కదిద్దాలి. అందకు అందరిసహకారం అవసరం. అప్పుడే అనుకున్నఫలితాలు సాధించడం చాలాసులభం. ఈ ప్రయత్నంలో అందరూభాగస్వామ్యంతో ముందుకు సాగితేనేసుస్థిరాభివృద్ధిసూచికలో పొందుపరిచిన ఫలితాలు సాధించడం సులభమవుతుంది. బాలల భవిష్యత్తుకు ఓచక్కటి భరోసాకలుగుతుంది. ●

# ఆలయాల శంకుస్థాపనకు ఆహ్వానపత్రిక అందజేత

గాజువాక, జనవరి 21, ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామంలో గల కుంచమాంబ, దుర్గమాంబ, ముత్యమాంబ అమ్మవార్ల ఆలయాల పునఃనిర్మాణం ఫిబ్రవరి 1వ తేదీన జరగనుంది. ఈ కార్యక్రమానికి తుంగ్లాం గ్రామంలో గల ప్రతీ ఇంటికీ ఆహ్వాన పత్రికను కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, గ్రామ పెద్దలు వెళ్లి ఇచ్చి శంకుస్థాపనకు రమ్మని ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వాకాడ రామిరెడ్డి, మోటూరు భీమరాజు, విరోతు వరహాలు, గుండు రామారావు, గంతకరి ప్రసాద్, కాకి రామిరెడ్డి, కొల్ల రమణ, వీర శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 61వ వార్డులో పర్యటించిన కార్పొరేటర్ కొణతాల సుధ

గాజువాక, జనవరి 21, ప్రభాతవార్త



జీవీఎంసీ 61వ వార్డులో కార్పొరేటర్ కొణతాల సుధ శనివారం పర్యటించారు. వార్డులో వెంకన్నపాలెం, మల్కాపురం ప్రాంతాల్లో పర్యటించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే నూతనంగా జరుగుతున్న సీసీ రోడ్లను, కాలువల నిర్మాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శెట్టి సూరరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చుక్కా అప్పారావుకు ఎమ్మెల్యే నివాళులు

గాజువాక, జనవరి 21, ప్రభాతవార్త



సీనియర్ వైసీపీ నాయకులు స్వర్గీయ చుక్కా అప్పారావు మొదటి వర్ధంతి సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తన కష్టకాలంలో నా వెన్నంటి అలాగే పార్టీ కోసం ఎంతో కృషి చేసారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మార్చ్‌పూడి పరదేశి, నితీష్‌రెడ్డి, గొందేశి రాము, పిల్లారెడ్డి, ఈశ్వరరావు, పిట్టా కుంచారావు, కోన సత్యనారాయణ, పిలకా రాము, పులి రాజా, పాల శ్రీనివాస్‌రెడ్డి, గొందేశి అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండండి : సీఐ సూర్యనారాయణ

గాజువాక, జనవరి 21, ప్రభాతవార్త



విద్యార్థులంతా సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని క్రైం సీఐ పి.సూర్యనారాయణ అన్నారు. శనివారం టీఎస్ఆర్ అండ్ టీబీకే కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ సూర్యనారాయణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ మహేశ్వరరావు, కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఉత్తరాంధ్ర సమావేశాలు ప్రారంభం

గాజువాక, జనవరి 21, ప్రభాతవార్త



విశ్వహిందూ పరిషత్ ఉత్తరాంధ్ర ప్రాంత సమావేశాలు గాజువాక ఉక్కునగరం అంబేద్కర్ కళాక్షేత్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉక్కు కర్మాగార డైరెక్టర్ ఫైనాన్స్ వీవీ వేణుగోపాలరావు, గౌరవ అతిథిగా గాజువాక నియోజకవర్గ బీజేపీ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ హిందూ పరిషత్‌ను కేశవరాం కాశీరాం శాస్త్రి 1964లో స్థాపించారని హిందూ ఆధ్యాత్మిక నేత స్వామి చిన్మయానంద, పూర్వాశ్రమం స్వయంసేవక్ సంఘ్ సభ్యుడు ఎస్.ఎస్.ఆప్టే, సందారి సిక్కుల యొక్క ఉన్నత ఆధ్యాత్మిక అధిపతి సద్గురు జగ్జీత్ సింగ్, సిక్కు నాయకుడు మాస్టర్ తారా సింగ్ సహ వ్యవస్థాపకులు అని అన్నారు. విశ్వ హిందూ పరిషత్ 60సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా పర్యటించి హిందూ బంధువులు అందరిని ఏకం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పలిశెట్టి వెంకటేశ్వర్లు, గుమ్మల సత్యం, నాగేశ్వరరావు, కొమ్మిని శ్రీనివాసరావు, రవికుమార్, టీపీ వెంకటేశ్వర్లు, విశ్వనాథ్, డికె చందు, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం నుండి వీహెచ్‌పీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్‌ను గెలిపించండి: సోము వీర్రాజు

గాజువాక, జనవరి 21, ప్రభాతవార్త



జీవీఎంసీ 70వ వార్డు ఎల్బీ నగర్‌లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్‌ని గెలిపించమని రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు, ఎమ్మెల్సీ మాధవ్, జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర ట్రినిటీ స్కూల్ అధినేత శ్యాం ఇంటింటికి వెళ్లి టీచర్లతో కలిసి ప్రచారం చేసి ఓటు వేయమని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సోమువీర్రాజు మాట్లాడుతూ బీజేపీ వల్ల మాత్రమే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రస్తుత రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన సాగుతుందని అన్నారు. అనంతరం పాత కర్ణవానిపాలెం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు 15మంది కమిటీలను ఏర్పాటు చేసి ఎన్నికల్లో ఏ విధంగా పనిచేయాలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షులు దీనకొండ కృష్ణంరాజు, నాయకులు సూరరాజు, నాగేశ్వరరావు, రోహిణి, భువనేశ్వరి, సోంబాబు, కృష్ణంరాజు, వెంకటరావు, ఒటర్ల సంతోష్‌కుమార్, రాజు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# వైఎస్సార్ బీమా అందజేసిన తిప్పల వంశీరెడ్డి

గాజువాక, జనవరి 21, ప్రభాతవార్త



జీవీఎంసీ 74వ వార్డు కార్పొరేటర్, సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి చేతుల మీదుగా శనివారం దయాల్‌నగర్ లోవ ప్రాంతంలో ఎల్ల నర్సునాయుడు కుటుంబానికి వైఎస్సార్ బీమా అందజేశారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న వంశీరెడ్డి మృతుడు కుటుంబాన్ని వార్డు సచివాలయంతో కలిసి పరామర్శించి సీఎం రిలీఫ్ ఫండ్ తక్షణ సహాయం కింద 10వేల రూపాయలను అతని భార్య ఎర్రమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ ఏ ఒక్కరిని కోల్పోయిన కుటుంబంలో వచ్చే బాధ, ఆవేదన ఎవరు తీర్చలేనిదన్నారు. ఒక వేళ ఇంటి పెద్దని కోల్పోతే ఇక ఆ బాధ వర్ణనాతీతమన్నారు. ఆటువంటి కష్టాల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడానికి ఒక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సీఓ సూర్యనారాయణ, సచివాలయం వెల్ఫేర్ రమేష్, ఆర్పీ అనూష, ఎన్నైపా నాయుడు, బొద్దు గోవిందా, లోకేష్, కనకరాజు, సత్యనారాయణ, బీకె నాయుడు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# కిటకిటలాడిన భైరవస్వామి ఆలయం



సింహాచలం ప్రభాతవార్త

సింహాచలం దేవస్థానం అనుబంధ దేవాలయం, క్షేత్రపాలకుడు అయిన భైరవస్వామివారి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. కాలభైరవ స్వామివారికి బూడిద గుమ్మడికాయలో నూనెదీపం వెలిగించడం ఆచారం. స్థానికంగా ఉన్న భక్తులు కాకుండా అధికంగా నగరం నలుమూలల నుంచి భక్తులు వచ్చి అక్కడ భైరవ స్వామివారికి తైలాభిషేకం పంచామృత అభిషేకం చేసి వివిధ కొబ్బరినీళ్లతో అభిషేకించి పూలతో అలంకరించి, దూపదీప నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లిస్తే భక్తులకున్న మానసిక, ఇతి, ఆర్థిక, రాజయోగం కావలన్నా, ఎన్నికల్లో నెగ్గాలన్నా, శత్రు బాధలు, నరఘోష, పీడకలలు, ప్రమాదాలు మొదలగు బాధల్నుంచి తొలగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. సింహాచలం గ్రామానికి 5 కిలోమీటర్ల దూరంలో కొంత్యాం వెళ్ళేమార్గమధ్యలో భైరవాకా అన్న ప్రాంతంలో అటవీప్రాంతంలో లోపలికివెళ్తే కాలభైరవ స్వామి దర్శనమిస్తారు. కాలభైరవ ఉపాసన ప్రాచీనమైంది. భైరవుడిని పూజిస్తే గ్రహ దోషాలు, అమ్మవారి గండాలు తొలగిపోతాయని సిద్ధిప్రదాయినీ మంత్రశాస్త్రం చెబుతోంది. భక్తులు ఇబ్బందిపడకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# మండలంలోని 29 గ్రామాలకు దేవాలయాలు

**టిటిడి ఛైర్మన్, ఎంపి, ఎమ్మెల్యేల కృషి అమోఘం - జెడ్పీటిసి**

కొయ్యూరు, జనవరి 21, ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానంవారి ద్వారా మండలంలోని 29గ్రామాలకు దేవాలయాలు మంజూరయ్యాయని, దీనిలో టిటిడి ఛైర్మన్ వైవిసుబ్బారెడ్డి, అరకుఎంపి గొడ్డేటిమాధవి, ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్య లక్ష్మి, జెడ్పీచైర్మన్ సుభద్ర కృషి అమోఘమని జెడ్పీటిసి వారాహాకరాజు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులకు పంపిన ఒకప్రకటనలో ఇలా వివరించారు. మండలంలోని రేవళ్లకొత్తవీధి, రేవళ్ల, గంగవరం, వలసంపేట, నడింపాలెం, ఎం.మాకవరం, పిట్టలలం, కాకరపాడు, పైడిపనుకుల, గరిమండ, సింగరాళ్లపాడు, పనసలపాడు, చింతలపాలెం, మఠిపాడ, ముంగలమెట్ట, రామరాజుపాలెం, నిమ్మలపాలెం, సోలాలు, చింతలపూడి, పోతవరం, ఆకాంతిపనగరం తదితర గ్రామాల్లోని కొన్నిగ్రామాల్లో రామాలయాలు, కొన్నిగ్రామాల్లో కనకదుర్గ అమ్మవారి ఆలయాల నిర్మాణాలకు తిరుమలతిరుపతి దేవస్థానం అంగీకారం తెలిపినట్లు వివరించారు. గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాలకు స్థలాలు దానంచేసిన దాతలకు జెడ్పీటిసి వారాహాకరాజు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేసారు.

# రాజానగరంలో గడప గడపకు మనప్రభుత్వం



పాయకరావుపేట రూరల్, జనవరి 21 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం రాజానగరంగ్రామంలో శనివారం గడపగడపకు మనప్రభుత్వంకార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు పాల్గొన్నారు. ప్రజల వద్దకు వెళ్ళి ప్రభుత్వంఅమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. నవరత్నాలపధకావిశిష్టత తెలియచేసారు. ప్రభుత్వం అందచేస్తున్న పథకాలు అందుతున్నాయోలేదో అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయసలహామండలిచైర్మన్‌చిక్కాలరామారావు, జెడ్పీటిసి లంకసూరిబాబు, మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ చోడిపల్లిశ్రీనువైకాపా మండలపార్టీ అధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, వైకాపానాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు

పాయకరావుపేట, జనవరి 21 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ దుర్గాలమ్మ అమ్మవారి చెట్టుప్రాంగణంలో ఉన్న జమ్మిచెట్టు వదకాకినాడజిల్లా తుని టిడిపి నియోజకవర్గఇంచార్జు యనమలకృష్ణుడు శనివారం సాయంత్రంపత్యేకపూజలు ఆచరిం చారు. వేదపండితులు శాస్త్రోక్తకంగా వేదమంత్రాల నడుమ ఇందుకుసంభందించిన పూజలు చేసారు. ఇక్కడ ఉన్న జమ్మిచెట్టుకు పూజలు చేస్తే కోర్కెలఈడేరుతాయన్న విశ్వాసం భక్తులలో ఉంది. దుర్గాల మ్మచెట్టు అమ్మవారి ఆలయప్రాంగణంలోఉన్న అనేక దేవతాస్వరూపాల ఆలయాలను భక్తులు అనునిత్యం దర్శిస్తూనే ఉంటారు. ఈనేపధ్యంలో తుని తేదేపాశ్రేణులు యనమలకృష్ణుడు జమ్మిచెట్టు వద్ద భక్తిప్రప త్తులతపూజలు ఆచరించారు. జమ్మిచెట్టువద్ద పూజలు ఆచరించేందుకు వచ్చిన యనమలకృ ష్ణుడునఅనకాపల్లి జిల్లా పాయకరావుపేట తేదేపా నాయకులు కలిసారు. ఈకార్యక్రమంలమండల పార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, యాళ్ళవరహాలబాబు యాళ్ళసన్నబాబు, పల్లావిలియంకేరి, వేములపూడిఅప్పారావు, ఎంపీటీసి రమాకుమారి, మలిపెద్దివెంకటరమణ, ఆది, దువ్విశ్రీను తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ దినసరి వేతన పనిని కల్పించాలి : ఎంపిడిఓ బాపన్నదొర



రాజవొమ్మంగి, జనవరి 21, ప్రభాతవార్త

ఉపాధిహామీ వేతనదారులకు కనీస దినసరి వేతనం రూ.257లు వచ్చేలా పనిని వేతనదారులకు కల్పించాలని టిఏ, బిఎఫ్‌టిలకు రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర సూచించారు. శనివారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్లు, బిఎఫ్‌టిలు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమావేశాన్ని నిర్వహించారు. మండల ఉపాధి పని కల్పన లక్ష్యం పూర్తికావాలని అన్నారు. ఉపాధిహామీ రికార్డులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు యంపిడిఓ సూచించారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ బాపన్నదొర, ఇన్‌చార్జి జెఇ శ్రీనివాస్‌రెడ్డి, టిఏలు సుబ్బారెడ్డి, లక్ష్మమ్మ, పెంటన్నదొర, బిఎఫ్‌టిలు రాజబాబు, తులసి తేజస్విని, లోవకుమారి, దుర్గశ్రీను, సిఏలు శ్రీనివాస్, సత్యనారాయణ, సహదేవుడు పాల్గొన్నారు.

# డ్రోన్ స్ప్రేయర్ వల్ల రైతులకు మేలు

**సీఈఓ గింజాల అప్పారావు**

నక్కపల్లి, జనవరి 21 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం దేవవరం శివారు ఒడ్డిమెట్ట గ్రామం లో పెట్లశ్రీను పొలంలో నక్కపల్లివ్యవసాయ అలాగే ఉద్యానవన సంస్థ సీఈఓ గింజాల అప్పారావు ఆధ్వర్యంలో తమిళనాడుకు చెందిన గరుడా ఎయిరోస్పేస్ ప్రయివేటు లిమిటెడ్ వారిచే డ్రోన్‌స్ప్రేయర్ డెవెఇచ్చారు. 10 లీటర్ల సామర్ధ్యంగల డ్రోన్ 4.50 లక్షల రూపాయలు ఉంటుందని రైతుక50 శాతం సబ్సిడీ, ఎఫ్‌పిఓకు 75 శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. దీనివల్ల రైతులకకూలి ఖర్చు మందుఖర్చు అలాగే సమయం ఆదా అవుతుందని సీఈఓ అప్పారావు తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిష్టాత్మకంగా దేశంలో 2వేల డ్రోన్‌లు ప్రవేశపెట్టి దీశిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆశక్తిగలవారు శిక్షణ పొందినవెంటనే వారిని డ్రోన్‌డ్రైవం ఉద్యోగాలకు ఎంపికచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఏఓ సత్యనారాయణ,సచివాలయం సిబ్బంది కృష్ణమోహన్, సురేంద్ర, వాలంటీర్లు శివకుమార్ శ్రీనతదితరులు పాల్గొన్నారు.

# భద్రతను పాటిద్దాం - ప్రాణాలను కాపాడుకుందాం

**- రోడ్డు భద్రతా వారోత్సవాల్లో ఎం.ఐ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు**

నక్కపల్లి, జనవరి 21,ప్రభాతవార్త



రహదారిపై వాహనాలు నడిపే వాహనదారులు ప్రతీ ఒక్కరూ భద్రతలను పాటిస్తే ప్రాణాలను రక్షించుకో గలిగినవారిమవుతామని నర్సీపట్నం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆర్. వెంకటరావు సూచించారు. శనివారం నక్కపల్లి సర్కిల్ పరిధిలో ఉపమాక జంక్షన్ ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు జంక్షన్ ప్రాంతాల్లో ఆటోడ్రైవర్లతో రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహణ కల్పించారు. జిల్లా రవాణా శాఖాధికారి ఎం.వీ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమాల్లో ఆటోడ్రైవర్లతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానంగా ఈ సందర భంగా వెంకటరావు మాట్లాడుతూ, వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ ధరించాలని, మద్యం సేవించకూడదని, బైకులు నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, రహదారులు దాటేటప్పుడు ఇరువైపులా వచ్చే వాహనాలు గమనించాలని అలా భద్రతా ప్రమాణాలుపాటిస్తే ప్రమాదాలకు గురికాకుండా ప్రాణాలను రక్షించుకున్నవారిమవుతామని అన్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఈ రోడ్డు భద్రతా వారోత్సవాలను ఈనెల 24వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఎక్కువగా భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వలన 38 శాతం మంది 18 నుండి 45 సంవత్సరాలు మధ్యఉన్నవారు మృత్యువాత పడుతున్నారని అందులో ఎక్కువమంది యువతీయువకులేనని, దీనిని దృష్టిలో ఉంచుకొని కుటుంబాలను, కుటుంబ సభ్యులను, మనపై ఆధారపడినవారిని జ్ఞప్తిక తెచ్చుకొని వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆటోడ్రైవర్‌లు జాతీయ రహదారులపైన, ప్రధాన కూడళ్ల వద్ద పరిమితిని మించి వాహనదారులను ఎక్కించుకోవద్దని, జాతీయ రహదారిపై పార్కింగ్ చేయకూడదని, వేగవంతమైన ప్రయాణం మానుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ ఆలోచించి వాహనాలు నడిపితే ఖరీదైన ప్రాణాన్ని రక్షించు కోగలిగినవారిమవుతామని, నిబందనలు పాటించాలని కోరారు. ఇన్‌స్పెక్టర్ వెంకటరావు ఎస్వీ మూర్తిలు కలసి జాతీయ రహదారిపై పలు వాహనదారులను పలకరించి, వారికి భద్రతా ప్రమాణాలపై కౌన్సిలింగ్ ఇచ్చారు.

# జగనన్న లేఅవుట్‌ల పరిశీలన



నక్కపల్లి, జనవరి 21,ప్రభాతవార్త

మండలంలోని చినతీనార్ల, ఉపమాక, నక్కపల్లి జగనన్న లేఅవుట్‌లను, అందులో నిర్మిస్తున్న గృహసముదా యాల ను పరిశీలించారు. శనివారం హౌసింగ్ డే సందర భంగా ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓపిఆర్‌డి వెంకట నారాయణ, డి.ఈ. విజయ్‌కుమార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాయుడులతో పాటు ఇంజినీరింగ్ సిబ్బంది పరిశీలించారు. లబ్దిదారులతో గృహనిర్మాణాలపై మాట్లాడారు. త్వరితగతంగా గృహాలు పూర్తి చేయాలని, ఎంతవేగంగా పూర్తిచేస్తే అంత వేగంగా పూర్తిస్థాయిలో పేమెంట్ ఖాతాలో జమఅవుతుందని చెప్పారు. నిబంధనలకు లోబడి గృహాలు నిర్మించుకునేందుకు సిద్ధమవ్వాలని, ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విద్యుత్ సౌకర్యం, రహదారులు, మంచినీటి వసతి కల్పిస్తున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతీ ఒక్కరూ సకాలంలోపూర్తిచేయాలని కోరారు. ఆయా గ్రామాల్లో ఉన్న సర్పంచ్‌లు, మండల పార్టీ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తదితరులుతో గృహ నిర్మాణాలపై సమీక్ష చేశారు.

# ఉపమాక ఆలయంలో ప్రత్యేక పూజలు

నక్కపల్లి, జనవరి 21,ప్రభాతవార్త



ప్రతిష్టాత్మకంగా 400రోజుల పాటు 4వేల కిలోమీటర్లు వరకు ఈనెల 27 నుంచి చేపట్టే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పాదయాత్ర సక్రమంగా సాగాలని కోరుతూ, శ్రీ ఉపమాక వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పాదయాత్ర ప్రారంభం మొదలుకొని చివరి వరకు లోకేష్‌బాబుకు మంచి ఆరోగ్యం ప్రసాదించాలని, ఆయన గోత్రనామాలతో పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన తెలుగు మహిళలు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. వీరితో పాటు నియోజకవర్గ తెలుగు మహిళా నాయకురాలు రమాకుమారి, శాంతి, వెదుర్ల పద్మ, కర్రిలోవలక్ష్మి, గుండెపు నాగమణి, జీని బుజ్జి లతో పాటు ఉపమాక దేవస్థానం మాజీ ఛైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, ఉపసర్పంచ్ ప్రగడ వీరబాబు, తోలేటి శ్రీను తదితరులు ఉన్నారు.

# అంగనవాడీల పనితీరు మరింత మెరుగుపర్చుకోవాలి

**కేంద్రాలను తనిఖీచేసిన సిడిపిఓ విజయకుమారి**

కొయ్యూరు, జనవరి 21, ప్రభాతవార్త



అంగనవాడీకేంద్రాల పనితీరు మరింతమెరుగుపర్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కొయ్యూరు సిడిపిఓ విజయకుమారి అభిప్రాయపడ్డారు. శనివారం ఆమె మండలంలోని ఆర్.కంఠారం, రేవళ్ల, నిమ్మలపాలెం, కొయ్యూరు, మాకవరం అంగనవాడికేంద్రాలను ఆకస్మికంగా తనిఖీచేసారు. ఈ సందర్భంగా గ్రోత్‌మోనటరింగ్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె రికార్డులను తనిఖీచేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించడంలోనూ, అలాగే ఐసిడిఎస్‌సేవలు అందించడంలోనూ అంగనవాడికార్యకర్తలు ఎట్టిపరిస్థితుల్లోనూ అలసత్వం ప్రదర్శించరాదన్నారు. గ్రామంలో ఎటువంటి విమర్శలకు తావివ్వకుండా పనితీరును మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు.

# 108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ

**పాడేరు ఐటిడిఏ ఎదుట రిలేనిరావారదీక్షలు చేపట్టిన ఉద్యోగులు**

పాడేరు, జనవరి 21,ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అధికారులు జారీ చేసిన మౌఖిక ఆదేశాలు మేరకు 108లో ఉద్యోగులుగా పరిచేస్తున్న ఈఎంటి,పైలెట్‌లను వైద్య ఆకోగ్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ పాడేరు ఐటిడిఎ కారా ్యలయం ఎదుట ఉమ్మడి విశాఖపట్నం జిల్లా 108 ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎన్.త్రినాధరావు,డి.ప్రసాద్,టి.శ్రీదేవి ఆధ్వర్యంలో 108 ఉద్యోగులు రిలేనిరాహారదీక్ష శనివారం నుంచి ప్రారంభించారు.దీక్షలు ప్రారంభం అనంతరం ఎన్.త్రినాధరావు,డి.ప్రసాద్, శ్రీదేవి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ నియామకాల్లో సంబందిత విద్యార్హత,ప్రమాణాలు కలిగినటువంటి 108 ఉద్యోగులైన ఈఎంటి,పైలెట్ సర్వీసులను బట్టి వెయిటేజ్ మార్కులు సంస్థ పరంగా ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు.అరబిందో ఎమెర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ సంస్థ వారు ఇచ్చిన తరువాత అక్రమంగా వివిద కారణాలతో విధులు నుంచి తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు.ఎఈఎంఎస్ సంస్థలో వాహన ప్రమాదాలు జరిగిన వెంటనే విధినిర్వాహణలో ఉన్న ఉద్యోగులను విధుల నుండి తొలగించడం,ఎఫ్ఐఆర్ ఉంటే విధులు ఆపుచేయడం అనే నిబందనలు విరమించుకోవాలని యూనియన్ నాయకులు స్పష్టం చేసారు.సస్పెన్షన్ చర్యలు తీసుకోవాల్సి వచ్చినప్పుడు ఆ సస్పెన్షన్ ఎన్ని రోజులు అనేది ప్రసావిస్తూ సస్పెన్షన్ కాలానికి ఆ ఉద్యోగికి కార్మిక చట్టాలను అనుసరించి వేతనాలు జమచేయాలని, అలాగే సస్పెన్షన్ ముగిసిన తర్వాత అదే లొకేషన్‌లో విధులు నిర్వహించే అవకాశాలు కల్పించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేసారు.108లో పని చేస్తున్న ప్రతీ ఈఎంటిలకు నెలకు ప్రతీ నెల 30వేలు,పైలెట్‌కు 28 వేల రూపాయలు వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేసారు.అందరికీ సమాన వేతనం చెల్లించాలని,ప్రతీ ఉద్యోగికి ప్రతీ సంవత్సరం వేతనంపై 20శాతం వేతన పెంపును అమలు చేయాల్యలని. అలాగే రెండు నెలల వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని,108 సర్వీసులో 8 గంటలు పని విధానాన్ని అమలు పరిచి ఉద్యోగులపై ఉన్న ఒత్కిడితగ్గించాలని,సంస్థ వారు పిఎఫ్‌లు, ఇఎస్ఐలు, నిమిత్తం ఉద్యోగి, యాజమాన్యాల వాటాలు రెండూ కూడా ఉద్యోగి జీతం నుంచే మినహాయింపు ఇస్తున్నారన్నారు.ఇది చట్ట వ్యతిరేకం కావునా ఉద్యోగి వాటాను మాత్రమే ఉద్యోగి జీతం నుంచి మినహాయించి యాజమాన్యం వాటాను యాజమాన్యంవారే చల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు.చాలా వాహనాలు కండీషన్‌లో లేని కారణంగా సమయానికి బాధితుల వద్దకు చేరుకోలేని పరిస్థితి నెలకొనిఉందని కావున 108 వాహనాలను అన్నింటినీ కండీషన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీనెల మెడికల్ ఇండెంట్ సమకూర్చడం, సిబ్బందికి కనీస వసతులు ఏర్పాటు చేయాలని, అలాగే 108 వాహనాన్ని అత్యవసర సేవలకు మాత్రమే వినియోగించేలా విధంగా నిబంధనలు రూపొందించాలని తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని యూనియన్ నాయకులు తెలిపారు. అరబిందో ఎమెర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ నిరా ్వహణ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఏ విధంగా మరణం పొందినా ఆ ఉద్యోగికి 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ప్రతీ నెల 12వ తేదీలోగా వేతనాలు చెల్లించాలని జిల్లా 108 ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎన్.త్రినాధరావు,డి.ప్రసాద్, శ్రీదేవి డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకూ దీక్షలు కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

# నిరాదారమైన ఆరోపణలు చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు గిరిజన సంక్షేమ, ఉద్యోగ, ఉపాధ్యాయ జెఎసి వినతి**

పాడేరు, జరవరి 21,ప్రభాతవార్త



గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహా నిర్వాహకులపై నిరాదారమైన అవినీతి ఆరోపణలు చేస్తూ గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను మానసిక ఒత్తిడికి గురిచేస్తూ సమాజంలో చులకన చేస్తూ అసత్య ఆరోపణలు చేస్తున్న సంఘాల నాయకులపై చర్యలు తీసుకోవాలని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు గిరిజన సంక్షేమశాఖ, ఉద్యోగ, ఉపాధ్యాయ ఐక్యకార్యచరణసమితి కన్వీనర్ కె.రామారావు, ముఖ్య సలహాదారులు పలాసి కృష్ణారావు,ఎం.శేషగిరి,సిహెచ్ శ్రీనివాసపడాల్,ఎస్.సింహాచలం,కో-కన్వీనర్ జి.సోంబాబు,హెచ్‌ఎంల సంఘం జిల్లా అధ్యక్షులు శెట్టి పూర్ణచంద్రరావు, ప్రధానకార్యదర్శి బావరాజు అప్పారావు,కె.నీలకంఠం,లకే అనీల్‌కుమార్, టి.మల్లేశ్వరరావు, వంపూరు కృష్ణబాబు,పి.సింహాచలం,కె.పోతురాజు తదితరులు శనివారం జిల్లా కలక్టరేట్ లో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రంఅందజేసారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.అనంతరం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ గిరిజన,విద్యార్థి,మహిళా,కార్మిక,ప్రజా సంఘాల వేదిక కన్వీనర్ కూడారాధాకృష్ణ,కో-కన్వీనర్ కె.ప్రభుదాస్ మరియు కరపత్రంలో పేర్కొన్న ఇతర సభ్యులపైచర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరడం జరిగిందని వారు తెలిపారు.గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయ,మరియు వసతిగృహా నిర్వాహణాధికారులుఅలాగే భోధనేతర సిబ్బంది మేము సంబందిత పాఠశాలల్లో 24 గంటలూ అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ఇటీవల కాలంలో వివిధ అనారోగ్య కారణాలు వలన కొద్ది మంది విద్యార్థులు మృత్యువాతపడ్డారని వారు తెలిపారు.మృతి చెందిన విద్యార్కుధలను సకాలంలో ఆస్పత్రిలో జాయిన్ చేసినప్పటికీ ఎటువంటి ప్రయోజరం లేదన్నారు.వివిద ప్రజా సంఘాలు పేరుతో కొంత మంది వ్యక్తులు విద్యార్థుల మరణాలకు ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తూ మానసిక క్షోభకు గురిచేస్తున్నారని వారు అన్నారు.గత మూడు సంవత్సరాల నుండి హెల్త్ అసిస్టెంట్లను నియమించాలని పలేమార్లు ఉన్నతధికారులకు, విన్నవించినప్పటికీ ఇంతవరకూ హెల్త్ అసిస్టెంట్ల నియామకాలుజరగలేదన్నారు.హెల్త్‌అసిస్టెంట్లు నియామకాలు చేపట్టినట్టయితే కొంత వరకూ మరణాలు అరికట్టే అవకాశాలు ఉన్నాయని యూనియన్ నాయకులు పేర్కొన్నారు.విద్యార్కుధల ఆకస్మిక మరణాలు సంబవించినప్పుడు కొంత మంది ప్రజాసంఘాల పేరుతో మరణించిన విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి ఉపాధ్యాయులపైదాడులకు పాల్పడేటట్టు చేస్తున్నారని జెఎసి ప్రతినిధులు ఆరోపించారు.సంవత్సరానికి రెండు సార్లు వారి సంఘాల ఫండ్ కలక్షన్ పేరుతో ఆశ్రమ పాఠశాలల నిర్వాహకుల నుండి ఫండ్ కలక్షన్ చేస్తున్నారని గిరిజన సంక్షేమశాఖ,ఉద్యోగ,ఉపాధ్యాయ ఐక్యకార్యచరణసమితి ప్రతినిధులు ఆరోపించారు.ఆదివాసీ ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ,ఉద్యోగలనే కాకుండా ఉన్నతధికారులైన ఐఎఎస్,గ్రూప్-1 అధికారులను కొందరు వ్యక్తులు స్వప్రయోజనాలను ఆశించి గో బ్యాక్,సరండర్ విధానాలతో ఉన్నతధికారుల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని దీని వలన ఆదివాసీ ప్రాంత అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉందని గిరిజన సంక్షేమశాఖ,ఉద్యోగ,ఉపాధ్యాయ ఐక్యకార్యచరణసమితికన్వీనర్ కె.రామారావు,ముఖ్యసలహాదారులు పలాసి కృష్ణారావు,ఎం.శేషగిరి,సిహెచ్ శ్రీనివాసపడాల్,ఎస్.సింహాచలం,కో-కన్వీనర్ జి.సోంబాబు,హెచ్‌ఎంల సంఘం జిల్లా అధ్యక్షులు శెట్టి పూర్ణచంద్రరావు,ప్రధానకార్యదర్శి బావరాజు అప్పారావు,కె.నీలకంఠం,లకే అనీల్‌కుమార్, టి.మల్లేశ్వరరావు, వంపూరు కృష్ణబాబు,పి.సింహాచలం,కె.పోతురాజు పేర్కొన్నారు.ఐటిడిఎ పిఒ,గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఆశ్రమ పాఠశాలల్లో జరిగే అవినీతి అక్రమాలను ప్రోత్సాయించే విధంగా వ్యవహరిస్తున్నారని నిరాదారమైన సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్న వారిపైచట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ,ఉద్యోగ,ఉపాధ్యాయ కార్యచరణ సమితి డిమాండ్ చేసింది.ఇటీవల కాలంలో జ్యువెనైల్ జస్టిస్ కమిటీ సూచనలు మేరకు ఆశ్రమ పాఠశాలల్లో అనుమతిలేని వ్యక్తుల ప్రవేశం నిషేదించారని ఇది ఉపాధ్యాయులు ఉద్దేశ్య పూర్వకంగానే ప్రజా సంఘాల ప్రవేశాలను నిషేదిస్తున్నారని బావించి మాపైనిరాదారమైన నిందలు వేస్తూ ఆరోపిస్తుపన్నారని వారు ఆవేధన వ్యక్తం చేసారు.కమిటీ ఇచ్చిన ఆదేశాలను తామంతా అమలు చేస్తున్నామని వారు స్పష్టం చేసారు.ప్రస్తుత జిల్లా కలెక్టర్,ఐటిడిఎ పిఒ,డిడిలు విధాన పరమైన నిర్ణయాలు తీసుకోవడం వలన గిరిజనవిద్యార్థి,ఉద్యోగ,ఉపాధ్యాయులకు మేలే జరిగేలా ఉన్నాయన్నారు.కావునా మా మానసిక క్షోభకు గురిచేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే మాపై నిరాదారమైన ఆరోపణలతో వెలవరించిన కరపత్ర ంపైనిరసిస్తూ భవిష్యత్ కార్యచరణగా రిలేనిరాహారదీక్షలు,ర్యాలీలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని గిరిజన సంక్షేమ,ఉద్యోగ,ఉపాధ్యాయ ఐక్యకార్యచరణ సమితి ప్రతినిధులు స్పష్టం చేసారు.

# 'అక్షర భారత్' ఉన్నట్టా? ఊడినట్టా..!

**ప్రత్యేక సమావేశానికి సమాయత్తమవుతున్న విసిఓలు**

కొయ్యూరు, జనవరి 21, ప్రభాతవార్త



ఎంతో ఆర్భాటంగా, హంగామాగా ప్రారంభించిన అక్షరభారత్-అక్షరవెలుగు' కార్యక్రమం ఆరంభశూ రత్వం గానే మిగిలినట్టయింది. అసలు ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ఉన్నట్టా?లేక ఊడినట్టా? తెలియక గ్రామాల్లో నియ మింపబడ్డ విలేజ్‌కోఆర్డినేటర్లు(విసిఓ)లు అయోమయంలో పడిపోయారు. నిరాక్ష్యరాశులకు అక్షరాభ్యాసం చేయించే లక్ష్యంతో మండలంలోని 33 పంచాయితీల్లో ఈ ప్రాజెక్టు నిర్వహణకును గాను జనాభా ప్రాతిపదికన పంచాయితీకి ఇద్దరు నుండి ముగ్గురు చొప్పున విలేజ్‌కోఆర్డినేటర్ల నియామకానికిగాను ఇంటర్వ్యూలు కూడా నిర్వహించారు. ఎన్నో అనుమానాల అనంతరం అభ్యర్థులను ఎంపికచేసి వారికి నియామకపత్రాలు కూడా అందజేసారు. నిరుద్యోగులు ఎంతో ఆశతో ఇందులో జాయినై కొన్నాళ్లపాటు గ్రామాల్లో విధులు కూడా నిర్వర్తించారు. అటుపై కార్యక్రమాలు ఆగిపోయాయి. చేసిన రోజులకు కూడా విసిఓలకు వేతనాలు కూడా లేకపోయె. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ఉందో, లేదో తెలియక దీనిపై స్పష్టంవచ్చేందుకు గాను ప్రత్యేకంగా సమావేశమయ్యేందుకు విసిఓలంతా సమాయత్తమవుతున్నారు.

# అంతాడ కొత్తపల్లి కోడిపందాలపై పోలీసు దాడి

**11మంది జూదరులు అరెస్టు, 5 కోడిపుంజులు స్వాధీనం**

కొయ్యూరు, జనవరి21, ప్రభాతవార్త



శనివారం మండలంలోని అంతాడకొత్తపల్లిలో నిర్వహించ బడుతున్న కోడిపందాల శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించి 11మంది జూదరులను పట్టుకుని, వారివద్ద నుండి అయిదు కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నారు. కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు, ఎస్ఐ రాజారావు, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ లతోపాటు పోలీసుసిబ్బంది కిశోర్, రాము, నరసింహం, అలాగే ఎపీఎస్పీసిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ,ఎస్ఐలు మాట్లాడుతూ-కోడిపందాలుతదితర జూదాలు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఇసుక దందాను అరికట్టాలి.. ఎస్ఐకి టిడిపి వినతి

మాకవరపాలెం జనవరి 21,ప్రభాతవార్త



మండలంలో అక్రమ ఇసుక దందాలను అరికట్టాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ఐ రామకృష్ణారావుకు శనివారం వినతిపత్రం అందించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మండలంలో అక్రమ ఇసుక రవాణా అదికంగా సాగుతుందని తక్షణం అరికట్టాలని వినతిపత్రం అందించామన్నారు. ఇదేతీరుకు కోనసాగితే రాబోవు వేసవిలో తాగునీరు సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. అలాగే ఇష్టాను సారం ఇసుక అక్రమ రవాణా జరుగుతుంని తక్షణం అధికారిక చర్యలు తీసుకోవాలని వీరు కోరారన్నారు. భారీగా తవ్వకాలు సాగిస్తున్నారని ప్రభుత్వం అదేశాలను గాలికి వదిలి నదులు వెంట,ప్రబిడ్జిల వద్ద భారీగా తవ్వకాలు జరుగుతున్నాయని దాంతో గెడ్డలు కాళీ అవుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అర్‌వై పాత్రుడు,సీనియర్ నాయుకులు అల్లు రామునాయుడు,ఒబ్బలరెడ్డి వెంకటరమణ,కోసూరు శ్రీను తదితరులు పాల్గోన్నారు.

## ఆంధ్ర ఒడిశా సరిహద్దుల్లో మహిళ దారుణ హత్య

### పిలిపించి పక్క ప్రణాళికతో హత్య చేసినట్టు అనుమానిస్తున్న పోలీసులు

**గూడెంకొత్తవీధి, జనవరి 21 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలం ఆంధ్రాఒడిశా సరిహద్దుల్లో మహిళ దారుణ హత్యకు గురైనట్టు ప్రాథమిక నిర్ధారణలు తేలింది. వివరాల్లోకి వెళితే ఏవోబీలోని సీలేరు చిత్రకొండ రహదారిలో కాకరపాడు కూడలి వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. శనివారం ఉదయమే ఆ రహదారి వైపు వెళ్తున్నవారు కొందరు మృతదేహాన్ని గుర్తించి వెంటనే ఒడిశా పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఒడిశా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. హత్య గావించబడ్డ వివాహిత ఆంధ్రాకు చెందిన మహిళగా భావిస్తున్నారు. పక్కా ప్రణాళికతో ఈ హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. శుక్రవారం రాత్రి సమయంలో ఈ హత్య చేయించినట్లు భావిస్తున్నారు. ఎవ్వరూ తిరగని సమయం గుర్తించి దుండగులు ఈ మహిళను నిర్జీవ ప్రదేశంలోకి పిలిపించి హత్య చేసినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ హత్య కేసు చేధించాలంటే తమకు సహకారం అందించాలని ఒడిశా పోలీసులు సీలేరు ఎస్ఐ రామకృష్ణను కోరారు. ఈ మేరకు ఆంధ్రా-ఒడిశా బృందాలు హత్యకేసులు ఛేధించడానికి నడుం బిగించారు. ఇందులో భాగంగా సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నారు. సీసీ కెమెరాల్లో ఏమైనా సాక్ష్యాలు లభిస్తాయేమోనని పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మృతురాలు వయస్సు సుమారు 40-45 సం.లు ఉండవచ్చునని హత్య చేసిన నిందితులను వదిలేది లేదని హెచ్చరించారు.

## పులిగోగులపాడు అంగన్వాడీ వర్కర్ మృతి

**అడ్డతీగల,జనవరి21, ప్రభాతవార్త**



అడ్డతీగల మండలం పులిగోగుల పాడు పంచాయితీకి చెందిన అంగన్ వాడి వర్కర్ చందుర్తి రాజమణి (54) అనారోగ్యంతో కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం చెందినట్లు తెలిపారు. ఆమె కు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు చందుర్తి దుర్గాప్రసాద్ ప్రస్తుతం పులిగోగులపాడు సర్పంచిగా వున్నారు. ఆమె మృతి పట్ల సిఐటియు నాయకులు బి.నిర్మల, గుల్లల సురేష్‌బాబు, అంగన్వాడి వర్కర్స్ కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు.

## వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోండి : సర్పంచ్

**చింతపల్లి జనవరి 21ప్రభాతవార్త**



రైతులకు ఐటిడిఏ ద్వారా ఉద్యానవన శాఖ అందించే వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి పంచాయితీ సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. శనివారం ఆమె చిన్నగడ్డ కందులుగాది, మల్లవరం, గడప రాయి, రైతులకు టర్మరిక్ బాయిల్డ్స్, పాలిషర్స్ పరికరాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యొక్క టర్మరిక్, పాలీషర్స్ యూనిట్లో భాగంగా యూనిట్ రూ.76000 కాగా ఐటిడిఏ 90% సబ్సిడీ కింద ఒక యూనిట్‌కు రూ.7,000 రైతులు చెల్లించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. గతంలో ఐటిడిఏ స్పెషల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు హైబ్రిడ్ పసుపు రోమా ప్రగతి అనే కొత్త రకాలు అందించడం జరిగిందన్నారు. గతంలో రోమో ప్రగతి పసుపు తీసుకొన్న రైతులకు ఉచితంగా పరికరాలను అందించడం జరిగిందన్నారు. ఈ పరికరాలన్నీ రైతులు సద్వినియోగం చేసుకొని తద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆమె తెలిపారు. కె చంద్రకళ, వేములపూడి పరమేశ్వరరావు, జ్యోతి, లక్ష్మి, రామకృష్ణ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిత్య జీవితంలో భాగం కావాలి : పరవాడ డిఎస్పీ శ్రీనివాసరావు

**యలమంచిలి, జనవరి 21 ప్రభాతవార్త**



రోడ్డు భద్రత అనేది నిత్య జీవితంలో ఒక భాగం కావాలని డీఎస్పీ పి.శ్రీనివాసరావు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక గుఱ్ఱప్ప కళ్యాణ మండపంలో సచివాలయం మహిళా పోలీసులు, ఆటో, ద్విచక్ర, నాన్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాల డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పరవాడ డీఎస్పీ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రోడ్డు భద్రత అనేది ప్రతి క్షణం, ప్రతి నిమిషం, ప్రతి రోజూ అవసరమని దానిని నిర్లక్ష్యం చేయరాదన్నారు. ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ చైతన్య పర్చేందుకే రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లను ధరించి వాహనాలను నడపాలని ఎవరో పోలీసులు చూస్తున్నారని హెల్మెట్లను ధరించడం కాదని తమ ప్రాణాలను ప్రమాదాల నుండి కాపాడుకోవడానికి హెల్మెట్లు తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆటో డ్రైవర్లు వ్యాన్ డ్రైవర్లు కార్ డ్రైవర్లు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం మహిళా పోలీసులు, డ్రైవర్లు డిఎస్పీ శ్రీనివాసరావును శాలువతో సత్కరించారు. అనంతరం మహిళా పోలీసు వాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై కె.సావి నాయుడు, ట్రాఫిక్ ఎస్సై ఈశ్వర్రావు, వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

## క్యాంటీన్ నిర్వహణకు దరఖాస్తులు ఆహ్వానం

**యలమంచిలి, జనవరి 21 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణంలో గల శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా నిర్మితమైన క్యాంటిన్ నిర్వహణకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఉన్నత విద్యాశాఖ కళాశాల కమిషనర్ కార్యాలయ నియమ నిబంధనల మేరకు 5సం.ల వరకు క్యాంటిన్ ను నిర్వహించాల్సి ఉంటుందని, ప్రతి సంవత్సరం నిర్వాహకుల పనితీరు ఆధారంగా 5సం.ల వారికి క్యాంటీన్ నిర్వహించాల్సి ఉన్నట్లు శనివారం కళాశాల ప్రిన్సిపల్ డా.చంద్రశేఖర్ తెలిపారు. కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని కావున ఆసక్తికర అభ్యర్థులు ఎవరైనా ఉంటే కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పోలిరెడ్డిని సంప్రదించి 31 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**యలమంచిలి, జనవరి 21 ప్రభాతవార్త**

యలమంచిలి విద్యుత్ 11కె.వి ఉపకేంద్రంలో విద్యుత్ స్తంభాలు మారుస్తున్న కారణంగా ఆదివారం యలమంచిలి పట్టణంలో మెయిన్ రోడ్, భవనం వీధి, కోర్టు పేట, గాంధీనగర్, ద్వారకా నగర్, రామ్మూర్తినగర్, పాత బ్యాంక్ కాలనీలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట విద్యుత్ వరకు సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు.

## మద్దిగరువులో బస్టాండ్ నిర్మించండి

**జి.మాడుగుల, జనవరి 21 ప్రభాతవార్త**



జి.మాడుగుల మండలం మద్దిగరువులో బస్టాండ్ లేక అవస్థలు యాత్రికులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. సంవత్సరాలు గడిచిన కష్టాలు తప్పలేదు. అధికారులు స్పందించి వెంటనే బస్టాండ్ ఏర్పాటు చేయగలరని స్థానికులు కోరుతున్నాన్నారు.

## తెదేపా కార్యకర్తల సమావేశం

**జి.మాడుగుల, జనవరి 21 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి నివాస గృహంలో నియోజకవర్గ పరిశీలకులు రాజమండ్రి నారాయణతో నియోజకవర్గంలో ఉన్న మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కమిటీలు, సేవా మిత్రలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. టిడిపి కార్యకర్తలు విధిగా హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామని టిడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు.

## సామాన్యుల నెత్తిన గుదిబండలా జగన్ సర్కార్

### -ఇదేమి ఖర్మ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

**భీమునిపట్నం, జనవరి 21, ప్రభాతవార్త**



వైకాపా ప్రభుత్వం అస్తవ్యస్థ విధానాలతో సామాన్యుల నెత్తిన గుదిబండలా తయారయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇదేమి ఖర్మ కార్యక్రమం భీమిలి జోన్ 3వ వార్డు నేరెళ్ళవలస కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ ప్రజల నెత్తిన భస్మాసుర హస్తాలు పెట్టినట్లు పాదయాత్రలో అందరి తలలపై చేతులు వేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి ప్రభుత్వాన్ని సాగనంపాలని, ప్రజలందరూ ఏకతాటిమీదకు వచ్చి ప్రజా ప్రభుత్వాన్ని, అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని, యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రభుత్వాన్ని, మహిళలకు అండగా ఉండే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని గంటా నూకరాజు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిళ్ళ సతీష్, విఘ్నయ్య నాయుడు, రేగాని శంకర్ రావు, ఎమ్. రిజ్వానా, కె. పైడిరాజు, బర్రి రాము, వి.సతి, జి.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పైలా బృందం

**మాడుగుల జనవరి 21 ప్రభాతవార్త**



మాడుగుల నియోజవర్గ పరిధిలో గల చీడికాడ మండలం తురువోలు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కొటకల రామకృష్ణ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబం కష్టాల్లో పడింది. దీంతో వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు మాడుగుల నియోజకవర్గ టిడిపి నేత పైలా ప్రసాదరావుతో పాటు పలువురు టిడిపి నేతలు ముందుకొచ్చారు. లక్ష్మణ్ కొన్నాళ్ళు క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆయన తల్లికి పైలా తన వంతుగా రూ.5 వేలు, స్థానిక గ్రామ టిడిపి నేతలు రూ.25 వేలు కలిపి మొత్తం రూ.30 వేలు శనివారం సాయంగా అందజేశారు. ఎంపిటిసి బీల కోటేశ్వరరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి సన్యాసి నాయుడు, పోతల నాయుడు, బొడ్డు కోటేశ్వరరావు, వెలగల పైడం నాయుడు పాల్గొన్నారు.

## రహదారి నిబంధనలు పాటించండి : విప్ కరణం ధర్మశ్రీ

**చోడవరం, జనవరి 21 ప్రభాతవార్త**



రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించి ప్రాణాలు రక్షించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు కరను ధర్మశ్రీ విజ్ఞప్తి రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక ఉషోదయ విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రహదారి భద్రత నినాదాలు విడుదల చేశారు. ప్రతి ఒక్కరూ నడకలో కానీ వాహనాలపై కానీ రాకపోక సాగించినప్పుడు నిబంధనలో విధిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డిడిఓ ఎం. వీర్రాజు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మురళీ కృష్ణ, ఎంపిడిఓ శ్యాంసుందర్, స్థానిక సీఐ బి శ్రీనివాస్, ఎంపిపీ కాసు, సర్పంచ్ బండి శ్రీను, ఉషోదయం విద్యా సంస్థలు డీన్ ఎస్వీ వాసు పాల్గొని విద్యార్థులకు రహదారి భద్రత నిబంధనలు, రోడ్డు ప్రమాదాలపైన అవగాహన కల్పించారు.

## కానిస్టేబుల్ పరీక్షలకు సర్వం సిద్ధం

**చోడవరం, జనవరి 21 ప్రభాతవార్త**



పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష సంబంధించి ఆదివారం నిర్వహించనున్న పరీక్షలకు చోడవరంలో పరీక్ష కేంద్రాలు సిద్ధమయ్యాయి. మొత్తం ఐదు కేంద్రాల్లో 1810 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరవుతున్నారు. పది నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే ఈ పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. సంబంధించి శనివారం చోడవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాస్ ఆయా పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయా విద్యాసంస్థల యజమానులతో ఏర్పాట్లపై చర్చించారు. అభ్యర్థుల సకాలంలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల సౌకర్యం చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద హెల్ప్ డెస్క్ కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి

**మాడుగుల జనవరి 21 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం మాడుగుల, ఎం కోడూరు రహదారిలో చోటు చేసుకుంది. మాడుగుల కాలనీకి చెందిన పెయింటర్ ముంజేటి సత్తిబాబు, పాము భీమరాజులు ఎం.కోడూరు నుంచి మోటార్ సైకిల్‌పై మాడుగుల వస్తుండగా మార్గమధ్యంలో ధ్యాన కేంద్రం సమీపంలో బైకు ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో సత్తిబాబు కాలు తెగి పడిపోవడంతో పాటు అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి భీమరాజుకు తీవ్ర గాయాలు కావడంతో అతనికి మాడుగుల ప్రభుత్వాసుపత్రిలో ప్రాథమిక చికిత్సలు నిర్వహించి అత్యవసర చికిత్సలకు విశాఖ తరలించారు.

## లక్ష్మీపురంలో నో బ్యాగ్ డే

**చోడవరం జనవరి 21 ప్రభాతవార్త**



చోడవరం మండలం లక్ష్మీపురంలో శనివారం నో బ్యాక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులను గ్రామ సచివాలయానికి, ఏఎన్ఎం సబ్ సెంటరుకు తీసుకువెళ్లి ఆయా కేంద్రాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి మాదారావు సచివాలయం ద్వారా నిర్వహిస్తున్న విధి విధానాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఏఎన్ఎం సబ్ సెంటర్లో ఆరోగ్య సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా కార్యదర్శి ప్రసాద్ ప్రధాన ఉపాధ్యాయుడు జి.శ్రీనివాసరావు సహ ఉపాధ్యాయుడు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధితులను ఆదుకుంటాం

### పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ వెల్లడి

**గూడెంకొత్తవీధి జనవరి 21 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో రంపుల, చాపరాతిపాలెం గ్రామాలలో శనివారం పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న ప్రతి పట్టాదారు రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని అన్నారు. అనంతరం 3జి పరిశీలన నిర్వహించి జాతీయ రహదారి నిర్మాణానికి అందరు సహకరించాలని, ఈ రహదారి నిర్మాణంతో రవాణా వ్యవస్థ మెరుగుపడడానికి అభివృద్ధికి మరింత అవకాశం ఏర్పడుతుందని అవగాహన కల్పించారు. మండల రెవెన్యూ అధికారి రాజ్‌కుమార్, మండల సర్వేయర్ శ్రీను, విఆర్ఓ భవాని, విలేజ్ సర్వేయర్ నాగేష్, హైవే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 108 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



### ఉద్యోగుల పోరాటానికి సిఐటియు మద్దతు

**పాడేరు, జనవరి21,ప్రభాతవార్త**

అల్లూరి జిల్లాలోని పాడేరు ఐటీడీఏ ప్రాంగణంలో 108 ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించనందుకు నిరసనగా 108 ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలకు సిఐటియు మద్దతు ఇస్తున్నామని అల్లూరి జిల్లా సిఐటియు జిల్లా కోశాధికారి శెట్టి నాగరాజు పేర్కొన్నారు. 108 ఉద్యోగుల దీక్షకు సంఘీభావం తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన 108 సేవలను విస్తరించడంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండటంలో ఉద్యోగుల సేవలు మరువలేనిదని అటువంటి ఉద్యోగులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించవలసి ఉందన్నారు. 108 వాహనాలను నడుపుతున్న ఏఈఎంఎస్ సంస్థ వారు ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, పై విషయమై సంస్థ వారితో గట్టిగా అడిగిన ఉద్యోగస్తులను టార్గెట్ చేసి ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతినెల 2వ తారీఖునే జీతాలు చెల్లించేలాగా చూడాలని, ఈఎంటి, పైలెట్ ఉద్యోగులను వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా అవకాశం కల్పించాలని, ఉద్యోగికి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలుపరచాలని, 108 వాహనాలను కండిషన్ సరిగ్గా ఉండేలాగా చూడాలని, విధి నిర్వహణలో ఉద్యోగి చనిపోతే రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని శెట్టి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున ప్రభుత్వం తక్షణమే 108 ఉద్యోగులకు సమస్యలు పరిష్కరించి ప్రజలకు 108 సేవలు అందేలాగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంత వైద్యానికి ఉద్యోగుల సంఘం నాయకులు కంబిడి లక్ష్మణరావు, ఎస్వీ పడల్, శంకర్రావు, 108 ఉద్యోగ సంఘం నాయకులు త్రినాధరావు, ప్రసాద్, శ్రీదేవి, 108 ఉద్యోగులు పాల్గొన్నారు.

### జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్టను సందర్శించిన

## ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా

**భీమునిపట్నం, జనవరి 21, ప్రభాతవార్త**



జీవీఎంసీ ఒకటవ వార్డు జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్టను మండల విద్యాశాఖాధికారిణి కె.ఏ.బాలామణి ఆధ్వర్యంలో కేంద్ర బృందం ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా సందర్శించారు. రాష్ట్ర విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.వెంకటలక్ష్మి, మధ్యాహ్న భోజన పథక జిల్లా కోఆర్డినేటర్ జెఎస్ శాస్త్రి పాఠశాలలో రికార్డులు, రిజిస్టర్లుతో పాటు ప్రతి తరగతి పరిశుభ్రంగా ఉన్నాయా లేవా విద్యాశాఖ అమలపరుస్తున్న వివిధ పథకాలు ఎలా నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు అందిస్తు న్న మధ్యాహ్న భోజన పథకం, యూని ఫామ్స్, షూస్, పాఠ్యపుస్తకాలు తదితర వాటికి సంబంధించిన అన్నింటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు ఎకో క్లబ్, గణిత క్లబ్, పద్య కమిటీ, విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు పట్టికలు, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, గార్డెన్, మంచినీటి సదుపాయం, హ్యాండ్‌వాష్, ప్రతీదీ క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తపరి చారు. పాఠశాల లైబ్రరీలో ఉన్న పుస్తకాలను, టెలివిజన్, డిజిటల్ తరగతి గదులను మొదలైన వాటిని పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజును ఇతర ఉపాధ్యాయుల ను అభినందించారు. పాఠశాల విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.వెంకటలక్ష్మి, మధ్యాహ్నం భోజన పథక జిల్లా కోఆర్డినేటర్ జెఎస్ శాస్త్రి, మండల విద్యాశాఖాధికారిణి కేఏ బాలామణి, పార్సల్ ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఊడికల మానసాదేవి, ఉపాధ్యాయులు రమేష్, నాగమణి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**పాడేరు, జనవరి21,ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కి వినతిపత్రం సమర్పించామని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అలప్పులనర్స, జిల్లా అధ్యక్షుడు పాలికి లక్కు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో కాఫీ రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని గిరిజన సంఘం ప్రతినిధి బృందం సమర్పించడమైనదని తెలిపారు. గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అలప్పులనర్స, జిల్లా అధ్యక్షుడు పాలికి లక్కు లక్ష్మీపురం పంచాయితీ సర్పంచ్ కొర్రా త్రినాథ్, గిరిజన సంఘం పాడేరు మండల నాయకుడు భాస్కరరావుతో కూడిన ప్రతినిధి బృందం శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సుమిత్ కుమార్‌ని కలిసి వినతిపత్రం ఇచ్చామన్నారు. కాఫీ పంట సాగు సుమారు 2లక్షల ఎకరాల భూమిల్లో రైతులు సాగుచేస్తున్నారన్నారు. సుమారు 50వేల మెట్రిక్ టన్నుల కాఫీ ఉత్పత్తికావడానికి అవకాశం ఉందని దళారులు గిరిజన ప్రాంతాల్లో తక్కువ ధరకే కాఫీ కొనుగోలు చేస్తున్నారన్నారు. బెంగుళూరు, అంతర్జాతీయ మార్కెట్లో అల్లూరి ఏజెన్సీ ఆర్గానిక్ కాఫీకి మంచి ప్రాచుర్యం, డిమాండ్ వుందని డిమాండుకు అనుగుణంగా కాఫీ రైతులకు న్యాయం జరగడం లేదని జి.మాడుగుల మండలం గడుతూరు పంచాయితీ, నేరేడుబందలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసి కార్డు జారీ చేయాలని అర్హులైన 120 మందికి ఓటు హక్కు కల్పించాలని విజ్ఞప్తి చేశామని అయితే జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పందిస్తూ వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని, కాఫీకి అంతర్జాతీయ మార్కెట్లో వున్న ధరలకు రైతులు అమ్ముకోవచ్చని అవకాశం వున్నంత మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, కాఫీ, మిరియాలు, పసుపు పంటలకు గిట్టుబాటు ధర కోసం ట్రేడర్స్‌తో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆధార్ కార్డు, ఓటు హక్కు ప్రతి ఒక్కరికి అందిస్తామని పేర్కొ న్నారు. నేరేడుబందలో విద్య బోధనకు ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తామని అన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేసిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి

**పాడేరు, జనవరి21,ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా సమగ్ర శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎన్ సూర్యలక్ష్మి శనివారం పెదబయలు మండల కేంద్రం సమీపంలో గల అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీడీ ముందుగా తమరాడ, పెదబయలు కేంద్రాలను తనిఖీ చేశారు. స్థానిక జి.టి.డబ్ల్యూ బాలికల ఉన్నత పాటశాల సీతగుంట బాలికల వసతి గృహంలో 9,10, తరగతులు చదువుతున్న విద్యార్థినులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ సూర్యలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ బాల్య వివాహాలు నిలువరించాలని చదివే విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చదువుతో పాటు ఆటపాటల నందు చురుకుగా పాల్గొనాలని అన్నారు. చిన్న పిల్లలకి తల్లిపాలు మాత్రమే పెట్టాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టిక ఆహారా న్ని అందిస్తున్నామని విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిచాలన్నారు. బయటి వ్యక్తులతో పరిచ యాలు సంబంధాలు ఉండరాదని సూచించారు. స్థానిక సిడీపీ ఓఎన్ రాజ్యలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

## రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన డి.డి. కొండలరావు

**పాడేరు జనవరి 21,ప్రభాతవార్త**



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఐటిడిఎలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఐ.కొండలరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ఆపద లోవున్న వారి ప్రాణాలు కాపాడడానికి దోహదపడుతుందని అన్నారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేయడానికీ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. శిబిరంలో 10 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. జిల్లా వైద్యాధికారి డా.జమాలబాషా, రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ ఎస్.గంగరాజు, సెక్రటరీ టి.అప్పారావు, లైఫ్ మెంబర్స్ లోహితాస్ గౌరీశంకర్, సంజీవరాజు, జయమ్మ, సీతారామయ్య, మెడికల్ ఆఫీసర్ డా.రూపకళ, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, కో-ఆర్డినేటర్ కోటేశ్వరరావు తదితరుల పాల్గొన్నారు.

## సంతపేట సచివాలయం పరిధిలో గృహ సారథుల నియామకం

**భీమునిపట్నం, జనవరి 21, ప్రభాతవార్త**



మాజీమంత్రి భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జీవీఎంసీ రెండో వార్డ్ ఆదర్శనగర్ సచివాలయంలో వార్డు జనరల్ సెక్రెటరీ చిప్పాడ వెంకటేష్ ఆధ్వర్యంలో గృహ సారథిల నియామకంపై నాయకులు, వార్డు వాలంటీర్స్‌తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిల్లా వంశీ రెడ్డి, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కంచుబోయిన వెంకట్రావు, బిసి సెల్ సెక్రెటరీ తెడ్లపు అప్పల రాజు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఉడికల శ్రీరామ్ మూర్తి, ఆదర్శనగర్-1 సచివాలయ కన్వీనర్ నమ్మి బాషా, యువ నాయకుడు వాసుపిల్లి నరేంద్ర, చెట్ల అప్పలసూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం

**భీమునిపట్నం, జనవరి 21, ప్రభాతవార్త**



గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ రెండో వార్డ్ నమ్మివానిపేట గ్రామంలో మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు పర్యటించినప్పుడు స్థానిక ప్రజలు తమ గ్రామంలో దోమలు అధికంగా ఉన్నాయని, చాలా ఇబ్బంది పడుతున్నామని తెలియజేయగా శనివారం దోమల నియంత్రణలో భాగంగా గ్రామమంతా దోమల మందు కొట్టించడం జరిగింది. వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి, వార్డు అధ్యక్షులు సూరిబాబు, విద్యార్థి విభాగ నాయకుడు నమ్మి లక్ష్మణ్, స్థానిక యువత పాల్గొన్నారు.

## కేజీబీవీలో రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆకస్మిక తనిఖీలు

**ఆనందపురం జనవరి 21 ప్రభాతవార్త**



ఆనందపురం మండలం నేలతేరు గ్రామంలో కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో రాష్ట్ర పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆకస్మిత తనిఖీ చేయ డం జరిగింది. విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షా విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాల ప్రారంభోత్సవం నాటికీ విద్యార్థులందరూ 100 శాతం హాజరు ఉండాలని విద్యార్థులకు సూచించారు. భోజన వసతి ఆరా తీశారు. విద్యార్థులకు పెడుతున్న కోడిగుడ్లను వంట సామాగ్రిని పరిశీలించారు. పాఠశాల పరిసరాలను చూసి, రోజువారి కార్యక్రమాను అడిగి తెలుసు కొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నాడు నేడు కార్యక్రమాల ద్వారా ఏ రకంగా అభివృద్ధి ఇచ్చింది పరిశీ లించారు. డీఈవో చంద్రకళ, ఆర్‌జె డి జ్యోతి కుమారి, ఏపీసి శ్రీనివాసరావు, డి.ఎం గౌరీశంకర్, అనకాపల్లి డిఇఓ లింగేశ్వర్ రెడ్డి, ఎంఈఓ పద్మావతి, కేజీబీవీ ప్రత్యేక అధికారి చంద్రకళ పాల్గొన్నారు.

## వెల్లంకి గ్రామంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**ఆనందపురం, జనవరి 21 ప్రభాతవార్త**



వెల్లంకి గ్రామ పంచాయితీ పరిధిలో 600 మంది వృద్ధులు, వికలాంగులకు దుప్పట్ల పంపిణీ పంపిణీ చేశారు. వెల్లంకిలో గ్రామ పారిశ్రామిక ప్రాంత పరిధిలో బికే స్టీల్ కంపెనీ వారి తరపున సావిత్రిదేవి బన్సల్ చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో గ్రామపంచాయితీ పరిధిలో గల 600 మంది వృద్ధులు, వికలాంగులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బికే స్టీల్ యాజమాన్యం వెల్లంకి గ్రామ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, వైఎస్ఆర్సీపీ నాయకులు కాకర వెంకట రమణ, పిన్నింటి వెంకట రమణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కే.చంద్రమౌళి, ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు, వైఎస్సార్సీపి నాయకులు పడాల రాము, తోనంగి అప్పారావు రెడ్డి, చెన్నా సత్యం, బుల్లి రెడ్డి, పడాల అప్పలనాయుడు, పడాల రమణ, మాజీ విఆర్ఓ దామోదర్ రావు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## మామిడిలోవలో గడపగడప కార్యక్రమం.. హాస్యవంతంగా కోలాటం

**ఆనందపురం జనవరి 21 ప్రభాతవార్త**



మండలంలోని మామిడిలోవ పంచాయితీలో శనివారం భీమిలి నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గడప గడప కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మహిళలచే కోలాటం చిడతలు కార్యక్ర మం ఏర్పాటు చేసి నాయకులను గ్రామస్తులను ఆనందింపచేశారు. ముందుగా మహిళలతో కోలాటం, చిడతల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పంచాయితీలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్సిపి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్సిపి పార్టీకి ఓటు వేసి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. వైఎస్ఆర్సిపి నాయకులు బంక సత్యనారాయణ కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, కోరాడ వెంకటరావు, మజ్జి వెంకట్రావు, బలిరెడ్డి మహేష్, రమేష్ బాబు, పాండ్రంకి శ్రీను, కోరాడ ముసలి నాయుడు బొట్టా రామకృష్ణ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# వరహాపుష్కరిణిలో సింహాచలేశుని జలవిహారోత్సవం



సింహాచలం, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి దేవస్థానం వార్షిక ఉత్సవాల్లో భాగంగా స్వామివారి పుష్కరిణిలో తెప్పోత్సవం (నౌకవిహారం) పుష్యబహుళ అమావాస్య శనివారం ఘనంగా నిర్వహించారు. హంసవాహన అలంకరణలో శ్రీదేవి భూదేవి సంయుతుడైన సింహాచలేశుడు జలవిహారం చేశారు. పుష్కరిణి విద్యుత్ దీప అలంకరణలో భక్తులు కనువిందు చేసింది. తెప్పోత్సవం భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ కార్యనిర్వహణాదికారి వి.త్రినాద్‌రావు, పాలకమండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, వారణాసి దినిష్‌రాజ్, సాయినిర్మల, చందుయాదవ్, సహాయకార్యనిర్వహణాదికారి, ఇంజనీరింగ్ విభాగం అధికారలు ఈఈ శ్రీనువాసరాజు, తదితరలు పాల్గొన్నారు.

## గాడితప్పే ఉపాధ్యాయులపై ప్రభుత్వం కొరడా

- ఇకనుంచి ఉపాధ్యాయులు టైమింగ్ పాటించాల్సిందే - అప్పెంట్ అయిన ఉపాధ్యాయులకు జీతం - కట్‌చేసే దిశగా ప్రభుత్వం అడుగులు



పాయకరావుపేట, జనవరి 21 ప్రభాతవార్త

ఇకనుంచి విద్యార్థులేకాదు ఉపాధ్యాయులు సైతం క్రమశిక్షణ పాటించాల్సిందే. అలాక్రమ శిక్షణ పాటించని ఉపాధ్యాయులపై ప్రభుత్వం కొరడా ఎత్తనుంది. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా నాడునేడు కార్యక్రమం ద్వారా కార్పోరేటకళాశాలలకు ధీటుగా పాఠశాలలు అభివృద్ధిచెందిన విషయం విదితమే. అదేవిధంగా విద్యార్థులకు అమ్మఒడి విద్యాదీవెన ద్వారా నగదు అందచేస్తూ విద్యను ప్రోత్సహిస్తున్న విషయం కూడా తెలిసిందే. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలంటే మిగతా11లో

## రెండు నెలల్లో విశాఖకు తరలిరానున్న రాజధాని

- బీచ్ ఐటీ డెస్టినీగా విశాఖ
- ఇన్ఫినిటీ సదస్సులో మంత్రి అమర్నాథ్ వెల్లడి




11లో






## చరిత్రలో నిలిచిపోయే సేవలు గ్రామ ప్రజలకు...

- ప్రజల గుండెల్లో చిరకాలం ఉంటాం : రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



11లో



## బ్రెయిన్ సమస్యతో బాధ పడుతున్న రోగికి వాసుపల్లి ఆర్థిక సహాయం

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 31వ వార్డు లో కనలకలదిబ్బలో నివసిస్తున్న భీశెట్టి నాగమణి గత కొన్ని రోజులుగా బ్రెయిన్ సమస్యతో బాధపడుతున్నదని ప్రతీ శనివారం ఆసిల్‌మెట్ట ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహిస్తున్న కార్యకర్తల గ్రీవెన్స్ లో భాగంగా ఆ వార్డు నాయకులు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ దృష్టికి తీసుకువచ్చారు ఈనేపధ్యంలో ఎమ్మెల్యే వాసుపల్లి బీశెట్టి నాగమణి కి తన సొంత నిధులతో 10,000/- రూపాయాలు మందుల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈనేపధ్యంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యాన్ని జాగ్రత్త గా కాపాడుకోవాలని తెలిపారు



ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు 31వ వార్డు కార్పొరేటర్ బిపిన్ కుమార్ జైన్, సీనియర్ నాయకులు దొడ్డి బాపుఆనంద్, రాంబాబు, ధనలక్ష్మీ, మకర గోపి, రాము మాస్టర్ గంటా శ్రీనివాస్, పెంటకోట బాబురావు, నాగరాజు, కృష్ణారెడ్డి, కాండ్రేగుల నాయుడు, వైస్సార్సీపీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఉగాది నాటికి జగనన్న కాలనీ నిర్మాణాలు పూర్తి చేయండి

: జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు



11లో


### ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి

- కొత్త పరిశ్రమలకు అనుమతులు సత్వరమే మంజూరు చేయాలి
- 23 మంది పారిశ్రామిక వేత్తలకు రూ. 85,28,444 ప్రోత్సావాకాలు మంజూరు

: ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో పేర్కొన్న జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జు



11లో








### బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోసల్ శిక్షణ పూర్తి చేసుకొన్న సిబ్బందికి సీపీ అభినందనలు

వార్త 11లో

### ఇన్స్టాగ్రామ్‌లో వివాహితకు ప్రేమ పేరిట మోసం

- ఫోటోస్, చాట్, రికార్డు చేసిన వీడియోకాల్స్ అడ్డం పెట్టుకొని బెదిరింపు
- నిందితుడు అరెస్ట్... రిమాండ్‌కు తరలింపు

వార్త 11లో

### క్లబ్ హౌస్ యాప్‌లో అవివాహితతో అమర్యాదగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్

వార్త 11లో

### కిటకిటలాడిన భైరవస్వామి ఆలయం

వార్త 5లో




## పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా...
# ప్రముఖ కంపెనీ యాజమాన్యాలతో భేటీ

**మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి**

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త



పారిశ్రామిక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించాలన్న లక్ష్యంతో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్ రంగాలను బలోపేతం చేయడం తద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించడం తమ ధ్యేయం అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర పరిశ్రమల శాఖ వుందన్నారు. ఈ నేపథ్యంలో గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నారు. గత ప్రభుత్వాలతో పోల్చి చూస్తే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఐటీ రంగాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తూ బీచ్ ఐటి పేరుతో రానున్న కాలంలో మరిన్ని ఐటీ పరిశ్రమలను విశాఖలో రప్పించేందుకు కృషి చేస్తున్నారు. మంత్రి అమర్నాథ్ ఐటీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు 2021-24 సంవత్సరానికి గాను రూపొందించిన రాష్ట్ర ఐ.టీ.ఈ అండ్ సి పాలసీ, అలాగే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పాలసీ పెట్టుబడిదారులను విశేషంగా ఆకట్టుకుంది. ఐటీ పరిశ్రమలను మరింతగా ప్రోత్సహించేందుకు త్వరలోనే కొత్త ఐటి పాలసీలను తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది అని తెలిపారు. ఇందులో భాగంగా డేటా సెంటర్ అండ్ క్లౌడ్ పాలసీ, డ్రోన్ పాలసీ, సెమీ కండక్టర్ పాలసీలను రూపొందించనున్నారు. 2014-19 సంవ్సరాల మధ్య సుమారు 200 కోట్ల రూపాయలు పెట్టుబడితో 94 ఐటీ కంపెనీలు రాగా 16,150 మందికి ఉద్యోగాలు లభించాయి. 2019-22 సంవత్సరాల మధ్య 145 కోట్ల రూపాయలు పెట్టుబడులతో 45 కంపెనీలు రాష్ట్రంలో అడుగుపెట్టాయి. 19,983 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాయి. త్వరలోనే 1,826,29 కోట్ల రూపాయలు పెట్టుబడులతో 35 కంపెనీలు రాష్ట్రంలతో పెట్టుబడులు పెట్టడానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాయి. తద్వారా 33వేల 792మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇదిలా ఉండగా ఎలక్ట్రానిక్ సెక్టర్ లో 2014-19సంవత్సరాలు మధ్య 300 కోట్ల రూపాయలు పెట్టుబడితో ఐదు కంపెనీలు రాష్ట్రంలో నెలకొల్పారు. తద్వారా 6,200మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాయి. 2019-22 సంవత్సరాలు మధ్య 6,050 రూపాయలు పెట్టుబడితో 14 కంపెనీలు రాష్ట్రంలో నెలకొల్పబడ్డాయి. 28,700 మందికి ఉద్యోగాలు లభించాయి. ఎలక్ట్రానిక్ సెక్టర్ లో 15,877 కోట్ల రూపాయలు పెట్టుబడితో 37కంపెనీలుపెట్టుబడులు పెట్టడానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాయి. తద్వారా 86,550 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. పెట్టుబడుల అడ్డా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చొరవ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కృషి వలన రాష్ట్రానికి అనేక భారీ పరిశ్రమల తరలివస్తున్నాయి. ఆదాని, సెంచరీ, ప్లే, ఆదిత్యబిర్లా, ఏటీసీ టైర్లు కంపెనీ అనేక ప్రముఖ కంపెనీలకు ఆంధ్ర ప్రదేశ్ అడ్డాగా మరిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో వాణిజ్యవార్తలతో స్నేహపూర్వక సంబంధాలు పారదర్శక పరిపాలన ఒక ఫోన్ కాల్తో పరిష్కారమయ్యే పటిష్టమైన వ్యవస్థ ఆంధ్రప్రదేశ్లో ఉండటంతో పారిశ్రామిక దిగ్గాజాలు ఆంధ్రప్రదేశ్‌కు క్యూ కడుతున్నాయని అన్నారు. గడచిన మూడున్నర సంవత్సరాల కాలంలో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం జూన్ 2019 నుంచి డిసెంబర్ 2022 వరకు ఔట్రీచ్‌లో 34 దేశాల రాయబారులు ఐ కమిషనర్లు జనరల్ భాగస్వామ్యులయ్యారు. ఫిబ్రవరి 11 నుంచి 17 వరకు నిర్వహించిన దుబాయ్ ఎకో స్పోలో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొంది. గత ఏడాది మే 22 నుంచి 26వ తేదీ వరకు దావత్‌లో జరిగిన వరల్డ్ అకాడమిక్ ఫారంలో ముఖ్యమంత్రి నాయకత్వంలో అధికారుల బృందం పర్యటించింది. ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల స్థాపనకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1,26,000 రూపాయలు పెట్టుబడితో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా 38వేల మందికి ఉపాధి కల్పించే విధంగా నాలుగు అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది. 72,905 కోట్ల రూపాయలు పెట్టుబడితో 60,518 మందికి ఉపాధి కల్పించేందుకు 21 భారీ మెగా ప్రాజెక్టులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలను మంజూరు చేసింది. ఇందులో జిందాల్ స్టీల్, పవర్ లిమిటెడ్ తదితర కంపెనీలు ఉన్నాయని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి విధానం 2020-23 రాష్ట్రంలో పరిశ్రమలస్థాపనకు ప్రోత్సాహకాలను పొడిగించారు. పత్తిలో వైయస్సార్ జగనన్న మెగా ఇండస్ట్రీలు వచ్చే యూనిట్లకు ప్రత్యేక ప్రోత్సాహకాల ప్యాకేజీని ప్రారంభించారు. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ హైదరాబాద్ బెంగళూరు కారిడార్ వంటి మూడు పారిశ్రామిక కారిడార్ ప్రాజెక్టును వేగంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పం చిదన్నారు. పారిశ్రామిక అభివృద్ధి కోసం రాష్ట్రంలో 48,352 ఎకరాల భూమి అందుబాటులో ఉంది. ఇదిలా వుండగా 2021లో ఏపీ ఈజీఏ ర్యాంకింగ్లో ఆంధ్రప్రదేశ్‌కు తొమ్మిదవ ర్యాంక్ దక్కింది. తీర రాష్ట్రంలో ఐదవ స్థానం, పాలసీ పిల్లర్లో 16వ స్థానం, వ్యాపార పర్యావరణ వ్యవస్థలో ఎనిమిదవ స్థానం, ఎగుమతి పర్యావరణ వ్యవస్థలో పదవ స్థానం లభించిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్ వన్ ర్యాంక్ సాధించిన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వ బల్క్ డ్రగ్ పార్కును కేటాయించింది. 730.5 కోట్ల రూపాయలు వ్యయంతో 800 ఎకరాల్లో వైఎస్సార్ జిల్లా కొప్పర్తిలో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని కంపెనీలు ఆంధ్ర రాష్ట్రానికి తరలి రానున్నాయి. ఇందులో భాగంగా ఐటీ తో పాటు ఇతర భారీ పరిశ్రమలతో పాటు ఐటీ ఎలక్ట్రానిక్స్ రంగానికి సంబంధించిన అనేక కంపెనీలు ఆంధ్రప్రదేశ్లో అడుగుపెట్టనున్నాయని మంత్రి అమర్నాథ్ తెలిపారు.

# యువర్స్ సిన్సియర్లీ ఇదేంటి...

## - సీఎం జగన్మోహనరెడ్డి, మంత్రి అమర్నాథ్‌ల మధ్య ఉన్న అవినాభావ సంబందానికి గుర్తే ఈ పదం

## - సీఎంకు అత్యంత సన్నిహితుల్లో అమర్‌నాథ్ ఒకరు

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త



యువర్స్ సిన్సియర్లీ ఇదేంటి...దరఖాస్తు ఆఖరున రాసే పదంతో ప్రారంభించా రనుకుంటారేమో...ఈ దాన్ని సాధారణంగా మనం దరఖాస్తు చివరనే రాస్తాం.. అయినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు మధ్య ఉన్న అవినాభావ సంబందాన్ని తెలియజేయడానికి ఈ పదాన్ని ముందుగా వాడాల్సి వచ్చింది. ఇప్పటి వరకుమనం అనేకమంది ముఖ్యమంత్రులను చూశాం. ఆయా ముఖ్యమంత్రుల క్యాబినెట్లో మంత్రులను కూడా చూశాం. గత ప్రభుత్వాలలో ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితంగా మెలిగే మంత్రులను వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు. గత ముఖ్యమంత్రులు, మంత్రుల విషయాన్ని కాసేపు పక్కన పెట్టి, ప్రస్తుత సిఎం విషయానికి వస్తే.. జగన్మోహన్‌రడ్డికి చేరువగా పనిచేసే మంత్రులు బహు తక్కువమందనే చెప్పాలి. ఆయా శాఖలకు సంబంధించిన అంశాలు చర్చకు వచ్చినప్పుడు మాత్రమే ఆయా మంత్రులతో జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతారని చెప్పొచ్చు. గుడివాడ అమర్నాథ్ విషయంలో మాత్రం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తారని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రగా భాద్యతలు స్వీకరించిన తర్వాత ఏర్పాటైన తొలి క్యాబినెట్లో అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్‌కు స్థానం దక్కలేదు. ఇందుకు రకరకాలైన సమీకరణలే కారనం కావచ్చు. తొలి మంత్రివర్గంలో తనకు స్థానం దక్కలేదని అమర్నాథ్ నిరాశ చెందలేదు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోయినా ముఖ్యమంత్రిని మెప్పించగల శక్తి సామర్యాతలు తనలో ఉన్నాయన్న ధైర్యంతో అమర్నాథ్ అడుగులు ముదుకు వేశారు. ఒక ఎమ్మెల్యేగా ప్రజా క్షేత్రంలో దూసుకు పోతూ అమర్నాథ్ అన్ని వర్గాల వారిని ఆకట్టుకున్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆవిర్భవించిన కొద్ది నెలల్లోనే విపక్షాలు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు స్పందించడం మొదలుపెట్టాయి. ఆ విమర్శలు రోజురోజుకు పదెనెక్కుతున్న నేపథ్యంలో, వాటికి అడ్డుకట్ట వేసే సరైన అస్త్రం కోసం జగన్మోహన్‌రెడ్డి అన్వేషించారు. ఇందుకు అమర్నాథ్ తగిన వ్యక్తి అని భావించినజగన్మోహన్‌రెడ్డి అమర్నాథ్‌ను అస్త్రంగా మార్చి ప్రత్యర్థులపై ఎక్కుపెట్టారు. జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన లక్ష్యంతో ప్రత్యరుధలపై అమర్ చిచ్చపడిగైపోయారు. ఇలా జగన్మోహన్‌రెడ్డికి మరింత దగ్గరైన అమర్నాథ్ క్యాబినెట్ విస్తరణలో స్థానం దక్కించుకున్నారు. విద్యాధికుడు, యువకుడు, సుదీర్ఘ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన అమర్నాథ్‌కు భారీ పరిశ్రమలతో సహా ఐదు శాఖలను అప్పగించారు. జగన్మోహనరెడ్డి తనపై పెట్టిన భాధ్యతను అమర్నాథ్ బరువుగా భావించలేదు. ఒకపక్క శాఖల పర్యవేక్షణ, మరోకపక్క ప్రత్యరుధలపై చేసిన విమర్శలకు, వచ్చే ప్రతి విమర్శలను ధీటుగా తిప్పికొట్టిబాస్ ఇచ్చిన లక్ష్యాన్ని గురి తప్పకుండా ముందుకు సాగుతున్నారు. దీంతో జగన్మోహన్‌రెడ్డికి మరింత సన్నిహితుడుగా మెలిగే స్థానాన్ని సంపాదించుకున్నారు. మంత్రి అమర్నాథ్ చిన్న మయసులోనేఐదు శాఖలకు మంత్రిగా భాధ్యత వహించడంతోపాటు, జగన్మోహన్‌రెడ్డి పాల్గొనే వివిధ కార్యక్రమాలకు కూడా హాజరవుతూ అందరి దృష్టిని ఆకరిషస్తున్నారు అమర్నాథ్. క్యాబినెట్లో ముఖ్యమంత్రితో అత్యంత సన్నిహితంగా మెలిగే మంత్రుల్లో అమర్నాథ్ ఒకరైపోయారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వివిధ ర్యటనలకు వెళ్ళినప్పుడు తన చాపర్‌లో మంత్రి అమర్నాథ్‌ను కూడా వెంటబెట్టుకుని వెళ్తున్నారంటే వీరిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని వేరే చెప్పనక్కర్లేదు. సిఎం మనసు దోచుకున్న అమర్నాథ్‌ముఖ్యమంత్రికి జగన్మోహనరెడ్డికి యువర్స్ సిన్సియర్లీ (ఇట్లు తమ విధేయుడు) అని సంతకం చేయాల్సిందే.

## ఘనంగా మంత్రి గుడివాడ అమర్‌నాధ్ జన్మదిన వేడుకలు

కశింకోట, జనవరి 21, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోట మేజర్ పంచాయితీ కార్యాలయంలో ఐటి శాఖ, భారీపెట్టుబడుల పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాధ్ జన్మదిన వేడుకలు వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు ఆద్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జడ్పీటీసి దంతులూరి శ్రీధర్‌రాజు, ఎంపీపీ కలగా లక్ష్మీగున్నయ్యనాయుడు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ మేజర్ పంచాయితీ కశింకోట అభివృద్ధి జరిగిందంటే మళ్ల బుల్లిబాబు వల్లే జరిగిందని అన్నారు. కశింకోట రూపురేఖలు మార్చిన ఘనత బుల్లిబాబుకే దక్కుతుందని కొనియాడారు. మంత్రి అమర్‌నాధ్ వద్ద నుండి అధిక మొత్తంలో నిధులు రాబట్టి కశింకోట అభివృద్ధికి తోడ్పాడ్డాడని అన్నారు, అనంతరం కేకు కట్ చేసి ముందుగా మంత్రి అమర్‌నాధ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పారిశుధ్య కార్మికులకు ఏకరూప దుస్తులు బుల్లిబాబు, జడ్పీటీసి దంతులూరి శ్రీధర్‌రాజు, ఎంపీపీ కలగా గున్నయ్యనాయుడు చేతుల మీదుగా అందజేశారు. పంచాయితీ కార్యదర్శి కె.రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంత్రి జయరజని, అనకాపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ మలసాల కిషోర్, ఫీటర్‌వైజ్‌మేన్, పంచాయితీ వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల కళాశాల పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక

గొలుగొండ జనవరి 21, ప్రభాతవార్త



గురుకుల పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విధ్యార్ధులు శనివారం కళాశాలలో అపూర్వ కలయిక ఏర్పాటు చేసారు. తన క్లాస్ మేట్సును 22 సంవత్సరాల తరువాత కలుసుకోనేందు ఈ అపూర్వ కలయికకు తోటి విధ్యార్ధులు చేసిన కృషిని కోనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విధ్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరవేసుకోని 10 తరువాత విధ్య ఎలాకోనసాగింది, ప్రస్తుతం ఏలా స్థిరపడ్డారో, పెళ్లి పిల్లలు వారు ఏమిచేస్తున్నారు ఓక్కోరిగా పరిచయం చేసుకున్నారు. అప్పటిలో గురువుల ఏలా తమను తీర్చిద్దారో తమభష్యల్‌కు ఏలా దోహదపడ్డాయె వివరించారు. అనతరం అప్పటి గురువు ప్రస్తుత ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ ఇంతటి మంచి అనుభూతిని మరలా తన పాఠశాలలోనే ఏర్పాటు చేయడం రాబోవు రోజులకు అదర్సప్రాయంగా చెప్పుకోచ్చారు. అలాగే తామ స్థితని బట్టి తమ తోటి విధ్యార్థులు తమ స్థితిని గమనించి వారికి లేదా వారి పిల్లలకు బవిష్యత్ బాటలు వేయడం మంచిదన్నారు. తమ పాఠశాలకు అనువైన అవసరాలను సమకూర్చి ప్రస్తుత విధ్యార్ధులకు తోడుగా నిలవాలన్నారు. అనతరం అక్కడే ఏర్పాటు చేసుకున్న బోజనాలను అందరు కలిసి భోజనం చేస్తు అప్పటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. అనతరం వారే సంఘంగా, స్టీరింగ్ కమిటీగా ఏర్పాటు అయ్యారు. మరో కలయికలో పాఠశాలకు కోత్త అలోచనతో కలుద్దామని అన్నారు. ఉపాధ్యాయులు వైవిరామణ, పిడి శ్యామ్, పూర్వవిధ్యార్ధులు పాల్గొన్నారు.

## టేకు చెట్టు స్వాధీనం

గొలుగొండ జనవరి 21, ప్రభాతవార్త



నల్గోండ టేకు ప్లాంటేషన్ నుండి అక్రమంగా నరికి తరలిస్తున్న టేకు చెట్టును కృష్ణాదేవిపేట డిప్యూటీ రేంజ్ అంధికారి రాజేష్ స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. కృష్ణాదేవిపేట రేంజ్ పరిదిలో ఉన్న నల్గోండ టేకు ప్లాంటేషన్‌లో అక్రమంగా టేకుచెట్టును ఇద్దరు వ్యక్తులు లాలం కొండబాబు, జంపా కొండబాబు అక్రమంగా నరికి తరలించేందకు ప్రయత్నించాలని అన్నారు. బేస్ క్యాంప్ సిబ్బంది సహకారంతో శనివారం తెల్లవారు జాము సమయంలో చెట్టను ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిపై కేసునమెదు చేసి రిమాండ్‌కు తరలించామని అన్నారు.

## ఇల్లు నిర్మించకపోతే పట్టాలు వెనక్కి

గొలుగొండ జనవరి 21, ప్రభాతవార్త



జోగంపేట పంచాయితీలో జగనన్న కాలనీగా మంజూరైన ఇంటి స్థలాల్లో ఇల్లు నిర్మానాలు ప్రారంభించంపై అవగాహన కార యక్రమం నిర్వహించారు. సర్పంచ్ జువ్వల లక్ష్మీ, వైస్ ఎంపిపి జక్కు నాగమణి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో అబ్ధిదారులు ఏవ్వరు మందుకు రాకపోతే పట్టాలు వెనక్కి తీసుకోని మరోక్కరికి అవకాశం కల్పిస్థామని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఉన్న స్థలం తమకు నచ్చలేదని మరోక స్థలం కేటాయించాలని అబ్ధిదారుల చెబుతూ వాస్తుడటంపై తాహశీల్దార్ ఆనందరావు మాట్లాడుతూ సోమవారం నాటికి పూర్తి వివరాలు తెలపాలన్నారు. అలాగే 47 మందికి పట్టాలు ఇచ్చిమని వారు మెత్తం ముందుకు వస్తే మరో స్థలం ఇవ్వడానికి సిద్ధమన్నారు. మొత్తం ఒకేచోట కట్టాలన్నారు. కోంతమందే మందకు వస్తే కోత్త స్థలం కేటాయించడం కష్టమవుతుందని పట్టాదారులకు తెలియజేసారు. సోమవారం నాటికి అబ్ధిదారల అందరు నిర్ణయం తీసుకోని తెలియజేయాలని ఇందుకు గ్రామ వాలంటీర్లు అబ్ధిదారులకు వివరించాలని ఎంపిడిఓ డేవిడ్‌రాజ్ అదేశించారు. ఈ కార్యక్రమంలో ఐకేపి ఏపిఎం మంగ, హౌసింగ్ ఎయి మందు, వైస్ సర్పంచ్ లాలం చినబాబులు, జువ్వల దేముడు, సిబ్బంది పాల్గోన్నారు.

## వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి క్షణం ప్రజా శ్రేయస్సు కోరుకునే వ్యక్తి

### - 46వ వార్డు కొండవాలు ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం

### : ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వ వార్డు మధుసుదన నగర్ సచివాలయం మధుసుదన్ నగర్ కొండవాలు ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్‌తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కొండవాలు మురికివాడ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి నేటివరకు సచివాలయాలు ద్వారా కొంవవాలు ప్రాంతాలు మురికివాడల్లో ఆయా లబ్ధిదారులకు విశిష్టమైన సేవలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్ రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, వార్డు అధ్యక్షులు పైడి రమణ కె పి రత్నాకర్ డైరెక్టర్లు దిడ్డి రమేష్, 46వ వార్డు నాయకులు బలిరెడ్డి గోవింద్ కె చిన్నా, యన్ క్రిష్ణ, యన్‌వి రమణ, శ్రీను, యస్ రామరవ కె రామారావు, లావణ్య, శ్రీను, కె ఈశ్వరరావు, అప్పారావు, నారాయణరెడ్డి, అప్పలరెడ్డి, రమణ, యస్ రమణ, సీతయ్యరెడ్డి, దేవి, బాలా సీనియర్ నాయకులు, వసంతల అప్పారావు, బోగవల్లి గోవింద్ షేఖ్‌బాబ్జి రాఘవులు వైవి యన్ రాజు, సమ్మెట్ల వెంకటేశ్ కృపా ,ముక్క రమణ, జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు సైకో అయ్యన్నకు కనిపించవా.. ఎమ్మెల్యే గణేష్

మాకవరపాలెం జనవరి 21, ప్రభాతవార్త



మాకవరపాలెం మండంలో నిర్మాణం జరుగుతున్న వైద్య కళాశాల నిర్మాణ పనులను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ శనివారం పరిశీలించాచు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాడు నేడు పనులుగా నిర్మించ తలచిన వైద్య కళాశాల పనులు వేగవతంగా సాగుతున్నాయి. సైకో అయ్యన్నకు కనిపించవా అన్నారు. అయ్యన్న వ్యాక్యలపై తీవ్ర పదజాలంతో విరుచుకు పడ్డారు. మఖ్యంత్రి ఏంతో ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన చేసిన మెడికల్ కళాశాల పనులు పురోగతి కాదా అన్నారు. శరవేగంగా పనులు జరిగేలా అదికారులు చర్యలు తీసుకోవాలని అదేశించారు. పనులు అగకుండా చూడాలన్నారు. అనుమతులు లేని కళాశాల పనులు అంటూ మాజీ మంత్రి అయ్యన్న చేస్తున్న అరోపలపై ఘాటుగా స్పందించారు. రాను రాను అయ్యన్న తీరు సైకోను తలపిస్తుదని జరుగుతున్న అభివృద్ధి కళ్లకు కనిపించ లేదా అన్నారు. అలాగే భూతులు మాట్లాడం మాకు వచ్చు అని మేము చంద్రబాబును, లోకేష్‌ను తిట్టగలమని నీవే శాడిస్టులా మారోపోతున్నావన్నారు. తీరు మారకపోతే తీవ్ర పరిణామాలు ఏదుర్కోవలసి వస్తుదన్నారు. అలాగే రాష్ట్రంలో నీవు ఒక సైకోగా మారావని స్థాయి మరచి విమర్సలు భూతులు తిట్టడం పనిగా పెట్టుకోన మాట్లాడితే నీరు మంచి నాయుకుడివి అవుతావ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ, పార్టీ అధ్మక్షులు రుత్తల శ్రీనివాస్, పెట్ల భద్రాచం తదితరులు హాజరయ్యారు.



## 25న జాతీయ ఓటర్ల దినోత్సవానికి సంబందిత పోస్టర్ ఆవిష్కరణ

### ఏడిసి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ

అగనంపూడి, జనవరి 21, ప్రభాతవార్త



అగనంపూడి పునంవాస కాలనీ పెదమడక కమ్యూనిటీ మల్టీ పర్పహాల్ వద్ద ఓటర్స్ ఫోరం ఫర్ బెటర్ డెమోక్రసీ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఓటర్ల చైతన్య మహాసభ పోస్టర్ను బలిరెడ్డి సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యంలో పారదర్శక పాలన రావాలంటే యువత చైతన్య వంతులై అందరూ ఓటర్సగా చేరి ఎటువంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటర్ల చైతన్య మహాసభ జయప్రదం చేయాలని కోరారు. ఓటర్ల చైతన్య మహాసభను విశాఖపట్నంలోని ఎం.వి.పి కాలనీ ఓటర్స్ ఫోరం ఫర్ బెటర్ డెమాక్రసీ జాతీయ అధ్యక్షులు నూకల సూర్యప్రకాష్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ ముఖ్యఅతిధిగా విచ్చేస్తున్నారు. ఈ సంస్థ జాతీయ ఓటరు ప్రాముఖ్యతను ఓటు యొక్క విలువను ప్రతి పౌరునికి తెలియజేయడమే తమ సంస్థ ముఖ్య లక్ష్యమని తెలియజేశారు. పెద్ద సంఖ్యలో యువత పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని పత్రికా ముఖంగా అందరికీ విజ్ఞప్తి చేశారు. అగనంపూడి ఆర్టికల్చర్ సొసైటీ అధ్యక్షులు నెల్లి శ్రీనివాసరావు సభాధ్యక్షత జరిగిన కార్యక్రమంలో స్థానిక ప్రజా సంఘాలు, అఖిలపక్ష నాయకులు గుద్దే సుశీల, గజేంద్ర పిల్లా కొండలరావు, మోటూరి వెంకటరమణ, గెద్దాడ సత్యనారాయణమూర్తి, బలరెడ్డి శ్రీను, అప్పలనాయుడు, మజ్జి శ్రీను, వంకర రాము గుదే గజేంద్రరావు దొడ్డిదేముడు గందోళి పైడికొండ, చట్టి నరసింహారావు విందుల నారాయణరావు, బల్ల పైడ్రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేద గుండెకు పునర్జన్మ

### -ఆరోగ్యశ్రీతో కొత్త ఊపిరి - ప్రత్యేక విమానంలో గుండె తిరుపతి తరలింపు

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

విశాఖలో బ్రెయిన్ డెడ్ అయిన మహిళ గుండె ప్రత్యేక విమానంలో తిరుపతి తరలించారు. గుండె మార్పిడితో ఓ నిరుపేద బాలుడికి పునర్జన్మనిచ్చిన సన్నివేశం అత్యంత ప్రశంసనీయమని ఇందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు వైకాపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి కొనియాడారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. తిరుపతి టీటీడీ శ్రీ పద్మావతి చిన్నపిల్లల గుండె చికిత్సాలయంలో తొలి గుండె మార్పిడి శాస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి చిన్ని గుండెకు ఊపిరి పోసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైద్య రంగ సంస్కరణలు ఆదర్శనీయమని అన్నారు. సోషల్ మీడియా మార్గదర్శకాలు విధిగా పాటించాలి కేంద్రప్రభుత్వం సామాజిక మాద్యమాల్లో ప్రకటనకు సంబందించి జారీచేసిన మార్గదర్శకాలు విధిగా అనుసరించాలని విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మార్గదర్శకాలు విధిగా పాటిచడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలకు చెక్ పెట్టవచ్చని అన్నారు.

## అమ్మవారి విగ్రహప్రతిష్ఠ పోస్టర్ ఆవిష్కరణ

అగనంపుడి, జనవరి 21, ప్రభాతవార్త



శ్రీమాతా దుర్గాభవాని అమ్మవారి ఆలయం పెదమడకలో శ్రీకళ్యాణ లక్ష్మి శ్రీసంతానలక్ష్మి, శ్రీనూకాలమ్మ తల్లి విగ్రహప్రతిష్ట కార్యక్రమాన్ని ఈనెల 21వ తేది శనివారం ఉదయం 8 గంటల 56 నిమిషాలకు విగ్రహ ప్రతిష్ట పత్రికావిష్కరణ కార్యక్రమం జరిగిందని కమిటీ చైర్మన్ బల్లపైడిరాజు తెలిపారు. అనంతరం అమ్మవారి పోస్టర్‌ను స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లపు ప్రసాద్, పూర్ణ, నక్రమణబాబు, గంతుకోరు అప్పారావు, విందుల నారాయణరావు, గెద్దాడ రత్నం, విందుల సతీష్, విందుల నాయుడు, ధర్మవెట్టి గణేష్, కాతజగ్గారావు, మోపాడ కృష్ణచైతన్య, ఆలయ ధర్మకర్త బల్ల పైడిరాజు, సలహాదారులు కారణం అప్పారావు, ఎస్ఎండిబి యూత్ ప్రెసిడెంట్ బలిరెడ్డి తరున్‌సాయి, తమటపు కృష్ణ, బల్ల అచ్యుత్, మైలపల్లి అర్జున్, విందుల ధర్మయ్య పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం.. వైపిని గద్దె దింపే రణభేరీ

### అనకాపల్లి మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద, మల్ల సురేంద్ర

అనకాపల్లి, జనవరి 21, ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్ర, అరాచక వైపిపి సరాకరుని గద్దె దింపే, రణభేరి అని పీలా గోవింద్, మల్ల సురేంద్ర ప్రకటించారు. శనివారం అనకాపల్లి పీలాగోవింద్ కార్లాయంలో తెలుగు యువత నాయకులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులతో కలిసి యువగళంలోఓని పీఆ గోవింద్, మల్ల సురేంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీలా గోవింద్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని యువతకోసం, రాష్ట్రభవిష్యత్ కోసం లోకేష్ చేసే యువగళం పాదయాత్రో వూసిపి గుండెళ్ళో నిద్రపోతామని హెచ్చరించారు. ముఖ్యంగా యువతకు రెండు లక్షల 33 వేల ఉద్యోగాలు ఇస్తానన్నారు. డిఎస్సీ అన్నారుగాని ఒక్క ఉద్యోగం ఇచ్చింది లేదని, ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీన జాబ్‌క్యాలెండర్ ఇస్తానన్నారు. పచ్చి మోసం చేసారని, ప్రతి వర్గాఆనికి ఎన్నోహామీలు ఇచ్చారు. ఒక్కటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. మల్ల సురేంద్ర మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు చేసిన వస్తున్న మీకోసం పాదయాత్రలో ఏవిధంగా భాగస్వాములు అవుతున్నామని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేంతవరకు నిరంతర కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు మరుపురెడ్డి సత్యనారాయణ, మల్లసంతోష్, భానుచంద్ర, పార్ట సీనియర్‌నాయకులు బొడ్డేడ జోగినాయుడు, సిదిరెడ్డి శ్రీనివాసరావునందారపు సూరిబాబు, తలారి ప్రసాద్, బొడ్డేడు యశ్వంత్, సరిగడం సంతారం ఆకుల నానాజీ, రమణ, పెంటకోట శ్రీనివాసరావు, పవన్, నంద్యాల గణేష్, కోటి, జొన్నాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తరాలు మారినా... చెదరని అభిమానం



విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

విశాఖ.. ఈ పేరు వినగానే సుందర నగరం గుర్తుకొస్తుంది. అంతేకాదు గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎదిగిన రాజకీయ నాయకులు కూఆ కళ్ళ ఎదుట కదలాడుతుంటారు. ఇందులో పదవులను అనుభవించాలనన కాంక్షతో రాజకీయం చేసే వారు కొందరైతే....ప్రజాక్షేమన్ని కాంక్షించి రాజకీయాల్లో కొనసాగుతున్న వారు మరికొందరు ఆశయం ఏదైనా విశాఖ పొలిటికల్ స్కూల్లో పాఠలు నేర్చుకున్న వారిలో రాష్ట్ర దేశ స్థాయి నేతలుగా ఎదిగినవారు అనేకమంది ఉన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ రాజకీయ అరంగేట్రం చేసిన వారిని కూడా విశాఖ ప్రజలు అదిరించార. వలస వచ్చిన నేతలకు స్థానిక నాయకులకు మధ్య చాలా వ్యత్యాసం వుంది. స్థానిక రాజకీయ నాయకులు ప్రూజాసంక్షేమం విశాఖ అభివృద్ధికి పాటుపడుతూనే రాజకీయాలు చేసేవారు. వలస వచ్చిన నేతలు ఇక్కడ చాలాకాలంలో రాజకీయం చేసినా వారి తర్వాత తరాలు రాజకీయాల్లో కొనసాగలేకపోయాయి. ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగి ప్రజల కోసం జీవించి పారిశ్రామిక ప్రగతి కోసం భూములు ఇచ్చి ప్రగతి పథానికి మార్గదర్శకులు అయింది గుడివాడ కుటుంబీకులే గుడివాడ ఈ పేరు చెప్పగానే మంచి మన్నన అన్నా..అని పిలిచే అప్యాయత అమ్మా, అని పిలిచే అనురాగం అన్నిటికీ మించి భుజం తట్టి...భరోసా ఇచ్చే నాయకత్వం స్ఫురణకు వస్తాయి.

### పారిశ్రామిక ప్రగతికి బీజం వేసింది గుడివాడ అప్పన్న

గాజువాక పారిశ్రామిక నగరంగా విరాజిల్లుతోంది అంటే..దానికి బీజం వేసింది. గుడివాడ కుటుంబీకులే అని చెప్పక తప్పదు.ఒకప్పుడు విశాఖ నడిబొడ్డునున్న మింది గ్రామం ఇప్పుడు పారిశ్రామికంగా ఒక వెలుగుతోంది మింది గ్రామం ఒకప్పుడు వ్యవసాయ క్షేత్రం పాడి పశువలు గొర్రెల పెంపకం ప్రధాన వృత్తిగా చేసుకుని జీవించే ప్రజల జీవన స్థితిగతులను మార్చదానికి తొలి అడుగువేశారు. గుడివాడ అప్పన్న. మింది పరిసర ప్రాంతాలలో ఖాళీగా



ఉన్యన స్థలాలను పరిశ్రమల కోసం కేటాయిస్తే స్థానికంగా ఉన్న యువకులకు ఉద్యోగాలు వస్తాయన్న భావనతో వేలాది ఎకరాలను పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధం చేశారు. నాటి గుడివాడ అప్పన్న ఆలోచనలకు ప్రతిరూపమే బిహెచ్‌పివి హిందుస్థాన్ జింక్, హెచ్పీసీఎల్, ఆటోనగర్, కోరమండల్, ఏపీఐఐసీ పోర్ట్ ట్రస్టు కు కూడా మింది వాసులే స్థలాలు ఇచ్చారంటే వారి గోప్పతనం, వారి వెనుక ఉన్న గుడివాడ అప్పన్న దూరదృష్టి అర్ధమవుతుంది. ఇదిలా ఉండగా మింది గ్రామానికి రాజకీయ చరిత్ర కూడా ఎంతో ఉంది. మింది అంటే పోలిటికల్ విలేజ్ అనే

## ఇదీ ఆరు దశాబ్దాల గుడివాడ రాజకీయ ప్రస్థానం

నానుడి ఉంది. ఒకప్పుడు మింది కమ్యూనిస్టులకు కొంచుకోట ఇక్కడ రాజకీయంగా రెండు కుటుంబాల ఇంటి పేర్లు ప్రముఖంగా వినిపించేవి గుడివాడ, ఈటి, అక్కడ కాంగ్రెస్ కమ్యూనిస్టు జనసంఘ్, జనతాపార్టీల నాయకులు ఉండేవారు ఇది పెందుర్తి నియోజకవర్గంలోకి వస్తుంది అప్పుడు దీనితో పాటు నగరంలో విశాఖపట్నం 1, విశాఖపట్నం 2, నియోజకవర్గాలు ఉండేవి పార్లమెంటు విశాఖపట్నం అనకాపల్లి ఉండేవి



తెన్నేటి విశ్వనాథం, గుడివాడ అప్పన్న సుంకర అళ్వార్‌దాసు, ముమ్మన సూర్యనారాయణ, ద్రోణంరాజు సత్యనారాయణ, బాట్టం శ్రీరామమూర్తి, ఎస్ ఆర్ ఏ ఆర్ ఎస్ అప్పలనాయుడు కొమ్మ్యారు సంజీవరావు, పోతిన సన్యాసిరావు, ఈటి నాగయ్యనాయుడు, ఎస్ ఎస్ ఎన్ రెడ్డి, పల్లా సింహాచలం తిప్పల దయాల్‌రెడ్డి, గుడివాడ గురునాధ్‌రావు,ఈటీ విజయలక్ష్మీ, బీవీ రాఘవులు, నందూరి ప్రసాదరావు, పుచ్చలపల్లి సుందరయ్య వంటి స్థానిక నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండేవారు. విశాఖ పారిశ్రామికవాడలో మిగతా 10లో




## రహదారి భద్రతా వారోత్సవాలు



అరకులోయ, జనవరి 21 (ప్రభాతవార్త)

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలీ జాతీయ సేవాపథకం యూనిట్1,2 ఆధ్వర్యంలో రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతా, ప్రథమ చికిత్స చేయు విధానం గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ లైసెన్సులు లేకుండా విద్యార్థులు వాహనాలు నడుపరాదన్నారు. ముఖ్య అతిథులుగా కె.నాయు (అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్) డా.బి.శ్రీకాంత్ (జిల్లా వైద్య అధికారి) విచ్చేశారు. వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో కూడా ఎక్కువగా బైక్ యాక్సిడెంట్స్ ఎక్కువగా జరుగుతున్నాయని గణాంకాలతో వివరిస్తూ గుడ్ సమారిటన్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. డా.బి.శ్రీకాంత్ మాట్లాడుతూ యాక్సిడెంట్ జరిగిన తరువాత గోల్డెన్ అవర్‌లో చేయాల్సిన ప్రథమ చికిత్సను డెమోనుస్ట్రేషన్ ద్వారా వివరించారు. ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ భారత దేశాన్ని రహదారులను పూర్తిగా ప్రమాద రహిత ప్రాంతాలుగా మార్చేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. కళాశాల అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, పి.సింధూరిరాణి, జి.సుజాత, ఎవిఎల్ ప్రసాద్, ఎం.అనిత కుమారి, బి.గురువు, ఎన్.నాగేశ్వరరావు, ఎస్.రాజు, వి.కామేశ్వరరావు, ఎస్. అన్నపూర్ణ, జి.సంధ్య, పి.శోభన్, ఎస్.అప్పారావు, కె.గోపాలకృష్ణ, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే పాలన అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

**ప్రభుత్వ పథకాలు ఇంటికే అందిస్తున్నప్పుడు నారా లోకేష్ పాదయాత్రలు ఎందుకు?**

**-గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి వెల్లడి**



గూడెంకొత్తవీధి జనవరి 21 (ప్రభాతవార్త)

గూడెంకొత్తవీధి మండలం పెదవలస పంచాయితీ పరిధిలో బొంతువలస, చాపరాతిపాలెం, పెట్టిగొంది, పెదవలస పలు గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం శాసనసభ్యులే స్వయంగా గడపగడపకు తిరుగుతూ ఉంటే లోకేష్ దేనికోసం పాదయాత్ర చేస్తారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ప్రజల వద్దకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన దాఖలాలు లేవని అది కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోనే సాధ్యమైందని చెప్పారు. ఇంత అద్భుతమైన సుపరిపాలన అందిస్తుంటే దేనికోసం ఈరోజు లోకేష్ గానీ, పవన్ కళ్యాణ్ గాని యాత్రలు చేయబోతున్నారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని మండిపడ్డారు. కార్యక్రమంలో భాగంగా 439 గడపలను శాసనసభ్యులు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. గడప గడపలో ఎమ్మెల్యేకి ఘన స్వాగతం లభించింది.

**గెడ్డలు దాటుకుంటూ గడపలకు చేరుకుంటూ...**

ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పాడేరు శాసనసభ్యులు భాగ్యలక్ష్మి గెడ్డలు దాటుకుంటూ గడపగడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు అవసరమైన వాటిని గుర్తించి ప్రభుత్వం చేస్తున్నారు. అర్హులై ఉండి ఇప్పటికీ ప్రభుత్వ పథకాలు పొందని వారి జాబితా సేకరించి సంక్షేమ పథకాలు అమలుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాంగి కృష్ణారావు, వైస్ ఎంపీపీ సప్పగిడ్డ అనందరావు, ఎంపీటీసీ బోయిన కుమారి, జెడ్పిటిసి కిముడి శివరత్నం, మండల అధ్యక్షుడు లక్ష్మణ్, ఏఎంసి చైర్మన్ జైతి రాజులమ్మ, వైస్ చైర్మన్ ఇరుమయ్య, వైస్ ఎంపిపి దేవుడు, వీరేంద్ర ప్రసాద్, పిఏసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, డైరెక్టర్లు పీరోజి త్రిమూర్తులు, ఎంపిటిసిలు సత్యనారాయణ, నాగమణి, ఉపసర్పంచ్ బంటుసింగి కుమారి, మాజీ సర్పంచ్ బాలరాజు, సీనియర్ నాయకులు బాలరాజు, అరుణ్, అంజి, దేశేటి రాము, మావోయిస్తు రామారావు సచివాలయం ఇన్‌ఛార్జ్ కృష్ణమూర్తి పోతురాజు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్మాణానికి వినతిపత్రం అందజేసిన టిఎన్ఎస్ఎఫ్ నాయకులు



గూడెంకొత్తవీధి జనవరి 21 (ప్రభాతవార్త)

గూడెంకొత్తవీధి మండలంలో పలు పాఠశాలలు నిర్మించాలని పూర్తిస్థాయిలో నిర్మాణాలు చేపట్టకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గూడెంకొత్తవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ నాయకులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన గురుకుల పాఠశాలలో గురుకుల కళాశాలలో హెల్త్ వాలంటీర్లను నియమించాలని కోరారు. అలాగే జీకేవీధి మండలం జర్రెల ఆశ్రమ పాఠశాలలో నాడు-నేడు క్రింద నిర్మిస్తున్న పాఠశాల భవనాలు పూర్తి చేయాలని అన్నారు. చిన్న అగ్రహారం పెద్ద అగ్రహారం పెదవలస గ్రామాలలో నూతన పాఠశాల భవనాలు నిర్మించి, మొండిగెడ్డ పంచాయితీ గింజంగి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంట బుజ్జి బాబు, జిల్లా మాజీ కార్యదర్శి మొట్టడం మహేష్ ముక్కలి వర్ఘన్య తదితరులు పాల్గొన్నారు.

## ఇఎన్‌టి ఎవరెస్ట్ వర్క్‌షాప్



పిఎం పాలెం, జనవరి 21 (ప్రభాతవార్త)

ఇఎన్‌టి ఎవరెస్ట్ వర్క్‌షాపు గాయత్రి మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో జనవరి 20,21న జరిగింది. ఈ సందర్భంగా టెంపోరల్ బోన్ డిస్సెక్షన్, రేర్, కాంప్లికేటెడ్ లైవ్ సర్జరీలు ఉచితంగా జరుపుచున్నవి ఈ సర్జరీలు చేయడానికి ప్రముఖ ఇఎన్‌టి సర్జన్ డా.సతీష్ జైన్ జైపూర్ నుంచి వచ్చారని ప్రముఖ సర్జన్ డా.ఎస్.కె.అప్పారావు పాల్గొన్నారని డా.బి.ఆర్.కె.ఎస్.ఎల్.రాజు తెలిపారు. గాయత్రి ఇఎన్‌టి డిపార్ట్‌మెంట్ ద్వారా ఇఎన్‌టి ప్రొఫెసర్, హెచ్ఓడి ఎస్.సూర్య నారాయణరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.శ్రీనివాస్, డా.నిహారిక, డా.సౌమ్య, డా.విహారి, సీనియర్ రెసిడెంట్స్ డా.స్వాతి, డా.సుస్మిత, ఎనస్థీషియా డిపార్ట్‌మెంట్ సహకారంతో జరుగుతున్నాయని తెలిపారు.

## స్వర్ణ భారతి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పిఎం పాలెం, జనవరి 21 (ప్రభాతవార్త)

డా.పి.జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు స్వర్ణ భారతి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సమీక్ష చేశారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారికి ప్రయాణ సదుపాయం కల్పించాలని అర్బన్ హెల్త్ వెల్నెస్ సెంటర్ల్లో నమోదు చేయాలని ఎల్ఎఫ్ రిజిష్ట్రేషన్ చేయాలని ఎమ్ఎల్ సర్వే చేయించాలని వైద్యాధికారి వారికి సూచించారు. మండల విభాగాన్ని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించాలని ఎఫ్ఆర్ఎస్ హాజరు, బయోమెట్రిక్ హాజరు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు నాగభూషణం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైవర్లకు అవగాహన, కంటి పరీక్షలు



మాధవధార, జనవరి 21 (ప్రభాతవార్త)

శనివారం ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయంలో విద్యా సంస్థల వాహన డ్రైవర్లకు అవగాహన, కంటి పరీక్షలు నిర్వహించారు. డిటిసి రాజారత్నం మాట్లాడుతూ డ్రైవర్లకు కంటి పరీక్షలు తప్పనిసరిగా నెలలో ఒకసారి చేయించుకోవాలని అలాగే, డ్రైవర్లు బి.పి., షుగర్, ఇతర ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలని సూచించారు. స్కూలు బస్సులు నడిపే డ్రైవర్లు ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండి వాహనాన్ని నడపాలని తెలియజేశారు. డ్రైవర్లు దగ్గర ప్రమాదాలు చేయకుండా వాహనాలను నడిపి రవాణాశాఖకు సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 167 మంది ఆటో, మ్యాక్సి కేబ్ డ్రైవర్లు కంటి పరీక్షలు పాల్గొన్నారు.

## ఏ.పి.జి.వి.బి బ్యాంక్ సేవలు వినియోగించుకోండి

**ఎస్.రాయవరం బ్రాంచి మేనేజర్ సూర్య భాస్కర్**



ఎస్.రాయవరం, జనవరి 21 (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన ఎస్.రాయవరంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ (ఏ.పి.జి.వి.బి) బ్యాంక్ సేవలను ఖాతాదారులు, రైతులు వినియోగించుకోవాలని బ్రాంచి మేనేజర్ కె.సూర్యభాస్కర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బ్యాంకు అందిస్తున్న సేవల వివరాల గురించి స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఒక గ్రామ బంగారానికి రూ.3950 రుణం ఇవ్వడమే కాకుండా అతి తక్కువ వడ్డీకే ఇవ్వడం జరుగుతుందన్నారు. అతి తక్కువ పెట్టుబడితో అటల్ పెన్షన్ యోజన అందుబాటులో ఉందన్నారు. రూ.20కే ప్రధానమంత్రి సురక్ష యోజన ద్వారా రూ.2 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని చెప్పారు. రూ.436కే ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ద్వారా రూ.2 లక్షల జీవిత బీమా వర్తిస్తుందన్నారు. డిపాజిట్లపై అత్యధిక వడ్డీలు ఇస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంక్ ఏపిజివిబినే అన్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీంలో సీనియర్ సిటిజన్‌లకు అత్యధిక వడ్డీ 8.0 శాతం ఇస్తున్నట్లు వివరించారు. ఆయన వెంట బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైవర్లు తప్పనిసరిగా అప్రమత్తతో వాహనాలను నడపాలి



మాధవధార, జనవరి 21 (ప్రభాతవార్త)

డ్రైవర్లు రహదారిపై ప్రయాణించేటప్పుడు అప్రమత్తతో వాహనాలను నడపాలని మోటారు వాహన తనిఖీ అధికారి బి.బాలాజీరావు తెలిపారు. శనివారం విశాఖపట్నం అంబేద్కర్ జంక్షన్ తగరపువలస వద్ద ఆటో, మ్యాక్సి క్యాబ్ డ్రైవర్లుకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం 250 మంది ఆటో, మ్యాక్సికేట్ డ్రైవర్లు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బి.బాలాజీరావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించరాదని, ప్రమాదాలు జరగడానికి ముఖ్య కారణం అతి వేగం ప్రమాదకరం కాబట్టి వేగంగా వెళ్లకూడదని తెలిపారు. వాహనానికి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఉండాలని, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, క్రమం తగ్గకుండా నెలకొకసారి ఆరోగ్య పరీక్షలు ముఖ్యంగా కంటి పరీక్షలు, బిపి షుగర్ పరీక్షలు చేయించుకోవాలని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు. ఆటో, మ్యాక్సిక్యాబు ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, సహాయక మోటారు వాహన తనిఖీ అధికారులు ఐ.మాధవి, సుమన్ కుమార్ పాల్గొన్నారు.

## కళింగ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక

**వనభోజన కార్యక్రమానికి కళింగ కుటుంబ సభ్యులను ఆహ్వానించిన పేడాడ రమణి కుమారి**

మాధవధార, జనవరి 21 (ప్రభాతవార్త)



కళింగ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక (వన భోజన) కార్యక్రమం ఈనెల 29వ తేదీ ఆదివారం మాధవధారలో గల మాధవస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేడాడ రమణకుమారి తెలియజేశారు. ఈ సందర్భంగా కలింగ బృందంతో కలిసి మాధవధారలో పర్యటించారు.

## నక్కపల్లి తహశీల్దార్‌కు పదోన్నతి

**డిప్యూటీ కలెక్టర్‌గా గిరిజన సంక్షేమానికి కేటాయింపు -రంపచోడవరానికి బదిలీ**



నక్కపల్లి, జనవరి 21 (ప్రభాతవార్త)

విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసిన నక్కపల్లి తహశీల్దార్ డి. సుబ్రహ్మణ్యం శాస్త్రికి పదోన్నతి లభించడం పట్ల ఉద్యోగ వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతుంది. సుబ్రహ్మణ్యం శాస్త్రి కొద్ది నెలలు క్రితం నక్కపల్లి తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. చేపట్టినప్పటినుంచి అందరి విషయంలో మంచిగా వెళుతూ దీర్ఘకాలికమైన రెవెన్యూ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేసి అందరి మన్ననలను పొందారు. అటువంటి శాస్త్రికి ఇటీవల డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి దక్కడం, శుక్రవారం రంపచోడవరానికి గిరిజన సంక్షేమ డిప్యూటీ కలెక్టర్‌గా నియమించడంతో శాస్త్రి సంతోషం వ్యక్తం చేశారు. నక్కపల్లి తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రికి పదోన్నతి రావడం, డిప్యూటీ కలెక్టర్‌గా రంపచోడవరానికి ఎంపిక కావడం పట్ల రెవెన్యూ ఉద్యోగులు హర్షంవ్యక్తం చేశారు. ఇది మండలానికే శుభపరిణామమని డిప్యూటీ తహశీల్దార్ నీరజ, ఆర్ఐ ప్రసాదు, నర్సింగరావు డిటిలు తాతాచార్యులు, అశోక్‌లు అన్నారు. వీరితో పాటు విఆర్వోల సంఘం జిల్లా నాయకులు కొప్పిశెట్టి చిట్టిబాబు, మండల నాయకులు రమేష్, కామరాజు, రాజబాబులతో పాటు, విఆర్ఎలు హర్షం వ్యక్తం చేశారు. శాస్త్రికి పదోన్నతి లభించడం పట్ల పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు వీసం రామకృష్ణ, కొప్పిశెట్టి వెంకటేష్, వీసం నానాజీ, జెడ్పిటీసీ గోసల కాసులమ్మ, ఎంపీపీ రత్నం, సీనియర్ వైకాపా నాయకులు పొడగట్ల పాపారావు శీరం నర్సింహమూర్తి, యలమంచిలి తాతబాబు, అయినంపూడి మణిరాజు, సూరకాసుల గోవిందులు అభినందనలు తెలిపారు.

## ప్రణాళికంగా కృషి చేస్తే ఏరంగంలోనైనా అభివృద్ధి సాధ్యం

**మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రిన్సిపాల్ కార్యదర్శి చిరంజీవి చౌదరి**

చింతపల్లి జనవరి 21 (ప్రభాతవార్త)



ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తే ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధ్యమని మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ చిరంజీవి చౌదరి అన్నారు. శనివారం మండలంలోని పెంటపాడు సమీపంలో మా తోట, గిరిజన వికాస్ సంయుక్తంగా చేపడుతున్న కాఫీ పల్పింగ్ యూనిట్‌ను మా తోట చైర్ పర్సన్, పూజారి ఈశ్వరమ్మ, మా తోట సీఈవో వనపల చిన్నారావు, గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవ సంస్థ సీఈవో నెల్లూరి సత్యనారాయణలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1993 నుంచి చింతపల్లి ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, ఇప్పుడిప్పుడే చిన్న చిన్న పరిశ్రమలు చింతపల్లి ప్రాంతానికి తరలి వస్తున్నాయని వాటిని సద్వినియోగం సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. పసుపు, కాఫీ, మిరియాలు, రాజ్మా వంటి వాణిజ్య పంటలతో పాటు తేనె తదితర వాటిని నాణ్యతపరంగా ఉంటే ప్రతి వస్తువుకు ధృవపత్రాలు సమకూర్చి లబ్ధి పొందే అవకాశాలు ఎన్నో ఉన్నాయి అన్నారు. నేడు 10 కోట్లతో కాఫీ, మిరియాలు, పసుపు, రాజ్మా వంటి వాటిని వ్యాపారాలు నిర్వహించుకొని 100 కోట్లు జరపాలని ఆయన సూచించారు. అనంతరం సాలువతో ఘనంగా సన్మానించారు. మా తోట ఎండి ఇంగువ రామారావు, అసోసియేషన్ టెక్నో సర్వ్ జి రితీష్, టెక్నో ఫీల్డ్ ఎక్సెసన్ అధికారి తాడి నూకరాజు, లోవరాజు, రాంబాబు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడోచ్చినా టిడిపి విజయం తధ్యం

**గిరిజన ప్రాంతం అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ రావాలి : టిడిపి ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**




చింతపల్లి జనవరి 21 (ప్రభాతవార్త)

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ విజయం తధ్యమని దీనిని ఎవరు ఆపలేరని పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. శనివారం చింతపల్లి మండలం చౌడుపల్లి, గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం చింతపల్లి మండల అధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తుందని ఎక్కడ అభివృద్ధి జాడలేదని అప్పులు చేసి, భారాన్ని ప్రజలపై వేసి అనేక ఇబ్బందు లు పెడుతున్నారని వచ్చే ఎన్నికల్లో మన నియోజకవర్గంలో గిడ్డి ఈశ్వరిని, రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ని గెలిపించుకొని గిరిజన ప్రాంతాలంతా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. అరకు పార్లమెంట్ మహిళ కార్యనిర్వహణ కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు చేపడుతున్న వైసిపి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ క్లస్టర్ ఇన్‌చార్జ్ రాము, కాసిం వల్లి, శ్రీధర్, కృష్ణ, ఈశ్వరి పాల్గొన్నారు.


## నర్సీపట్నంలో రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పర్యటన

నర్సీపట్నం జనవరి 21 (ప్రభాతవార్త)



రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ శనివారం నర్సీపట్నంలో పర్యటించారు. ముందుగా ఆయన పెదబొడ్డేపల్లి జెడ్పీ హైస్కూల్ను తనిఖీ చేశారు. నాడు-నేడు పనుల్లో భాగంగా నిర్మిస్తున్న తరగతి గదులను ఆయన పరిశీలించారు. పాఠశాల పక్కన ఖాళీ స్థలం ఉండగా ఇంత ఇరుకుగా కట్టవలసిన పరిస్థితి ఏంటని అధికారులను నిలదీశారు. అనంతరం జూనియర్ కళాశాలలో నాడు-నేడు పనులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వరరెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పాడేరులో ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంపు



పాడేరు, జనవరి21,(ప్రభాతవార్త)

అల్లూరి జిల్లా పాడేరు మండలం మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాత పాడేరు గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంపును పరిశీలించడం జరిగిందని పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.లీలాప్రసాద్ తెలియజేశారు. 104 వాహనం ద్వార పాత పాడేరు గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్య శిబిరంలో గర్భిణీలకు నిర్వహిస్తున్న చెకప్‌లు, ఇతర వ్యాధులకు సంబంధించిన ఇ.సి.జి పరీక్షలు, రక్తపోటు, హిమోగ్లోబిన్ శాత నిర్ధారణ పరీక్షలు, రోగులకు అందిస్తున్న మందులను పరిశీలించారు. గ్రామస్తులు ఈ శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. పి.గొందూరు కొలనీ అంగన్వాడీ కేంద్రంలో జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమం, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారంను పరిశీలించడం జరిగిందని, ప్రతి గురువారం ఐరన్ మాత్రలను విద్యార్థినులకు అందించాలని తెలిపారు. పి.హెచ్.సి మినుములూరు వైద్యాధికారులు డా.ప్రవీణ్ కుమార్, డా.గోపాలకృష్ణ, ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, పి.హెచ్.సి మినుములూరు సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరాపల్లిలో పార్కు నిర్మాణానికి ప్రతిపాదన త్వరగా సిద్ధం చేయండి



**డిప్యూటీ సిఎం ఆదేశాలు**

మాడుగుల, జనవరి21 (ప్రభాతవార్త)

దేవరపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో నూతనంగా పార్కు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వుడా అధికారులను ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆ స్థలాన్ని పరిశీలించిన ఆయన స్థలాన్ని చదును చేసి నడకదారి సౌకర్యం పిల్లలు ఆడుకునేందుకు పార్కు ఆహ్లాదకరమైన వాతావరణంతో ఉండేలా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రతిపాదనలు చేయాలని సూచించారు. ఈ మేరకు అవసరమైనా నిధులు, పనుల విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, పనులు పూర్తి నాణ్యంగా జరగాలని అధికారులకు తెలిపారు. ఆయనతో పాటు విఎంఆర్‌డిఏఏఈ వి.రవిశంకర్, డిఇ జే.సి.పి.శంకర్ మాజీ ఎంపిపి కిలపార్తి భాస్కర్, మండల ఏఈ సత్యం నాయుడు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం స్థలంలో ఉన్న చెత్త చెదారాలు చదును చేయాల్సిందిగా పంచాయితీ సిబ్బందిని ఆదేశించారు.

## మన జీవితం మనమే బాగు చేసుకొనేలా ఆలోచనలలో మార్పు రావాలి

**50 ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ల స్థాపనే లక్ష్యం : మార్కెటింగ్ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి**

పాడేరు, జనవరి 21,(ప్రభాతవార్త)



మన జీవితం మనమే బాగు చేసుకునే విధంగా మన ఆలోచనా విధానంలో మార్పు రావాలని, అటుపై ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని మార్కెటింగ్, సహకార శాఖ, ఫుడ్ ప్రోసెసింగ్ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి సూచించారు. శనివారం కలక్టరేట్ సమావేశ మందిరంలో రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య కార్యదర్శి చిరం జీవి చౌదరి మాట్లాడుతూ ఎవరి పరిధిలో వారు పని చేసుకుపోవటం కాకుండా సంఘటితంగా ఏర్పడి పని చేసుకోటానికి ఇది చక్కని వేదికగా ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో ఈ ఏడాది కనీసం 50 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ముఖ్య కార్యదర్శి కోరారు. తీసుకున్న ఋణం తిరిగి చెల్లించాలని, అప్పుడే తిరిగి రుణం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ మన జిల్లాలో నెలకొల్పడానికి (పిఎంఎఫ్ఎంఇ) (ప్రధాన మంత్రి ఫార్మలైజసన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ స్కీం ద్వారా, ఎఫ్.పిఓ లు ఎన్జిఒలు, రైతులు వ్యక్తిగతంగా లేదా సంఘటితంగా రుణాలు పొందవచ్చన్నారు. వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఎం.సరస్వతి మాట్లాడుతూ కొన్ని పంచాయితీలలో పండ్ల తోటలు ఉన్నందున వాటిపై కూడా చర్చించాలని, వాటి అమ్మకాలకు మార్కెటింగ్, స్టోరేజ్‌సదుపాయం కల్పించాలని, సూచించారు. ఆర్గానిక్ విధానంలో చిరుధాన్యాలు పండిస్తున్న వారిని ప్రోత్సహించాలని కోరారు. ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా విభిన్న పంటలు పండుతాయని, వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, అమాయక గిరిజనులను అన్ని విధాల ఆదుకొని ప్రోత్సహించాలని కోరారు. జిల్లా లీడ్ మేనేజర్ రవి తేజ మాట్లాడుతూ బ్యాంకర్లు రుణాలు మంజూరుకు సుముఖంగా ఉన్నాయని, జిల్లా అభివృద్ధిలో తమ వంతు కృషి చేస్తున్నామని, రుణ సమస్యలుంటే పరిష్కరిస్తామని చెప్పారు. ఎగ్రికల్చరల్, హార్టికల్చరల్, బ్యాంకర్స్, కాఫీ బోర్డు, ఇండస్ట్రీస్, స్పైసేస్ బోర్డు అధికారులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు పాల్గొన్నారు.

## తరాలు మారినా...చెదరని అభిమానం

9వ పేజీ తరువాయి

మింది రాజకీయ గుడివాడ కుటుంబీకులకే సొంతమైంది. ఈ కుటుంబం నుంచి మొట్టమొదటిసారిగా రాజకీయ అరంగేట్రంచేసింది గుడివాడ అప్పన్న ఆ తరువాత గుడివాడ గురునాధరావు గుడివాడ నాగమణి, గుడివాడ అమర్నాథ్ గుడివాడ రామ్మూర్తి, గుడివాడ లతీష్, గుడివాడ అప్పన్న భార్య ఎల్లయ్యమ్మకు గుడివాడ రామ్మూర్తి గుడివాడ అప్పన్న ఇద్దరుకుమారులు రామ్మూర్తి, బీహెచ్పీవీలో ఉద్యోగం చేసేవారు గుడివాడ గురునాధరావు చదువుతోపాటు తండ్రికి తోడుగాఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేవారు. గుడివాడ అప్పన్నన వ్యవసాయం, చిన్న చిన్న కాంట్రాక్టులు చేసుకుంటూ రాజకీయాలు , సామాజిక , సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిత్యం ప్రజలతో ఉండేవారు విశాఖలో రాజకీయ వేడి పెరుగుతున్న నేపథ్యంలతో గుడివాడ అప్పన్నతో కలిసి ద్రోణంరాజు సత్యనారాయణ రాజకీయాలు చేసేవారు వీరిద్ధరూ పార్టీకి రెండు చక్రాలు మింది సర్పంచ్ గా ఉన్న గుడివాడ అప్పన్న 1970సంవత్సరం నుంచి కణితి బ్లాక్ ప్రెసిడెంట్ గా 1978నుంచి ఇందిరా కాంగ్రెస్‌లో కీలకపాత్ర పోషించడంతో 1978లో విశాఖ పెందుర్తి ఎమ్మెల్యేగా పోటీచేసే అవకాశం లభించింది. ఆ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అప్పన న్న నెగ్గారు. పెందుర్తి నియోజకవర్గానికి గుడివాడ అప్పన్న తొలి ఎమ్మెల్ యేగా నెగ్గటం గమనార్హం అప్పన్న నియోజకవర్గంలో చురుగ్గా పాల్గొని ప్రజా సమస్యలపై దృష్టి సారించి నిత్యం ప్రజల మధ్య ఉంటూ పరిపాలనలో సమస్యలపై అధ్యయనం చేసేవారు వాస్తవానికి పెందుర్తి నియోజకవర్గం చాలా పెద్దది కూడాఇప్పుడు దాదాపు నాలుగు నియోజకవర్గాలకు సమానం రాజకీయాల్లో ఊపిరి సల్పనంతగా కార్యక్రమాల్లో పాల్గొంటున్న నేపథ్యంలో అప్పన్నకు ఆరోగ్య సమస య్లు తలెత్తాయి. దురదృష్ణవశాత్తు అప్పన్న తుది శ్వాస విడిచారు. దీంతో మింది గ్రామం శోఖసముద్రంలో మునిగిపోయింది. ఒక కుటుంబం లేదా ఒక మగాడు అభివృద్ధి వెనుక ఉండేది స్త్రీ అనేరి నానుడి, ఎందుకంటే మింది గ్రామంలో గుడివాడ అప్పన్న కుటుంబం రాజకీయంగా ఎదగడానికి కారణం గుడివాడ ఎల్లాయ్యమ్మ, ఎందుకంటే రాజకీయ, సామాజిక అభివృద్ధికి దోహదపడే అంశాలు ఆమె ఆభరణాలు ఎవరైనా రాజకీయంగా ఎదగాలనికునేవారు ఇంటికి వచ్చిన వ్యక్తి లేదా కార్యకర్తలని పేరుతో పలకరించడం, కుశలప్రశ్నలు వేయడం కూర్చోమనడం మంచినీరు లేదా మజ్జిగ వంటివి ఆఫర్ చేసి అతని సమస్య ఏమిటో వినడమే రాజకీయాల్లో ఎదగాలనుకుంటున్న వారి ప్రధాన లక్షణం, అలాంటి వ్యక్తిత్వం అలవర్చుకున్న గుడివాడ ఎల్లాయ్యమ్మ తన కుటుంబాన్ని రాజకీయంగా బలపడేలా చేశారు. ఎల్లాయ్యమ్మ తలి ్ల అడుగుజాడల్లో నడిచిన గుడివాడ గురునాధరావు తండ్రి అప్పన్న రాజకీయాన్ని వంటి పట్టించుకుని చదవు తండ్రి కాంట్రాక్ ్ట వర్క్స చూసుకుంటూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సంజయ్ గాంధీ పిలుపుమేరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గురునాధరావు బాధ్యతలు స్వీకరించి, పార్టీలో చురుకైన పాత్ర పోషించారు. అయితే తండ్రి గుడివాడ అప్పన్న మరణంతో తండ్రి వారసత్వంగా ఎన్నికల బరిలో దిగేందుకు గురునాధరావుకు అవకాశం దక్కలేదు.ఎందుకంటే ద్రోణంరాజు సత్యనారాయణ రాజకీయంగా సీనియర్ కావడంతో కాంగ్రెస్ పార్టీ అప్పట్లో అప్పన్న వారసుడుగా ద్రోణంరాజుకు ఎమ్మెల్యే సీటు ఇచ్చి పోటీచేయించగా గుడివాడ అప్పన్న కుటుంబం అండతో ద్రోణంరాజు సత యనారాయణ ఎమ్మెల్యే అయ్యారు తర్వాత తెలుగుదేశం గాలిలో అయన కూడా ఓడిపోయారు. గుడివాడ గురునాథ్‌రావు రాష్ట్రంలో పార్టీ అధికారులో ఉన్నా లేకపోయినా సొంత పార్టీలో కొంతమంది నాయకులు తన ఎదుగుదలకు అడ్డుపడినా అన్నింటినీ మోజార్టితో విజయం సాధించటం చక చక జరిగిపోయాయి. ఆసందర్భంలో మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. అప్పటి కాంగ్రెస్ గ్రూప్ రాజకీయాల వల్ల మొదటి కేబినెట్‌లో గురునాథ్‌రావుకి మంత్రి పదవి దక్కలేదు. అనుకోకుండా ఏడాదిలోనే అప్పటి వరకు ఉన్న సీఎం మర్రి చెన్నారెడ్డి ని తప్పించి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డిని సీఎంగా చేశారు. అయితే విశాఖ జిల్లా కాంగ్రెస్ లో ద్రోణంరాజు హవా ఎక్కువగా ఉండడం ద్రోణంరాజు చెన్నారెడ్డి మనిషిగా ముద్రపడడంతో నేదురుమల్లికి గురునాథ్‌రావు చేరువయ్యారు. నేదురుమల్లి ఆశీస్సు లతో రాష్ట్ర కేబినెట్ లో సాంకేతిక శాఖామంత్రిగా పదవిని చేపట్టారు. దీంతో ప్రత్యర్ధుల గుండెల్లో రైళ్ళు పరగెత్తాయి. గురునాధరావుకు నగరంలో ఎంఎల్‌ఏ సూర్యనారయణరెడ్డి, జిల్లాలో కాపులు, రాజుల అండ పుష్కలంగా లభించాయి. దీంతో తనకున్న పుష్కల అధికారులను ఉపయోగించుకుంటూ జిల్లా మౌలిక సదుపాయాలపై పూర్తి దృష్టి పెట్టారు గాజువాక పెందుర్తి, ఆరిలోవ, మధురవాడ, అనకాపల్లి, పద్మనాభం వంటి గ్రామీణ మండలి ప్రాంతాల్లో రోడ్లు డ్రైయినేజీ మంచినీటి సౌకర్యాలు పుష్కలంగా కల్పించడంతో అతి తక్కువ కాలంలో ఎంతో పేరు తెచ్చుకున్నారు. దీంతో వీరికి పార్టీలో ప్రత్యర్ధుల బెడద మరీ పెరిగిపోయింది. ఆ తర్వాత కాంగ్రెస్ లో ఐదేళ్ల నిండకుండానే మూడో సీఎంగా కొట్ల విజయభాస్కర్‌రెడ్డి రంగంలోకి రావడంతో సీఎం జనర్ధాన్‌రెడ్డి రాజీనామా చేశారు. దీంతో గురునాథ్‌రావు మంత్రిగా రెండు ఏళ్ల నిండకుండానే మంరతి పదవి ని వదులుకోవలసి వచ్చింది. పీవీ నరసింహారావు ప్రధాని కావడంతో అప్పటి మేయర్, టీడీపీ నాయకులు డీవీ సుబ్బారావుని కూడా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడంతో గురునాథ్‌రావుకు డీవీ సుబ్బారావు ,ఎంపీ ఉమాగజపతిరాజుతో మంచి రాజకీయ సాన్నిహిత్యం పెరిగింది. అయితే గురునాథ్‌రావుకి 1994 ఎన్నికల్లో సిట్టింగ్ స్దానమైన పెందుర్తి టిక్కెట్టు ఇవ్వకుండా రాజకీయ సమీకరణల నేపథ్యంలో విశాఖపట్నం ఒకటిలో సీటు ఇవ్వడంతో అక్కడ స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. తర్వాత 1998పార్లమెంటు ఎన్నికల్లో గుడివాడను అనకాపల్లి ఎంపీగా పార్టీ పోటీ చేయించగా అనకాపల్లి ఎంపీగా పోటీ చేసి నెగ్గారు. అయితే అనకాపల్లి ఎంపీ నియోజకవర్గం పరిధిలోని ప్రజలతో మమేకమయ ్య వారితో సత్పంబందాల పెంచుకుంటూ ఆయాప్రాంతాల్లో కూడా ఎంతో మంచి పేరు తెచ్చుకోగల్గారు అయితే ఆయన ఎంపీగా పూర్తి స్థాయిలో లేకపోయినా దాదాపు 13నెలల సమయంలో నియోజకవర్గంలో ప్రజలకు ఎన్నొ సేవలు అందించి వారికి దగ్గర అయ్యారు. ఆ తర్వాత దురదృష్ణవశాత్తు 22-11-2001 లో ఆరోగ్యంతో తుది శ్వాస విడిచారు. గురునాథ్ రావుకు 25ఏటనే వివిహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు, కొడుకు, కూతురు ఆ కొడుకే నేటి మంత్రి గుడివాడ అమర్నాథ్ గుడివాడ గురునాధరావు మరణంతో ఆ కుటుంబంలో రాజకీయ శూన్యత ఏర్పడింది. భర్త అకాల మరణంతో కుంగిపోయిన నాగమణి భవిష్యత్తు రాజకీయాలలో ఏవిధంగా ముందుకు వెళ్లాలన్న ప్రశ్న ఆమెను చాలాకాలం వేధించింది. మరోపక్క గుడివాడ రాజకీయ వారసునిగా నిలవాల్సి న అమర్నాథ్ మరోపక్క గుడివాడ వారసునిగా నిలవాల్సి న అమర్నాథ్ 15వ ఏటనే తండ్రిని కోల్పోవడంతో ఆయన రాజకీయ భవిష్యత్తు కూడా ప్రశ్నార్ధకంగా మారింది ఒకపక్క కొడుకును విద్యావంతునిగా తీర్చిదిద్దుతూనే నాగమణి రాజకీయాలలో గుడివాడ రాజకీయ స్థానాన్ని పదిలం చేసే దిశగా అడుగులు ముందుకు వేశారు. గురునాథ్‌రావు లేకపోయినా కాంగ్రెస్ గ్రూప్ రాజకీయాలు ఆ కుటుంబానిన వదలలేదు పెందుర్తి అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గాల సీటు ఇవ్వకుండా చేసి గుడివాడ కుటుంబం కాంగ్రెస్ ను వీడేలా చేశారు. అనాటి కాంగ్రెస్ రాజకీయాలు అంతే నిత్యం ప్రజాసేవలో ఉండాలనుకుంటే ఏదోక పార్టీకి చేరవలసిందే ఆ తర్వాత గురునాథ్‌రావు కుటుంబం తెలుగుదేశంలో చేరటం,గుడివాడ నాగమణి కి విశాఖ వెస్ట్ ఎమ్మెల్యే సీటు అమర్నాథ్‌కు పార్టీ పదవి ఇచ్చారు. ఆమె వెస్ట్‌లో ఓడియారు. అదే గాజువాక సీటు దక్కి ఉంటే ఆమె ఖచ్చితంగా నెగ్గేవారు. 2014లో వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆహ్వానం మేరకు వైసీపీ లో చేరిన గుడివాడ అమర్నాద్ విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షునిగా నిమితులు కావడమే కాకుండా అనకాపల్లి ఎంపీగా పోటీ చేసి చాలా తక్కువ ఓట్ల తోడాతో ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో అనకాపల్లి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వడంతో అమర్నాథ్ మొదటి సారిగా ఎమె మ్మెల్యేగా నెగ్గడం సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కేబినెట్ విస్తరణ రెండవ దపాలో అమర్నాథ్ సేవలు గుర్తించి రాష్ట్ర భారీ పరిశ్రమల, వాణిజ్యం పెట్టుబడుల శాఖ కు కేబినెట్ మంత్రిగా నియమించి అమర్నాద్‌కు రాష్ట్రంలో కీలకమైన హోదాను కల్పించారు.60సంవత్స రాల కిందట మొదలైన గుడివాడ కుటుంబీకుల రాజకీయ ప్రస్థానం ఇప్పటికీ నిరంతరాయంగా కొనసాగుతోందంటే గుడివాడ కుటుంబీకుల కార్యదీక్ష పట్టుదల ప్రజల అండదండలే కారణమని చెప్పక తప్పదు గుడివాడ అప్పన్న సమకాలీన రాజకీయ నాయకులు వారసులు నేటి తరంలో చాలా తక్కువ మంది ఉన్నారు. అయినప్పటికి వీరు రాజకీయాలలో చురుకుగా పాల్గొనటం లేదు. తాత, తండ్రి వారసత్వ రాజకీయాలను ఆకలింపు చేసుకున్న గుడివాడ అమర్నాథ్ మూడవ తరం నాయునిగా ఎదిగి జననేత జగన్ కు చేరువగా...ప్రజలకు మరింత దగ్గరగా ఉంటూ అమర్నాథ్ రాజకీయ ప్రస్థావనం కొనసాగిస్తూ వస్తున్నారు.

## ఉగాది నాటికి జగనన్న కోలనీ నిర్మాణాలు పూర్తి చేయండి : జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, జనవరి 21 ప్రభాతవార్త

ఉగాది నాటికి జగనన్న కోలనీల నిర్మాణాలు పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు అధికారులను, సంబంధిత కాంట్రాక్టరులను ఆదేశించారు. శనివారం ఆయన ఎనిమిదవ జోన్ పెందుర్తి పరిధిలోని ముదబాకలో నిర్మిస్తున్న జగనన్న కోలనీని ప్రాజెక్ట్ డైరెక్టర్(యుసిడి) పాపు నాయుడుతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి వారికి ఇళ్ళు కట్టించి ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగా ముదబాకలో ఫేజ్-1లో 270 ఎకరాలు, ఫేజ్-2లో 50 ఎకరాలలో ఇళ్ళు, నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, మొత్తం 6028 ఇళ్ళు మంజూరు అవ్వగా లబ్దిదారులు స్వచ్ఛందంగా వచ్చి 5080 ఇళ్ళను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, అలాగే 2653 మందికి ఎస్‌హెచ్‌జి ద్వారా లోన్లు పొందారని తెలిపారు. ప్రస్తుతం ఫేజ్-1, 2లలో కలసి 330 ఇళ్లకు పునాదులు పూర్తి అయ్యాయని, మిగిలిన వాటికి పనులు మొదలు పెట్టి ఈ ఏడాది ఉగాది నాటికి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులకు, సంబంధిత కాంట్రాక్టరులకు ఆదేశించారు. ఇళ్ళు నిర్మాణంలో నాణ్యత పాటించాలని, కాంట్రాక్టరులకు అవసరమయ్యే విద్యుత్, మంచినీరు, నీటి సంపులు, వాచ్‌మెన్ గది లాంటి మౌళిక వసతులు కల్పించాలని హౌసింగ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇకపై ప్రతివారం పనులు పరిశీలనతో పాటు చేస్తున్న పనుల రిజిస్టర్‌ను తనిఖీ చేస్తామని తెలిపారు. ఈ పర్యటనలో డిసి(రెవెన్యూ) ఫణిరాం, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, హౌసింగ్ కార్యనిర్వాహక ఇంజినీర్ ఆర్‌పి రాజు, ఎఇ దీపక్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

**కొత్త పరిశ్రమలకు అనుమతులు సత్వరమే మంజూరు చేయాలి -23 మంది పారిశ్రామిక వేత్తలకు రూ.85,28,444 ప్రోత్సాహకాలు మంజూరు -ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో పేర్కొన్న జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున**

విశాఖపట్నం, జనవరి 21 ప్రభాతవార్త

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని, పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున అన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తున్నారు. ఈనెల 19 నాటికి సింగిల్ డెస్క్ పోర్టల్లో 152 దరఖాస్తులు రాగా అందులో 121 దరఖాస్తులు నిర్దేశించిన గడువులోగా ఆమోదించామని, 4 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని, మిగిలిన 27 దరఖాస్తులు ఎస్.ఎల్.ఎ పరిధిలో పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. గాజువాకలో నిర్మిస్తున్న కార్మిక రాజ్య బీమా ఆసుపత్రికి సంబంధించి అన్ని అనుమతులు సత్వరం మంజూరు చేయాలని జీవీఎంసీ, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గాజువాక ఆటోనగర్‌లో వివిధ పరిశ్రమలకు జీవీఎంసీ ద్వారా త్వరలోనే నీటి సరఫరా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఆటోనగర్‌లో కోల్ ట్రేడింగ్ యూనిట్ వేరొక ప్రాంతానికి మార్చుటకు సంబంధిత యాజమాన్యానికి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. పెందుర్తి మండలం గుర్రంపాలెంలో ఐవిఎల్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మధురవాడ ఐటీ పార్క్, నందు పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఐటీ ఉద్యోగులు సౌకర్యం కొరకు బస్ ఏర్పాటుకు ఆర్.ఎం ఆర్.టి.సికి సూచించి నట్లు చెప్పారు. 23 మంది పారిశ్రామిక వేత్తలకు రూ.85,28,444 ప్రోత్సాహకాలు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలో పిఎంఈజీపీ 2015-20 కేంద్ర పథకం ఎమ్.ఎస్.ఎమ్.ఇ ఆన్లైన్ నమోదుకాబడిన 10 క్లెయిములకు గాను రూ.51,03,913, ఐడిపి 2020-23 కేంద్ర ఆన్లైన్‌లో నమోదు కాబడిన 9 క్లెయిములకుగాను రూ.43,53,490 ప్రోత్సాహకాలు సిఫార్సు చేయబడినవని తెలిపారు. గాజువాకలో ఆటోనగర్ వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ పనులు త్వరగా ప్రారంభించాలని ఏపీఐఐసీ, ఐలా అధికారులను ఆదేశించారు. ఐలా సిఐపిఎఫ్ నిధులతో ఆటో నగర్‌లో అధిక సంఖ్యలో మొక్కలు నాటాలని, పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి కాలుష్య ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏపీఐఐసికి సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సి.హెచ్.గణపతి, ఏపీఐఐసీ జెడ్ఎం రంగయ్య, ఐలా ఆటోనగర్ ప్రెసిడెంట్ బాలాజీ, చిన్న పరిశ్రమల ప్రెసిడెంట్ సాంబ శివరావు, ఎం.ఎస్.ఎం.ఈ ఏడి శ్రీను, ఏపీ ట్రాన్స్‌కో, జీవీఎంసీ, వ్యవసాయ, మత్స్యశాఖ, అగ్ని మాపక, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోసల్ శిక్షణ పూర్తి చేసుకొన్న సిబ్బందికి సీపీ అభినందనలు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రాష్ట్ర ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఆధ్వర్యం లో 44 రోజుల పాటూ బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోసల్ కోర్స్ శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన ఆర్.ఎస్.ఐ, నలుగురు కానిస్టేబుళ్లను నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్. శ్రీకాంత్ అభినం దించారు. నగర అర్మ్‌డ్ రిజర్వుకు చెందిన ఆర్.ఎస్.ఐ కే.రామ్ మోహన్, కానిస్టేబుళ్లు డి.నూకరాజు, టి.జి మహేశ్వరరావు, మహిళా కానిస్టేబుళ్లు టి.శాంతి, జి.మణిలు డి.టి.సి, ఏలూరులో ఇచ్చిన ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకొని నగరానికి చేరుకున్నారు. వీరు శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరచి బెస్ట్ ఆల్ రౌండర్, ఉత్తమ గ్రేడ్లను సాధించారు. నగర కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్‌ని కలిసి ట్రైనింగ్ జరిగిన విధానాన్ని, సాధించి న మెమెంటోలను, గ్రేడ్ సర్టిఫికెట్లను చూపించారు. ఎ.డి.సి.పి(ఏ.ఆర్) కే.సుబ్రహ్మణ్యం, ఎ.సి.పిలు (ఏ.ఆర్) ఆర్.పి.ఎల్ శాంతికుమార్, ఎ.రాఘవేంద్రరావు, ఆర్.ఐ సీతరామ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్‌స్టాగ్రామ్‌లో వివాహితకు ప్రేమ పేరిట మోసం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సోషల్ మీడియా ప్లాట్ఫామైన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వివాహితకి ఫ్రెండ్ రిక్వెస్ట్ పేరిట నమ్మించి బెదిరించి, సెక్సువల్‌గా వేధించిన ఇంజనీరింగ్ విద్యార్థిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే నగరానికి చెందిన వివాహిత మహిళకి ఒక రోజు ఇన్‌స్టాగ్రామ్‌లో ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. దీంతో ఆమె యాక్సెప్ట్ చేయగా సదరవ్యక్తి పరిచయం చేసుకుని తర్వాత మంచి మాట లు చెప్తూ వివాహితను వంచించి ప్రేమ పేరుతో మోసం చేశాడు. ఇద్దరూ కలిసి దిగిన ఫోటోస్, చాట్, రికార్డు చేసిన వీడియోకాల్స్ అడ్డం పెట్టుకొని సోషల్ మీడియాలో పెడతాం అని బెదిరించి, సెక్సుయల్ హెరాస్మెంట్ చేస్తూ వచ్చాడు. దీంతో వేధింపులని తట్టుకోలేని మహిళ సైబర్ క్రైమ్ పోలీసులని ఆశ్రయించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఇన్‌స్పెక్టర్ కె.భవాని ప్రసాద్, సాంకేతికత సహాయంతో ముద్దాయి గొల్లల మామిడాడని కాకినాడలో అరెస్ట్ చేసి కోర్టులో హాజరపరచి రిమాండ్‌కి తరలించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ సిఐ భవాని ప్రసాద్ మాట్లాడుతూ తెలియని వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ఫేస్‌బుక్ వాట్సప్ నందు రిక్వెస్ట్ వచ్చిన యాక్సెప్ట్ చేయకుండా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికి రాదని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా 94906 17917కి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

## క్లబ్‌హౌస్ యాప్‌లో అవివాహితతో అమర్యాదగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సోషల్ మీడియా ఫ్లాట్ ఫామైన క్లబ్ హౌస్‌లో అవివాహిత మహిళతో తప్పుగా మాట్లాడి అగౌరవ పరిచిన వ్యక్తిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే నగరానికి చెందిన అవివాహిత మహిళ క్లబ్‌హౌస్ అనే ఆన్లైన్ వాయిస్ చాటింగ్ యాప్ నందు బాధితురాలని పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి గ్రామానికి చెందిన పిల్ల భవానీ శంకర్ (26), క్లబ్ హౌస్‌లో గల ప్రైవేట్ అకౌంట్ బాధితురాలని యాడ్ చేసి కొంతకాలం మాట్లాడిన తర్వాత బాధితురాలి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి సదర యువతీ గౌరవాన్ని భంగం కలిగించాడు. దీంతో ముద్దాయి వేధింపులని తట్టుకోలేని మహిళ సైబర్ క్రైమ్ పోలీసులని ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఇన్‌స్పెక్టర్ కె.భవాని ప్రసాద్, సాంకేతికత సహాయంతో ముద్దాయి ఇళ్ల భవానీ శంకర్‌ను అత్తిలి గ్రామం, పశ్చిమ గోదావరి జిల్లా లో అరెస్ట్ చేసి కోర్టులో హాజరపరచి రిమాండ్‌కి తరలించారు. తెలియని వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ఫేస్‌బుక్ వాట్సప్ నందు రిక్వెస్ట్ వచ్చిన యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని, అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికి రాదని, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ భవాని ప్రసాద్ పేర్కొన్నారు.

## అనిల్ నీరుకొండ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

భీమునిపట్నం, జనవరి 21 ప్రభాతవార్త



కొమ్మాది గ్రామానికి చెందిన ఎన్.లక్ష్మి అనే 45 సం. మహిళ (గోప్యత కోసం పేరు మార్చడం జరిగింది) కడుపునొప్పి, నీరుడు సమస్యలతో బాధపడుతూ అనిల్ నీరుకొండ ఆసుపత్రికి వచ్చారు. ఆసుపత్రిలో గైనకాలజీ డాక్టరు తనిఖీ చేసి గర్భసంచి కంఠానికి పెద్ద కణిత ఉందని గర్భాశయానికి కూడా కణుతులు ఉన్నట్లు గుర్తించి నిర్థారణ కోసం అల్ట్రా సౌండ్ స్కాన్ ఎంఆర్ఐ స్కాన్‌ను ఉచితంగా చేయించగా అందులో గర్భసంచి కంఠానికి, గర్భాశయానికి కణుతులు ఉన్నట్లు తేలింది. గైనకాలజీ నిపుణులైన డా.వి.భారతి, ఆమె బృందం డా.భాగ్యశ్రీ, డా.హిరణ్మ యి, డా.కావ్య జనరల్ సర్జన్ డా.సత్యకుమార్ అందరు తమ సేవలందించే ఈ అరుదైన ఆపరేషన్ చేశారు. మత్తు డాక్టరైన డా.దీపిక బృందం పేషెంట్ ఆపరేషన్‌కు తమదైన సేవలందిం చారు. ఆపరేషన్ సమయంలో గర్భసంచి కంఠం నుంచి 15/10 సెం.మీ కణిత ఉంది అని దానిని అరుదైన కణితిగా గుర్తించారు. గర్భసంచి కంఠం కణుతులు అరుదైనవిగా 100లో ఒక్కరికి ఉంటాయని స్కాన్‌లు చేసి ఉచితంగా ఆపరేషన్ చేసి తొలగించినందుకు తను చాలా సంతోషంగా ఉన్నానని, వైద్యులు జాగ్రత్తగా చర్యలు తీసుకున్నారు అని చెప్తూ అనిల్ నీరుకొండ ఆసుపత్రికి, డా.వి.ప్రభావతి వైద్య బృందానికి కృతజ్ఞతలు చెప్తూ హర్షం వ్యక్తం చేశారు.

## రెండు నెలల్లో విశాఖకు తరలిరానున్న రాజధాని

**- బీచ్ ఐటీ డెస్టినీగా విశాఖ : ఇన్ఫినిటీ సదస్సులో మంత్రి అమర్నాధ్ వెల్లడి**

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

సరిగ్గా వచ్చే రెండు నెలల్లో విశాఖకు రాజధాని తరలిరానున్నదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ వెల్లడించారు. ఐటీ ఇన్ఫినిటీ సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొన్న అమర్నాధ్ మాట్లాడుతూ రానున్న మూడు నెలల్లో గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుతో పాటు జి 20 వంటి అనేక ప్రతిష్టాత్మకమైన సదస్సుతో పాటు జి 20వంటి అనేక ప్రతిష్టాత్మకమైన సదస్సులు విశాఖ క్యాపిటల్ సిటీలో జరగబోతున్నాయని ఆయన చెప్పారు. విశాఖ బీచ్ ఐటీ డెస్టినీగా విశాఖ రూపుదిద్దుకోబోతోందని అని చెప్పారు. ఇప్పటికే రాండ్ స్టెడ్ పనులు ప్రారంభమయ్యాయిని విప్రో ఐబీఎం వంటి ఐటీ దిగ్గజాలు త్వరలోనే విశాఖ నుంచి కార్యకలాపాలు ప్రారంభించనున్నాయని మంత్రి అమర్నాధ్ పేర్కొన్నారు. 14వేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఆదాని డేటా సెంటర్‌కు మరొక పది, పదిహేను రోజుల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని మంత్రి అమర్నాధ్ వివరించారు. పక్క రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్ వెనకబడిపోయి ఉందన్న ప్రచారం సరికాదని అమర్నాధ్ అన్నారు. హైదరాబాద్‌లో 30 సంవత్సరాల కిందటే ఐటీ పరిశ్రమలకు బీజం పడిందని, రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఐటీ రంగానికి ప్రాధాన్యత పెరిగిందని జనార్ధన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి శంకుస్థాపన జరిగిందని చెప్పారు. అప్పటినుంచి హైదరాబాద్‌లో ఐటీ పరిశ్రమల అభివృద్ధి చెందామని ఆయన చెప్పారు. హైదరాబాదు నుంచి విడిపోయి బయటకు వచ్చిన ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ పరిశ్రమ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుందని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఐటీ రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని మంత్రి అమర్నాధ్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్లో ఐటి ఉద్యోగులకు కొరతలేదని తెలంగాణలో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులలో 10శాతం మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారేనని ఆయన తెలిపారు. అమెరికాల్లో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగుల్లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఉద్యోగుల పాత్ర కీలకంగా ఉందని అమర్నాధ్ వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఐటీ ఉద్యోగులు 11 నెలలకు దాటి ఏ కంపెనీలోనూ స్థిరంగా పనిచేయడం లేదని అధిక జీతాలు వచ్చే కొత్త కంపెనీలను వారు వెతుక్కుంటున్నారని ఆయన చెప్పారు. కోవిడ్‌కి ముందు కోవిడ్ తర్వాత ఐటీ రంగంలో గణనీయమైన మార్పులు వచ్చాయని అమర్నాధ్ చెప్పారు. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో 30 స్టార్టప్ కంపెనీలను విశాఖలో నెలకొల్పే అవకాశం లభించిందని చెప్పారు. యాపిల్ ఫోనులో వాడే సెన్సార్లు, లెన్సుల తయారీ కర్మగారాన్ని ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేసే అవకాశం ఉందని అన్నారు. ఈ విషయమై యాపిల్ యాజమాన్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరుపుతోందని ఆయన తెలిపారు. ఇలా ఉండగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చొరవతో 15వేల డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేశామని దేశంలోని వివిధ ఐటీ కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులు ఇక్కడి నుంచే తమ కార్యకాలపాలు కొనసాగిస్తున్నారని అమర్నాధ్ తెలియజేశారు. రాష్ట్రంలో 175 స్కిల్ హబ్స్ ఏర్పాటు చేశామని ఆంధ్రా యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ సర్టిఫికెట్ కోర్సులను కూడా ప్రవేశపెట్టిందని చెప్పారు.

## చరిత్రలో నిలిచిపోయే సేవలు గ్రామ ప్రజలకు...

**- ప్రజల గుండెల్లో చిరకాలం ఉంటాం**

**: రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం చీడికాడ మండలం జైతవరం గ్రామ సచివాలయం పరిధిలోని జైలపూడి సింగవరం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన శ్రీ చెల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. అనంతరం 50 సంవత్సరాల నుంచి గ్రామంలో ఇరుకు ఇరుకు సందులలో ఎటువంటి డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్య పరిష్కరించారు. అనంతరం ఆయన అరుగుల మీద కూర్చుని స్థానిక ప్రజలతో, అవ్వలతో మమేకమై ముచ్చటించారు. ఆంగన్వాడీ కేంద్రం పరిశీలన నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సింగవరం గ్రామంలో ఐదు మండలి జగనన్న ఇళ్ల పట్టాలు అందజేశారు. జల్ జీవన మిషన్ పథకం ద్వారా 36 లక్షల రూపాయలతో ఇంటింటికి కొళాయిలు ఏర్పాటుకు ప్రణాళికలు పూర్తి చేశారు. అదనంగా 20 వేల లీటర్ల మంచి నీటి ట్యాంక్ ఏర్పాటుకు 20 లక్షల రూపాయలు కేటాయించారు. గ్రామంలో అసంపూర్తిగా వున్న మౌలిక సదుపాయాలు కోసం నిధులు మంజూరు చేశారు. మౌలిక వసతులతో భాగంగా విశాఖ డెయిరీ వారి ఆర్థిక సహకారంతో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి తెలిపారు. గ్రామంలో 250 కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా 67.3 లక్షల రూపాయల లబ్ధి జరిగింది. ప్రమాదకరమైన విద్యుత్ స్తంభాల మార్పుకు అవసరమైన చోట స్తంభాల ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్ళి అందరినీ ఆత్మీయంగా పలకరించి ప్రభుత్వ పథకాల అమలు పై ఆరా తీశారు. ప్రజలందరూ సంభిక్ష పాలనలో వున్నారని ప్రజల ద్వారా వారినే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ ప్రజా ప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాడితప్పే ఉపాధ్యాయులపై ప్రభుత్వం కొరడా

7వ పేజీ తరువాయి

ఉపాధ్యాయుల పాత్రకూడా కీలకంగా ఉండాలని ప్రభుత్వం భావించింది. గతంలో కొంతమంది ఉపాధ్యాయులు తమకు నచ్చిన సమయానికి పాఠశాలకు హాజరుకావడం సమయం ఉండగానే పాఠశాలనుండి వెళ్ళిపోవడం స్కూలుకు రాకుండా లీవ్‌లెటర్ పేరుతో మేసేజ్ చేయడం అందరికీ తెలిసిన జగమెరిగిన సత్యం. కాగా వచ్చిన ఉపాధ్యాయులు కొంతమంది సక్రమంగా విద్యాబోధన చేయకపోవడం తదితర లోపాలను గ్రహించిన ప్రభుత్వం దశలవారీగా ఉపాధ్యాయులలో మార్పును తీసుకురావాలని భావించింది. ఉపాధ్యాయులలో మార్పురాకపోతే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించుకుంది. ఇందులో భాగంగా పాఠశాలకు వచ్చే ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన యాఫ్‌ద్వారా హాజరు నమోదుచేసుకోవాలి. అదేసమయంలో ఉపాధ్యాయుడు స్కూలుకు వచ్చే సమయం కూడా యాఫ్‌లో నోటవుతుంది. దీంతో పాఠశాలకు ఆలస్యంగా వచ్చే ఉపాధ్యాయులలో కాస్తమార్పు వచ్చింది. కొంతమంది ఉపాధ్యాయులు భయపడి టైంప్రకారం స్కూలుకు అటెండయ్యేవారు. కొంతమంది ఉపాధ్యాయులు విశాఖపట్నం, అనకాపల్లి తదితర ప్రాంతాలనుండి రోజూ అప్ అండ్ డౌన్ చేసి పాఠశాలకు వచ్చేవారు. దీంతో వీరు ప్రయాణంచేసే బస్సుగాని లేట్ అయితే పాఠశాలకు ఆలస్యంగా వచ్చేవారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో వీరి ఆటలు మూడుపువ్వులు ఆరుకాయలు అన్న చందంగా కొనసాగేవి. ప్రభుత్వం యాప్‌లో పేస్ అటెండెన్సు పెట్టినప్పటికీ స్కూలుకు వచ్చారా లేదా చూసేవారే తప్ప టైమింగ్ విషయంలో పెద్దగా పట్టించుకోలేదు. పేస్ అటెండెన్సు వల్ల ఉపాధ్యాయులు చేసే లీవ్‌లెటర్‌ల మాయాజాలం భాగోతానికి తెరపడింది. దీంతో కొంతమంది ఉపాధ్యాయుల్లో మార్పు వచ్చినప్పటికీ మరి కొంతమంది ఉపాధ్యాయుల్లో మార్పురాకపోవడంతో వారిలో మరింత మార్పు తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు ఖచ్చితంగా తొమ్మిది గంటలకల్లా తమతమ పాఠశాలలకు హాజరు అవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన తొమ్మిదన్నరలోపు పేస్ అటెండెన్సు నమోదుచేసుకోవాలని నిభందన విధించింది. ప్రభుత్వం విధించిన టైమింగ్‌దాటి స్కూలుకు వచ్చే ఉపాధ్యాయులకు పేస్ అటెండెన్సు నమోదు చేసుకున్నా ఆటోమెటిగ్గా ఆప్సెంట్ పడుతుంది. ఆప్సెంట్ పడిన ఉపాధ్యాయులకు ఫనిష్మెంటు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. సాధారణంగా ప్రభుత్వం ఇచ్చిన సెలవులతోపాటు అదనంగా తమకు అత్యవసరపని ఉన్నప్పుడు సుమారుగా పురుషులు అయితే ఏడాదికి 22 రోజులు స్త్రీలు అయితే ఏడాదికి 27రోజులు సెలవులు వాడుకోవచ్చు. అదనంగా లీవ్ పెట్టుకోవాలంటే మెడికల్ లీవ్ పెట్టుకోవాలి. కాగా ప్రభుత్వం ఇచ్చిన సెలవులు కన్నా ఆప్సెంట్ ఎక్కువగా ఉంటే ఎన్ని ఆప్సెంట్‌లు ఉన్నాయో అన్నిరోజులకు ఉపాధ్యాయుల జీతాలు కట్ చేయాలని ప్రభుత్వం కొత్తఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. ఈ ఏడాది సంక్రాంతి తర్వాత నుంచి ప్రభుత్వం ఈ కొత్త నిర్ణయాన్ని అమలుచేసే ఆలోచనలో ఉంది. ఇప్పటికే జిల్లావిద్యాశాఖ అధికారి ద్వారా ఆయామండలాలకు ఎంఈఓలకు కొత్తనిభందనలు అమలుచేయమని చెప్పినట్లు తెలిసింది.విధ్యార్దులు కూడా అన్లైన్‌ద్వారా అటెండెన్సు చూపించాలని ఆదేశించింది. విద్యార్దులు కూడా సక్రమంగా స్కూలుకు హాజరుకాకపోతే ప్రభుత్వనిభందనల ప్రకారం అటెండెన్సు ఉండకపోతే ప్రభుత్వ పథకాలు వారికి వర్తించకుండా నిర్ణయంతీసుకోవాలని ప్రభుత్వం భావిస్తుంది. విద్యార్దుల్లో మార్పు తీసుకువచ్చి మంచి విద్య అందించాలన్న ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిసింది. ఇకనుంచి విద్యార్దులే కాదు ఉపాధ్యాయులు కూడా గాడి తప్పకుండా క్రమశిక్షణతో ఉండాల్సిందే.

## రాష్ట్ర స్థాయిలో సర్పంచ్‌ల సమస్యలపై అఖిలపక్ష సమావేశం

**రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు సన్యాసినాయుడు**

పరవాడ, జనవరి 21, ప్రభాతవార్త

సర్పంచ్‌లు, గ్రామ సమస్యలపై రాష్ట్ర స్థాయిలో అఖిలపక్ష పార్టీల సర్పంచ్‌లతో విజయవాడలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు రావాడ సర్పంచ్ మోటూరి సన్యాసినాయుడు తెలిపారు. శనివారం అయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం మరియు పంచాయితీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో ఈనెల 23 ఆదివారం ఉదయం విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో సర్పంచ్‌ల సమస్యలు, రాజ్యాంగ పరంగా లభించిన హక్కులు, విధులు, నిధులు విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ప్రత్యేకంగా సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవడానికి అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. తమ ప్రధాన డిమాండ్‌లు గురించి వివరిస్తు గ్రామ సచివాలయాలను సర్పంచ్ ఆధ్వర్యంలోకి తీసుకురావాలని, సర్పంచ్‌లకు, ఎంపిటీసీలకు గౌరవ వేతనం 15 వేల రూపాయాలు, ఎంపిపిలకు, జెడ్‌పిటిసిలకు నెలకు 30 వేల రూపాయాలు గౌరవ వేతనం అందించాలని, గతంలో మాధిరిగా నరేగా నిధులు సర్పంచ్‌లకు ఇవ్వాలని, పంచాయితీలకు ఉచిత విద్యుత్ అందించాలని,గత మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిన గ్రామవెంటనే పంచాయితీలకు నిధులు, బకాయిలు వెంటనే విడుదల చేయాలని అంటు మెత్తం 12 డిమాండ్‌ల సాధన కోసం పార్టీలకు ఆతీతంగా పోరాటం చేయడానికి తగిన విధి విధానాలు ఖరారు చేయనున్నామని అన్నారు. ఈ సమావేశంకు రాష్ట్రంలో ఉన్న పంచాయితీ సర్పంచ్‌ల ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, అఖిల పక్ష నాయకులు హాజరు కావాలని కోరుతున్నానని అన్నారు.

## శ్రీశివసాయి సినీ సంగీత విభావరి నేడు

జగదాంబ, జనవరి 21, ప్రభాతవార్త

శ్రీశివసాయి 14వ సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో 'చెట్టులెక్కగలవా ఒ నరహరి.. పుట్టలెక్కగలవ...పేరిట ఈనెల 22వ తేదీ సాయంత్రం 5.30 గంటల నుండి నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు వి.ఎం.గోపాలరావు తెలిపారు.దీనిలో వి.బంగార్రాజు, వి.ఎం.గోపాలరావు, మహమ్మద్‌ఖాన్, పి.రాము, బొమ్మిడి సత్యనారాయణ, యాదగిరిరెడ్డి, హేమంత్‌కుమార్, యస్.యస్.యన్‌రాజు, వెంకట్, నాయుడు, మహాదేవ మూర్తి, లక్ష్మీనారాయణ, యం.కనకారావు, సంతోష్,దాసు, వాసంతి, జె.స్వేత,కె.రాధమ్మ, లక్ష్మీసాత్విక, గీత, మనునపల్ల, మీనాకుమారి, సావిత్రి, పద్మజ, జాస్మిన్, ఆశామధు తదితర గాయనీ గాయకులు సినీ గీతాలను మధురంగా ఆలపిస్తారని గాయకుడు వి.ఎం.గోపాలరావు తెలిపారు. సంగీత ప్రియులు, అభిమానులు కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని తెలుగు మహిళల పూజలు



జగదాంబ, జనవరి 21, ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌బాబు పాదయాత్ర విజయవంతం కావాలని ఆశీలుమెట్ట ప్రాంతంలో గల సంపత్ వినాయకుని ఆలయంలో రాష్ట్ర తెలుగు మహిళల అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత, పార్లమెంట్ నియోజకవర్గం తెలుగు మహిళలు పూజలు నిర్వహించారు.

## ఘనంగా తాళ్ళపాలెం శ్రీరాముల వారి తీర్ధ మహోత్సవం

కశింకోట, జనవరి 21, ప్రభాతవార్త

మండలంలోని మేజర్ పంచాయితీ తాళ్లపాలెంలో శనివారం ఘనంగా శ్రీరాములవారి తీర్థ మహోతవ్సం ఘనంగా జరిగింది.ఈ సంధర్భంగా గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.చుట్టు ప్రక్కల గ్రామాలకు ఇదే పెద్ద తీర్థం కావడంతో అన్ని గ్రామాల ప్రజలు వచ్చి తీర్థాని సంధర్శించారు.ఈ మహోత్సవంలో గ్రామ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అద్దంకి సతీష్,గ్రామ పెద్దలుచిన్ని వల్లభనారాయుణ,గణేష్,కాయుల మురళి మరియు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## జిఒ నెంబర్1పై వైసిపికి ఉలికిపాటు ఎందుకు...

**-బుద్ద నాగ జగదీష్**

అనకాపల్లి, జనవరి 21, ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడుకు ప్రజల్లో వస్తున్న ప్రజాదరణను చూసి ఒర్వలేక అలాగే ప్రభుత్వంపై వస్తున్న ప్రజా వ్యతిరేకతను గుర్తించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడును ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్రను ఎలాగైనా అడ్డుకోవాలని జగన్‌రెడ్డి బ్రిటిష్‌కాలం నాటి జీఒను దుమ్ము ధూళి దులిపి విడుదల చేసిన జిఒను రోడ్లపై బహిరంగ సమావేశాలకు షరతులు విధిస్తు తెచ్చిన జిఒ నెంబర్1 అమలును హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు సస్పెండ్ చేసిన దానిపై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం సవాలుచేయడం జగన్‌రెడ్డి ఉలుకుపాటుని తెలుపుతుందని తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్దనాగజగదీశ్వరరావు విలేకరుల సమావేశంలో వైసిపి ప్రభుత్వం పై మండిపడ్డారు. ఆపివేయాలని దురుదేదశంతో జిఒ నెంబర్1 అడ్డం పెట్టుకుని నిలువరించాలని జగన్‌రెడ్డి ప్రయత్నాలు సాగవని నాగజగదీష్ జగన్రెడ్డిపై మండిపడ్డారు. జిఒ వచ్చి పది రోజులైనా కాలేదని అప్పుడే ఏం జరిగిందని పిల్ వేశారని వాడించిన ప్రభుత్వం జివో నెంబర్ వన్ సస్పెన్షన్‌పై సుప్రీంకోర్టులో హడావిడిగా చేయడం వెనుక ఉన్న దురుద్దేశం ఎలాగైనా లోకేస్ పాదయాత్రను అడ్డుకోవలన్నది తేటతెల్లమయ్యిందని నాగజజగదీష్ అన్నారు. మన రాజ్యాంగం పూరులకు భావప్రకటన స్వేచ్ఛను కల్పించిందని పౌరహక్కులను జగన్‌రెడ్డి ప్రభుత్వం హరించి వేయాలని చూస్తుందని తమ పాలనపై విధానాలపై అసమ్మతి ప్రజా వ్యతిరేకత నిరసనలు ఊరేగింపులు చేస్తే ఊరుకోమని ప్రజలకు భాధలు, ఇబ్బందులు స, సమస్యలు ఎన్నిఉన్నా, చూస్తు ఊరుకోవాలని ప్రభుత్వ విధానమని స్పష్టం అవుతుందని నాగజగదీశ్ వ్యాఖ్యానించారు. తమకు అధికారం ఉంది కనుక ఏమి చేసినా చెల్లుతుందనికాదని వీల్లేదని అనడం ప్రజాస్వామ్యంలో కుదరదని గతంలో కొన్ని విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఒంటెద్దుపోకడలకు పోయి న్యాస్థానంలో 300 సార్లుపైబడి హైకోర్టు సుప్రీంకోర్టు మొట్టికాయలు పెట్టిన ఈ ప్రభుత్వంలో చలనం లేదని జగన్‌రెడ్డి పరిపాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమయ్యిందని ప్రజలు బంగాళాఖాతంలోకలపడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని నాగజగదీష్ జోష్యంచెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు గణాల విష్ణుచైదరి, పట్టణశాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తులాట ఆడుతున్న వ్యక్తుల అరెస్టు

గొలుగొండ జనవరి 21,ప్రభాతవార్త

మండలంలో కొంగసింగి గ్రామం సమీపంలో చిత్తులా అడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు కృష్ణాదేవిపేట ఎస్ఐ సూర్యనారాయణ తెలిపారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి వద్దనుండి 2300నగదు స్వాదీనం చేసుకున్నామన్నారు. అలాగే ఎఎల్‌పురం శివారు శివాలయం వద్ద కోడి పందాలు ఆడుతున్న శిబిరాన్ని దాడిచేసి ఇద్దరిని అదుపులోకి తీసుకొని రెండు కోడి పుంజులను స్వాదీనం చేసుకొని ఇరువురుపై కేసులు నమోదు చేసామన్నారు.

## అలరించిన స్వరమాలిక సినీ సంగీత విభావరి

జగదాంబ, జనవరి 21, ప్రభాతవార్త

స్వరమాలిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో గాయకుడు ఆంజనేయరెడ్డి సారధ్యంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి కార్యక్రమం ఆద్యంతం సంగీత ప్రియులను అలరించింది. ఆంజనేయరెడ్డి జ్యోతి పాడిన కలికి మేనిలో, ఎంవీఆర్ నాగేశ్వరరావు, కళ్యాణి పాడిన ఆజా సనమ్, హేమంత్‌కుమార్, సత్యశ్రీ పాడిన మెయిన్ దునియా బులదుంగా, రామకృష్ణ,జ్యోతి పాడిన జుంబారే జుం జుంబరే వంటి తెలుగు, హిందీ చిత్రగీతాలు అందరిని అలరించాయి. ఎంవీఆర్ నాగేశ్వరరావు వ్యాఖ్యాతగా వ్యవహరించిన విభావరికి కీబోర్డ్‌పై సోమేశ్, తబలాపై కోటేశ్వరప్రసాద్, ఆక్టోపాడ్‌పై చక్రపాణి సంగీతంతో సహకరించారు. కార్యక్రమంలో తెలుగు కళాసమితి ప్రధాన కార్యదర్శి కొండలరావు, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి, ఘంటసాల క్రీడా, సాంస్కృతిక సంఘం వ్యవస్థాపకుడు చెన్నా తిరుమలరావు కలిసి జ్యోతిప్రజ్వలన గావించారు.

## పోర్టు బోర్డు మీటింగ్‌లో ప్రైవేటీకరం చేయాలని తీసుకున్న నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి

జగదాంబ, జనవరి 21, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు అథారిటీ బోర్డు మీటింగ్‌లో పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ (జీజెహెచ్)ను పిపిపి పద్దతిలో ప్రైవేట్‌రం చేయాలని, అలాగే కార్గో హ్యాండ్లింగ్ డివిజన్ (సిహెచ్‌డి)లో పనిచేస్తున్న 347 క్యాజువల్ కార్మికులను తొలగించాలని ఈనెల 19వ తేదిన జరిగిన బోర్డు మీటింగ్‌లో నిర్ణయించినట్లు తెలిసిందని. ఇటువంటి నిరంకుశ చర్యలను ఎట్టిపరిస్థితుల్లోను మేము అంగీకరించబోమని, తక్షణం ఈ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని యునైటెడ్ పోర్ట్ అండ్ డాక్ ఎంప్లాయిస్‌యూనియన్, విడిఎల్‌బి అండ్ డాక్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శులు కె.సత్యనారాయణ, బి.లక్ష్మణరావు డిమాండ్ చేశారు. పోర్ట్ గోల్డెన్ జూబ్లి హాస్పిటల్ (జీజెహెచ్)ను సొంత నిధులతో అభివృద్ధి చేయాలని, అలాగే సిహెచ్‌డి క్యాజువల్‌కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని, వారికి అన్ని హక్కులు కల్పించి పోర్టులో ఖాళీగా ఉన్న వివిధ విభాగాల్లో వారిరి రీ డిప్లాయ్ చేయాలని పోర్టు యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యలమంచిలి బ్రాంచ్ (06501)
మెయిన్ రోడ్డు, యలమంచిలి-531055, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 08931-231042

స్వాధీనత ప్రకటన
[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ... 10/10/2022 ... రూ. 7,55,478.37 ... 18-01-2023 ...

తేది: 18.01.2023
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గాజువాక బ్రాంచ్, ... గాజువాక, విశాఖపట్నం-530026

స్వాధీనత ప్రకటన
[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

... 14.09.2022 ... రూ. 32,86,598.38 ... 18-01-2023 ...

తేది: 18.01.2023
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్



**సాలూరు, జనవరి 21 ప్రభాతవార్త :** జగనన్న కాలనీ లేఅవుట్ పట్టా దారులు ఇల్లు నిర్మాణం వేగవంతం చేసే టట్టు గృహనిర్మాణ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ సహాయకులు ప్రతిష్టాత్మంగా తీసుకొని పూ ర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శనివారం ఉదయం పట్టణ మండల పరిషత్ కార్య లయంలో సంబంధిత అధికారులతో ఇల్లు నిర్మాణం పురోగతిపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా సాలూరు అర్బన్, రూరల్ జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు ప్రస్తుతం ఏ ఏ దశలో ఉన్నవి, లక్ష్యం ఎంత మేరకు చేరుకున్నది ఆరా తీసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికా బద్ధంగా పనిచేసి అయా గృహ నిర్మాణాల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. ఎస్‌హెచ్‌జి రుణాలు వందశాతం మంజూరు చేయాలని, సకాలంలో రుణాలు అందించడం ద్వారా ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయవచ్చని మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లను సూచించారు. ఇళ్ల నిర్మాణాల లక్ష్యం సాధనలో ప్రగతి స్పష్టంగా కనిపించాలని, లేని పక్షంలో గృహనిర్మాణ అధికారుల పైన ఇంజనీరింగ్ సహాయకులు మీద చర్యలు తప్పవని హెచ్చరించారు. గృహ నిర్మాణ శాఖ డిఈ జి.సోమేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ హెచ్.శంకరరావు, తశీల్దార్ కె.భాను ప్రసాద్, ఎంపీడీఓ జి.పార్వతీ, గృహ నిర్మాణ శాఖ అర్బన్, రూరల్ ఏఈలు టి.శ్రీనివాసరావు, కె.సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఏఈ సింహాచలం, వైయస్ఆర్ క్రాంతి పథం ఏపీఎమ్ జి.సింహాచలం, మెప్మా సీఎం ఎం.పుష్పా తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు స్టడీ మెటీరియల్ వితరణ



**బాడంగి, జనవరి 21 ప్రభాతవార్త :** మంగళవారం బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువు తున్న ముగ్గురు దివ్యాంగ విద్యార్థులకు స్టడీమెటీరియల్ సాంఘికశాస్త్ర ఉపాధ్యా యిని దమలపాటి శారద ఆర్థిక సహా యంతో ప్రధానోపాధ్యాయులు సిద్ధాంతం త్రినాథరావు ద్వారా అందజేశారు ఈ సందర్భంగా హెచ్ఎం త్రినాథరావు మాట్లాడుతూ ఈ మెటీరియల్ త్వరలో జరగబోవు పరీక్షలలో మంచి మార్కుల సాధన, సులువుగా చదువుకోవటానికి దివ్యాంగ విద్యార్థుల శతశాతం ఉత్తీర్ణతకు చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు మాట్లాడుతూ పరీక్షలు స్వయంగా రాయలేని వారికోసం ప్రభుత్వ నిబంధనలు ప్రకారం స్క్రైబ్ ఏర్పాటు జరుగుతుందని,పాస్ మార్కులలో కూడా సడలింపు ఉందని ఆంధ, వినికిడి లోపం విద్యార్థులకు 20 మానసిక, ఆటీజం,సిపి విద్యార్థులకు 10 మార్కులు వస్తే పాస్ అని తెలిపారు మెటీరియల్ వితరణ చేసిన ఉపాధ్యాయినికి ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో దివ్యాంగులు,వారి తల్లిదండ్రులు,ఫిజిక్స్ ఉపాధ్యాయుడు రమేష్ పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన దిగుబడులకే పొలంబడి



**పాచిపెంట, జనవరి 21 ప్రభాతవార్త :** పంటలుఆరోగ్యవంతమైన దిగుబడులు వచ్చేందుకు వైయస్సార్ పొలంబడి ఎంతో దో పడుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు మధుసూదన రావు అన్నారు.పంట పండిస్తూ ఖర్చులను తగ్గించుకుని పర్యావరణానికి ఎలాంటి హాని జరగకుండా అధిక దిగుబడులు పొందడానికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా డాక్టర్ వైయస్సార్ పొలంబడులు ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. మాతుమూరు రైతు భరోసా కేంద్రం పరిధిలో తాడూరు గ్రామంలో శనివారంఏర్పాటు చేశారు. డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమంలో మొక్కజొన్న పంటపై తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలను వివరిస్తూ రైతులు నిరంతరం పంటల పరిశీలన జరపాలని మిత్ర పురుగులు శత్రు పురుగులను గుర్తించగలగాలని మిత్ర పురుగులు ఎక్కువగా ఉన్నట్లయితే పురుగు మందుల పిచికారి ఆపాలని పర్యావరణానికి ఎలాంటి హాని జరగకుండా పంటలను పండించే విధంగా రైతులకు సాగు లో నూతన సాంకేతిక సలహాలను అందించడానికి తద్వారా పొలంబడి లో పాల్గొన్న రైతులను ఆ పంటలకు కావలసిన పూర్తి పరిజ్ఞానాన్ని అందించి రైతులను నిష్ణాతులుగా చేయడానికి 14 వారాలపాటు పొలంబడి కార్యక్రమాలను నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శనగల సింహాచలం మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమం రైతులకు చాలా ఉపయోగకరమైందని పొలంబడి రైతులు మాత్రమే కాకుండా గ్రామ రైతులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిన ఆవశ్యకత చాలా ఉందన్న విషయాన్ని అందరూ గుర్తించాలని కోరారు గ్రామ పెద్ద డి.రాము మాట్లాడుతూ గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమని గతవారం ఏపీ సీఎం ఎఫ్ సిఆర్పి బాలకృష్ణ, విఏఏ దినేష్‌ల ద్వారా విత్తన శుద్ధి మొలక శాతం పరీక్షలు చూడమనస్ మరియు ట్రైకోడెర్మా వాడే విధానాలను తెలియజేశారని అలాగే మొక్కజొన్న పంటలో వివిధ జీవ నియంత్రకాలను పిచికారి చేశారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు మాట్లాడుతూ రైతులు ఎరువులు వాడే ముందుగా పంటలకు ఆ ఎరువులు ఏ విధంగా ఉపయోగపడతాయో తెలుసుకుంటే ఎరువులను ఎప్పుడు వాడాలో తెలుస్తుందని లేదంటే విచక్షణారహితంగా ఎరువులు వాడటం వలన భూమిలో సమతుల్యత దెబ్బతిని జీవ వైవిధ్యం నశించి భూముల నిస్సారంగా మారుతాయని అన్నారు. వీటన్నింటినీ గురించి తెలియజేయడం కోసమే డాక్టర్ వైయస్సార్ పొలంబడులు ఏర్పాటు చేశారని రైతులు వీటి ద్వారా సాగులో సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రహించి అనుసరిస్తే ఆరోగ్యవంతమైన పంటను పండించడం సాధ్యమవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.


# మహిళా ఉద్యోగులపై ఏపీవో వేధింపులు

## సదరు అధికారిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మహిళా ఉద్యోగి ఫిర్యాదు



**పూసపాటిరేగ, జనవరి 21 ప్రభాతవార్త :** అక్కచెల్లెమ్మల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే ఈ ప్రభుత్వంలో మహిళ ఉద్యోగులకి రక్షణ లేదంటే ఇంత కన్నా దారుణ స్థితి ఇంకొకటి లేదు. మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం విభాగంలో ఏపీవో గువ్వల కనకరాజుపై అదే కార్యాలయ ఉద్యోగి లోకవరపు భవాని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు ప్రకారం విధి నిర్వహణలో తాను అందరి మాదిరిగానే విధులు నిర్వహిస్తున్నానని, అయినప్పటికి తనకు అదనపు విధులు చెబుతున్నట్లు, రాత్రుల వరకు పని చేయిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేవలం తనపై కక్ష సాధించే క్రమంలో వేధిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో పలువురు మహిళ ఉద్యోగులను చీటికిమాటికి వేధిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. తన కింద పని చేస్తున్నటువంటి ప్రతి మహిళ ఉద్యోగులను చులకన భావనతో చూడడమే కాకుండా వారిపై కనకరాజు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ విష యంపై తమ అధికారి గువ్వల కనకరాజుపై ఉన్నతాధికారులకు సదరు మహిళలు ఫిర్యాదులు చేసినా ప్రయోజనం లేకపోయిందని వారందరూ చెబుతున్నారు. తాజాగా ఇతని వ్యవహారాన్ని పోలీసులకు తెలియజేయడంతో ఇటువంటి కీచకతత్వం బయటపడినట్లయింది. మహిళా ఉద్యోగు లను నానా విధాలుగా వేదించడంలో కనకరాజుది అందివేసిన చేయని పలువురు పేర్కొంటున్నారు. రాజకీయంగా తనకు పలుకుబడి ఉందని, తనను ఎవరు ఏమీ చేయలేరని విర్రవీగుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై అధికార యంత్రాంగం దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# విద్యార్థులు చేతుల పరిశుభ్రత పాటించాలి



**కురుపాం, జనవరి 21 ప్రభాతవార్త :** కురుపాం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.జగన్నాధ రావు విద్యార్థులు తెలుసుకున్నారు. శనివారం కురుపాం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయనతో పాటు ఆర్‌బిఎస్‌కె జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ డి.భాస్కరరావు ఆకస్మికగా పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. హ్యాండ్ వాష్ గురించి విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు వండిన వంటలు పరిశీలించారు విద్యార్థులు డార్మెటరీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రావాడ రామభద్రపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.శ్రావణ్ కుమార్, పాఠశాల హెచ్ఎం జి.రామ గోవింద్, వార్డెన్ కందుల సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మరింత బాధ్యతగా పనిచేయాలి!

## – నగరపాలక సంస్థ కమీషనర్ శ్రీరాములునాయుడు



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 21 ప్రభాతవార్త :** జాతీయస్థాయిలో స్కోచ్ అవార్డుల ఎంపికలో నగరపాలక సంస్థకు రజత పతకం సాధించిన నేపథ్యంలో అధికారులు, ఉద్యోగులు మరింత బాధ్యతగా పని చేయాలని కమీషనర్ రెడ్డి శ్రీరాములు నాయుడు అన్నారు. జాతీయస్థాయిలో రజతపతకం సాధించడం పట్ల కమీషనర్ శ్రీరాములునాయుడును నగరపాలకసంస్థ అధికారులు, ఉద్యోగులు శనివారం అభినందించారు. ఈ సందర్భంగా శ్రీరాములునాయుడు మాట్లాడుతూ అందరూ సమిష్టిగా పనిచేస్తేనే మంచి ఫలితాలను సాధించవచ్చునన్నారు. ముఖ్యంగా రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా మరిన్ని మెరుగైన సేవలను అందించాలన్నారు. ప్రతీ ఒక్కరూ సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు అవసరమైన సేవలను సకాలంలో సత్వరమే అందేలా కృషి చేయాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ అధ్యక్షుడు పట్నాల వెంకటేశ్వరరావు, కార్యదర్శి ముదుండి అప్పలరాజుతో పాటు రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, అకౌంట్స్ అధికారి రోజా వెంకటలక్ష్మి, సీనియర్ ఆడిట్ అధికారి పెంటపాటి సీతారామ్మూర్తి, జూనియర్ అకౌంట్స్ అధికారి ఆర్.శివరామకిరణ్, సీనియర్ అసిస్టెంట్లు ఐ.రమేష్‌రాజు, బి.వినోద్‌కుమార్, సి.హెచ్.వి.ఎం.గాంధీ, అకౌంట్స్ విభాగం అధికారులు హేమ, భారతి, శివకుమార్ తదితరులు అభినందించారు.

# 25న జాతీయ ఓటర్ల దినోత్సవం



**పార్వతీపురం, జనవరి 21 ప్రభాతవార్త :** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఈ నెల 25వ తేదిన నిర్వహిస్తున్నట్లు ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత తెలిపారు. జాతీయ ఓటర్ల దినో త్సవం నిర్వహణ ఏర్పాట్లపై ఆర్.డి.ఓ కార్యాలయంలో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 25వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఆర్.సి.ఎం (జిల్లా కార్యాలయాల సమూహం) కాంప్లెక్స్ లో కార్యక్రమం జరగనుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆమె తెలిపారు. ఓటర్ల దినోత్సవంను వేడుకగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. కళాశాల విద్యార్థుల బృందాలకు ఓటరు దినోత్సం భావనపై రంగోలి పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రంగోలిలో పాల్గొనే విద్యార్థి బృందాలు ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగం, ఓటింగ్ లో ఇవిఎం పాత్ర, పోలింగ్ బూత్ తదితర ఎన్నికల ప్రక్రియలకు సంబంధించిన అంశాలపై ముగ్గులు వేయాలని ఆమె సూచించారు. వేదిక వద్ద సెల్ఫి పాయింట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఓటరు ప్రతిజ్ఞ, ఉత్తమ బూత్ స్థాయి అధికారులకు ప్రశంసా పత్రాలు పంపిణీ, యువ ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ, సీనియర్ ఓటర్లకు సన్మాన కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.రాజు, తహశీల్దార్ శివన్నారాయన, ఇతర సహాయ ఓటరు నమోదు అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ జట్లకు కోచ్‌గా ఉదయ్‌కుమార్



**గరివిడి, జనవరి 21 ప్రభాతవార్త :** ఆంధ్రాయూనివర్సిటీ పరిధి జాతీయ రోప్‌స్కిప్పింగ్ పోటీలకు ఎంపికైన జట్లకు కాపుశంభాం ఉన్నత పాఠశాల వ్యాయామ అద్యాపకులు మొయిద ఉదయ్‌కుమార్ కోచ్‌గా ఎంపికయ్యారు. ఈమేరకు బోపాల్‌లో జరుగుతున్న జాతీయ రోప్ స్కిప్పింగ్ పోటీల్లో కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. ఎ.యు పరిధిలోగల జట్లకు జాతీయ పోటీలకు వెళ్ళే క్రీడా బృందాలకు కోచ్‌గా తమ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఉదయ్‌కుమారక్ ఎంపికవడం పట్ల పాఠశాల ప్రధోనాధ్యాయులు దూళికేశ్వర రావు, కాపుశంభాం సర్పంచ్ వలెంక సుశీల, ప్రాదేశిక సభ్యులు టి.సంజీవరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములునాయుడు, ఉపాధ్యాయులు ఎ.సత్యశ్రీనివాస్, ఎం.వి.రమణ తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# క్యాట్ ఒలింపియాడ్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



**బొబ్బిలి, జనవరి 21 ప్రభాతవార్త :** స్థానిక శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఇటీవల నిర్వహించిన కెఎటి (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ ఒలింపియడ్స్) లో అద్వితీయమైన ప్రతిభ కనబరిచి 145 మంది సెకండ్ లెవిల్‌కి అర్హత సాధించారు. ఇందులో గణిత శాస్త్రం, రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రంలో 13 మందికి నగదు బహుమతులు, 114 మందికి బంగారు పతకాలు, 145 మందికి ప్రతిభా పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ కె.మురళీధర్ తెలియజేశారు. విద్యార్థుల అభినందన సభలో ప్రిన్సిపాల్ మురళీధర్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం శ్రీ చైతన్య సంస్థ కృషితో ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాలల ఏజీఎం ఎం.వి.సురేష్, రీజనల్ ఇన్‌ఛార్జి ఎ.శ్రీనువాస్, అకడమిక్ కోఆర్డినేటర్ ఎ.బాలరాజు, వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, డీన్, ఇన్‌ఛార్జులు దుర్గాప్రసాద్, ప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు.

## సైనిక పాఠశాలకు గుర్తింపు తెచ్చిన

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**విజయనగరం రూరల్ జనవరి 21 ప్రభాతవార్త :** కోరుకొండ సైనికపాఠశాల పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాలలో సిల్వర్ జూబ్లీ రీ యూనియన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.19962003 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో వచ్చి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. తమకు పాఠాలు బోధించిన గురువులను సన్మానించారు. ఈ విద్యార్థులు 1996 2001 సంవత్సరంలో సౌత్ జోన్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌ను గెలిచి బ్యాచ్ అకడమిక్స్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. ఎన్‌సిసిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న యూత్ ఎక్స్చేంజ్ కార్యక్రమంలో ఇద్దరు క్యాడెట్లు రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించగా, ప్రతిష్టాత్మక థాల్ సైనిక్ క్యాంప్‌లో ఇద్దరు క్యాడెట్లు పాల్గొన్నారు. వీరిలో జివి మావ్లాంకర్ నేషనల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పదకొండు మంది క్యాడెట్లు రజత పతకాలను సాధించారు. సౌత్ జోన్ క్రీడలలో విజేతలుగా నిలిచారు. 11 మంది విద్యార్థులు రక్షణ దళాలలో చేరారు. ఈ బ్యాచ్ 110 కోర్సు ఎన్ డిగ్రీలో రాష్ట్రపతి రజత పతకాన్ని కలిగి ఉన్న ఏకైక గౌరవాన్ని, ఈ బ్యాచ్ సివిల్ సర్వీసెస్, మెడికల్, ఇంజినీరింగ్, కార్పొరేట్ ఫీల్డ్‌లు, ఐటి పరిశ్రమతో సహా జీవితంలోని ఇతర విభాగాలలో చేరారు. పూర్వ విద్యార్థులు తమ విజయగాథలతో క్యాడెట్లను చైతన్యపరిచిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అసెంబ్లీని ఏర్పాటు చేశారు. చదువుతున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పూర్వ విద్యార్థులంతా ఆకాంక్షించారు.

# 27, 28 తేదీల్లో రాష్ట్ర కబడ్డీ, ఖోఖో టోర్నమెంట్



**విజయనగరం (ప్రభాత వార్త) :** ఈనెల 27,28 తేదీల్లో రాజీవ్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి ఖోఖో, కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించినట్లు కంచర్ల ఫౌండేషన్ నిరాహకులు, కస్పా పూర్వ విద్యార్థి కేకే కుమార్ తెలిపారు . ఈ మేరకు వివరాలను శనివారం ఉదయం విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. ఒకప్పుడు కస్పాలో చదువుతూ ఆడిన అనుభవంతో అభిమానంతో సొంత ఊరుకు ఏదైనా చేయాలన్న ఉద్దేశంతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు.వరుసగా మూడేళ్ల పాటు చేద్దామని ఉద్దేశంతో ఉన్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో పలు జిల్లాల నుంచి స్త్రీ పురుషులు టోర్నీలో పాల్గొంటారని, ప్రథమ బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ రూ.15వేలు, నాల్గోవ బహుమతి రూ.15వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఖో ఖో సంఘ నాయకులు చిన్నం నాయుడు, పిడీలు కె.గోపాల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
ఆదివారం, 22 జనవరి 2023


# రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాల అమలు

## – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 21 ప్రభాతవార్త :** రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. 14వ డివిజన్‌లో 17వ సచివాలయ పరిధిలో శనివారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాల అమలుతీరుపై ఆరా తీశారు. ప్రతీ ఇంట్లో ప్రభుత్వం ఏదో పథకాన్ని అందిస్తుం దని దాని ద్వారా పొందుతున్న ప్రయోజనాల గురించి అడిగితెలుసుకున్నారు. అమ్మఒడి, చేయూత, వసతిదీవెన, విద్యాదీవెన, రైతుభరోసా వంటి పథకాలు పేదల జీవితాల్లో వినూత్నమైన మార్పులు తీసుకొచ్చాయని ఆయన చెప్పారు. నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి చేపడుతూ ప్రజారంజక పాలన సాగిస్తున్నారని చెప్పారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. వైసీపీ ఫ్లోర్‌లీడర్, 14వ వార్డు కార్పొరేటర్ ఎస్.వి.వి.రాజేశ్వరరావు (రాజేశ్) మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా ప్రజల ముంగిట్లో ప్రభుత్వపాలన అందేలా చర్యలు చేపట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు, కార్పొరేటర్ బండారు ఆనందరావు, మారోజు శ్రీనివాసరావు, వైసిపి నాయకులు ముద్దాడ మధు, ఇసరపు రామకృష్ణ, బొంగ భానుమూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులను సొంత కారులో ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్సీ



**నెల్లిమర్ల, జనవరి 21 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో గాయపడి రక్త మోడుతున్న క్షతగాత్రులను ఎమ్మెల్సీ పి.వి.వి సూర్యనారాయణరాజు (సురేష్ బాబు) తన వాహనంలో ఎక్కించి హుటా హుటీన ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలను కాపాడిన సంఘటన శని వారం జరిగింది. నెల్లిమర్ల సరిహద్దు ఊటగెడ్డ సమీపంలో ద్విచక్రవాహన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు గాయపడి రోడ్డుపై పడి ఉండగా, అదే సమయంలో ఎమ్మెల్సీ కారు అటుగా వస్తుండగా, గాయపడిన వారిని చూసి కారు ఆపి సంఘటనా స్థలానికి వెళ్ళారు. గాయ పడిన వారిని తన కారులో ఎక్కించాలని గన్‌మ్యాన్‌కు సూచించా వెంటనే గన్‌మ్యాన్ వ్యక్తిగత సిబ్బంది వారిని కారులో ఎక్కించి సమీపంలో ఉన్న మిమ్స్ మెడికల్ కళాశాలకు తరలించి జాయిన్ చేశారు. వైద్యులు చికిత్సలు ప్రారంభించడంతో ప్రాణపాయ పరిస్థితి తప్పించి ప్రాథమిక వైద్యం పూర్తయినంత వరకు ఎమ్మెల్సీ సురేష్‌బాబు క్షతగాత్రుల వద్దనే ఉండి వారికి ధైర్యం చెప్పారు.

# వార్డు కార్యదర్శులకు అంతర్గత బదలీలు

**విజయనగరం కార్పొరేషన్, జనవరి 21 ప్రభాతవార్త :** విజయనగరం నగర పాలక సంస్థలో తొమ్మిది మంది వార్డు సచివాయాల కార్యదర్శులకు అంతర్గత బదలీలు జరిగాయి. పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా వార్డు కార్యదర్శులకు సచివాలయాలను మార్పు చేస్తూ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. 33వ నెంబర్ సచివాలయం వార్డు ఎమినిటీస్ కార్యదర్శి గ్రంధి దుర్గను 10వ నెంబర్ సచివాలయానికి, అక్కడ పని చేస్తున్న ఎమినిటీస్ కార్యదర్శి రొప్పల మంజూషను 33వ నెంబర్ సచివాలయానికి మార్పు చేశారు. 10వ నెంబర్ సచివాలయం వార్డు శానిటేషన్ కార్యదర్శి పెద్దింటి భాస్కరరావును 32వ సచివాలయానికి, అక్కడ పని చేస్తున్న శానిటేషన్ కార్యదర్శి దుర్గాసి అనిల్ కుమార్‌ను 10వ నెంబర్ సచివాలయానికి మార్పు చేశారు. 10వ నెంబర్ సచివాలయం అడ్మిన్ కార్యదర్శి మింది దుర్గారావును 23వ సచివాలయానికి, అక్కడ పని చేస్తున్న ఎస్.సంధ్యారాణిని 10వ సచివాలయానికి బదిలీ చేశారు. 25వ సచివాలయం ఎడ్యుకేషన్ సెక్రటరి బొక్కెన చిన ధనుంజయను 23వ సచివాలయానికి, 5వ నెంబర్ సచివాలయం ఎడ్యుకేషన్ సెక్రటరీ షేక్ సోనిని 29వ సచివాలయానికి, 34వ నెంబర్ సచివాలయం ప్లానింగ్ సెక్రటరీగా పని చేస్తున్న లింగం వంశీ ప్రసాద్‌కు 10వ నెంబర్ సచివాలయానికి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు అప్పగించారు. తక్షణమే ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు.

# రహదారి నిబంధనలు పాటించండి

## – జడ్పీటిసి గార తౌడు



**గజపతినగరం, జనవరి 21 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలను పాటించాలని జడ్పీటిసి గార తవుడు అన్నారు. రహదారి భద్రత వారోత్సవా లలో భాగంగా శనివారం గజపతినగరం చంపావతి నది వంతెన నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు రహదారి భద్రతపై విద్యార్థులతో ర్యాలీ కార్యక్రమం గజపతినగరం సిఐ ఎల్.అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ ర్యాలీని జడ్పీటిసి గార తవుడు జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జరిగిన సమావేశంలో జడ్పీటిసి గార మాట్లాడుతూ ప్రయాణాలలో హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా లైసెన్సులు చేయించుకోవాలని, లేని పక్షంలో దురదృష్టవశాత్తు ప్రమాదాలు జరిగితే భీమ పొందుటకు అనర్హులవుతామని అన్నారు. సిఐ అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా చూసుకోవడం చాలా ముఖ్యమని, మన గమ్యం దూరమైనప్పుడు కొంత సమయం ముందుగా బయలుదేరి నెమ్మదిగా వెళ్లాలని ఆయన సూచించారు. గత సంవత్సరం సర్కిల్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో 35 మంది ప్రాణాలు కోల్పోయారని ,135 మంది గాయపడ్డారని ఆయన తెలిపారు. తుమ్మ కాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాధ రావు మాట్లాడుతూ, ఇంటర్, డిగ్రీ స్థాయిలలోనే ఎక్కువగా విద్యార్థులు ప్రమాదాలకు గురవుతున్నారని, ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తగా వాహనాలు నడపాలని అన్నారు. మనకి ఏమైనా ప్రమాదం జరిగితే కుటుంబ సభ్యులు ఎంత బాధపడతారో గుర్తు ఎరిగి వాహనాలు నడపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం మండల నాయకులు మండల సురేష్, పిఏసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, ఏఎంసి డైరెక్టర్ లక్ష్మనాయుడు, గజపతినగరం ఎస్సై సి.హెచ్.గంగరాజు బొండపల్లి ఎస్సై ఎస్.రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ



**గుర్ల, జనవరి 21 ప్రభాతవార్త :** దివ్యాంగులు ఉపకరనాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి పొట్నూరు ప్రమీల పేర్కొన్నారు.శనివారం స్థానిక భవిత కేంద్రం వద్ద దివ్యాంగులకు ఉచిత ఉపకారణాలను ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జిల్లా వైయస్సార్ పార్టీ ప్రధాని కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ రాజు, జడ్పీటిసి శీర అప్పలనాయుడు, వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసినాయుడులు కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలంతా భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు బస్సు పాసులు, వినికిడి యంత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశు గణాభివృద్ధి చైర్మన్ బంగారునాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, విద్యాశాఖ అధికారి భాను ప్రకాష్, గ్రామ వైసిపి నాయకులు ప్రసాద్, సీతారాం, భవిత కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల కోసం

# కళాశాల విద్యలో నూతన విధానాలు..!

**– కళాశాల విద్య కమిషనర్ పోల భాస్కర్**



**విజయనగరం కలెక్టరేట్,జనవరి 21 ప్రభాతవార్త :** పేద,మధ్య తరగతి వర్గాల విద్యార్థులంతా ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో కళాశాల విద్యలో నూతన విధానాలకు రూపకల్పన చేసామని కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్ అన్నారు. శనివారం నగరంలోని సంస్కృత కళాశాలలో జరిగిన ఆరు జిల్లాల ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్ సమీక్ష సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ భాస్కర్ విలేకరులతో మాట్లాడుతూ 18నుండి 23 సంవత్సరాల వయస్సు కలిగిన పేద,మధ్యతరగతి విద్యార్థులు డిగ్రీ పూర్తి చేయాలనే సదుద్దేశ్యంతో ఈ సంస్కరణలకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 166 కళాశాలలున్నాయని, కళాశాలలు లేని చోట ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు కోరడం జరిగిందన్నారు. నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని,రాష్ట్రంలో ప్రస్తుతం అధ్యాపకుల కొరత లేదని తెలిపారు. డిగ్రీ తరువాత ఉద్యోగ,ఉపాధి కల్పన నిమిత్తం 24 వృత్తివిద్యా కోర్సులను కూడా డిగ్రీ కళాశాల విద్యలో పొందుపరచడం జరిగిందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా పాఠ్య పుస్తకాలను రూపొందించి 3000మంది అధ్యాపకులకు వివిధ రకాల వృత్తి విద్యలలో శిక్షణ ఇచ్చి వీరిచే వృత్తి విద్య కోర్సులను కూడా విద్యార్థులకు బోధిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మహారాజా సంస్కృత కళాశాల అధ్యక్షులు డా.అనిల్‌తో పాటు పలువురు అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రేగు మహేష్‌ను పరామర్శించిన డిప్యూటీ సీఎం



**సాలూరు, జనవరి 21 ప్రభాతవార్త :** సాలూరు పట్టణానికి చెందిన న్యాయ వాది, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, ఉద్యోగుల న్యాయ సలహాదారుడు రేగు మహేశ్వర రావు ఈ మధ్యన తీవ్ర అస్వస్థతకు గురి అవ్వడంతో విశాఖ పట్నం ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గిరిజన సంక్షేమ శాఖమంత్రి, డిప్యూటీ సీఎం పీడిక. రాజ న్న దొర శనివారం ఉదయం ఆసుపత్రికి వెళ్లి రేగు మహేష్‌ని పరామర్శించారు. మహేష్ ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లని అడిగి తెలుసుకున్నారు. తొందరలోనే భగవంతుడు దయవల్ల ఆయన ఆరోగ్యం బాగుపడుతుందని వారి కుటుంబ సభ్యులకు అంతా మంచే జరుగుతుందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ధైర్యం చెప్పారు.

# ఆటో చోదకులతో అవగాహన ర్యాలీ




**విజయనగరం క్రైం జనవరి 21 ప్రభాతవార్త :** రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా శనివారం వన్ టౌన్ పోలీసులు ఆటో చోదకులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ, ఓవర్ లోడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపరాదంటూ పోలీసులు ఆటో డ్రైవర్లుకు అవగాహన కల్పించారు సీఐ వెంకట్రావు ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆటో డ్రైవర్లుతో అవగాహన ర్యాలీ నిర్వహించారు ఎస్ఐ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగం చేస్తే ఉపేక్షించేది లేదు

**కమిషనర్ సర్వేశ్వరరావు**




**పాలకొండ, జనవరి 21 ప్రభాతవార్త :** పాలకొండ నగరపంచాయతీ పరిధి లోని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అన్ని రకాల ప్లాస్టిక్ కవర్లు, సింగిల్‌యూజ్‌కై వినియోగించే ప్లాస్టిక్ నిషేదాన్ని కఠినంగా అమలు చేస్తున్నట్లు, ఎటువంటి వారైనా ప్లాస్టిక్ నియంత్రానికి వ్యతిరేకిస్తే ఉపేక్షించేది లేదని పాలకొండ నగరపంచాయతీ కమిషనర్ ఎస్.సోమేశ్వరరావు స్పష్టం చేశారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 120 మైక్రాన్‌లోపు వుండే ప్లాస్టిక్, పివిసి బ్యానర్లు, ఫ్లెక్సీ బ్యానర్లు, తదితర ప్లాస్టిక్ వస్తువులు పట్టణంలో బ్యాన్ చేయడం జరిగిందని, వ్యాపారస్తులు, వినియోగదారులు వీటిని వినియోగించరాదన్నారు. వ్యాపారులు తమ స్వలాభం కోసం విక్రయాలు, కొనుగోళ్లు చేపడితే శాఖాపరమైన చర్యలు తీసు కుంటామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం శతశాతం ప్లాస్టిక్ నిషేదాన్ని అమలు చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు తమతో సహకరించాలని కోరారు. ప్రతి షాపు ప్రతి నిత్యం తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, వినియోగ తీవ్రత ఎక్కువైతే వారిపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు కూడా వెనుకాడేది లేదని కమిషనర్ హెచ్చరించారు.

# చీపురుపట్టి చెత్త తొలగించిన దళితనేత

**గరివిడి, జనవరి 21 ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహ పరిసరాలను పరిశుభ్రపరిచి రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేడ్కర్‌పై తనకు ఉన్న అభిమానాన్ని చాటుకుంటు న్నారు. గుంటుబారిక లక్ష్మణ. దళితనాయకుడుగా వ్యవహరిస్తున్న లక్ష్మణ అంబేడ్కర్ విగ్రహ పరిసరాల్లో ఏర్పడిన చెత్తను అనునిత్యం శుభ్రపరుస్తూ పర్యావరణ ప్రేమికునిగానే కాకుండా అంబేడ్కర్‌పై తన అభిమానాన్ని ప్రదర్శిస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రత కోరుకునే లక్ష్మణ అంబేడ్కర్ విగ్రహాన్ని వారానికి ఒకసారి పరిశుభ్రపరచడం అభినందనీయం పలువురు లక్ష్మణను అభినందించారు.

# అప్పల ఆగ్రహారం హెచ్ఎం కీచక పర్వం

**హెచ్ఎం అప్పలరాజుపై కేసు నమోదు**



**సంతకవిటి, జనవరి 21 ప్రభాతవార్త :** మండలంలోని అప్పల ఆగ్రహారం గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్.ఎంగా పని చేస్తున్న ఎర్రా అప్పలరాజు కీచక పర్వం శనివారం వెలుగు జూసింది. గ్రామస్తులు, బాలిక తల్లిదండ్రులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి పాఠశాలలు ఆరోతరగతి చదువుతున్న ఓ విద్యార్థినిపై గత నాలుగు నెలలుగా లైంగిక వాంఛతో వేదింపులు గురి చేసిన వైనం మండలంలో సంచలనం రేకెత్తించింది. గత నాలుగు నెలలుగా ప్రతి రోజూ పాఠశాలలో గల మరుగుదొడ్లలో లైంగిక కార్యక్రమాలకు పూనుకోవడం చేస్తూండేవాడు. పిల్లలకు రక్షణగా నిలవడంతో పాటు వారికి విద్యాబుద్ధులు నేర్పించాలఇసన ప్రధానోపాధ్యాయుడు ఇటువంటి దుశ్చర్యకు దిగడం పట్ల సర్వత్రా ఆందోళన చోటుచేసుకుంది. అయితే శుక్రవారం ఆ బాలిక పాఠశాలకు వెళ్ళకుండా ఇంటి దగ్గర ఉండి పోవడంతో తల్లి ఎందుకు స్కూల్‌కు వెళ్ళడం లేదని బాలికను గట్టిగా మందలించడంతో భయంతో వణుకుపోతూ హెచ్.ఎం చేస్తున్న దుశ్చర్యలను తల్లివద్ద చెప్పి బోరున విలపించడంతో హెచ్.ఎం కామ పిచాచి లీలలు బయట పడ్డాయి. దీంతో గ్రామానికి చెందిన గణేష్ యూత్ దృష్టికి, గ్రామ పెద్దలు దృష్టికి బాలిక తల్లిదండ్రులు తీసుకెళ్ళారు. దీంతో యూత్ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల వద్దకు శనివారం చేరుకుని ఆందోళన చేపట్టారు. అప్పటికే హెచ్.ఎం పాఠశాలకు వచ్చి హాజరు వేసుకుని హుటాహుటీనా పాఠశాలోంచి పరారయ్యాడు. అయితే నాలుగు నెలలు క్రితమే బాదిత బాలిక పాఠశాలలో హిందీ ఉపాధ్యాయు రాలుగా పను చేస్తున్న బదిరి లక్ష్మణకు హెచ్.ఎం నిర్వాకంపై చెప్పగా మేము హెచ్ఎంని మందలిస్తాం, తల్లిదండ్రులకు చెప్పవద్దని పిల్లకు నచ్చజెప్పి పంపించామని బాదిత బాలిక తల్లి దండ్రులు, గ్రామస్తులకు తెలిపారు. అయితే ధైర్యంగా బయటకు వచ్చిన బాలికే కాకుండా మరికొంత మంది విద్యార్థినులు పట్ల కీచక గురువు ఇలాగే వ్యవహరించే వాడని అయితే వారు బయటకు రావటానికి ముందు రాకపోవడం గమనార్హం. గ్రామస్తులు, పెద్దలు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ ఎం.వాసుదేవరావు పాఠశాలకు చేరుకుని బాదిత బాలికను, యూత్‌సభ్యులను, గ్రామ పెద్దల నుంచి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. కీచక గురువు అప్పలరాజు పరారీలో ఉన్నాడు. ఆయన కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# రహదారి భద్రత అందరి బాధ్యత

**– రవాణాశాఖ ఉప కమిషనర్ సుందర్**



**విజయనగరం క్రైం, జనవరి 21 ప్రభాతవార్త :** రహదారి భద్రత అందరిపైనా ఉందని రవాణాశాఖ ఉప కమీషనరు సుందర్ అన్నారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా లారీ అండ్ ఆటో డ్రైవర్ల అసోసియేషన్లతో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఉప కమిషనర్ డాక్టర్ వి.సుందర్ చేతుల మీదగా రహదారి భద్రత కరపత్రాలను ఆవిష్కరించారు.రహదారి భద్రత, రోడ్డు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు తీసుకునే జాగ్రత్తలు, వాహనాల కండీషన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పీ మోహనరావు, ఆర్టీవో ఆదినారాయణ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు దుర్గాప్రసాద్, రమణ,రోడ్ సేఫ్టీ ఎన్జీవో అధ్యక్షులు, రహదారి భద్రత కమిటీ సభ్యులు మజ్జి అప్పారావు, రోడ్ సేఫ్టీ ఎన్జీవో కార్యదర్శి సైలాడ హరిబాబు, రోడ్ సేఫ్టీ ఎన్జీవో సభ్యులు ఆర్లే కృష్ణారావు విక్రం ప్రసాద్, శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు.

# అలుగోలులో 23 నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు



**నెల్లిమర్ల, జనవరి 21 ప్రభాతవార్త :** స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అలుగోలు ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 23 నుంచి మూడురోజుల పాటు అండర్-17 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి లెంక వెంకటరమణ, ఎంఇఒ ఎ.కృష్ణారావు వెల్లడించారు. స్థానిక ఎంఇఒ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో 13 జిల్లాలకు చెందిన 13బాలరు, 13 బాలికల జట్టు పాల్గొంటా రని వారు వివరించారు. 23వతేదీ ఉదయం పది గంటలకు పోటీలు ప్రారంభం కానున్నాయని వారు తెలిపారు. ఈ పోటీలను విజయంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో అలుగోలు ఉన్నత పాఠశాల హెచ్ఎం నల్లా జగదీశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ సూర్యారావు, సిఆర్‌పి బి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 25 న మోటార్ వాహనాల వేలం

**కురుపాం, జనవరి 21 ప్రభాతవర్త :** నాటు సారా తరలిస్తుండగా పట్టుపడ్డ మోటార్ వాహనాలను ఈ నెల 25న వేలం వేస్తున్నట్లు కురుపాం సబ్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.ప్రసాదరావు శనివారం తెలిపారు. ఎస్ఈబి సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో కురుపాం పోలీసు స్టేషన్ వద్ద 7 మోటార్ సైకిల్‌లు, ఒక ట్రాక్టర్ తొట్టితో సహా వేలం వేయబడునని ఎస్ఐ తెలిపారు.

# బాల్య వివాహాలను ఆపాల్సిందే

**మండల స్థాయిలో పరిష్కారం కాని అంశాలను జిల్లా స్థాయికి తేవాలి**

**సఖి జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ సూర్యకుమారి**



**విజయనగరం (ప్రభాత వార్త) :** మండలస్థాయిలో జరిగిన సఖీ సమావేశంలో పరిష్కరించలేని అంశాలను జిల్లాస్థాయి సమావేశంలో చర్చించాలని, కన్వర్జెన్స్ సమావేశంలో చర్చించి పరిష్కారాన్ని చూడవచ్చని కలెక్టర్ సూర్యకుమారి తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి సఖి సమావేశం కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మండలాల వారీగా జరుగుతున్న సమావేశాలపై సమీక్షించారు. ఎలాంటి సమస్యలు వస్తున్నాయి, ఎలా పరిష్కారం జరుగుతున్నాయనే అంశాలపై ఆరా తీసారు. కొత్తగా వివాహం జరిగిన జంటలను గ్రూప్‌లుగా చేయడం, వారితో సమావేశాలు నిర్వహించడం ఎలా జరుగుతోందనే అంశాలను అడిగి తెలుసుకు న్నారు. ఈ సమావేశాలకు తప్పనిసరిగా సర్పంచ్‌లు హాజరు కావాలని, అప్పుడు మాత్రమే ఆ గ్రామానికి చెందిన సమస్యలు వారికీ తెలియడమే కాకుండా వాటికి తగు పరిష్కారం కూడా లభిస్తుందని పేర్కొన్నారు. అందుకోసం జిల్లా పంచాయతీ అధికారి సర్పంచ్ లందరికీ సర్క్యులర్ జరీ చేయాలని సూచించారు. ఈవ్‌టీజింగ్, బాల్య వివాహాలు తక్షణమే ఆపాల్సిన అవసరం ఉందని, సర్పంచ్‌లు ఇందులో భాగస్వామ్యం అయితేనే సాధ్యమవుతుందన్నారు. సఖీ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలలలో, ప్రైవేటు పాఠశాలతతో పాటు హాస్టల్స్ కూడా నిర్వహించాలని తెలిపారు. ప్రతి 4వ శనివారం సాయంత్రం 4 నుండి 5 గంటల మధ్య పాఠశాలలలో 1 గంట సఖీ సమావేశాలకు తప్పనిసరిగా ప్రధానోపాధ్యాయులు కేటాయించాని, అందుకు ఒక సర్క్యులర్ జారీ చేయాలని డిఈఓకు ఆదేశించారు. ఈ సమావేశాల వలన డ్రాప్ ఔట్స్ తగ్గడమే కాకుండా బాలికల్లో ఆత్మ స్థైర్యం పెరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో కొన్ని చోట్ల యువత డ్రగ్స్, మద్యం సేవించి ఆకతాయిలుగా తిరుగుతున్నారని తన దృష్టికి వచ్చిందని, ఈ విషయంలో పోలీస్ శాఖవారు చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కలసి ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంత కుమారి, డి.ఎం.హెచ్.ఓ డా.రమణ కుమారి, డి.ఆర్.డి.ఎ, మెప్మా పిడిలు కళ్యాణ చక్రవర్తి, సుధాకరరావు, జిల్లా పంచాయతీ అధికారి నిర్మలాదేవి, సిపిఓ బాలాజీ, మండల ప్రత్యేకాదికారులు పాల్గొన్నారు.

# పాలకొండ ఎమ్మెల్యే కళావతికు స్వల్ప అస్వస్థత



**సీతంపేట, జనవరి 21 ప్రభాతవార్త :** పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి శనివారం కాస్త స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. సీతంపేట మండలం లోని దోనుబాయి గ్రామంలో గడప గడపనకు కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో అస్వస్థతకు లోనయ్యారు. దీంతో దోనుబాయి, సీతంపేట పిహెచ్‌సి వైద్యాధికారులు ఆమెను ప్రథమ చికిత్స నిర్వహించారు. జ్వరంతో పాటు నీరసంగా వుండడంతో ఆమె అస్వస్థతకు లోనయినట్టు వైద్యబృందాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆమె కోలుకుంటున్నారని, కాస్త విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్టు వైద్యులు తెలిపారు. ఎంఎల్ఎ కళావతి అస్వస్థతకు లోనయ్యారన్న వార్త దావాణంలా పాకడంతో ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్‌తో పాటు పలువురు ఆమెను పరామర్శించేందుకు ఆమె స్వగ్రామానికి శనివారం చేరుకున్నారు.

# రోడ్డు ప్రమాదాలపై తగిన జాగ్రత్తలు పాటించండి



**పాలకొండ, జనవరి 21 ప్రభాతవార్త :** అధికలోడుతో ప్రయాణించడం, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, ఫుట్‌బోర్డులపై ప్రయాణించడం వంటి చర్యలు మానుకొని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాలకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, ఎస్ఐ శివప్రసాద్‌లు తెలిపారు. పాలకొండ డిఎస్‌పి జివి.క్రిష్ణారావు ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద, కాంప్లెక్స్ వద్ద వున్న ఆటోవర్కర్లు, ఇతర వాహనాల డ్రైవర్లతో రోడ్డు ప్రమాదాలు, వాటి జాగ్రత్తలపై అవగాహన, చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మురళీధర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో నిర్లక్ష్యం, మితిమీరిన వేగం కారణంగా ఎన్నో ప్రమాదాలు మనముంగిట జరగడం చూస్తున్నామని, ఎంతో మంది ప్రమాదాల్లో మరణించడం, గాయపడడం జరుగుతుందని, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాల నివారణకు అడ్డుకట్టవేయవచ్చున్నారు. ఆటోలు, ఇతర డ్రైవర్లు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వాహనాలు నడపాలని సూచించారు. ముందుగా వాహనాల కండిషన్‌ను కూడా మెరుగుపర్చుకోవాలన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, అటువంటి ప్రాణాలతో చెలగాటమాడేలా వాహనాలు నడపరాదని హితవు పలికారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ వీరఘట్టం ఎస్ఐ హరిక్రిష్ణ, పాలకొండ పోలీస్ సిబ్బంది వున్నారు.

# స్థిరాస్తుల రీ సర్వేతో భూవివాదాలకు చమరగీతం

**– వైసీపీ ఫ్లోర్‌లీడర్ రాజేష్**





**విజయనగరం కార్పొరేషన్, జనవరి 21 ప్రభాతవార్త :** పట్టణప్రాంతాల్లో స్థిరాస్తుల రీసర్వే ద్వారా భూ వివాదాలకు చమరగీతం పాడవచ్చనని నగరపాలకసంస్థ వైసీపీ ఫ్లోర్‌లీడర్ ఎస్.వి.వి.రాజేశ్వరరావు (రాజేశ్) అన్నారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష పథకం కింద నగరంలోని 17వ సచివాలయ పరిధిలో ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వంద సంవత్సరాల తరువాత పట్టణ ప్రాంతాల్లో స్థిరాస్తుల సర్వే నిర్వహించడం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న సాహసోపేత నిర్ణయంగా అభివర్ణించారు. ముఖ్యమంత్రి చేపట్టిన ఈ మహాయజ్ఞం ద్వారా 'మీ భూమి, మా హామీ' అనే నినాదంతో భూ లావాదేవీలు సులభతరంగా, వివాదరహితంగా భూ హామీతో కూడిన శాశ్వత భూహక్కు పత్రం అందజేయడం జరుగుతుంద న్నారు. భావితరాలకు వివాదాల్లేని ఆస్థిని ఇవ్వడమే కాకుండా ఎవరూ సవాల్ చేయలేని హక్కులు కూడా దీనిద్వారా అందించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ, సర్వే రికార్డులశాఖ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల సంయుక్త భాగస్వామ్యంతో భూముల సమగ్ర రీసర్వే జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రతీ ఆస్తికి ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వతహక్కు పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నగరంలో స్థిరాస్తుల సమగ్ర రీసర్వేను సమర్థవంతంగా చేపట్టాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆదేశించారని ఆయన చెప్పారు. ఎక్కడా ఎటువంటి లోపాలు లేకుండా రీ సర్వే చేయాలని చెప్పారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అసిస్టెంట్ సిటీప్లానర్ పి.అమ్మాజీరావు, టౌన్ సర్వేయర్ రెడ్డి సింహాచలం, సచివాలయాల ప్రణాళిక కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి



**నెల్లిమర్ల, జనవరి 21 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్ఐ పి.నారాయణరావు సూచించారు. నెల్లిమర్లలో శనివారం పాఠశాల విద్యార్థులతో ప్రమాదాల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక బాలికోన్నత పాఠశాల వద్ద ఈ సందర్భంగా స్థానిక స్టేట్‌బ్యాంకు జంక్షన్ వద్ద విద్యార్థులు, పోలీసులు కలిసి మానవహారం నిర్మించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ నారాయణరావు మాట్లాడుతూ రహదారి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు దూరం కావచ్చని అన్నారు. వాహన చోదకులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, పరిమిత వేగంతోనే నడపాలని ఆయన సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, అలాగే సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపరాదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సతీష్, గౌరునాయుడు, పోలీసులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అధ్యక్షతన వైసీపీ మండల స్థాయి సమావేశం



**రామభద్రపురం, జనవరి 21 ప్రభాతవార్త :** రామమభద్రపురం మండల కేంద్రంలో గల టి.వి.ఆర్.కల్యాణ మండపంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలస్థాయి సర్వసభ్య సమావేశాన్ని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు నిర్వహించారు. మండల పరిధిలో గల ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జడ్పిటిసి అప్పికొండ సరస్వతి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, బొబ్బిలి మండల పార్టీ అధ్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎమ్మెల్యే తనయుడు వైసీపీ యువ నాయకులు శంబంగి శ్రీకాంత్, వైస్ ఎంపీపీ బెల్లాన ప్రసాద్,జేసిఎస్ మండల కన్వీనర్ చింతల సింహాచలం, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు మండలంలో గల సర్పంచులు ఎంపీటీసీలు, మండల స్థాయి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న బ్యాగును బాధితులకు అప్పగించిన పోలీసులు



**విజయనగరం క్రైం జనవరి 21 ప్రభాతవార్త :** ఆటోలో పోగొట్టుకున్న బ్యాగును వన్ టౌన్ పోలీసులు ఛేదించి బాధితులకు అప్పగించారు. గరివిడికి చెందిన కోరాడ అచ్చుంనాయుడు శనివారం ఆటోలో ప్రయాణిస్తూ, బ్యాగును పోగొట్టుకున్నట్లుగా ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌కు సమా చారం అందించగా, సిఐ బి.వెంకట్రావు వెంటనే స్పందించి, సిబ్బందిని పంపించి, ఆటోను ట్రేస్ చేసి, పోగొట్టుకున్న బ్యాగును బాధితులకి అందజేశారు. స్పందించిన పోలీసుల తీరుపట్ల, బ్యాగును అప్పగించడం పట్ల బాధితుడు కోరాడ అచ్చం నాయుడు సంతోషాన్ని వ్యక్తం చేసి, 1వ పట్టణ సిఐకి కృతజ్ఞతలు తెలిపారు. బ్యాగులో కొత్త బట్టలు, వాచీ ఉన్నాయి.

# ట్రాక్టర్ల ర్యాలీను జయప్రదం చేయండి

**– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపు**



**పాలకొండ, జనవరి 21 ప్రభాతవార్త :** ఈనెల 26వ తేదీ రిపబ్లిక్ రోజున పార్వతీపురం జిల్లాలో జరిగే రైతుల ట్రాక్టర్ల ర్యాలీను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. శనివారం సబంధిత పోస్టర్లను ఆవిష్కరిస్తు ప్రతినిధి వర్గం మాట్లాడింది. దేశ ప్రధాని రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను తీసుకురాగా దానిని వ్యతిరేకిస్తు జాతీయ స్థాయిలో 18 నెలలకాలం డిల్లీ నడిబొడ్డున లక్షలాది మంది రైతులు నిరసన తెలిపారని, వారిలో ఎంతో మందిని పొట్టన పెట్టుకున్నా మొక్కవోని ఆత్మవిశ్వాసంతో గెలుపుసాధించడం గుర్తించాలన్నారు. దేశ ప్రదాని అప్పట్లో రైతులకు క్షమాపన చెప్పి రైతు పండించిన పంటకు చట్టబద్దత కల్పిస్తామని, కేసులు ఎత్తివేస్తామని, చనిపోయిన రైతు కుటుంబాలను ఆదుకుంటామని చెప్పిన వాగ్దానాలు నేటికీ నెరవేరకపోవడం శోచనీయమన్నారు. దేశవ్యాప్తంగా రైతన్న మరో మహోత్సవానికి సిద్దమవుతున్న నేపథ్యంలో జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం పార్వతీపురంలో పెద్దఎత్తున ట్రాక్టర్ల ర్యాలీ చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కిమిడి రామ్మూర్తినాయుడు, గ్రామ సర్పంచ్ ప్రతినిధి రాయి రామక్రిష్ణ, మాజీ సర్పంచ్ బలగ దుర్గారావు, వండాన కూర్మారావు, పారినాయుడు, త్రిపురాంతక రావు తదితరులున్నారు.


# రైతుల వద్ద మిగిలిన ధాన్యాన్ని కొనుగోలుకు యాప్

**చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలి – జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు**




**విజయనగరం (ప్రభాత వార్త) :** జిల్లాలో రైతుల వద్ద మిగిలిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, అందుకోసం ప్రభుత్వం ఒక యాప్‌ను రూపొందించినట్లు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడానికి పారదర్శకంగా ప్రక్రియ జరగడానికి కొత్త నిబంధనలను రూపొందించడం జరిగిందన్నారు. మధ్యవర్తులను నమ్మి తక్కువ ధరకు అమ్మవద్దని, రెండ రోజుల్లో ధాన్యపు రాశులను ఫోటో తీసి యాప్‌లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. త్వరలో కొనుగోళ్ళు జరుగుతాయని రైతులు సహకరించాలని కోరారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చైర్మన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరణలో జిల్లాలో ఇప్పటికే లక్ష్యాలను మించి కొనుగోలు చేశామన్నారు. రవాణా, హమాలి ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించి రైతుల ఖాతల్లోనే జమ చేయడం జరిగిందన్నారు.

# ఫారూఖ్‌ఖాన్ కండీషన్ !



బాలీవుడ్ బాద్‌షా షారూఖ్‌ఖాన్ పఠాన్ చిత్రం జనవరి 25న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ సిద్ధమైంది.. దీపికా పదుకొనె, జాన్ అబ్రహం కూడ ఈ చిత్రంలో నటించారు.. ప్రస్తుతం పఠాన్ ప్రమోషనల్ కార్యక్రమాలతో చిత్రయూనిట్ బిజీగా.. ఈ క్రమంలో షారూఖ్‌ఖాన్ తన సోషల్‌మీడియా మాధ్యమంలోఎఎస్‌ఐ ఎస్‌ఆర్కే సెషనల్స్ లో పాల్గొన్నారు. ఇందులో తన ఫ్యాన్, నెటిజన్స్ ను ఆయన ప్రశ్నలు చేయమన్నారు.. అందులో ఆయన కొన్నిఫన్నీ ప్రశ్నలకు, సమాధానాలు ఇచ్చారు. లాంటి ప్రశ్నల్లో ఓ ప్రశ్న దానికి షారూఖ్‌ఖాన్ ఇచ్చిన సమాచారం అందరి దృష్టిని ఆకర్షించింది.. ఓ అభిమాని షారూఖ్‌తో హాయ్ సర్ మూవీ రిలీజ్ అయినపుడు మీరు తెలుగు రాష్ట్రాల్లో మూవీ థయేటర్స్ కి వస్తారా అని ప్రశ్నించారు.. దానికి షారూఖ్ సమాధానం చెబుతూ తప్పకుండా.. అయితే నన్ను రామ్ చరణ్ తీసుకెళితేనే వస్తాను అని అన్నారు. షారూఖ్ ఇచ్చిన సమా ధానం.. అందులో మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ గురించి ఆయన ప్రస్తావించటం అందరినీ ఆకట్టు కుంది.. ఇద్దరు సూపర్‌స్టార్స్ షారూఖ్ ఖాన్ , రామ్ చరణ్ వారి అభిమానులను సర్‌ప్రైజ్ చేయటం ఇదేమీ కొత్త కాదు.. జనవరి 10న పఠాన్ తెలుగు వెర్షన్ ట్రైలర్‌ను రామ్‌చరణ్ తన సోషల్‌మీడియా మాధ్యమం ద్వారా విడుదల చేసియూనిట్‌కు అభినందనలు తెలిపారు. అపుడు షారూఖ్ స్పందించిన సోషల్‌మీడియాలో సెన్సేషన్ అయ్యింది.. అలాగే ఇపుడు కూడ ఆయన రామ్‌చరణ్ గురించి ప్రస్తావించటం ఇంటర్నెట్‌లో వైరల్‌అవుతుంది..

# చేయబోయే పాత్రే డ్రీమ్ రోల్‌గా భావిస్తా



టాలెంటెడ్ యాక్టర్ సుహాస్ హెల్సమ్‌ఫ్యామిలీ ఎంటర్ టైనర్ రైటర్ పద్మభూషణ్.. నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించారు. ఈచిత్రంలోటీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్, లహరిఫిల్మ్స్ బ్యానర్లపై అనురాగ్‌రెడ్డి, శరత్ చంద్ర, చంద్రు మనోహర్ నిర్మించిన ఈచిత్రాన్ని జి.మనోహర్ సమర్పిస్తున్నారు.. రైటర్ పద్మభూషణ్ ఫిబ్రవరి 3న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ఈచిత్రంలోకీలకపాత్ర పోషించిన ప్రముఖ నటుడు ఆశిస్ విద్యార్థి మీడియాతో మాట్లాడారు.

**ఈచిత్రంలో మీ పాత్ర గురించి చెప్పండి?**

రైటర్ పద్మభూషణ్ ఒక మధ్యతరగతి తండ్రిగా కన్సిఆ్త.. ప్రతి తండ్రిలానే తన కొడుకు ఏదో సాధిస్తాడనే ఆశపడే తండ్రి పాత్ర ..తనకి ఒక ఫిక్స్ లైఫ్ స్టయిల్ ఉంటుంది.. ప్రతి రూపాయిని లెక్కపెట్టుకునే తండ్రి.. అయితే తనజీవితంలో ఏదో డిఫరెంట్‌గా జరుగుతుంది.. చివరల్లో ఒక అద్భుతమైన ట్విస్ట్ ఉంటుంది.. సినిమా చూసినవారు రివ్యూ ఇవ్వండి.. కానీ దయుంచి ఆ ట్విస్ట్‌ను మాత్రం రివీల్ చేయవద్దు.. చాలా మంచి హ్యూమర్ , ఎమోషన్ ఉంటుంది.చాలా నిజాయితీగా తీసిన చిత్రమిది..

**మీ కెరీర్‌లో చాలాపెద్ద స్టార్స్‌తో సినిమాలు చేశారు కదా.. ఇపుడు కొత్తవాళ్లతో చేయటం ఎలా అన్పించింది?**

నేనుఎపుడూ పెద్ద సినిమా, చిన్న సినిమా అనిచూడను.. .వచ్చిన పాత్రను నచ్చిన పాత్రనిచేసుకుంటూ వెళ్లటమే నాకు తెలుసు... నా వరకూ తోటి నటులతో యాక్ట్‌చేస్తున్నపుడు నా పాత్రని ఎంత వరకూ న్యాయం చేస్తున్నాననే దానిపైనే దృష్టి ఉంటుంది తప్పితే చిన్నా పెద్ద ఆలోచన ఉండదు.

**సుహాస్‌లో మీరుపరిశీలించిన విషయాలు?**

సుహాస్ చాలా సింఉల్ చాలా సహజంగా ఉంటాడు.. తనకి మంచి భవిష్యత్ ఉంటుంది.. నాని , సుహాస్‌లో చాలా సిమిలారిటీస్ కన్పించాయి.

**ఈ బ్యానర్‌లో పనిచేయటం ఎలా అన్పించింది?**

అనురాగ్, శరత్ చాలా క్లియర్ విజన్ ఉన్న నిర్మాతలు.సినిమా అంటే వాళ్లకి ప్యాషన్.. మోడరన్ మైండ్‌సెట్‌లో ఉంటారు.. వాళ్లతో పనిచేయటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.. నా సోషల్ మీడియా ప్రయాణం మొదలుపెట్టినపుడు కూడ నాకుచాలా విలువైన సలహాలు సూచనలు ఇచ్చారు..

**మీకు డ్రీమ్ రోల్స్‌ఉన్నాయా?**

డ్రీం రోల్ అంటూ ప్రత్యేకంగా ఏమీ ఉండదు.. తర్వాత చేయబోయే పాత్రే డ్రీమ్ రోల్‌గా భావిస్తాను.. సినిమా అనేది దర్శకుడు.. రచయితకి సంబంధించినది.. నిర్మాత ఆ కలని నిజం చేస్తాడు.. దీనికి నటులు తోడవుతారు.. మంచి పాత్ర రావాలంటే అది దర్శకుడు. రచయితపైనే ఆధారపడి ఉంటుంది. నా వరకూ అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది.. మొదట్లో చాలా వరకు విలన్‌రోల్స్ చేశాను. .ఇపుడు నేను కోరుకునే పాత్రలు, సెంట్రల్ రోల్స్ చేయాలని ఉంది.. దర్శక రచయితలకు ఓ మంచి పాత్రను అడగటానికి నాకు మొహమాటం ఉండదు.. అయితే వాళ్లు మంచిపాత్రని ఇవ్వాలన్నా అది మనం చేయగలమని నమ్మకం కల్పించటం కూడ మన బాధ్యతే.

**మీరు సీరియస్ రోల్స్ చేశారు. ఈసినిమాలో రోహిణిగారు కాంబినేషన్‌లోకామెడీ సీన్స్ చేయటం ఎలా అన్పించింది?**

నాకు కామెడీ అంటే చాలా ఇష్టం. ఈసినిమాను చాలా ఎంజాయ్ చేస్తూ చేశాను.. ఇందులో పాత్రలన్నీ చాలా అందంగా ఉంటాయి.. అందుకే ప్రేక్షకులకు చూపించాలని చాలా ఎక్సయిటెడ్‌గాఉంది.

# ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'బుట్టబొమ్మ'

## కొత్త రిలీజ్ డేట్ ప్రకటన

కాస్త ఆలస్యంగా వచ్చినా ఆ ఆలస్యాన్ని మరిపించేలా వినోదాన్ని అందిస్తామని అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పించేలా బుట్టబొమ్మ సినిమా ఉంటుంది చిత్ర నిర్మాతలు నమ్మకంగా చెబుతున్నారు.అయితే జనవరి 26న విడుదల కావాఅల్సిన ఈసినిమా కాస్త ఆలస్యంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రాన్ని ఫిబ్రవరి 4న విడుదల చేస్తున్నట్టు తాజాగా మేకర్స్ తెలిపారు. ఈ మేరకు యూనిట్ అధికారికంగా



ప్రచారచిత్రాన్ని కూడ విడుదలచేసింది.. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫీల్‌గుడ్ రూరల్ డ్రామా బుట్టబొమ్మ. ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ భాగస్వామ్యంతో రూపొందుతున్న ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు.. అనిఖా సురేంద్రన్, సూర్య వశిష్ట, అర్జున్ దాస్, ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈచిత్రంతో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచారచిత్రాలకు ప్రేక్షకుల నుంచి వివేశ స్పందన లభించింది.. ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఇప్పటికే నటుడు అర్జున్‌దాస్ ఈచిత్రం తెలుగు ప్రేక్షకులకు ఓకొత్త అనుభూతిని ఇస్తుందని చెప్పారు.. నాయిక అనిఖాసురేంద్రన్ సైతం ఈ సినిమా కలర్‌ఫుల్‌గా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుందని అన్నారు. ఎన్నో విజయవంతమైన చిత్రాల ను అందించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ గత ఏడాద ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి డీజే టిల్లు చిత్రాన్ని నిర్మించింది.. 2022 ఫిబ్రవరిలో విడుదలైన ఈచిత్రం చిన్న సినిమాగా వచ్చి సంచలన విజయాన్ని అందుకుంది. ఈఏడాది ఫిబ్రవరిలో వస్తున్న బట్టుబొమ్మ కూడ ఆ విజయాన్నిపునరావృతం చేస్తుందని చిత్ర నిర్మాతలు నమ్మకంగా ఉన్నారు.

# సంగీత దర్శకుడు రఘు కుంచె ఎమోషనల్ పోస్ట్

ప్రముఖ సంగీత దర్శకుడు, నటుడు రఘు కుంచెకు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది.. ఆయన తండ్రి మరణంతోపెట్టిన ఎమోషనల్ పోస్ట్



వైరల్ అయ్యింది.. ' నాన్నకాలంచేయటానికి కొన్ని గంటల ముందునేను తెచ్చిన కొత్తబట్టలు వేసుకుని ఫ్యామిలీతో ఉల్లాసంగా గడిపి ,దూరంగా ఉన్నవాళ్లతో వీడియో కాల్‌లో పలకరించారు. మరునాడు పొద్దున్నే లేచి స్నానం చేసి పూజ చేసుకుని బ్రేక్ ఫాస్ట్ చేసి తన కిష్టమైన కుర్చీలోకూర్చొని భగవద్గీత చదువుతూ అలాగే శాశ్వత నిద్రలోకి జారిపోయారు..' అని పేర్కొన్నారు. ఈమేరకు తన తండ్రితో కలిసి ఉన్న ఫొటోను ఆయన పోస్ట్‌చేశారు..

పలువురు ప్రముఖులు, ఆయన ఫాలోవర్స్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

నైట్రో స్టార్ సుధీర్‌బాబు హీరోగా భవ్య క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత వి.ఆనందప్రసాద్ నిర్మించిన సినిమా హంట్ మహేష్ దర్శకత్వం వహించారు. ఇందులో తమిళ హీరో భరత్ ప్రధానపాత్రలో నటించారు. బాయ్స్, ప్రేమిస్తే, యువసేన సినిమాతో తెలుగు ప్రేక్షకులకుకూడ చేరువైన ఆయన.తొలిసారి స్ట్రెయిన్ తెలుగుసినిమా చేశారు. ఇందులో ఆయనది పోలీసురోల్.. రిపబ్లిక్ డే కానుకగా జనవరి 26న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా భరత్ మీడియాతో ముచ్చటించారు.. ఆ ఇంటర్వ్యూ విశేషాలు..



# ఎమోషన్ ఫ్రెండ్‌షిప్ అన్నీ ఉంటాయి..

**బాయ్స్, ప్రేమిస్తే,యువసేన చిత్రాలతో తెలుగులోనూ ఫేమస్ అయ్యారు.. మీరు? మరి తెలుగు చిత్రాల్లో నటించటానికి ఎందుకింత గ్యాప్ తీసుకున్నారు.?**

నా మెయిన్ స్ట్రీమ్ తమిళ్ సో.. అక్కడ సినిమాల మీదే ఎక్కువ కాన్‌సెంట్రేట్ చేశా... వరుసగా అవకాశాలు వచ్చాయి.. తమిళ సినిమాలతో బిజీగా ఉన్నా. దర్శకుడు మహేష్‌వచ్చి ఈ స్క్రిప్ట చెప్పటంతో కథ నచ్చి దాదాపు పనె న్నండేళ్ల తర్వాత తెలుగులో మూవీచేశా పైగా. సుధీర్‌బాబు నాకు మంచి ఫ్రెండ్ సిసిఎల్‌లోఇద్దరం కలిసి క్రికెట్ మ్యాచులు కూడ ఆడాం.. శ్రీకాంత్‌గారు కూడ సిసిఎల్ వల్ల కాస్త కాస్త క్లోజ్ సో.. అన్నీ కుదిరి ఈసినిమా ఒకేచేశా..

**హంట్ మూవీ కథ ఎలా ఉండబోతోంది? మీ పాత్ర ఏంటి?**

కథ మా ముగ్గురి చుట్టూ తిరుగుతుంది.. ఇందులో ఆర్యన్‌దేవ అనే ఐపిఎస్ ఆఫీసర్‌గానటించాను.. నేను తమిళంలోపోలీసుగా నటించిన కాళిదాసు మూవీ...నచ్చి డైరెక్టర్ మహేష్ ఈ రోల్ ఇచ్చాడు.. హంట్ యాక్షన్, క్రైమ్, థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో పాటు ఎమోషన్, ఫ్రెండ్ షిప్ అన్నీఉంటాయి. ఈసినిమా తెలుగులోనూ నా మార్కెట్‌కి హెల్ప్ అవుతుందున్న నమ్మకం ఉంది..

**ఇండస్ట్రీకి వచ్చి 20 ఏళ్లు అవుతుంది.. నటుడిగా కాకుండా హీరోగా కెరీర్ పరంగా సంతోషంగా ఉన్నారా?**

కోలీవుడ్ పరంగా సంతృప్తిగానే ఉన్నా.. ఇండస్ట్రీలో మన ప్లేస్ ఎపుడు ఎలా ఉంటుందో ఎవరూ చెప్పలేరు సో..నటుడిగా ప్లాపులు,హిట్లతో కంటిన్యూగా ట్రావెల్‌చేస్తున్నా.. అయితే ప్రతి మూవీప్రాసెస్‌ను ఎంజాయ్‌చేస్తూ వస్తున్నా... ఒక నటుడిగా ప్లాపులు,, హిట్లతో కంటిన్యూగా ట్రావెల్ చేస్తున్నా.. అయితే ప్రతి మూవీ ప్రాసెస్‌నుఎంజాయ్ చేస్తూ వస్తున్నా.. ఒక నటుడిగా అదే నాకు ఇంపార్టెంట్

**తమిళ, తెలుగు, మలయాళం..ఇలా మూడు భాషల్లోనూ నటిస్తున్నారు.. వీటిల్లో మిగతా ఇండస్ట్రీలకీ టాలీవుడ్‌కి ఎంలాంటి తేడాలు ఫీలయ్యారు?**

స్టార్ట్,కెమెరా, యాక్షన్, ఏ భాష అయినా ఏ ఇండస్ట్రీ అయినా అంతే , తేడాలంటూ ఏమీ పెద్దగా ఉండవు. కానీ, గత అయిదారేళ్లుగా తెలుగు సినిమాల స్కోప్.. మార్కెట్ జరిగింది. సరికొత్త కంటెంట్‌తో లార్జన్ దేన్ లైఫ్ కథలు వస్తున్నాయి.. ఇక్కడ సినిమాలు మిగతా సౌత్ భాషల్లో అక్కడి సినిమాలు ఇక్కడా రీమేక్‌అవుతున్నాయి.. సో. ఒక ఇండస్ట్రీలో విజయవంతమైన చిత్రాలను మరో ఇండస్ట్రీ రీమేక్ చేస్తున్నది.

**మీ గతచిత్రాలతో పోలిస్తే..ఈసినిమా కోసం లుక్ బాగా చేంజ్ చేసినట్టున్నారు?**

తమిళ్ మూవీ కాళిదాసులో నాలుక్ చూసి డైరెక్టర్ మహేష్ ఈ మూవీలోనూ అలాగే ఉండాలనుకున్నారు.. ఆ సినిమా హిట్ కాబట్టి సెంటిమెంట్ కూడ వర్కవుటవుతుందని అదే లుక్‌తోనటించా.

**ఈసినిమా కోసం ఎక్కడెక్కడ షూట్ చేశారు? ఎలాంటి లొకేషన్స్‌లో చిత్రీకరించారు?**

కథ ప్రధానంగా హైదరాబాద్‌లోనే నడుస్తుంది.. కొన్నియాక్షన్ పార్ట్స్ హైదరాబాద్ సహా ఫారిన్‌లో కూడ షూట్‌చేశాం... కథకు నూటయ్యేలా స్క్రిన్‌ప్లేకు కనెక్టయ్యేలా యాక్షన్ సీన్స్ బాగా డిజైన్ చేశారు.

**భవ్య క్రియేషన్స్‌నిర్మాత ఆనంద ప్రసాద్ గురించి..?**

ఖర్చుకు వెనుకాడకుండా భవ్య క్రియేషన్స్ చాలా లావిష్.. రిచ్‌గా ఫీల్మ్ తీశారు. యాక్షన్ ఎపిసోడ్స్ కోసం ఫారిన్ యాక్షన్ కొరియోగ్రాఫర్స్ ను తీసుకువచ్చారు.ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలని ఆలోచించే నిర్మాత ఆయన.



# అందాల విందు

అతిలోక సుందరి దివంగత శ్రీదేవి కూతురుజాన్వీ కపూర్.. కుర్రకారు గుండుల్లో కలలరాణిగా నిలిచింది.. తక్కువ సమయంలో బాలీవుడ్ హాట్‌స్టార్‌గా క్రేజ్ సొంతం చేసుకుంది..ఒకవిధంగా చెప్పాలంటే ఫొటోషూట్లతోనే ఆమెకు ఎనలేని క్రేజ్ సొంతమైంది.. తాజాగాఈభామ మరోసారి ఫ్యాన్స్ కు అందాల విందు వడ్డించింది..వైట్ శారీలో క్లీవేజ్‌షోతో ఆమె ఫొటోలు వైరల్‌అవుతున్నాయి.. అన్నట్టు ఈ సొగసరి త్వరలో తెలుగు మూవీ చేయనుందని టాక్. వచ్చేఏడాదిలో కచ్చితంగా టాలీవుడ్‌ఎంట్రీ ఉంటుందని భావిస్తున్నారు.

# 'కాంతారా పార్ట్2' లేటెస్ట్ అప్‌డేట్



కన్నడస్టార్ నటుడు రిషబ్ శెట్టి హీరోగా సప్తమి గౌడ హీరోయిన్ రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలోనే తెరకెక్కించిన రీసెంట్ భారీ హిట్ చిత్రం కాంతారా కన్నడ నుంచి నుంచి డబ్ అయ్యి తెలుగు సహా హిందీలో కూడ రిలీజ్ అయి ఓ డివోషనల్ బ్లాక్‌బస్టర్ గా నిలిచిన ఈచిత్రం గత ఏడాది వచిచన పలు బిగ్గెస్ట్ హిట్స్‌లో ఒకటిగా నిలిచింది. ఇక ఈచిత్రం సక్సెస్‌తో అయితే మేకర్స్ తర్వాత పార్ట్2 కూడ అనౌన్స్‌చేశారు.. మరి ఇపుడు ఈచిత్రంపై కొన్ని ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ అయితే బయటకి వచ్చాయి.. ఈ చిత్రంపై పార్ట్2 ఉంటుంది. కానీ అది కొనసాగింపు సినిమాగా ఉండదట.. ఇది కాంతారాకి ప్రీక్వెనల్‌గా ఉంటుందని తెలుస్తోంది.. అలాగే ఈచిత్రాన్ని కూడ రిషబ్‌నే దర్శకత్వం వహించగా, ఈసినిమాలో కూడ నటించనున్నాడట.. ఇక ఈచిత్రాన్ని పాన్‌ఇండియా స్థాయిలో ఒకేసారి వచ్చే ఏడాది సమ్మర్‌లో అయితే తీసుకొచ్చే ఉందని సమాచారం..

# సీనియర్ భామ కూతురు త్వరలో ఎంట్రీ

బాలీవుడ్ సీనియర్ స్టార్‌భామ రవీనాటాండన్...ఇపుడు కూడమంచి ఫాలోయింగ్‌ను కలిగిఉంది.. ఆమె పెద్దకూతురు రాషా టాండన్ అతి త్వరలోనే ఇండస్ట్రీలో అడుగు పెట్టబోతున్నట్టు సమాచార.. హీరోయిన్‌గా పరిచయంఅవ్వటానికి రెండేళ్లుగా అందుకు కావాల్సిన కసరత్తులుచేస్తోందని తెలిసింది.. రాషా టాండన్ ఇప్పటికే కొన్ని కథలు విందని, ఆమె హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతున్న సినిమా కన్ఫర్మ్



అయ్యిందని టాక్ విన్పిస్తోంది.. తాజా సమాచారం ప్రకారం.. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ , సారా ఆలీఖాన్ జోడీగా నటించిన కేదార్నాథ్ సినిమా దర్శకుడు అభిషేక్ కపూర్ దర్శకత్వంలో రాషా టాండన్ హీరోయిన్‌గా పరిచయంకానుందని , ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభం అయినట్టు తెలిసింది.. మరో టాక్ ఏంటంటే ఈమె నటించనున్న మూవీలో స్టార్ హీరో అజయ్ దేవగన్ కీలకపాత్రలో కన్పించనున్నారని తెలిసిది.. ఇదే మూవీతో అమన్ దేవగన్‌నుకూడ పరిచయం చేయాలనేభావనలో ఉన్నట్టు సమాచారం.. ఏదెలా ఉనాన ఈ ఏడాది సమ్మర్ కు ఈ మూవీపై క్లారిటీ రానుందని టాక్.

# మణిశర్మచే ' ఓ సాథియా' టైటిల్ సాంగ్

ప్రస్తుతం ఉన్న సినిమాలకు సంగీతం ఎంతగా ప్లస్ అవుతుందో తెలిసిందే.. పాటలు బాగుంటే, సంగీతానికి మంచి ఆదరణ లభిస్తే సినిమాలు హిట్‌అవుతాయని అంతా నమ్ముతుంటారు.. అలాంటి ఓ సినిమానే ఇపుడు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.. మహిళా దర్శక, నిర్మాతలు కలిసి వస్తున్న



చిత్రం ఓసాథియా.. తన్విక జశ్విక క్రియేషన్స్ బ్యానర్‌పై చందన కట్టా ఓ సాథియా అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దివ్యా భావన దర్శకత్వం వహిస్తున్నారు. ఓ సాథియా సినిమాలో ఆర్యన్ గౌరి, మిష్టి చక్రవర్తి హీరో,హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఆర్యన్ గౌర, అంతకు ముందు జీ జాంబీ అనే చిత్రం చేశారు.. ఇపుడు ఆయనహీరోగా రెండో సినిమాగా ఓ సాథియా రాబోతోంది.. రాజ్యసభ సభ్యుడు , లెజండరీ రైటర్ విజయేంద్రప్రసాద్ చేతులమీదుగా ఈసినిమా నుంచి విడుదలచేసిన ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఇపుడు ఓసాథియా సినిమా నుంచి ఓ సాథియా అంటూ సాగేపాటకు సంబంధించిన లిరికల్ వీడియోను విడుదల చేశారు. మెలొడీ బ్రహ్మ మణిశర్మచేతులమీదుగా రిలీజ్ చేసి ఈ పాట అందరినీ మెప్పించేలా ఉంది.. భాస్కరభట్ల సాహిత్యం, విన్ను అందించిన బాణీ, జావెద్ ఆలీ గాత్రం పాటను వినసొంపుగా మలిచాయి.. ఇక ఈ లిరికల్ వీడియోలోని విజువల్స్‌ఐ చూస్తేసినిమాను ఎంత రిచ్‌గా తీశారోఅర్థమవుతుంది.. ప్యూర్ లవ్‌స్టోరీగా రాబోతున్న ఈసినిమా మీద ప్రస్తుతం మంచి బజ్ క్రియేట్ అయ్యింది.. త్వరలోనేసినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

## మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ

సోంపేట, జనవరి 21 ప్రభాతవార్త



సోంపేట పట్టణంలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా గుండె వైద్య శిబిరాను ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసు మాట్లాడుతూ ఈ మెగా గుండె వైద్య శిబిరం ద్వారా పేదలకు, గ్రామాలలో ఉండే వారికి దూర ప్రాంతాలకు వెళ్లకుండా మీ దగ్గరకే వచ్చి గుండెకు సంబంధించిన పరీక్షలు చేసి వాటికి తగ్గట్టుగా మందులు రాసి ఇస్తారని, ఎక్కువగా ఏమైనా ఇబ్బందికరంగా ఉన్నట్టయితే ఆపరేషన్ అవసరం అనుకుంటే వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేయించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు గుండె వైద్య నిపుణులు డాక్టర్ జి.పాల్ కిరణ్, అను న్యూరో అండ్ కార్డియాక్ సైన్సెస్ వారి బృందం మరియు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మల్లా యుగంధర్, బెల్లాల శ్రీకాంత్, కొర్ల రవి, మల్లా వెంకటరమణ, టంకాల వెంకటరమణ, వడ్డి శివశంకర్, దుద్ది శ్రీను, రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై భారాలు మోపే ప్రతిపాదనలు మానుకోవాలి : సిర్ల ప్రసాద్

కొత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త



విద్యుత్ నియంత్రణ మండలి ప్రజలు, వినియోగదారులపై భారాలు మోపే ప్రతిపాదనలు తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం కొత్తూరు విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద పలువురు వినియోగదారులతో కలిసి సంబంధిత అధికారులను కలిసి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన ప్రమాదకర విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలపై భారాలు మోపడానికి తీసుకువచ్చిన ప్రతిపాదనలు రద్దు చేయాలని లేని పక్షంలో ప్రజలు వినియోగదారులతో కలిసి రోడ్డెక్కి ధర్నాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. నివాసాలకు, వ్యాపారసంస్థలకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ప్రతిపాదనలు ఉపసంహరించాలని, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించరాదని, ట్రూఅప్ ఛార్జీల విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ తదితరులకు ఇస్తున్న విద్యుత్ రాయితీలు సంపూర్ణంగా కొనసాగించాలని సూచించారు. ప్రతినెల విద్యుత్ ఛార్జీలు సవరించాలనే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలను వ్యతిరేకించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పలువురు వినియోగదారులతో కలిసి విద్యుత్ అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్టు సిర్ల ప్రసాద్ విలేకర్లకు తెలియజేశారు. కార్యక్రమంలో రామారావు, రాజు, లక్ష్మణ్, సంజీవ్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వాడకంతో బాల్యాన్ని బలి చేసుకోవద్దు : సెబ్ ఎస్సై ప్రభాకర్

కొత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త



మాదక ద్రవ్యాల వాడకంతో విద్యార్థులు తమ బాల్యాన్ని బలి చేసుకోవద్దని కొత్తూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) ఎస్సై ప్రభాకరరావు అన్నారు. శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఎస్ఈబీ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిరోధక చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సెబ్ ఎస్సై ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు మత్తు, మాదక ద్రవ్యాలకు లోనై తమ నిండు జీవితాలను చేజేతులా నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను ఉన్నత చదువులలో అత్యున్నత స్థానంలో చూడాలని తల్లిదండ్రుల కలలను విద్యార్థులు బాల్యంలోనే వమ్ము చేస్తున్నట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. చాలా మంది విద్యార్థులు సరదా కోసం మాదక ద్రవ్యాల బారిన పడిన ఘటనలను ఈ సందర్భంగా ఎస్సై ప్రభాకర్ ఉదహరించారు. విద్యార్థులే కాకుండా సమాజంలో ఉన్న అన్ని వర్గాలవారు ఎక్కువశాతం మత్తు పదార్థాలకు బానిసలై తమ కుటుంబాలను రోడ్లపైకి వదిలేసిన సంఘటనలు ఎన్నో తన కళ్లతో చూశానని ఆయన వివరించారు. కుటుంబ యజమాని చెడు వ్యసనాలకు మత్తు మాదక ద్రవ్యాలకు లోనైతే పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకమయ్యే పరిస్థితులు నెలకొంటాయని తెలిపారు. ఇప్పటికైనా మాదక ద్రవ్యాల వాడకం మానుకోకపోతే జీవితాలు దుర్భరమవుతాయని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులు మాదక ద్రవ్యాల వాడకం, మత్తు పదార్థాల కేసుల్లో ఇరుక్కుని జీవితాలు నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపునిచ్చారు. మీ ఇంట్లో కుటుంబ సభ్యులు చదువుకోలేక మత్తు పదార్థాల వాడకంపై అవగాహన లేక దురలవాట్లకు గురౌతున్న నేపథ్యంలో విద్యార్థులు మీ ఇంటి నుండే మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి గట్టి పునాదులు వేయాలని ఈ సందర్భంగా విద్యార్థులను కోరారు.

## బొడ్డపాడు పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం

పలాస, జనవరి 21 ప్రభాతవార్త



పలాస మండలం బొడ్డపాడు పంచాయతీలో శనివారం జరిగిన గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధకశాఖ పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పంచాయతీలో ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి సాంకేతిక కారణాల వల్ల ఏదైనా సంక్షేమ పథకాలు రాని వారిని గుర్తించి తక్షణమే అధికారుల సమక్షంలో పరిష్కారం కల్పించారు. బొడ్డపాడు పంచాయతీ అభివృద్ధికి నిరంతరం పాటు పడతామని, రాబోయే ఎన్నికల్లో మమ్మల్ని పెద్ద ఎత్తున ఆశీర్వదించాలని, జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఈ సందర్భంగా ప్రతి అక్కకి, ప్రతి చెల్లెమ్మకి, ప్రతి సోదరునికి, ప్రతి అవ్వకి, తాతకి కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి అప్పలరాజుతో పాటు బొడ్డపాడు పంచాయతీ సర్పంచ్ తామాడ మధన్, మండల పార్టీ అధ్యక్షుడు పైల వెంకటరావు (చిట్టి), ఎంపీపీ ఉంగ ప్రవీణ, జెడ్పీటీసీ ప్రతినిధి మద్ది ధనరాజ్, ఎంపీటీసీ మద్దిల పాపారావు, వైస్ సర్పంచ్ వంకల మురళి, యువజన నాయకులు మామిడి నరసింహమూర్తి, మందస మండలం ఎంపీడీ డొక్కర దానయ్య, జగన సీతారాం, వంకల షణ్ముఖరావు, వంకల ఆదినారాయణ, బుడత ధనరాజ్, మద్దిల అప్పలస్వామి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, మహిళలు, కార్యకర్తలు మరియు వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత నీటి ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన

సంతబొమ్మాళి, జనవరి 21 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో సురక్షిత మంచినీటి ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాకుళం జలజీవన్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్.మురళీకృష్ణ ఆధ్వర్యంలో టీం లీడర్ డి.వాసుదేవరావు, బి.ఆదినారాయణ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉదయ్‌కుమార్‌లతో కూడిన బృందం ఈ అవగాహన కార్యక్రమంలో 9, 10 తరగతుల విద్యార్థులు 174 మందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జలజీవన్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్.మురళీకృష్ణ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ యొక్క లక్ష్యాలను వివరించారు. 2024కి ప్రతి పౌరునికి 50 లీటర్ల సురక్షిత మంచినీరును అందించాలనే లక్ష్యంతో జలజీవన్ మిషన్ సంస్థ ఏర్పడిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర నీరు మరియు పారిశుధ్య మిషన్ ఏర్పరిచి సురక్షిత మంచినీటి యొక్క ప్రాధాన్యతను మరియు నీటి వృధాను అరికట్టేందుకు ప్రజలలో చైతన్యం కలుగ చేస్తున్నామని అన్నారు. విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులలో అవగాహన ఏర్పరచుటకు ఉన్నత పాఠశాలలలో చైతన్య కార్యక్రమం చేపట్టామని తెలిపారు. అలాగే పాఠశాలలో వినియోగిస్తున్న నీటిని ఫీల్డ్ టూల్‌కిట్ ద్వారా విద్యార్థుల సమక్షంలో పరీక్షలు నిర్వహించారు. త్రాగునీరు పిహెచ్ విలువ 7.5 శాతం ఉంటే సరైన స్థాయిలో ఉందని నిర్ధారించారు. అలాగే విద్యార్థులు రోజుకు 5 లీటర్ల నీరు త్రాగాలని అటువంటప్పుడే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, లక్ష్మీకాంతం, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మి, భవాని, సూర్యకాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, రాము, మార్కండేయులు, సీఆర్‌పి గిరి, రోజా, దయాసాగర్, శివ, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాలనీ ఇళ్లు త్వరితగతిన పూర్తి చేయండి : ఎంపీడీఓ ఉమాసుందరి

సంతబొమ్మాళి, జనవరి 21 ప్రభాతవార్త




జగనన్న కాలనీ ఇళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ ఉమాసుందరి అన్నారు. మండలంలోని కూర్మనాథపురంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ ఇళ్లను ఎంపీడీఓ శనివారం పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే వడ్డితాండ్ర, నౌపడ 1, 2 సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా రికార్డులు పరిశీలించి ప్రభుత్వ పథకాలు అమలు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నౌపడ1లో వాలంటీర్లు హాజరు తక్కువ ఉండడంతో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ వాసు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, ఉమాపతి, తులసి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణలో ప్రభుత్వం వైఫల్యం : ఎమ్మెల్యే అశోక్

కంచిలి, జనవరి 21 ప్రభాతవార్త



ధాన్యం సేకరణలో వైఎస్సార్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు అన్నారు. శనివారం కంచిలి ఫ్లైఓవర్ వద్ద దిగుమతి చేయక నిలిచిపోయిన లారీలు, ట్రాక్టర్ల వద్ద రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతులకు ఇబ్బందులు పాలు చేస్తున్నారని రకరకాల కొర్రీలతో రైతులకు, మిల్లు యజమానులకు మధ్య సయోధ్య లేక కళ్లాల్లోనే రైతుల ధాన్యాలు ఉన్నాయని అన్నారు. కంచిలి మండలంలో ఇప్పటి వరకు 84వేల క్వింటాళ్లు మాత్రమే సేకరించారని ఇంకా లక్షా 50వేలు వరకు రైతుల వద్ద పొలాల్లో ధాన్యం నిల్వలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనులకు రైతులు ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. ప్రతిఏటా పండగొచ్చేసరికి రైతులు ధాన్యం అమ్మకాలు చేసి పండగ సంతోషంగా జరుపుకునేవారని ఈ సంవత్సరం మాత్రం రైతులకు పండగ లేక డబ్బులు లేకపోవడం వల్ల పండగకు దూరమయ్యారని చెప్పారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని కాని ముఖ్యమంత్రి చేష్టలతో రైతులు అప్పులపాలై భూములు అమ్ముకునే పరిస్థితికి వచ్చారని అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పి రైతులకు దగా చేసే ప్రభుత్వంగా ఉందని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని రైతులకు అన్ని విధాలుగా తోడుండి ధాన్యం మిల్లర్లకు చేరేలా చర్యలు చేపట్టాలని లేకపోతే పోరాటం చేస్తామని అన్నారు. అలాగే రాత్రి సమయంలో ఒరిస్సా ప్రాంతం నుంచి ధాన్యం రవాణా జరుగుతున్నట్లు తెలుస్తుందని దీని వల్ల ఆంధ్రా రైతులు మోసపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో బంగారు కురయ్య, మాదిన రామారావు, బుడ్డెపు కామేష్‌రెడ్డి, పిలక చినబాబు, రైతులు పాల్గొన్నారు.

## సీనియర్లకు దక్కిన గుర్తింపు

జలుమూరు, జనవరి 21 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నరసన్నపేట నియోజకవర్గానికి చెందిన జలుమూరు మండలానికి జగనన్న సచివాలయాలు, కన్వీనర్లు, గృహ సారథులు (జెసిఎస్) కన్వీనర్‌గా ధర్మాన జగన్‌కు, అదే విధంగా వైసీపీ నాయకులు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు బుక్కా లక్ష్మణరావుకు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌గా వ్యవసాయశాఖ జెడీ శ్రీధర్ నియమించినట్లు తెలిపారు. రైతుల సమస్యలపై అవగాహన కలిగి ఉన్న ఆదర్శరైతులను ఈ పదవులకు ఎంపిక చేసినట్లు తెలిపారు. నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసుకు కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ మండలి చైర్మన్ బుక్కా లక్ష్మణరావు మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తామన్నారు. జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్ మాట్లాడుతూ తమకు బాధ్యత అప్పగించిన మండలాల్లోని సచివాలయ గృహ సారధులతో కలిసి క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుంటూ పార్టీకి అనుంధానంగా పని చేస్తానని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విధంగా మండలంలో సీనియర్ నాయకులును గుర్తిస్తుందని పలువురు నాయకులు అన్నారు.

## పట్టణంలో కల్తీ పెట్రోల్ విక్రయాలు

ఆమదాలవలస, జనవరి 21 ప్రభాతవార్త

పట్టణంలో కల్తీ పెట్రోల్ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పట్టణ సమీపంలో గల పాత ఆమదాలవలస సమీపంలో ఉన్న ఓ పెట్రోల్ బంకులో నిత్యం కల్తీ పెట్రోల్ విక్రయాలు జరుగుతున్నట్లు వాహనదారులు వాపోతున్నారు. కల్తీ పెట్రోల్ విక్రయాలతో పాటు చెల్లించిన డబ్బులకు తక్కువ పెట్రోల్ కూడా రీడింగ్ నమోదు అవుతున్నట్లు పలువురు వాహనదారులు విమర్శలు చేస్తున్నారు. ఇచ్చిన డబ్బులకు తక్కువ పెట్రోల్ రావడంతో వాహనదారులు బంకు సిబ్బందికి ప్రశ్నించగా తమకేమీ తెలియదని పెట్రోల్ బంక్ యజమాని ఎలా చెబితే అలాగే పెట్రోల్ వస్తుందని సమాధానం చెబుతున్నారు. పెట్రోల్ నమోదు చేసే రీడింగుల్లో బంకుయజమానులు తమ చేతివాటం ప్రదర్శిస్తూ వాహనదారుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. మరోవైపు బంకులో ఉండవల్సిన సౌకర్యాలు ఏమీ కనిపించడం లేదు. నిబంధన ప్రకారం బంకులు కార్బన్‌డయాక్సైడ్ సిలిండర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. దీంతో పాటు ఇనుప బకెట్‌లలో ఇసుక నిల్వ ఉంచాలి. ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవిస్తే వాటి నివారించడానికి ఇసుక బకెట్లు, కార్బన్‌డయాక్సైడ్ సిలిండర్లు ఎంతగానో ఉపయోగపడతాయి. నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా బంకుల్లో పెట్రోల్ జరుగుతున్న సంబంధిత అధికారులు పరిశీలన చేసే దాఖలాలు కనిపించడం లేదు. మరోవైపు వాహనదారుడు బంకులు పెట్రోల్ వేసుకుంటే ఆ వాహనానికి గాలి చెకింగ్ చేసే మిషన్లు అందుబాటులో ఉంచాలి. గాలి చెక్‌చేసే మిషన్ కేవలం దిష్టిబొమ్మల్లా దర్శనాలు ఇస్తున్నాయి తప్పా వాటిని వాహనదారులకు ఉపయోగించడం లేదు. బంకులు వాహనాలకు తగిన పార్కింగ్ సదుపాయం, వాహనదారులకు మరుగుదొడ్లు అందుబాటులో ఉండాల్సి ఉన్నా అవేవీ ఈ బంకులో కనిపించడం లేదు. కనీస నిబంధనలు పాటించకుండా ఏళ్ల తరబడి పెట్రోల్ బంక్ నుంచి ఆయిల్ విక్రయాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంపై పలు విమర్శలకు దారి తీస్తుంది. పెట్రోల్ బంకులు సివిల్ సప్లయ్‌కు చెందిన అధికారులు నిత్యం పర్యవేక్షణ ఉండాలి. ఏమైనా లోపాలు ఉంటే వాటిని గుర్తించి ఉన్నతాధికారి డిఎస్‌ఓకు వివరాలు అందజేయాల్సి ఉంది. పెట్రోల్ బంకుల్లో దాడులు చేసే దాఖలాలుఒక్కరోజైనా కనిపించలేదు. ఇప్పటికైనా కల్తీ పెట్రోల్ విక్రయిస్తున్న బంకుపై పరిశీలన చేస్తే ఎన్నో అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు వాహనదారులు వాపోతున్నారు.

## కన్వీనర్ల వ్యవస్థపై తప్పుడు ప్రచారం తగదు

పాతపట్నం, జనవరి 21 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సౌలభ్యం కోసం గ్రామ సచివాలయ వ్యవస్థ మరియు కన్వీనర్ల వ్యవస్థ తీసుకొచ్చారని దీనిపై తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారం తగదని పాతపట్నం మండల వైసీపీ శ్రేణులు వెల్లడించారు. ఈ మేరకు స్థానిక సభ్యురాలు క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రజలకు అన్ని ప్రభుత్వ పథకాలు వర్గాలు, కులాలు, పార్టీలు అతీతంగా ప్రతి పథకం చేరువయ్యే దిశగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంటే చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు విమర్శలు చేయడం వారి దౌర్భాగ్యమని అన్నారు. వాలంటీర్ల వ్యవస్థ ఎన్నికల కోసం ఉపయోగించుకుంటారని తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదని దీనిపై మండల వైసీపీ శ్రేణులు ముక్తకంఠంతో ఖండించారు. వాలంటీర్ల వ్యవస్థ సమాజం శ్రేయస్సుకు పాటు పడుతున్నారు తప్పా వైఎస్సార్‌పార్టీకి కాదని గుర్తు చేశారు. కరోనా కష్ట కాలంలో అన్ని వర్గాల ప్రజలకు తమ ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా ప్రతి ఇంటింటికి వెళ్లి మేము ఉన్నామంటూ భరోసా ఇచ్చి ప్రజల గుండెల్లో ధైర్యాన్ని నింపారన్నారు. అటువంటి వాలంటరీ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేయడం తెలుగుదేశం నాయకులకు తగదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండల అర్జునరావు, ఎంపిపి ప్రతినిధి దొర పార్వతీశం, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఏనుగుతల సూర్యం, మాజీ ఎంపీటీసీ మజ్జి జోగారావు, సర్పంచ్ దకర చిన్నారావు, తెంబురు సర్పంచ్ బెనియా వెంకటరమణ, సర్పంచ్ ప్రతినిధులు ప్రహ్లాద పొల్లాయి, పనుకు మోహనరావు, సచివాలయ కన్వీనర్లు, మజ్జి తిరుపతిరావు, సత్య బిసోలో, బెజ్జిపల్లి శ్రీధర్, పెద్దింటి నాగేష్, పైల భోగిరాజు, కంటుభుక్త గోపితో పాటు ప్రదీప్ యువసేన సభ్యులు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం

బూర్జ, జనవరి 21 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు చేయడంలో వైఎస్సార్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ కూన రవికుమార్ అన్నారు. బూర్జ మండలంలోని గుత్తవిల్లి, నీలాదేవపురం, తుడ్డిలి, నీలంపేట, డొంకలపార్ధ గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికారుల సైతం మొద్దు నిద్ర వీడాలని ఆయన అన్నారు. చివర గింజ వరకు కొనుగోలు చేయాలని లేనిపక్షంలో రైతులతో పాటు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు సిద్ధ పడతామని హెచ్చరించారు. రైతుల ప్రమేయం లేకుండా కొనుగోలు చేస్తామన్న మాటలు నీటి మూటలుగా మిగిలాయని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో 11వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు జరగాల్సి ఉందని గుర్తు చేశారు. నేటికి నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసినట్టు గణాంకాలు చెబుతున్నాయని ఆయన అన్నారు. రైతుల ఖాతాలో పడిన డబ్బులను తిరిగి వెనక్కి తీసుకుంటున్న దళారీలు వ్యవస్థ నేటికీ కనబడటం ఆందోళనకరమని ఆయన అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ఒక బూటకమని అన్నారు. స్థానికులు సైతం పలు సమస్యలను ఆయన వద్ద ప్రస్తావించగా వాటి పరిష్కారానికి ఎంత దూరమైన వెళ్లడానికి సిద్ధమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి ఆనేపురామకృష్ణనాయుడు, కార్యకర్తలు కె.గోవిందరావు, గోపి మాస్టర్, ఎ.గణపతి, జె.కృష్ణ, చిన్నమనాయుడు, బెనర్జీ సోమినాయుడు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మౌళిక సదుపాయాల కల్పనకే అధిక ప్రాధాన్యత

కోటబొమ్మాళి, జనవరి 21 ప్రభాతవార్త



సుమారు 12వేల పైచిలుకు జనాభా ఉన్న మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలో ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచనల మేరకు మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ కాళ్ల సంజీవరావు తెలిపారు. ముఖ్యంగా తాగునీరు కోటబొమ్మాళి గ్రామంతో పాటు పంచాయతీ పరిధిలోని మంచాలపేట, బంజీరుపేట, సీతన్నపేట గ్రామాలకు మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో రోజు విడిచి రోజు తాగునీరు కుళాయిల ద్వారా అందిస్తే ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంలో ప్రతిరోజు తాగునీరు అందివ్వడం జరుగుతుందన్నారు. పంచాయతీ ఈఓ రఘుపాత్రుని యోగేశ్వరరావు సేవలు కూడా ఉన్నాయన్నారు. ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీకి చెందిన వార్డు సభ్యుల సూచనలు, సలహాల మేరకు పంచాయతీని మరింత అభివృద్ధిపర్చడానికి నావంతు కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. పంచాయతీలో సుమారు 1200 విద్యుద్దీపాలు, అన్ని వీధులకు సిమెంట్ రోడ్లు నిర్మాణం జరిపామన్నారు. జగనన్న కాలనీ 80 శాతం నిర్మాణాలు పూర్తయ్యాయని అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ వివిధ రకాలైన పింఛన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయం ద్వారా పౌరసేవలు అందుతున్నాయని అన్నారు. పారిశుధ్యం విషయంలో మరింత చురుగ్గా పని చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు, పంచాయతీ ఈఓకు అభినందించారు. పంచాయతీ పరిధిలోని పాఠశాలలన్నీ నాడునేడు కార్యక్రమం ద్వారా రూపురేఖలు మారిపోయాయని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య జగనన్న ప్రభుత్వంలో అందుతుందని అన్నారు. ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రాం ద్వారా వైద్యసేవలు ప్రజలకు మరింత చేరువయ్యాయని అన్నారు. మేము చేపట్టిన హలో గుడ్‌మార్నింగ్ కార్యక్రమం ఎంతగానో ఉపకరించిందన్నారు. నేరుగా ప్రజల ముందుకు వెళ్లి సమస్యలు అడిగి పరిష్కరించగలగుతున్నామని అన్నారు. అలాగే పంచాయతీలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా వేతనదారులకు పనులు కల్పించడం జరుగుతుందన్నారు.

## గడగడపకు సంక్షేమ పథకాలు జగనన్న ధ్యేయం

కవిటి, జనవరి 21 ప్రభాతవార్త:



గడగడపకు సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం అంటూ జెడ్పి చైర్మన్ విజయసాయిరాజుతోపాటు మాజీ ఎమ్మెల్యే పిరియా సాయి రాజు అన్నారు. ఈమేరకు శనివారంనాడు గడగడపకు కార్యక్రమములో బాగంగా కవిటిమండలం కవిటిపంచాయితీ కొత్తపాలెం మత్స్యకార గ్రామములో గడగడపకు కార్యక్రమము చేపట్టారు. ఈ సందర్భముగా జెడ్పి చైర్మన్ విజయసాయిరాజు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం, వారికి ప్రభుత్వ పరంగా రావల్సిన అన్ని పథకాలను జగనన్న కాలంలో అందించే ఘనత జగనన్నదేనంటూ ఘంటాపథంగా తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, కంచిలి ఎంపిపి పైల దేవదాస్‌రెడ్డి, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, స్వచ్ఛబారత్ డైరెక్టరు క్రిష్ణ రౌళో, మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్, ఎంపిటసిలు పూడి నీలాచలం, హేమలత ధర్మారావు, శంకర్‌ప్రదాన్, ఉపసర్పంచ్ కుమారి ధుర్యోధన, ఎఎంసి ఉపాధ్యక్షులు యలమంచి నీలయ్య, ఆర్‌బికె చైర్మన్ దువ్వు క్రిష్టారెడ్డి, వైసిపి నేతలు జల్లు యుగంధర్, రాష్ట్రరెడ్డిక సంఘం కార్యదర్శి బర్ల నాగభూషణం, బెందాళం రమణమూర్తిలతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, మత్స్యకార సంఘం ప్రతినిధులు, అధికారులు, వైసిపి కార్యకర్తలు, మహిళాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



ఇచ్ఛాపురం, జనవరి 21 ప్రభాతవార్త

మండలం ధర్మపురం గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ బ్లడ్‌బ్యాంక్ సునీల్ సహకారంతో ధర్మపురం జనసైనికులు రక్తదాన శిబిరం నిర్వహించారు. 51 మంది రక్తదానం చేశారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దురో ్యధనరెడ్డి, మత్స్యకార విభాగం కార్యదర్శి నాగుల హరిబెహరా ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## కళారంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలి

కొత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త



రోజురోజుకీ అంతరించిపోతున్న కళారంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని ప్రముఖ విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. హిరమండలం శుభలయ ఆర్‌ఆర్ కాలనీలో గల శ్రీవెంకటేశ్వర కమ్యూనిటీ హాలు నందు చీమకుర్తి నాగేశ్వరరావు కళాపీఠం ఆధ్వర్యంలో శనివారం పౌరాణిక పద్యనాటక రంగస్థల పోటీలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు కార్యక్రమానికి గౌరవ ఆహ్వానితులుగా సిరిపురం తేజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కూడా కళారంగం మీద అభిమానంతో ఇలాంటి కార్యక్రమాలు జరిపించడానికి ముందుకు వచ్చిన కళాకారులందరికీ ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పద్యాలు భారతదేశంలో ఏ భాషలో కూడా లేవని ఒక్క తెలుగు భాషలో మాత్రమే వున్నాయన్న సంగతిని సిరిపురం గుర్తు చేశారు. అనంతరం సిరిపురం తేజేశ్వరరావుకు కమిటీ సభ్యులు దుశ్శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సరాళి సర్పంచ్ పడాల షన్ముఖరావు, లింగాల వెంకటకృష్ణారావు, పడాల తిరుపతిరావు, పడాల రాజారావు తదితరులతో పాటు సిరిపురం సేన మిత్ర బృంద సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన వైస్ ఎంపీపీ 'లోతుగెడ్డ'

కొత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం గూనభద్ర నందు మాజీ ఎంపీటీసీ గేదెల సంజీవరావు ఇటీవల మరణించిన సంగతి అందరికీ తెల్సిందే. ఇదే విషయమై పాతపట్నం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు స్వయంగా వెళ్లి మాజీ ఎంపిటిసి గేదెల సంజీవరావు కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గేదెల కుటుంబాన్ని పరామర్శించిన వారిలో వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు వెంట కర్లెమ్మ, మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, కర్లెమ్మ ఆర్‌అండ్ ఆర్ కాలనీ సర్పంచ్ పుచ్చ అప్పారావు, మాజీ కోఆపరేటివ్ డైరెక్టర్ అంపిలి బుచ్చిబాబు, మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్, మాజీ ఎంపిటిసి నిమ్మగడ్డ కృష్ణ, వైఎస్సార్ యువనాయకులు గేదెల లీలా కృష్ణ, దివాకర్, తార మోహనరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్

కొత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త



కొత్తూరు మండలం పాతపాడు రెవెన్యూ పరిధిలో ఉన్న 60 మంది గురండి రైతులకు గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు చేతుల మీదుగా శనివారం పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. పట్టాదారు పుస్తకాలు అందుకున్న గురండి రైతులు సర్పంచ్ సింహాద్రినాయుడుకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు, విఆర్వో ప్రియాంక, సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు వార్డు మెంబర్లు రైతులు పాల్గొన్నారు.

## ఓంద్రుజోలలో ముగిసిన డివిజన్‌స్థాయి క్రికెట్ టోర్నమెంట్

కొత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త



కొత్తూరు మండలం ఓంద్రుజోల పంచాయతీలో గ్రామ యూత్ మరియు గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి గందవరపు నాగేంద్ర ఆధ్వర్యంలో గడచిన 20 రోజులుగా డివిజన్‌స్థాయి క్రికెట్ టోర్నీ జరుగుతన్న విషయం పాఠకులకు విధితమే. 20 రోజుల పాటు రోజువారీ ఉత్కంఠ భరితంగా సాగిన టోర్నీలో 50 టీంలు పాల్గొన్నట్లు టోర్నీ నిర్వాహకులు తెలిపారు. ఇదిలా ఉండగా శనివారం నాటి ఫైనల్ మ్యాచ్‌లో మెట్టూరు బిట్ 2 పాడలి మరియు గులివిందలపేటకు చెందిన ఇరుజట్లు తలపడగా ముందుగా బ్యాటింగ్ చేసిన మెట్టూరు 2 పాడలి జట్టు విజేతగా నిలిచింది. గులివిండాలపేటకుచెందిన జట్టు రన్నర్స్‌గా నిలిచి అందరి మన్ననలు పొందాయి. టోర్నీలో విజేతగా నిలిచిన ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు కొత్తూరు మండల వైసిపి నాయకులు బహుమతులు ప్రధానం చేశారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహించినందుకు ఓంద్రుజోల యూత్‌కు మరియు సర్పంచ్ ప్రతినిధి నాగేంద్రకు గ్రామస్తులతో పాటు పలువురు క్రీడాకారులు యువత ప్రత్యేక కృతజ్ఞతలు తెల్పడం విశేషం. కార్యక్రమంలో కొత్తూరు పిఎసిఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాదరావునాయుడు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, వైకాపా మండల ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు, ఓంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గందవరపు నాగేంద్ర, మెట్టూరు బిట్2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, విద్యాకమిటీ చైర్మన్ వడమ శ్రీనివాసరావు, చింతాడ వెంకటసత్యం, వరాహలింగం, నరసింహ, నిర్వాహక కమిటీ సభ్యులు యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా రాష్ట్రంలో పెద్దఎత్తున అర్హులకు సంక్షేమ పథకాలు

కొత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త



పార్టీలకతీతంగా రాష్ట్రంలో పెద్దఎత్తున అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించే ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ప్రభుత్వమని పార్టీ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి పిఎసిఎస్ అధ్యక్షులు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధులు సారిపల్లి ప్రసాదరావు, గండివలస ఆనందరావు, గోగుల వరప్రసాదరావునాయుడు, చింతాడ సూర్యనారాయణ, పడాల లక్ష్మణరావులు సంయుక్తంగా అన్నారు. శనివారం కొత్తూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీరంతా మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థలు దేశానికే తలమానికమన్నారు. వీటితో పాటు ఇటీవల పార్టీ బలోపేతానికి మరియు ప్రభుత్వ పథకాల తీరును పరిశీలించేందుకు ప్రజలతో మమేకమై ప్రభుత్వం పట్ల ప్రజల్లో మరింత విశ్వసనీయత పెరగాలనే ఉద్దేశ్యంతో పార్టీ నేరుగా ఏర్పాటు చేసిన సచివాలయ కన్వీనర్లు మరింత చిత్తశుద్ధితో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రధానంగా గ్రామ సచివాలయ సిబ్బందితో సమన్వయంతో కలిసి పని చేసి అర్హులకు పథకాలు అందేలా చూడాలని ఈ సందర్భంగా సూచించారు. మూడున్నరేళ్ల కాలంలో రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేలా పని చేయాలని కోరారు. అలాగే రానున్న రోజుల్లో ప్రతి యాభై కుటుంబాలకు ఇద్దరు గృహ సారధులను నియమించేందుకు ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీంతో పాటు పార్టీ బలోపేతానికి మండలస్థాయిలో కోఆర్డినేటర్లను కూడా నియమించనున్నట్లు వైకాపా నేతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎస్.ప్రసాదరావు, జి.ఆనందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు సిహెచ్. సూర్య నారాయణ, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి జి.వరప్రసాదరావునాయుడు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పి.లక్ష్మణరావు, జిల్లా వ్యవసాయ సలహాదారు సభ్యులు ఎల్.తిరుపతిరావు, మెట్టూరు బిట్2 సర్పంచ్ వై.ధర్మారావు, కురిగాం సర్పంచ్ ఎస్.అశోక్ కుమార్, మహర్తాపురం సర్పంచ్ ఎన్ బాల కృష్ణ, ఓంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి జి. నాగేంద్ర, బమ్మిడి మాజీ సర్పంచ్ బి. రామకృష్ణ, వైకాపా నేత ఎస్.తమ్మినాయుడులతో పాటు పలువురు వైకాపా నేతలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



ఇచ్ఛాపురం, జనవరి 21 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పురుషోత్తపురం ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివప్రసాద్ అన్నారు. ఎనర్జీ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. శక్తి పొదుపు, శక్తి వనరుల వినియోగం తదితర అంశాలపై వివరించారు. భవిష్యత్తు తరాల దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.వి.అప్పారావు, ఎనర్జీ క్లబ్ సభ్యులు వాసుదేవరావు, కె.రమణ, వి.రామకృష్ణ, ఎవిపి రామకృష్ణ, సుధాకర్, తదితరులు


### బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస మున్సిపాలిటి ఎమ్.ఆర్.ఓ. ఆఫీస్ రోడ్ అన్నెపు సదాశివరావు (లేటు) కుమారుడు అన్నెపు వెంకటరావు.

నా యొక్క 1వ క్లయింటు అయిన శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం **వంజంగిపేట గ్రామం పైడి అప్పారావు గారి భార్య పైడి విమల దగ్గర**

1) తే 02-11-2016 దిన అప్పుగా రూ.1,00,000/- (ఒక లక్ష) తీసుకొని వ్రాసి యిచ్చిన ప్రాంశరీ నోటు.

2) తే 05.11.2017 దిన అప్పుగా రూ.1,00,000/- (ఒకలక్ష) తీసుకొని వ్రాసిచ్చిన ప్రాంశరీ నోటు.

3) తే 25.11.2017 దిన 1,00,000(ఒకలక్ష) అప్పుగా తీసుకొని వ్రాసిచ్చిన ప్రాంశరీ నోటు.

4) తే 01.03.2017) దిన అప్పుగా 1,00,000/-(ఒకలక్ష) తీసుకొని వ్రాసిచ్చిన ప్రాంశరీ నోటు.

5) తే 15.02.2017 దిన రూ. 1,00,000/- (ఒకలక్ష) అప్పుగా తీసుకొని వ్రాసిచ్చిన ప్రాంశరీ నోటు.

నా 2వ క్లయింట్ అయిన శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం వంజంగి పేట గ్రామం గురుగుబెల్లి లేటు జనార్ధనరావు కుమారుడు వెంకటరావు దగ్గర తే 28.03.2018 దీన రూ. 1,00,000/- (ఒక లక్ష) అప్పుగా తీసుకొని వ్రాసిచ్చిన ప్రాంశరీ నోటు.

నా 3వ క్లయింట్ అయిన శ్రీకాకుళంజిల్లా ఆమదాలవలస మండలం వంజంగి పేట గ్రామం పైడి లేటు దాలప్ప గారి కుమారుడు రామారావు దగ్గర తే:02.08.2016దీ న రూ.50,000/- (యాభై వేలు) అప్పుగా తీసుకొని వ్రాసిచ్చిన ప్రాంశరీ నోటు.

నా 4వ క్లయింటు అయిన శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం వంజంగి గ్రామం పైడి లేటు లచ్చన్న గారి కుమారుడు పైడి కృష్ణమూర్తి దగ్గర (1) తే 01.02.2016 దిన రూ.1,80,000/- (ఒక లక్ష యనభైవేలు) అప్పుగా తీసుకొని వ్రాసి ఇచ్చిన ప్రాంశరీ నోటు. (2) తే 02.08.2016 దీన 50,000/- (యాభైవేలు) అప్పుగా తీసుకొని వ్రాసిచ్చిన ప్రాంశరీ నోటు. సదరు నోట్లకు నెలకి నూటికి వడ్డీ రూ.1.50 లు చొప్పున నిర్ణయించుకుని వ్రాసి ఇచ్చిన ప్రాంశరీ నోట్లు. సదరు అన్నెపు వెంకటరావు స్వదస్తూరితో వ్రాసి ఇచ్చిన నా యొక్క 4గురు క్లయింట్‌ల దగ్గర 9 ప్రాంశరీ నోట్లు ఆమదాలవలస, శ్రీకాకుళం మార్గ మధ్యలో పోగొట్టుకున్నారు.

ఎవరికైననూ దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు మరియు ఫోన్ నెంబర్‌కు తెలియజేసి నాకు అందజేయగలరని కోరుచున్నాను.

**టి. శ్రీరంగారావు, అడ్వకేట్, సెల్ : 9000216491**

**క్రిష్ణాపురం గ్రామం, ఆమదాలవలస మండలం, శ్రీకాకుళం జిల్లా.**

22-1Pg10:Layout 1 1/22/23 12:22 AM Page 1



# ఐసిసిలో సైబర్‌మోసం

## రూ.20 కోట్లు నష్టపోయిన అంతర్జాతీయ మండలి

**దుబాయి:** సైబర్‌మోసాలు ఇటీవలికాలంలో భారీగా కొనసాగుతున్నాయి. సామాన్యులనుంచి విఐపిలవరకూ సైబర్‌నేరాలబారినపడుతున్నవారిసంఖ్య పెరుగుతోంది. క్రికెట్ వ్యవహారాలను పర్యవేక్షించే అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి కూడా ఆన్‌లైన్‌మోసం బారినపడింది. ఐసిసి సుమారు 2.5 మిలియన్ డాలర్లు అంటే 20 కోట్లరూపాయలునష్టపోయింది. ఐసిసి వరుసగా నాలుగోసారి మోసపోయింది. ఆన్‌లైన్ సైబర్‌దాడికారణంగా 20 కోట్లుకోల్పోయిన ఐసిసి ఆవిషయమై నోరుమెదపడంలేదు. క్రికెట్‌కౌన్సిల్ నాలుగుపర్యాయాలు ఆన్‌లైన్‌మోసానికి లోనయింది. దుబాయ్‌లోని ఐసిసిప్రధాన కార్యాలయంలోని అధికారులెవరికీ సైబర్‌మోసాలపరంగా అనుమానం రాలేదు. ఆన్‌లైన్ లావాదేవీలద్వారా నగదును అమెరికాకు బదలీచేయడంతో ఆదేశంనుంచే మోసానికి పాల్పడి ఉంటారని అంచనా. ఈ ఆన్‌లైన్‌ఫ్రాడ్ క్రికెట్ అభివృద్ధికి ఆటంకం కలిగించేమొత్తంలో ఉండటం ఆందోళన కలిగించే అంశం. బిజినెస్ ఈమెయిల్‌కాంప్రమైజ్(బిఇసి)చేయడంద్వారామోసగాళ్లు ఈమోసానికి పాల్పడినట్లు అంచనావేసారు. దీనినే ఇమెయిల్ అకౌంట్ కాంప్రమైజ్ అని పిలుస్తారు. ఎఫ్‌బిఐ కూడా ఈ విధానంలోనే ఎక్కువమోసాలుజరుగుతున్నాయి. ఈస్కామ్‌లో ఫిషింగ్‌ఇమెయిల్స్ పంపించడంద్వారా మోసగాళ్లు ఎదుటివారికి ఎరవేస్తారు. స్పందించిన వెంటనే ఖాతాలో ఉన్న నగదు దోచేస్తారు. అమెరికా ప్రభుత్వానికి ఎఫ్‌బిఐ అందించిన నివేదికప్రకారం ఇంటర్నెట్‌క్రైమ్‌కంట్రోల్‌సెంటర్‌కు గత ఏడాది బిఇసి సంబంధించిన నేరాలు 2.4 బిలియన్ డాలర్లవిలువైనవి అందాయి. వీటిలో తెలిసిన ఇమెయిల్ అడ్రస్‌నుంచి లేదా మనకు తెలిసిన ఇమెయిల్ ఐడిని పోలిన అడ్రెస్‌నుంచి బాధితుడికి మెయిల్‌పంపిస్తారు. ఆమెయిల్ తమ క్లయింట్ లేదా తెలిసిన వ్యక్తులే అని భావించి చెల్లింపులుజరిపితే ఆవి మోసగాళ్ల ఖాతాలోకి చేరతాయి.

## ఉమన్ ఐపిఎల్‌ఫ్రాంచైజీలకోసం రేసులో పది సంస్థలు



**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో ఐపిఎల్‌తర్వాత ఇపుడు రెండోస్థానంలో మహిళల ఐపిఎల్‌కు ప్రాచుర్యం పెరిగింది. మహిళా ఐపిఎల్ లీగ్‌లోనిర్వహించిన ఫ్రాంచైజీల బిడ్డింగ్‌లో 30కిపైగా కంపెనీలు ఆసక్తిచూపించాయి. ఈనెల 25న ఫ్రాంచైజీ విజేతలను కూడా బిసిసిఐ ప్రకటిస్తుంది. 30కిపైగా సంస్థలు టెండర్ దరఖాస్తులుకొనుగోలుచేసాయి. ఐపిఎల్ తొలిసీజన్‌లో ఐదు జట్లు పోటీపడతాయి. పది ఐపిఎల్‌ఫ్రాంచైజీలతోపాటు ఇతరసంస్థలు కూడా జట్లను దక్కించుకునే యత్నాల్లో ఉన్నాయి. ఇంగ్లీష్ ఫుట్‌బాల్ లీగ్‌కు చెందిన మాంచెస్టర్ యునైటెడ్‌కంపెనీ ఓనర్లతోపాటు భారత స్నాక్‌బ్రాండ్ హాల్దీరామ్స్ కూడా పోటీలో ఉన్నాయి. దరఖాస్తులకు శనివారంతో గడువుముగిసింది. హాల్దీరామ్స్ ఇటీవలే టెండర్‌దాఖలుచేసింది. మహిళా ఐపిల్‌కోసం పది భారత నగరాలను వేదికలతో బిసిసిఐ టెండర్లను ఆహ్వానించింది. సంస్థలు సింగిల్‌గాను, ఒకటికంటే ఎక్కువ నగరాలకు బిడ్‌దాఖలుచేసేలా నిబంధనలు పెట్టింది. ఇందుకోసం ఎలాంటిప్రాతమిక ధరలేదు. ఈ బిడ్లు పదేళ్లాకాలానికి అమలులో ఉంటాయి. ఐఎల్‌టి20 యజమానులు ఆదాని, కాప్రిగ్లోబల్ షార్జావారియర్స్ టెండరు వేసాయి. సిమెంట్‌కంపెనీలు చెట్టినాడ్, జెకెసిమెంట్స్ కొనుగోలుకు ఆసక్తితో ఉన్నాయి. చెన్నయికిచెందిన శ్రీరామ్‌గ్రూప్, నీలగిరి గ్రూప్, ఎడబ్ల్యు కట్యూరిగ్రూప్‌కూడా రేసులో ఉన్నాయి. ఢిల్లీ కేపిటల్స్ సంయుక్త యజమానులు తెలుగుసంస్థ జిఎంఆర్, జెఎస్‌డబ్ల్యుగ్రూప్ వేరువేరు టెండర్లు వేసాయి. ఎపిఎల్ అపోలో, హాల్దీరామ్‌లు కూడా ఇపుడురేసులోకి వచ్చాయి.

టెక్నికల్‌బిడ్లను ఈనెల 23వతేదీ తుదిగడువుగానిర్ణయించారు.ఐపిఎల్‌మీడియా హక్కులను వయాకామ్ 18ఇటీవలే 951కోట్లకు కొనుగోలుచేసింది. మహిళల ఐపిఎల్‌తేదీలు అధికారికంగాప్రకటించకపోయినా మార్చి 5నుంచి 23వ తేదీవరకూ జరుగుతాయని బిసిసిఐ వర్గాలద్వారా తెలుస్తోంది.





## చెత్తబ్యాటింగే మా కొంపముంచింది: టామ్ లాథమ్

**రాయ్‌పూర్:** చెత్తబ్యాటింగే భారత్‌తో జరిగిన రెండో వన్డేలో తమను ఓటమిపాలుచేసిందని కివీస్ కెప్టెన్ టామ్ లాథమ్ అన్నాడు. టాపార్డర్ బ్యాటర్లు దారుణంగా విఫలం అయ్యారన్నాడు. అవసరమైన భాగస్వామ్యాలను అందించలేకపోయారని చెప్పిన లాథమ్ భారత బౌలర్లను ప్రవంసించాడు. సరైన ప్రదేశాల్లో బంతిని వేసి తమ పతనం శాసించారన్నాడు. టాపార్డర్ బ్యాటర్లు మంచి పనితీరు ఇవ్వలేదని, భారత్ బౌలర్ల తరహాలోనే ప్రయత్నించినా కలిసిరాలేదని అన్నాడు. మాజట్టుకు ఏమాత్రం కలిసిరాని రోజుల్లో ఇదొకటని ఈమ్యాచ్‌లోప్రతి అంశం భారత్‌కు వర్కౌట్ అయిందని అన్నాడు. ఈ పిచ్‌పై టెన్నిస్‌బాల్ బౌన్స్ ఉంది. కొన్ని బంతులు అనూహ్యంగా దూసుకొచ్చాయి. కొన్ని చాలా తక్కువగా స్లోగా వచ్చాయి. బంతి మూవ్‌మెంట్‌కూడా ఉందని, టాపార్డర్ బ్యాటర్లు సరైన భాగస్వామ్యం ఇవ్వలేకపోయారని లోయరార్డర్ అద్భుతంగా ఉన్నా మంచి లక్ష్యం సాధించలేకపోయామన్నారు. మేం పిచ్‌ను సరిగ్గా అర్థంచేసుకోలేకపోయామని టామ్‌లాథమ్ వెల్లడించాడు.

## ఆర్సీబీ ట్విట్టర్ హ్యాండిల్ హ్యాక్!

**బెంగళూరు:** ఐపిఎల్‌లో అభిమానులు ఎక్కువ ఉన్న జట్లలో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు ఒకటి. సోషల్‌మీడియాలో ఈజట్టు చాలా చురుకుగా ఉంటుంది. ఈ జట్టు ట్విట్టర్‌ఖాతాను 64 లక్షలమందికిపైగా ఫాలో అవుతున్నారు. ఆ ఖాతాను ఆకస్మికంగా కొందరు స్కామర్లు హ్యాక్‌చేసారు. అకౌంట్ పేరును బోర్డ్ యాప్ యాచ్‌క్లబ్ అని మార్చేసారు. అక్కడితో ఆగకుండా తమలో సభ్యులు కావాలనుకుంటే ఓపెన్‌సీలో తమ కంపెనీకి చెందిన బోర్డ్ ఏప్ లేదా మ్యూటెంట్‌ఏప్‌ను కొనుగోలు చేయాలనిసూచించారు. ట్విట్టర్‌బయోనిండా తమకంపెనీకి చెందిన లింకులు పోస్టుచేసారు. అలాగే కొన్ని ట్వీట్లుకూడాచేసారు. ఆర్సీబీ ట్విట్టర్‌ఖాతా హ్యాక్ కావడం ఇదే తొలిసారికాదు 2021లోకూడా కొందరు హ్యాక్‌చేసారు. క్యాష్‌రిచ్‌లీగ్‌లోని టాప్‌జట్లలో ఒకటైన ఆర్సీబీ ట్విట్టర్ హ్యాండిల్ హ్యాక్‌కావడంపై ఫాన్స్ ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తమ ఖాతాను కాంప్రమైజ్‌చేసారని, తిరిగి స్వాధీనంచేసుకున్నామని ఆర్సీబీ మేనేజ్‌మెంట్ అప్పట్లో ప్రకటించింది. ఈసారి మాత్రం ఆర్సీబి ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. దీనితో అకౌంట్ ఇంకా ఆర్సీబీ పరిధిలోకి రాలేదన్న ఆందోళన ఫ్యాన్స్‌లోపెరిగిపోయింది.

# రెండో వన్డేలో భారత్ ఘన విజయం

## కివీస్‌తో వన్డే సిరీస్ 2-0 తేడాతో కైవసం

**రాయ్‌పూర్:** న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలోభారత్ ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయంసాధించింది. 109 పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఓపెనర్లు రాణించడంతో 20.1 ఓవర్లలోనే లక్ష్యం ఛేదించింది. కెప్టెన్ రోహిత్‌శర్మ 51 పరుగులుచేసి అర్ధసెంచరీనమోదుచేసాడు. శుభ్‌మన్‌గిల్ 40 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈ విజయంతో భారత్ మరోమ్యాచ్ మిగిలుండగానే సిరీస్‌ను సొంతంచేసుకుంది. ఇరుజట్లమధ్య నామమాత్రమైన మూడో వన్డే ఇండోర్ వేదికగా మంగళవారం జరుగుతుంది. టాస్‌గెలిచిన రోహిత్‌శర్మ బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్‌నుంచి సహకారం రావడంతో భారత పేసర్లు చెలరేగిపోయారు. 15 పరుగులకే ఐదు వికెట్లు తీసి కివీస్‌ను బెంబేలెత్తించారు. కానీ గ్లెన్‌ఫిలిప్స్ 36, శాంట్నర్ 27, బ్రాస్‌వెల్ 22 పర్వాలేదనిపించడంతో న్యూజిలాండ్ 34.3 ఓవర్లపాటు ఆడి 108 పరుగులైనా చేసింది. భారత బౌలర్లలో మహ్మద్‌షమీ ఆరుఓవర్లలో 18 పరుగులిచ్చి మూడు వికెట్లు తీయగా హార్ధిక్‌పాండ్య ఆరు ఓవర్లలో 16 పరుగులుమాత్రమే ఇచ్చి రెండు వికెట్లు తీసాడు. పాండ్యా మూడు మెయిడిన్‌ఓవర్లు వేయడం గమనార్హం. వాషింగ్టన్ సుందర్ రెండు వికెట్లు తీయగా కుల్దీప్‌సిరాజ్ శార్దూల్ తలోవికెట్‌తీసి కివీస్‌ను 34.3 ఓవర్లలోనే ఆలౌట్‌చేసారు.స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు రోహిత్, శుబ్‌మన్‌గిల్‌లుశుభారంభం ఇచ్చారు. స్వేచ్ఛగా షాట్లు ఆడిన రోహిత్‌శర్మ ఏడుఫోర్లు, మూడు సిక్సలు బాదాడు. స్వీప్, రివర్స్‌స్వీప్‌షాట్లతో హిట్‌మాన్ ఆకట్టుకున్నాడు. రోహిత్ దూకుడుచూస్తేఓపెనర్లే మ్యాచ్‌ఫినిషర్లు అనిపించింది. అర్ధసెంచరీపూర్తిచేసాకా షిప్లే బౌలింగ్‌లోరోహిత్ ఎల్బీగా ఔట్ అయ్యాడు. దీనితో 72 పరుగులవద్ద భారత్ తొలివికెట్ నష్టపోయింది. శాంట్నర్ బౌలింగ్‌లో విరాట్‌కోహ్లీని లాథమ్ స్టంపౌట్‌చేయడంతో భారత్ విజయానికి 11పరుగుల దూరంలో రెండో వికెట్‌నష్టపోయింది. ఇషాన్‌కిషన్ ఎనిమదిపరుగులుచేసి నాటౌట్‌తో గిల్‌కు సహకరించాడు. వీరే చివరకు మ్యాచ్‌ను విజయంతో ముగించారు. కివీస్ బౌలర్లలో షిప్లే,శాంట్నర్ తలోవికెట్‌తీసారు. లెఫ్ట్‌ఆర్మ్‌స్పిన్నర్ అయిన శాంట్నర్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లోకోహ్లీని ఔట్‌చేసి ఆశ్చర్యపరిచాడు.

## రోహిత్‌ను వాటేసుకున్న బుడ్డోడు

### ఏమీచేయవద్దని సెక్యూరిటీని వారించిన రోహిత్





**రాయ్‌పూర్:** న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడు వన్డేలసిరీస్‌లో రాయ్‌పూర్ వన్డేలో ఒక చిన్నోడు సెక్యూరిటీ కళ్లుగప్పి మైదానంలోకి వచ్చాడు. పరిగెత్తుకుంటూ వచ్చి రోహిత్‌శర్మను గట్టిగా వాటేసుకున్నాడు. కొద్దిగా ఉంటే హిట్‌మ్యాన్ పడిపోయేవాడే. కానీ బ్యాలెన్స్ చేసుకున్నాడు. వెంటనే పరిగెత్తుకుంటూ వచ్చిన సెక్యూరిటీ ఆపిల్లాణ్ణి పక్కకు లాగేసి అక్కడి నుంచి తీసుకెళ్లేప్రయత్నంచేసాడు. ఆ బుడ్డోడిని ఏమైనా అంటారేమోనని భావించిన రోహిత్ ఆతడు చిన్నపిల్లాడని ఏమీ అనొద్దని సెక్యూరిటీ సిబ్బందికి చెప్పాడు. హిట్‌మ్యాన్‌మంచి మనసుకు ఇదేనిదర్శనం అని అభిమానులు ట్వీట్లు వెల్లువెత్తించారు.

భారత్ బ్యాటింగ్‌లో 10.4వ ఓవర్‌లో ఈఘటన జరిగింది. రోహిత్‌ను హగ్‌చేసుకున్న చిన్న వయసు అభిమాని ఇతడేనంటూ నెటిజన్లు సరదాగా స్పందించారు. సెక్యూరిటీ కళ్లుగప్పిమైదానంలోకి రావడం సర్వసాధారణంగాజరుగుతున్నాయి. తిరువనంతపురంలో శ్రీలంకతోజరిగిన చివరిమ్యాచ్‌లో ఒక అభిమాని మైదానంలోకి వచ్చి కోహ్లీకాళ్లమీదపడ్డాడు.

# వాణిజ్యం

## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, జనవరి 21:** గత మూడు రోజులుగా తగ్గిన బంగారం ధరలు శనివారం ఒక్కసారిగా మళ్లీ జెట్ స్పీడ్‌లో దూసుకుపోయాయి. భారతదేశంలో 10 గ్రాములు 22 క్యారెట్ల బంగారంపై రూ.350మేర పెరిగింది. అదేవిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.380 మేర పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52,350గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,110గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,500లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,270గా నమోదైంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,350గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,110 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,400లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,160గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్లు రూ.53,250గా ఉండగా, 24 క్యారెట్ల ధర 58,090 రూపాయలుగా ఉంది. కోయంబత్తూరు, మధురైలో కూడా ఇవే ధరలు కొనసాగుతు న్నాయి. మొత్తంగా చూస్తే బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్న పరిస్థితులు సామాన్యులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. బంగారం కొనుగోలుదారులకు ఊహించని షాక్ ఇస్తున్నాయి. తాజా పరిణామాలను బట్టి బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. బంగారం 60వేల రూపాయలకు చేరుకుంటుందని భావిస్తున్నారు. అంతర్జాతీయంగా ప్రతికూలపరిస్థితుల నేపథ్యంలో బంగారంధరలు పెరుగుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది.



## వెయిట్ చేయమన్న విప్రో..ఇప్పుడు వేటు వేసింది..

**ముంబై, జనవరి 21:** టెక్ కంపెనీలు తమ జీవితాలతో ఆటలాడుతున్నాయని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. దేశంలో టాప్-5 కంపెనీల్లో ఒకటైన విప్రో కూడా ఈ కోవలో ఉండడం బాధాకరమని పేర్కొంటున్నారు. తాజాగా 800 మంది ఫ్రెషర్స్‌ను తొలగించడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద సంస్థలు కూడా పనికిరాని కారణాలు చెప్పి ఉద్యోగులను వదిలించుకోవడం సరికాదంటున్నారు. శిక్షణ కోసం ఫ్రెషర్స్‌పై ఖర్చు పెట్టిన రూ.75 వేలు సంస్థలకు తిరిగి చెల్లించాల్సి ఉండగా, దానిని మాఫీ చేసినట్లు టెర్మినేషన్ లెటర్‌లో విప్రో పేర్కొంది. పేలవమైన పనితీరే ఉద్యోగాల్లో కోతకు కారణమని వెల్లడించింది. తొలగింపులు వాస్తవమేనంటూ ఓ ప్రశ్నకు విప్రో సమాధానమిచ్చింది. కానీ ఎంతమందిని తొలగించాలనే విషయంపై స్పందించలేదు. విప్రో అత్యున్నత ప్రమాణాలు కలిగిన సంస్థ అని, వాటికి భంగం కలిగించే అంశమేదైనా తగిన చర్యలు తీసుకుంటామని కంపెనీ తెలిసింది. లక్ష్యాలను సాధించడం కోసం ప్రతి ఉద్యోగి నిర్దిష్ట నైపుణ్యాలు ప్రదర్శించాలని ఆశిస్తున్నట్లు పేర్కొంది. వ్యాపార ప్రక్రియ, క్లైంట్‌ల అవసరాలను పరిగణలోనికి తీసుకుని ఫ్రెషర్స్‌కి శిక్షణ ఇస్తామన్నారు. మొదటగా పూర్తిస్థాయిలో వారికి గైడెన్స్ అందించి పరీక్షిస్తామని లక్ష్యాలను చేరుకోలేకపోతే మరోసారి శిక్షణ ఇచ్చి చూస్తామన్నారు. అప్పటికీ అనుకున్న స్థాయికి చేరుకుంటే తొలగించకతప్పదని పేర్కొంది. అంతర్గత పరీక్ష పేరుతో ఉద్యోగులను వదిలించుకోవాలని విప్రో చూస్తోందని జాబ్ కోల్పోయిన వారు ఆరోపిస్తున్నారు. ఎప్పుడో ఆఫర్ లెటర్ ఇచ్చినా ఆన్ బోర్డ్ చేయకుండా ఎందుకు ఇప్పటి వరకు వేధించారని ప్రశ్నిస్తున్నారు. తీరా నెలల వ్యవధిలోనే తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





## ‘ఆ ట్వీట్లను అనువదిస్తాం’: మస్క్

**వాషింగ్టన్, జనవరి 21:** ట్విట్టర్‌ను సొంతం చేసుకున్న దగ్గరి నుంచి ప్రముఖ వ్యాపారవేత్త ఎలాన్‌మస్క్ కొత్త నిర్ణయాలు తీసుకుంటున్నారు. శనివారం ఆయన కొత్త అప్‌డేట్ ఇచ్చారు. ‘రానున్న నెలల్లో ఇతర దేశాలు, సంస్కృతులకు చెందిన ప్రజలు చేసే అద్భుతమైన ట్వీట్లను ట్విట్టర్ అనువదిస్తుంది. అలాగే వాటిని సిఫార్సు చేస్తుంది. ఇతర దేశాల్లో ప్రతిరోజూ ఎన్నో అమోఘమైన ట్వీట్లు ఉంటాయి. మరీ ముఖ్యంగా జపాన్ నుంచి’ అంటూ ఆయన పోస్టు చేశారు. సిఫార్సు చేయడానికి ముందే వాటిని అనువదిస్తామని తెలిపారు. మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలుచేసిన దగ్గరి నుంచి సంచలన నిర్ణయాలే తీసుకుంటున్నారు. అందులో బ్లూ టిక్ కూడా ఒకటి. రాజకీయ నాయకులు, ప్రముఖులు, జర్నలిస్టులు, ఇతర ముఖ్యమైన వ్యక్తుల ఖాతాలకు వెరిఫై బ్లూ టిక్ ఇచ్చేవారు. ఎలాన్‌మస్క్ ఎప్పుడైతే ట్విట్టర్‌ను సొంతం చేసుకున్నారో అప్పటి నుంచి అందులో మార్పులు చేపడుతూ వస్తున్నారు. తాజాగా బ్లూ సబ్‌స్క్రిప్షన్‌ఛార్జీలను ప్రకటించారు. ఇటీవల కూడా ఆయన కొన్ని అప్‌డేట్లు ఇచ్చారు. ముఖ్యంగా రికమెండెడ్‌వర్సెస్‌ఫాలోడ్ ట్వీట్లను అటూఇటూ తేలికగా కదల్చడం, యూజర్ ఇంటర్ఫేస్ లో మార్పులు, ట్వీట్ వివరాల కోసం బుక్ మార్క్ బటన్, ట్వీట్లలో అక్షరాలసంఖ్య పెంచడంవంటి సౌలభ్యం గురించి తెలిపారు.

## డిజిటల్ ఇండియా బిల్లుతోనే ఆర్థిక అసమానతల తగ్గుదల: రాజీవ్ చంద్రశేఖర్

**న్యూఢిల్లీ, జనవరి 21:** డిజిటల్ ఇండియా బిల్లు ద్వారా కంటెంట్ క్రియేషన్, అడ్వర్టైజ్‌మెంట్ టెక్నాలజీ (యాడ్‌టెక్) కంపెనీల ఆదాయ అసమానతలను పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తోందని ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ (డిఎన్‌పిఎ) డిజిటల్ ఇంపాక్ట్ అవార్డ్స్ 2023లో మంత్రి మాట్లాడుతూ బిగ్‌టెక్ కంపెనీలు తమ ఆదాయంలో కొంత భాగాన్ని ప్రింట్ న్యూస్ పబ్లిషర్ల డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లతో పంచుకోవాలని కోరారు. అలాగే ప్రతిపాదిత కొత్త చట్టం దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు మార్గనిర్దేశం చేసేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న ద్విముఖ విధానంలో భాగమని మంత్రి తెలిపారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు గత యేడాది నుంచి పరిశీలనలో ఉంది. ఇది పౌరుడి వ్యక్తిగత డేటా రక్షణకు ఉపయోగపడుతుందని అన్నారు. దేశంలో కొన్ని వేల మంది కంటెంట్ క్రియేటర్‌లు ఉన్నారు. విలువలు, నిజాయితీతో నడిచే వార్త సంస్థలు ఉండడం మనలాంటి దేశానికి ఇది నిజంగా మంచి పరిణామం, కానీ ఆదాయం, అసమానత విషయంలో కొన్ని కంపెనీలకు నియంత్రణ అవసరం అని మంత్రి అన్నారు. కరోనా మహమ్మారి కారణంగా ప్రింట్ మీడియా మాత్రమే కాకుండా, డిజిటల్ వార్తల పరిశ్రమ ఆర్థికంగా దెబ్బతిన్నది. వీటిని ఆదుకోవడానికి బిగ్ టెక్ ప్లాట్‌ఫారమ్‌ల నుంచి రాబడిలోవారికి వాటా ఇవ్వడం చాలా ముఖ్య మని అన్నారు.



## గూగుల్‌కు గట్టి పోటీనిస్తున్న చాట్ జిపిటి

**న్యూఢిల్లీ, జనవరి 21:** చాట్ జిపిటి. కృత్రిమ మేథ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) సాంకేతికత ఆధారంగా పనిచేసే చాట్ బాట్. ఇప్పుడు ఇది ఎంతో పాపులర్ అవుతుండడం, ప్రపంచ టెక్నాలజీ, సెర్చింజన్ దిగ్గజం గూగుల్‌కు నిద్ర లేకుండా చేస్తోంది. చాట్ జిపిటితో పోటీ పడేందుకు గూగుల్ తన శక్తియుక్తులను కూడదీసుకుంటోంది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో చాట్ జిపిటి, ఏఐ పెద్ద చర్చనీయాంశంగా మారాయి. టెక్నాలజీ నిపుణులే కాకుండా, గౌతమ్ అదానీ వంటి దిగ్గజ పారిశ్రామికవేత్తలు కూడా చాట్ జిపిటిని నోరారా ప్రశంసిస్తున్నారు. దీనిని వాడడం మొదలుపెట్టిన తర్వాత తనకూ కొంత వ్యసనంగా మారినట్లు గౌతమ్ అదానీ స్వయంగా లింక్డిన్‌లో ప్రకటించారు. ఏఐని అందరికీ అందుబాటులోకి తీసుకొచేందుకు చాట్ జిపిటి సాయపడుతుందన్నారు ఎలాంటి సమాచారం అయినా యూజర్‌కు కావాల్సినట్లుగా చాట్ జిపిటి అందిస్తుందని, మనుషులతో సంభాషిస్తుందని ఆయన రాసుకొచ్చారు. చాట్ జిపిటి అన్నది బ్రౌజర్‌పై పనిచేసే టూల్. మనకు కావాల్సింది వాయిస్ ద్వారా చెబితే చాలా మొత్తం ఇంటర్నెట్‌ను శోధించి కావాల్సింది మన ముందుంచుతుంది. ఓపెన్ ఏఐ అనే సంస్థ దీన్ని అభివృద్ధి చేయగా, ఇందులో టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు కూడా వాటాలున్నాయి. మైక్రోసాఫ్ట్ కూడా పెట్టుబడులకు ఆసక్తి చూపిస్తోంది. చాట్ జిపిటి మరింత పాపులర్ అవుతుండడంతో గూగుల్‌లో వణుకు మొదలైంది. దీంతో గూగుల్ కూడా తన సొంత ఏఐ సెర్చింజిన్ వెర్షన్ అభివృద్ధిపై అన్ని శక్తులను కేంద్రీకరించింది. చాట్ జిపిటి మాదిరి ఏఐ ఆధారిత సెర్చింగ్ టూల్‌తోపాటు, 21 నూతన ఉత్పత్తులను త్వరలో ప్రకటించనుంది.





## బీమా రంగానికి ప్రాధాన్యం పెంచాలి!

**ముంబై, జనవరి 21:** బీమా అనేది ఆవశ్యకమైన అంశంగా నిలుస్తోంది. ఎందుకంటే అవసరకాలంలో ఆదుకొని, ఆర్థిక వెసులుబాటుని కల్పించడమే కాకుండా, పన్ను ప్రయోజనాలు అందిస్తూ, మరింత మంది ప్రజలు వారి కుటుంబాలకు రక్షణ కల్పించేందుకు ప్రోత్సాహకంగా ఉంటోంది. పన్నుల విధానంలో మరింత ప్రయోజనాలు అందించాలని మేం కోరుకుంటున్నాం, అలాగైతే, ప్రజలు స్వయంగా వారికి, వారి కుటుంబానికి బీమా కల్పించడానికి ఇది అదనపు ప్రేరేపణగా నిలుస్తుంది. ప్రభుత్వం గనుక పెట్టుబడులను ప్రోత్సహించడాన్ని వ్యాపారాలు నిర్వహించాలని, పెట్టుబడులు రాబట్టడాన్ని సులభతరం చేయడాన్ని కొనసాగించినట్లయితే, మొత్తంగా బడ్జెట్ అనుకూలంగా ఉంటుందని ఐసిఐసిఐలాంబర్డ్ సిఇఓ భార్గవ్‌దాస్ గుప్తా తెలిపారు.

## కాలర్ ఐడి తప్పనిసరి చేస్తున్న ప్రభుత్వం!

**ముంబై, జనవరి 21:** సాధారణంగా కాల్ వస్తున్నప్పుడు ఎవరు చేస్తున్నారో తెలియదు. కొత్త నంబర్ నుంచి వస్తే ఫోన్ ఎత్తాలంటే కొంత ఆలోచిస్తాం. ఈ ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. మొబైల్‌కు కాల్ వస్తున్నప్పుడు కాలర్ పేరు ప్రదర్శించడాన్ని తప్పనిసరి చేయాలని చూస్తోంది. కానీ ఈ ప్రతిపాదనను టెలికం కంపెనీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) వెల్లడించింది. వినియోగదారుల భద్రత, గోప్యత, సమ్మతి, సాంకేతిక పరిమితులను పరిగణలోనికి తీసుకుంటే, కాలర్ పేరు తెలియచేసే విధానం అమలు సాధ్యం కాదని పలు టెల్కోలు తెలిపాయి. వినియోగదారుల రక్షణ సంస్థలు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ అసోసియేషన్, వీనో కమ్యూనికేషన్‌లు ట్రాయ్ నిర్ణయానికి మద్దతు తెలిపాయి. మొదట పైలెట్ ప్రాజెక్టుగా అమలుచేసి పరీక్షించాలని యుఎస్-ఇండియా బిజినెస్ కౌన్సిల్ సిఫార్సు చేసింది. సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్‌ఇండియా (సిఎన్‌పిఎ) మాత్రం కాలర్ ఐడి అమలు తప్పనిసరి చేయకుండా సర్వీస్ ప్రొవైడర్లకు స్వేచ్ఛ ఇవ్వాలని అభిప్రాయపడింది. కాలర్ ఐడీ తప్పనిసరి చేయడానికి అంగీకరించిన భారతీ ఎయిర్‌టెల్ సాధారణ వినియోగదారులకు ఈ సేవను అందుబాటులో ఉంచాలనుకోవడంతో విభేదించింది. ప్రజల వ్యక్తిగత సమ్మతి అవసరం కాబట్టిసిఎన్‌ఎపి అనేది ఓఎంపిక సేవగా ఉండాలని ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ అభిప్రాయపడింది. కాలర్ సమాచారం భద్రతగురించి పునరాలోచించాలని సూచించింది. డేటా రక్షణ చట్టంఅమలు తర్వాతే ఈ వ్యవస్థను అమలు చేయాలని ప్రతిపాదించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.